అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 14-10-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 283
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50

క్షేత్రస్థాయి పనిని ఆపండి

కాగ్ కార్యాలయానికి ఆదేశాలు

- రాజ్యాంగబద్ధ సంస్థలను నీరుగారుస్తున్నారు : విపక్ష నేతలు, సామాజికవేత్తల ఆగ్రహం

న్యూఢిల్లీ : అన్ని క్షేత్రస్థాయి పనులను ఆపాలంటూ అక్టోబర్ మొదటి వారంలో న్యూఢిల్లీలోని కాగ్ కార్యాలయానికి మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయి. మంత్రిత్వ శాఖలు, విభాగాల ఆడిటింగ్ కోసం ఈ క్షేత్రస్థాయి పని చాలా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, ఇలాంటి ఆదేశాలు రావటం పట్ల సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వాల పనితీరును ఆడిటింగ్‌లతో పర్యవేక్షించే కాగ్‌ను నియంత్రిస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. ఒక్కసారి ...13లో

డీఎస్సీ వాయిదా

- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విద్యాశాఖ నిర్ణయం
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ యథాతథం
- ఈనెల 21 వరకు తుదిగడువు
- ఇప్పటి వరకు 80 మంది దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. వచ్చేనెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో అదేనెల 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో జరిగే రాతపరీక్షలను వాయిదా వేస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన ప్రకటించారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే డీఎస్సీ రాతపరీక్షల నిర్వహణ తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు. డీఎస్సీ రాతపరీక్షలు వాయిదా పడినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే ప్రక్రియ యథాతథంగా కొనసాగుతుందని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. వాటి సమర్పణకు ఈనెల 21 వరకు తుదిగడువు ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 80 వేల దరఖాస్తులు వచ్చినట్టు వివరించారు. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లాస్థాయి నియామక కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ...13లో

డీఎస్సీ వాయిదాతో విద్యార్థిని ఆత్మహత్య

- అశోక్‌నగర్‌లో తీవ్ర ఉద్రిక్తత
- న్యాయం చేయాలంటూ పోటీపరీక్షల అభ్యర్థుల డిమాండ్
- భారీగా మోహరించిన పోలీసులు

నవతెలంగాణ-సిటీ బ్యూరో

హైదరాబాద్ అశోక్‌నగర్‌లో డీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలిసి అక్కడి కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటున్న వందలాదిమంది అభ్యర్థులు ఘటనా స్థలికి చేరుకొని ఆందోళన చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా పొనెకల్‌కు చెందిన ప్రవల్లిక అశోక్‌నగర్‌లోని బృందావన్ హాస్టల్‌లో ఉంటూ డీఎస్సీతో పాటు ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకుంటున్నది. ఈసారి ఎలాగైనా డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించి, ఉద్యోగం సాధించాలనే ...13లో





రేపు కాంగ్రెస్ తొలి జాబితా...!

58 నియోజక వర్గాల అభ్యర్థులు ఖరారు

- 70 స్థానాలకు కసరత్తు పూర్తి
- 58కి అధిష్టానం ఆమోదం
- మిగతా స్థానాల్లో తీవ్ర పోటీ... ఎంపికకు మరింత కసరత్తు
- 18న తుది జాబితా విడుదల..!

న్యూఢిల్లీ : ఈ నెల 15న (ఆదివారం) కాంగ్రెస్ మొదటి జాబితా విడుదల కానుంది. తొలి జాబితాలో 58 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశముంది. మొత్తం 70 స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముగించినప్పటికీ... ఇందులో 58 మంది అభ్యర్థులకు అధిష్టానం ఆమోద ముద్ర వేసినట్టు సమాచారం.కాగా, కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో భాగంగా శుక్రవారం జీఆర్జీ రోడ్ 15 లోని 'వార్ రూం' లో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ నాలుగో సారి భేటి అయింది. మధ్యాహ్నం12 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు దాదాపు రెండున్నర గంటల పాటు ఈ భేటి సాగింది. స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్ నేతృత్వంలో జరిగిన ఈ భేటిలో కమిటీ సభ్యులు బాబా సిద్దిఖీ, జిగ్నేష్ మెవానీ, కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు ఎ. రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీ, ఏఐసీసీ సెక్రటరీలు పీసీ విష్ణునాథ్, మన్సూర్ అలీఖాన్, రోహిత్ చౌదరి, కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు పాల్గొన్నారు. ఈ భేటిలో ప్రధానంగా 119 స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై చర్చ జరిగినట్టు తెలిసింది. సీనియర్ నేతలు బరిలో ఉన్న స్థానాలు, ఒక అసెంబ్లీకి ...13లో

కాంగ్రెస్‌కు పొన్నాల రాజీనామా

- ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకు లేఖ
- బీఆర్ఎస్ వైపు అడుగులు?

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్‌కు పార్టీకి పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకు శుక్రవారం పంపించారు. కాంగ్రెస్‌లో తనకు ...13లో



ప్రశ్నిస్తే సంకెళ్లా?

విమర్శను సహించలేకపోతున్నారు

- జర్నలిస్టులు, హక్కుల కార్యకర్తలను తొక్కిపెడుతున్నారు : అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల ఖండన

'కేసుల్లో అభియోగాల నమోదులో జాప్యం జరగడం, అనేకమందిని నిర్దోషులుగా విడిచిపెట్టడం చూస్తుంటే తీవ్రవాద నిరోధక చట్టాన్ని ఏళ్ళ తరబడి విమర్శకుల నోళ్ళు మూయించడానికి వాడుతున్నట్లు అర్థమవుతోంది. మాట్లాడాలనుకునేవారికి ఒళ్లు గగుర్పొడిచేలా సందేశం పంపడానికి, వేధింపులకు సాధనంగా ఉపయోగిస్తున్నారు. జర్నలిస్టులను, మానవ హక్కుల పరిరక్షకులను, ఇతర విమర్శకులను లక్ష్యంగా చేసుకోవడానికి యూఏపీఏను పదే పదే ప్రయోగిస్తున్నారు. ప్రశ్నను చెరబట్టేందుకు చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. భారతదేశంలో నెలకొన్న ఈ దారుణమైన పరిస్థితులపట్ల అతర్జాతీయ సమాజం సైతం ఆందోళన చెందుతోంది.



న్యూఢిల్లీ : జర్నలిస్టులను, మానవ హక్కుల కార్యకర్తలను, సామాజిక కార్యకర్తలను, ప్రభుత్వాన్ని విమర్శించే వారి నోళ్ళను మూయించేందుకు భారత అధికారులు తీవ్రవాద నిరోధక చట్టాలను, ఆర్థిక నిబంధనలను, ఇతర చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారంటూ అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు తీవ్రంగా విమర్శించాయి. హ్యూమన్ రైట్స్ వాచ్, అమ్నెస్టీ ఇంటర్నేషనల్, మరో 10 అంతర్జాతీయ హక్కుల గ్రూపులు ఈ మేరకు శుక్రవారం సంయుక్తంగా ఒక ప్రకటన జారీ చేశాయి. న్యూస్‌క్లిక్ కార్యాలయాలు, సిబ్బంది నివాసాలపై ఇటీవల దాడులు జరిగిన నేపథ్యంలో వీరి ప్రకటన వెలువడింది. 13ఏళ్ళ నాటి కేసులో రచయిత అరుంధతి రాయ్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి ఢిల్లీ లెఫ్టినెంట్ జనరల్ ఇటీవల అనుమతినివ్వడాన్ని కూడా ఆ ప్రకటన ప్రస్తావించింది.

న్యూస్‌క్లిక్‌పై జరిగిన దాడులను నిరసిస్తూ జరిగిన నిరసనల్లో అరుంధతి రాయ్ పాల్గొనడమే ఇందుకు కారణమై వుండవచ్చని మానవ హక్కుల గ్రూపులు భావిస్తున్నాయి. సామాజిక ...5లో

> 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, మీడియా, పౌర సమాజంపై ప్రభుత్వ దాడులు, అణచివేత చర్యలు ఎక్కువైపోయాయి.
> రాజకీయ దురుద్దేశ్యంతోమోపిన కేసుల్లో అరెస్టు చేసిన జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు, విమర్శకులు అందరినీ తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని పలు ప్రపంచ మానవ హక్కుల సంస్థలు కోరాయి. వారిపై మోపిన అభియోగాలన్నింటినీ ఉపసంహరించాలని, క్రిమినల్ ప్రాసిక్యూషన్ ద్వారా వారిని బెదిరించడం, వేధించడం, నిరోధించడం ఆపాలని కోరాయి

పుర్కాయస్థ, అమిత్‌ల పిటిషన్లను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) నిబంధనల కింద నమోదు చేసిన కేసులో తమను అరెస్టు చేయడాన్ని, పోలీసు కస్టడీకి ఇవ్వడాన్ని సవాలు చేస్తూ న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తి పెట్టుకున్న పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఆ రెండు పిటిషన్లలో విచారణకు అర్హమైన అంశాలు లేవనిజస్టిస్ తుషార్ రావు గేదెల పేర్కొన్నారు. న్యూస్‌క్లిక్ ప్రధాన కార్యాలయంపైన, ఆ వెబ్ పోర్టల్ సిబ్బంది ఇళ్లపైన ఢిల్లీ పోలీసులు ఈ నెల 3న తెల్లవారు జాము నుంచి రోజంతా దాడి చేసి, వ్యవస్థాపక ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థను, హెచ్ఆర్ విభాగం అధిపతి అమిత్ చక్రవర్తిని అరెస్టు చేశారు. కోర్టు తీర్పుకు సంబంధించిన పూర్తి వివరాలు అందాల్సి వుంది.

ఐఏఎస్, ఐపీఎస్‌లకు పోస్టింగులు


హైదరాబాద్ నూతన పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ శాండిల్య

సీఈసీ ఖరారు...ఉత్తర్వులు ఇచ్చిన సీఎస్

- హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా సందీప్ శాండిల్య

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) తప్పించిన 20 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల స్థానంలో కొత్తవారిని నియమించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి సీఈసీ తప్పించిన అధికారుల స్థానంలో ఒక్కో పోస్టులో ముగ్గురేసి అధికారుల పేర్లను సిఫార్సు చేస్తూ జాబితా పంపించిన విషయం తెలిసిందే. ఈ జాబితాను పరిశీలించిన సీఈసీ ఆయా పోస్టులకు అధికారుల పేర్లను ఖరారు చేసి, సీఎస్‌కు జాబితా పంపింది. దీనితో శుక్రవారం ఆయా అధికారులకు నూతన పోస్టింగులు ఇస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం సాయంత్రం లోగా అధికారులంతా బాధ్యతలు స్వీకరించాలని ఆ ఉత్తర్వుల్లో కోరారు. పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సందీప్ శాండిల్యను హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్‌గా నియమించారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఈపీటీఆర్ఐ) డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న ఏ వాణి ప్రసాద్‌ను రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి నియమించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మరియు ఎస్సీ డిపార్ట్‌మెంట్ స్పెషల్ సెక్రటరీ అండ్ కమిషనర్‌గా పనిచేస్తున్న భారతి హొలికేరిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నియమించారు. సొసైటీ ఆఫ్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సీఈఓగా పనిచేస్తున్న గౌతం పొట్రును మేడ్చల్ కలెక్టర్‌గా నియమించారు. వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్‌గా ...5లో

సంఘర్షణను ఎదుర్కొంటున్నాం...



- శాంతి కోసం కృషిచేయాలి : పీ-20 సమ్మిట్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : 'నేడు ప్రపంచం సంఘర్షణను ఎదుర్కొంటోంది. ఇది ఎవరికీ మంచిదికాదు... ఇది శాంతి సోదరభావ సమయం' అని ప్రధాని మోడీ అన్నారు. తీవ్రవాదం ఎక్కడ చోటు చేసుకున్నా, ఏ కారణంతో ...13లో

ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజాధనం

- పీఎం, సీఎం ఈవెంట్స్ కోసం 35 వేల బస్సులు
- మూడేండ్లలో ఎంగేజ్ చేసిన గుజరాత్ సర్కారు
- ఇప్పటి వరకు రూ. 22 కోట్ల బకాయిలు
- రవాణా బస్సులను ఉపయోగించటాన్ని తప్పుబట్టిన సామాజిక కార్యకర్తలు

వివరాలు 13లో..



రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కేంద్రం కాపీ కొడుతోంది


బీఆర్ఎస్ గెలిస్తేనే మెదక్ మరింత అభివృద్ధి : మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వినూత్న పథకాలను కేంద్ర ప్రభుత్వంతో పాటు పొరుగు రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని వైద్యా ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. శుక్రవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఆయన సొంత గ్రామమైన యూసుఫ్ పేటలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కేరళ, పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు చూసి ప్రశంసించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని సైతం ప్రధానమంత్రి కాపీ కొట్టారన్నారు. మెదక్ అభివృద్ధి కేవలం పద్మా దేవేందర్ రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. కొంతమంది నాయకులు డబ్బుతోనే గెలుస్తామనుకుంటున్నారని, మెదక్ ప్రజల ఆత్మ గౌరవాన్ని ఎవరూ కొనలేరని తెలిపారు. మెదక్ జిల్లా కేసీఆర్ ఆశీస్సులు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కృషితో దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో మెదక్ ప్రాంతవాసులు ఘనాపూర్ ఆనకట్ట సాగునీటి కోసం ధర్నాలు చేసి జీపులు కట్టుకొని హైదరాబాద్ వెళ్లేవారని, అప్పుడు కానీ సింగూరు నీరు ఘనాపూర్ ఆనకట్టకు వదిలే వారు కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌కు గోదావరి నీళ్లు తెచ్చి సింగూరు నీళ్లను మెదక్ జిల్లాకే వాడుకునేలా జీవో తెచ్చారని, దీంతో సింగూరు కింద ఘనాపూర్ ఆనకట్ట పరిధిలో రెండు పంటలు పండుతున్నాయని తెలిపారు. అప్పట్లో వ్యవసాయం దండగా అన్న నాయకుల నోటి నుంచి వ్యవసాయం పండుగ అనేలా ముఖ్యమంత్రి చేశారన్నారు. ఉచిత కరెంటు మేమే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెబుతున్నారని, అది ఉత్త కరెంటేనని ఎద్దేవా చేశారు. అప్పట్లో కరెంటు లేక సాగు నీరు ...5లో

నిఘా నీడలో నగరం

హైదరాబాద్‌లో ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు, తనిఖీలు..పట్టుబడుతున్న నగదు, బంగారు ఆభరణాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అటు పోలీసులు, ఇటు జీహెచ్ఎంసీ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. నగర వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసిన పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలను ముమ్మరం చేశారు. మఫ్టీల్లో పోలీసులు సంచరిస్తున్నారు. ఎక్కడ ఇద్దరు ముగ్గురు గుమికూడినా ఆరా తీస్తున్నారు. నాయకులు, వారి ముఖ్య అనుచరుల ఇండ్ల సమీపంలో సైతం గట్టి నిఘా పెట్టారు. ఇదిలా ఉండగా జీహెచ్ఎంసీ పరిధిలో నోడల్ అధికారులను హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ నియమించారు. వివిధ పార్టీలు, అభ్యర్థులు మీడియా ద్వారా ఓటర్లను ప్రభావితం చేసేలా వ్యవహరిస్తున్న వారిపై వీరు దృష్టి సారిస్తారు. వ్యక్తిగత ప్రచారాలకు సంబంధించి పెయిడ్ న్యూస్‌ను ప్రోత్సహిస్తున్న వారి వివరాలను సేకరించి ఎప్పటికప్పుడు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో ఓటర్లను ప్రభావితం చేసేలా పెయిడ్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేకంగా పెయిడ్ న్యూస్ నియంత్రణ వ్యవస్థను సైతం ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.

పట్టుబడుతున్న నగదు

నగరంలో ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్న పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో పెద్దఎత్తున నగదు, వెండి, బంగారం, మద్యం, మత్తు పదార్థాలతోపాటు చీరలు, కుక్కర్లు పట్టుబడుతున్నాయి. వాటిని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నారు. ఎస్బీ, ఇంటలిజెన్స్, టాస్క్‌ఫోర్సు, ఎస్‌వోటీ పోలీసులు మఫ్టీలో సంచరిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వారిపై ...2లో

నిఘా నీడలో నగరం

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎప్పటికప్పుడు వారి కదలికలను ఆరా తీస్తున్నారు. ఇటీవల చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.33.55లక్షలను, జూబ్లీహిల్స్‌లో రూ.5.50లక్షలు, అబిడ్స్‌లో రూ.5లక్షలను సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇక అమీర్‌పేట్‌లో రూ.9.9లక్షలతోపాటు మియాపూర్‌లో బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నారపల్లి వద్ద ఎటువంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తరలి స్తున్న రూ.13లక్షలు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 12లక్షల నగదు పట్టుబడగా, పోచారం ఐటీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 8లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వాటిపై ఆరా

ప్రచార కార్యక్రమాలకు సంబంధించి అన్నింటిపై దృష్టి సారించారు. ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోనున్నారు. మీడియాల్లో వచ్చే పెయిడ్ న్యూస్‌ను గుర్తించేందుకు ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సీ.పీ.ఆర్.ఓ సెక్షన్‌లో ప్రత్యేకంగా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి)ని ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి చైర్మెన్‌గా ఉన్న ఈ కమిటీలో ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్, సీనియర్ జర్నలిస్ట్, జీహెచ్ఎంసీ సీపీఆర్‌ఓను సైతం నియమించారు. ప్రచారం చేయాలనుకుంటే మాత్రం కమిటీ నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా పోలింగ్ రోజు, ముందు రోజు ప్రచురితం అయ్యే ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ఇతర మాధ్యమాల్లో ప్రకటనలకు కూడా అనుమతి తప్పనిసరి తీసుకోవాలి. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, రిజిస్టరయిన రాజకీయ పార్టీలు రాజకీయ ప్రకటనలకు సంబంధించి రాష్ట్ర స్థాయి ఎంసీఎంసీ కమిటీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుంచి చేసిన వ్యయాన్ని అభ్యర్థుల ఎన్నికల వ్యయంలో కలుపుతారు.

అనుచిత వ్యాఖ్యలు చేయడం నేరం

ఇతరులను కించపరిచే విధంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. మతాలు, వర్గాలపై దాడి, దుర్భాషలు, అనుచిత వ్యాఖ్యలు చేసినా, ఇతరులను కించపరిచే విధంగా వ్యవహరించినా కేసులు నమోదు చేయనున్నారు. హింసను ప్రేరేపించడం, కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా వ్యవహరించడం, దేశ సార్వభౌమత్వం, ఐక్యతకు భంగం కలిగించడం, వ్యక్తిగత దూషణలు చేయడం చట్టప్రకారం నేరం.

బోగస్ ఓట్లపై ఈఆర్‌ఓకు ఫిర్యాదు చేసుకోండి

- పిటిషనర్‌కు హైకోర్టు సూచన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఓటర్ల జాబితాలపై విచారణ చేపట్టేందుకు హైకోర్టు అంగీకరించలేదు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్‌ఓ)కి ఫిర్యాదు చేసుకోవాలంది. ఆ విధమైన ఫిర్యాదులు అందుకున్న తర్వాత వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. తుది ఓటర్ల జాబితాపై ఎన్నికల కమిషన్‌ను సంప్రదించకుండా దాఖలు చేసిన పిటిషన్‌పై తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని బోగస్ ఓట్లను తొలగింపునకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ గతంలో హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి, నాంపల్లి అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓడిపోయిన మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. పిటిషనర్ లాయర్ జుల్ఫాకర్ అలం వాదిస్తూ, నాంపల్లి నియోజకవర్గంలో బోగస్ ఓటర్లు, చనిపోయినవారి పేర్లు, విదేశీయులు, వేరే నియోజకవర్గంలో ఓటర్లుగా ఉన్న వాళ్ల పేర్లు ఉన్నాయని చెప్పారు. స్పెషల్ రివిజన్ చేయాలనీ, అలాంటి బోగస్ ఓట్లను తొలగింపునకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 21(3) కింద ఎన్నికల కమిషన్ బోగస్ ఓట్లను తొలగింపునకు ఎప్పుడైనా చర్యలు తీసుకోవచ్చునని చెప్పారు. చనిపోయిన వారి ఓట్లు 10,473, బోగస్ ఓట్లు 34,997 ఓట్లు, వేరే నియోజకవర్గాలకు బదిలీ చేసుకున్నవి 45.5417 ఓట్లు, ఒకటికంటే ఎక్కువ ఓట్లు 16,467 ఉన్నాయని వివరించారు. తుది ఓటర్ల జాబితాపై అభ్యంతరాలకు ఇప్పటికీ అవకాశం ఉన్నందున దానిని సద్వినియోగం చేసుకోవచ్చునని పిటిషనర్‌కు సూచన చేసింది. పిటిషన్‌పై విచారణను మూసివేస్తున్నట్టు వెల్లడించింది.

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్
హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
సిపి (సిఏఏ) నెం.52/230/హెచ్‌డిబి/2023
దీనితో అనుసంధానిస్తూ
సిఏ (సిఏఏ) నెం.45/230/హెచ్‌డిబి/ 2023
కంపెనీల చట్టం, 2013 విషయంలో
మరియు
స్కీమ్ అఫ్ అమల్గామేషన్ విషయంలో
మరియు
జెన్ క్వాలిటీ అష్యూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ")
మరియు
క్వాలిటెస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
('ట్రాన్స్‌ఫెరీ కంపెనీ')
మరియు
వారి సంబంధిత వాటాదారుల విషయంలో

జెన్ క్వాలిటీ అష్యూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్
దీని రిజిస్టర్డు ఆఫీసు: 1వ, 2వ, 3వ అంతస్తు, అట్రియా బిల్డింగ్, ప్లాట్ నెం.17, సర్వే నెం.64/2, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, మదాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా వద్ద కలిగియున్నది, ప్రతినిధియైన దీనిఅధీకృత సంతకందారు శ్రీ.మను తువ్వదహల్లి రమేష్
......'1వ పిటిషనర్ కంపెనీ/ ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ'
మరియు

క్వాలిటెస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
దీని రిజిస్టర్డు ఆఫీసు: రేగాస్, ఎస్‌ఎల్ జూబ్లీ, 3వ అంతస్తు, ప్లాట్ నెం.1202 &1215ఏ, రోడ్ నెం.36, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ, ఇండియా వద్ద కలిగియున్నది, ప్రతినిధియైన దీని డైరెక్టర్/ అధీకృత సంతకందారు శ్రీ.మతై మథ్యూస్.
......'2వ పిటిషనర్ కంపెనీ/ ట్రాన్స్‌ఫెరీ కంపెనీ'

పిటిషన్ యొక్క ప్రకటన

మెసర్స్ జెన్ క్వాలిటీ అష్యూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ) మరియు మెసర్స్ క్వాలిటెస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ('ట్రాన్స్‌ఫెరీ కంపెనీ') మరియు వారి సంబంధిత వాటాదారుల యొక్క ప్రతిపాదిత స్కీమ్ ఆఫ్ అమల్గామేషన్ మంజూరు కొరకు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుండి 232 మరియు కంపెనీల చట్టం, 2013లోని ఇతర వర్తించు నియామల క్రింద ఉమ్మడి కంపెనీ పిటిషన్‌ను 11.09.2023న పిటిషనర్ కంపెనీచే సమర్పించబడినది మరియు 11.09.2023న అడ్మిట్ చేయబడింది మరియు గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో 07.11.2023న సదరు పిటిషన్ విచారించుటకు నిర్ణయించారు.

సదరు పిటిషన్‌కు మద్దతిస్తున్న /వ్యతిరేకిస్తున్న ఎవరైనా వ్యక్తి, అతని పేరు మరియు చిరునామాతో అతని/ఆమె లేదా అతని/ఆమె అడ్వకేట్ ద్వారా సంతకం చేయబడిన అతని/ఆమె ఉద్దేశ్యపు నోటీసును పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదికి రెండు రోజుల ముందుగా అలస్యం కాకుండా పిటిషనర్స్ అడ్వకేట్స్ వారికి చేరవేయవలెను. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలు లేదా అతని/ ఆమె అఫిడవిట్ యొక్క కాపీని దాఖలు చేయవలెను. క్రింది సంతకందారునిచే దాఖలు చేయబడు పిటిషన్ యొక్క కాపీని వాటిని అవసరమున్న వ్యక్తి నిర్ణీత చార్జీల చెల్లింపుపై పొందవచ్చును.

వి.బి.రాజు
పిటిషనర్స్ తరఫున న్యాయవాది
చిరునామా: నెం.106, ధనుంజయ టవర్స్,
రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
ఫోన్: 9849120947,
Email: vsrajuco@rediffmail.com
తేది: 13-10-2023 ప్రదేశం: హైదరాబాద్.

POWER MECH PROJECTS LIMITED
Registered& Corporate office: Plot No.77, Jubilee Enclave, Madhapur, Hyderabad- 500 081, Telangana
Telangana, India Telephone: 040 30444418
Email : cs@powermech.net, Website: www.powermechprojects.com
CIN: L74140TG1999PLC032156

ప్రకటన
ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్)కు కంపెనీ యొక్క ఈక్విటీ వాటాల బదిలీ

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సమయానుసారం సవరించినట్లుగా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రీఫండ్) రూల్స్, 2016 (ది 'రూల్స్') యొక్క నియమాలను అనుసరించి, ఆర్థిక సంవత్సరం 2015-16 కొరకు ప్రకటించిన మధ్యంతర డివిడెండ్ ఏడు సంవత్సరాల కాలవ్యవధి కొరకు క్లెయిం చేయకుండా మిగిలివున్న 06 జూన్, 2023న ఐఇపిఎఫ్‌కు క్రెడిట్‌చేయబడినవి. వరుసగాఏడు సంవత్సరాలకు క్లెయించేయని డివిడెండ్‌పై సంబంధిత వాటాలు కూడాను రూల్స్‌లో పేర్కొన్నట్లు ప్రొసీజర్ ప్రకారం బదిలీచేయబడును.

రూల్స్‌ను అనుసరించి, పై పేర్కొన్న రూల్స్ ప్రకారం ఐఇపిఎఫ్‌కు బదిలీచేయబడు వాటాలుగల సంబంధిత వాటాదారులందరికీ వ్యక్తిగత నోటీసులను పంపుతున్నారు. సదరు వాటాదారుల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ విషయంలో, దయచేసి దిగువ విషయాలను గమనించగలరు.

1) భౌతిక రూపంలో మీరు వాటాలు కలిగియున్న విషయంలో: డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీచేయబడును మరియు ఐఇపిఎఫ్‌కు బదిలీ చేయబడును. మీ పేరున రిజిస్టర్డు అయిన మరియు మీరు నిర్వహించిన ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్స్ ఆటోమెటిక్‌గా రద్దుచేయబడును.
2) ఎలక్ట్రానిక్ రూపంలో మీరు వాటాలు కలిగియున్న విషయంలో: ఐఇపిఎఫ్‌కు బదిలీచేయబడు వాటాల కొరకు మీ డిమ్యాట్ ఖాతా డెబిట్ చేయబడును.

12 జనవరి, 2024న లేదా ముందుగా చెల్లుబాటగు క్లెయిం స్వీకరించనివిషయంలో, ఏదేని తదుపరి నోటీసు లేకుండానే ఐఇపిఎఫ్ అథారిటీ పేరున ఈక్విటీ వాటాలు మరియు డివిడెండ్‌ను బదిలీచేయుటకు కంపెనీ ముందుకుసాగును. సదరు రూల్స్ అనుగుణంగా ఐఇపిఎఫ్‌కు బదిలీచేయబడిన క్లెయించేయని డివిడెండ్ మొత్తం మరియు వాటాలకు సంబంధించి కంపెనీకి వ్యతిరేకంగా ఏలాంటిక్లెయిం ఉండదని దయచేసి గమనించగలరు. కంపెనీ నుండి ఎన్‌టైటిల్‌మెంట్ లేఖ పొందిన తరువాత నిర్ణీత ఫారం ఐఇపిఎఫ్-5 ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేయుట ద్వారా ఐఇపిఎఫ్ అథారిటీ నుండి వాటాలు మరియు డివిడెండ్‌ను సంబంధిత వాటాదారులు క్లెయిం చేసుకోవచ్చుని గమనించగలరు.

పై విషయంలో ఏమేని విచారణ కొరకు, దయచేసి కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్, మెసర్స్ కెఫిన్ టెక్నాలాజీస్ లిమిటెడ్, సెలెనియం టవర్ బి, ప్లాట్ నెం.లు 31-32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500032, ఫోన్ నెం: +9140-67162222, ఇ-మెయిల్: einward.ris@kfintech.com వారిని వాటాదారులు సంప్రదించవచ్చు.

For Power Mech Projects Limited
సం/-
మోహిత్ కుమార్ ఖండేల్వాల్
కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-10-2023

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ HDFC BANK
బ్రాంచి: నాల్గవ అంతస్తు, కృషె సఫైర్, ఎంఎస్ఆర్ బ్లాక్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, మాధాపూర్, హైదరాబాద్-500081.
CIN L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే క్రింది సంతకందారు హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి, ఇందు జాబితాలోని రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులను దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం, సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల గతంలో తెలిసిన చిరునామాల ఆవరణల వద్ద నోటీసు అతికించుట జరిగింది. సదరు నోటీసుల కాపీలు క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటాయి మరియు సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు అవసరమైనచో, క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున పనివేళల్లో సదరు కాపీలను సేకరించవచ్చును.

పై దానిననుసరించి, ఇందుమూలంగా మరోసారి సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులకు ప్రకటన ఇవ్వడమేమనగా, హెచ్‌డిఎఫ్‌సి నకు ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల్లోగా ఇందు దిగువ వారి పేర్లకు ఎదురుగా పేర్కొనబడిన మొత్తాలను కాలం(సి)లో దిగువ పేర్కొనబడిన సదరు తేది నుండి చెల్లింపు తేది/రియలైజేషన్ వరకు సదరు డిమాండ్ నోటీసుల్లో వివరించినట్లు వార్షికానికి 18%తో తదుపరి వడ్డీతోపాటు సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడిన ఏదేని రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు/వ్రాతలుతో చదువుకోగలరు. రుణాన్ని తిరిగి చెల్లించుటకుగాను హామీగా సదరు రుణగ్రహీతలచేత దిగువ సెక్యూర్డ్ అసెట్స్‌ను హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ కు తాకట్టుపెట్టబడినవి. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పేరు	పూర్తి బకాయి మొత్తాలు	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ
(a)	(b)	(c)	(d)	(e)
1	శ్రీ బదావత్ కిరణ్ కుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి ఆర్. సక్కుబాయి (సహ-రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.8,77,752/- (రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల యాభై రెండు మాత్రమే)	26 సెప్టెంబర్ 2023	మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, బాలానగర్ మండలం, ఓల్డ్ బోయిన్‌పల్లి గ్రామం వద్దగల "శ్రీ కీర్తన అపార్టుమెంట్స్" యొక్క సర్వే నం.45 లో ప్లాట్ నం.లు 37&38 పై 13.00చ.గ.లు లేదా 10.86చ.మీ.లు (775చ.గ.లకుగాను) విస్తీర్ణంతో విడదీయలేని స్థల భాగంతోపాటు 550చ.అ.లు లేదా 51.09చ.మీ.ల నిర్మాణ ఏరియాతో మున్సిపల్ నం.8-7-161/303 (పిటిన్ నం.1140602716)తో (రెండవ అంతస్తులోని) ఫ్లాట్ నం.303 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.301, దక్షిణం: ఫ్లాట్ నం.304, తూర్పు: ఖాళీ జాగా, పడమర: లిఫ్ట్, డక్& లాబీ.
2	శ్రీ కొండపల్లి రాకేశ్ కుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి వి. అనుష్యా (సహ-రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.55,24,879/- (రూపాయలు యాభై ఐదు లక్షల ఇరువై నాలుగు వేల ఎనిమిది వందల డెబ్బై తొమ్మిది మాత్రమే)	26 సెప్టెంబర్ 2023	మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, టి.ఎస్. గండిమైసమ్మ మండలం, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ వద్దగల సర్వే నం.లు149/ఏ & 150/సి లో "శ్రీసాయి నిలయం" గా పేరుగల కాంప్లెక్స్ లో (888.66చ.గ.లకుగాను) 46చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు 100చ.అ.ల కార్‌పార్కింగ్ మరియు (ఉమ్మడి ఏరియాతో కలిపి) 1233చ.అ.ల నిర్మాణ ఏరియాతో 1వ అంతస్తులోని ఫ్లాట్ నం.104 మొత్తం మరియు సరిహద్దులు: ఫ్లాట్ నం.104 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.103, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.
3	శ్రీ శ్రీకాంత్ సూనెముంతల (రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.22,32,373/- (రూపాయలు ఇరువై రెండు లక్షల ముప్పై రెండు వేల మూడు వందల డెబ్బై మూడు మాత్రమే)	26 సెప్టెంబర్ 2023	రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ గ్రామపంచాయతి, హెచ్/ఓ నాగారం గ్రామం, దమ్మాయిగూడ వద్దగల సర్వే నం.లు575, 576, 578, 579 & 582 లో 1050చ.అ.లు కలిగియున్న పూర్తి విస్తీర్ణం 155.6చ.గ.లు లేదా 130.0చ.మీ.లు, ప్లాట్ నం.332 తూర్పు భాగం, విస్తీర్ణం 97.3చ.గ.లు మరియు ప్లాట్ నం.234 పడమర భాగం పై నివాసిత ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.339& 218, తూర్పు: ప్లాట్ నం.234 పార్ట్, పడమర: ప్లాట్ నం.332 పార్ట్.
4	శ్రీ అనుముల కొండల్ రెడ్డి (రుణగ్రహీత) మరియు శ్రీమతి దుప్పారు శ్రావణి (సహ-రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.2,69,45,968/- (రూపాయలు రెండు కోట్ల అరువై తొమ్మిది లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల అరువై ఎనిమిది మాత్రమే)	25 సెప్టెంబర్ 2023	రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్, శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామం వద్దగల సర్వే నం.31 యొక్క నిర్మాణ భాగం, ప్లాట్ నం.ఇ-27 మరియు ఆవరణ నం.1-60/8/6/ఇ-27 తో ప్లాటు విస్తీర్ణం 338.33చ.గ.లు లేదా 282.84చ.మీ.ల ల్యాండ్ పై 3247.38చ.అ.లు లేదా 301.69 చ.మీ.ల నిర్మాణ ఏరియాతో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు, భవనము కలిగియున్న ఇంటి నం.1-60/8/6/ఇ-27 (పిటిన్ నం.1119959491)తో ఇల్లు మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.32, దక్షిణం: ప్లాట్ నం.ఇ-26, తూర్పు: పొరుగువారి ల్యాండ్, పడమర: 40' వెడల్పు రోడ్డు.
5	శ్రీ నవీన్ కుమార్ సంగండియిల్ (రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.22,95,141/- (రూపాయలు ఇరువై రెండు లక్షల తొంభై ఐదు వేల మూడు ఒక వంద నలభై ఒకటి మాత్రమే)	25 సెప్టెంబర్ 2023	రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలోని వంపుగూడ, లక్ష్మీనగర్ యొక్క బ్లాక్ నం.3 వద్దగల సర్వే నం.97 యొక్క భాగం మరియు సర్వే నం.96/1 భాగంలో 7623చ.గ.లకుగాను 47.7చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు పార్కింగ్ ఏరియాలో ఉమ్మడి ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ స్లాట్‌తోసహా 1590చ.అ.లు లేదా 147.71చ.మీ.ల నిర్మాణ ఏరియాతో "రామ్‌బాగ్" యొక్క నాల్గవ అంతస్తులోని నం.417 గల నివాసిత ఫ్లాట్ మొత్తం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.
6	శ్రీ మోహంతి సంతోష్ కుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి కోరి కవిత (సహ-రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.22,70,963/- (రూపాయలు ఇరువై రెండు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల అరువై మూడు మాత్రమే)	26 సెప్టెంబర్ 2023	ఎస్ఆర్‌ఓ ఉప్పల్ పరిధిలో పూర్తి ఆవరణగల తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలో ఉప్పల్ మండలం, మీర్‌పేట్ గ్రామం, అన్నపూర్ణ కాలనీ వద్దగల సర్వే నం.61 లో ప్లాట్ నం.11 పై నిర్మించిన 37చ.గ.లు లేదా 30.93చ.మీ. (320చ.గ.లకు గాను) విస్తీర్ణపు ఉమ్మడి ఏరియాతో సహా విడదీయలేని స్థలభాగం, 800చ.అ.లు లేదా 74.32చ.మీ.ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు లో మున్సిపల్ నం.5-1-78/2/102, (పిటిన్ నం.1010505246)తో నివాసిత ఫ్లాట్ నం.102 మొత్తం మరియు సరిహద్దులు: ల్యాండ్‌కు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.18, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.10, పడమర: ప్లాట్ నం.12. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: పోర్షన్ నం.5-1-78/2/103, దక్షిణం: పోర్షన్ నం.5-1-78/2/101, తూర్పు: 3' వెడల్పు బాల్కనీ, పడమర: ఓపెన్ టు స్కై.
7	శ్రీ హీరేకర్ ప్రశాంత్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి గోగికార్ శ్వేత (సహ-రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.11,31,588/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఒక వేల ఐదు వందల ఎనభై ఎనిమిది మాత్రమే)	25 సెప్టెంబర్ 2023	తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి పరిధిలో కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామం, ఎస్ఆర్ నాయక్ నగర్ వద్దగల సర్వే నం.273 నుండి 275& 277(పార్ట్) (బ్లాక్ నం.5 ద్వారా కవరుచేయబడినది)లో ప్లాట్ నం.237 పై "రాజ్‌వంశి రెసిడెన్సీ" కమర్షియల్ బిల్డింగ్‌లో 267.0చ.గ.లుకుగాను 30.0చ.గ. విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు (ఉమ్మడి ఏరియాతో కలిపి) 700.0చ.అ.లు లేదా 65.03చ.మీ.ల ప్లింత్ ఏరియాతో డోర్ నం.5-237/102 (పిటిన్ నం.1150403214), మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.102 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.103, దక్షిణం: ఫ్లాట్ నం.101, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.
8	శ్రీ వి. శ్రీనివాస రావు (రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.11,03,124/- (రూపాయలు పదకొండు లక్షల మూడు వేల ఒక వంద ఇరువై నాలుగు మాత్రమే)	25 సెప్టెంబర్ 2023	పెద్ద అంబర్‌పేట్ వద్ద సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో రిజిస్టర్డు మరియు రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం, కోహెడ గ్రామం& గ్రామపంచాయతి వద్దగల సర్వే నం.లు457/పి& 458/పి లో 403చ.గ.లు లేదా 336.94చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.136తో ఖాళీ స్థలము పై ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 33అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.137, తూర్పు: 33అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం. 139.
9	శ్రీ తుతిక గిరిబాబు (రుణగ్రహీత) మరియు శ్రీమతి తుతిక అరుణ (సహ-రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.58,11,107/- (రూపాయలు యాభై ఎనిమిది లక్షల పదకొండు వేల ఒక వంద ఏడు మాత్రమే)	25 సెప్టెంబర్ 2023	రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం వద్దగల "వర్ధమాన ఎంక్లేవ్" యొక్క గేటెడ్ కమ్యూనిటీలో నిర్మించిన సర్వే నం.498 లో (ఎక.10-13గుంటలకుగాను) 34చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని ల్యాండ్ భాగంతోపాటు (ఉమ్మడి ఏరియా మరియు ఒక కార్‌పార్కింగ్‌తోసహా) 1143చ.అ.లు లేదా 106.19చ.మీ.ల నిర్మాణ ఏరియాతో బ్లాక్ నం.6 లో (రెండవ అంతస్తులో) ఫ్లాట్ నం.201 మొత్తం మరియు సరిహద్దులు: పూర్తి ల్యాండ్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి గోడ, దక్షిణం: సర్వే నం.499 (బాలకృష్ణ నగర్), తూర్పు: ప్రస్తుతమున్న బిటి రోడ్డు, పడమర: సాయిబాబా టెంపుల్& చిత్తారమ్మ టెంపుల్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.201 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై/ ఫ్లాట్ నం.202, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై/ ఫ్లాట్ నం.బి-7.
10	శ్రీ కొమ్ము కృష్ణపాల్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి కొమ్ము జయంతి (సహ-రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.7,96,015/- (రూపాయలు ఏడు లక్షల తొంభై ఆరు వేల పదిహేను మాత్రమే)	26 సెప్టెంబర్ 2023	తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మండలం, దబీర్‌పూర్ గ్రామం& గ్రామపంచాయతి వద్దగల సర్వే నం.784 లో 100.00చ.గ.లు లేదా 83.6చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.51 పై ఇల్లు మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.53, తూర్పు: ప్లాట్ నం.52, పడమర: 25' వెడల్పు రోడ్డు.
11	శ్రీమతి సాయిని రవిచందర్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి లక్ష్మిబాయి సాయిని (సహ-రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.23,27,258/- (రూపాయలు ఇరువై మూడు లక్షల ఇరువై ఏడు వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే)	26 సెప్టెంబర్ 2023	సికింద్రాబాద్ లోని న్యూ మెట్టుగూడ వద్ద సర్వే నం.755 లో గల పూర్తి విస్తీర్ణం 250చ.గ.లు లేదా 209చ.మీ.ల, ప్లాట్ నం.80 పై మున్సిపల్ ఇంటి నం.12-7-89/ 2 గల ఆవరణలో 4/6వ విడదీయలేని భాగం, హక్కులు& టైటిల్ మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారు, తూర్పు: ఇ.నం.12-7-89/1, పడమర: ఇ.నం.12-7-89/3.
12	శ్రీ విషాల్ వరుద్కర్ (రుణగ్రహీత)	31 ఆగస్టు 2023 నాటికి రూ.28,48,634/- (రూపాయలు ఇరువై ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల ఆరు వందల ముప్పై నాలుగు మాత్రమే)	05 అక్టోబర్ 2023	రిజియన్ జిల్లా రంగారెడ్డి జిల్లా, ఖుత్బుల్లాపూర్ సబ్-డిస్ట్రిక్ట్, జిహెచ్ఎంసి పరిధిలో, ఖుత్బుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, జీడిమెట్ల గ్రామం, బ్లాక్-2, సర్వే నం.70/ఎ, "అవర్ హెరామ్స్" పేరుగల అపార్టుమెంట్ ఫ్లాట్ నం.లు11పార్ట్ (తూర్పు వైపు భాగం), 17 పార్ట్ (ఉత్తరం వైపు భాగం) పై 828.00చ.గ.లకుగాను 40.00చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు స్టిల్ట్ ఫ్లోర్‌లో 120చ.అ.ల ఒక కార్ పార్కింగ్ ఏరియాతోపాటు 1,135చ.అ.లు లేదా 105.44చ.మీ.లు (ఉమ్మడి ఏరియాతో కలిపి) విస్తీర్ణపు ప్లింత్ ఏరియాతో ఐదవ అంతస్తులోని ఫ్లాట్ నం.503 మొత్తం.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు చెల్లింపు/రియలైజేషన్ తేదీ వరకు వర్తించబడు వార్షికానికి 18% తదుపరి వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో పై చెప్పినట్లు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ఖర్చులు& కన్సిక్వెన్సెస్‌గా సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పూర్తి బాధ్యతపైననే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించదు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తుల పై చర్యలు తీసుకొంటుంది.

సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు సదరు చట్టం క్రింద హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ యొక్క వ్రాతపూర్వక ముందస్తు అనుమతిలేనిదే అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై చెప్పిన సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తులను బదిలీచేయలేరు. ఈ చట్టం లేదా దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క నియమాలలో ఎవరైనా ఉల్లంగించినట్లైతే, చట్టం క్రింద ఇవ్వబడినట్లుగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 13.10.2023
ప్రదేశం: హైదరాబాద్
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరఫున
సం/-
అధీకృత అధికారి
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబయి-400020.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది)
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 7వ అంతస్తు, హ్యారింగ్‌టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000/ ఫ్యాక్స్ : +91 44 4564 4022.
అధీకృత అధికారి: శ్రీ. శివ్‌కాంత్ తివారి/ సంప్రదించు నెంబరు: 7004073072.

అనుబంధం-4-A (రూల్ 8(6) ప్రొవిజన్ చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినది, దానిని 1) శ్రీ.అద్దు శ్రావణ్ కుమార్, 2) శ్రీమతి అద్దు శ్రీవిద్య, 3) శ్రీ.అద్దు శ్రావణ్ కుమార్, 4) అద్దు శ్రీవిద్య నుండి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ వారికి బకాయి ఉన్న 22.01.2023 నాటికి రూ.21,93,597/- (రూపాయలు ఇరవైఒక లక్షల తొంభైమూడు వేల ఐదువందల తొంభై ఏడు మాత్రమే) యొక్క రికవరీ కొరకు "ఎక్కడఎలా ఉన్నది మరియు అక్కడఅలాగే ప్రాతిపదికన" 30.10.2023న విక్రయించబడును. రిజర్వు ధర రూ.17,82,000/- (రూపాయలు పదిహేడు లక్షల ఎనభైరెండు వేలు మాత్రమే) మరియు ధరావత్తు రూ.1,78,200/- (రూపాయలు ఒకలక్ష డెబ్బైఎనిమిది వేల రెండు వందలు మాత్రమే)గా ఉంటుంది.

తాకట్టు ఆస్తి యొక్క వివరణ

సబ్ రిజిస్ట్రార్ సరూర్‌నగర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధిలోని సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, గడ్డిఅన్నారం గ్రామం, ప్రభాత్‌నగర్ వద్దగల సర్వే నెం.123లోనిప్లాట్ నెం.41& 42పై 629.00చ.గ.లకుగాను 18 చ.గ.లు లేదా 15.04 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా 550.00చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న "డ్రీమ్ హోమ్ ప్రభాత్ టవర్స్"లో ఇంటి నెం.13-1-21/4 (న్యూ), (పాత ఇ.నెం.1-21/4), (పిటిఐఎన్ నెం.1039900440), గ్రౌండ్ ఫ్లోర్‌లో యూనిట్ నెం.జి-4 మొత్తం కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పూర్తి స్థలానికి సరిహద్దులు: ఉత్తరం:రోడ్డు, దక్షిణం: రోడ్, తూర్పు: పొరుగువారి ప్లాట్ నెం.40, పడమర: రోడ్డు.
ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా., www.idfcfirstbank.com లో ఇవ్వబడిన లింక్‌ను పరిశీలించండి.

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
తేది: 14-10-2023

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీసు: 10-3-5/1, 2వ అంతస్తు, లక్ష్మీ ప్లాజా, మీనాక్షి నర్సింగ్ హోమ్ ప్రక్కన, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026.

(రూల్-8(3)) స్వాధీనతా ప్రకటన

గమనిక: ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది ఎన్‌సిఎల్‌టి, చెన్నై ప్రకారం, "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో అమల్గామేట్ చేయబడినది. తదుపరిగా, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరును ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది 13.11.2022 ఆధారంగా 30.11.2022 నాటి నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్చబడినది.

ఏదైతే, క్రింది సంతకందారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిగా సదరు చట్టం & రూల్స్‌లోని సెక్షన్ 14 క్రింద మల్కాజిగిరి వద్ద గౌరవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారిచే ఆమోదించిన ఉత్తర్వును అనుసరించి దిగువ వివరించిన ఆస్తులను 9 అక్టోబర్, 2023 తేదీన భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) వనితా వాణి కొట్టే, భర్త జి.జాన్సన్, వయస్సు సుమారు 47 సం॥లు, వృత్తి : మెసర్స్ ఎస్. ఎస్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, నివాసం: ఇ.నెం.2-3-482/ 4, ఫ్లాట్ నెం.103, స్ట్రీట్ నెం. 6, అల్కాపురి బస్ స్టాప్ ఎదురుగా, లలిత నగర్ కాలనీ, నాగోల్, సరూర్‌నగర్(మం), రంగారెడ్డి జిల్లా-500068. ఫోన్: 9505541625. 2) జి.జాన్సన్, తండ్రి సుభామణి, వయస్సు సుమారు 54 సం॥లు, నివాసం: ఇ.నెం.2-3-482/4, ఫ్లాట్ నెం. 103, స్ట్రీట్ నెం. 6, అల్కాపురి బస్ స్టాప్ ఎదురుగా, లలిత నగర్ కాలనీ, నాగోల్, సరూర్‌నగర్ (మం), రంగారెడ్డి జిల్లా-500068. ఫోన్: 9440485434. 3) పి. శ్రీధర్, తండ్రి వెంకట నాగభూషణం, వయస్సు సుమారు 36 సం॥లు., నివాసం: ఫ్లాట్ నెం. 170/డి, మంగాపురం కాలనీ, హౌసింగ్ బోర్డ్, మౌలాలి ఆర్టీ, మల్కాజిగిరి(మం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా-500040. 2వ చిరునామా: డోర్ నెం.3-104/డి, జెడ్‌పిహెచ్ స్కూల్ దగ్గర, వంద్రాల, మైలవరం, కృష్ణా జిల్లా-521230. ఫోన్: 7337482233.	రూ.65,19,545./- (రూపాయలు అరవైఐదు లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల నలభై ఐదు మాత్రమే), తదుపరి వడ్డీతో పాటు రుణం ఖాతా నెం: MRD-PLTF 1805250001 యొక్క రిఫరెన్స్ క్రింద డిమాండు నోటీసు తేదీ: 11-05- 2022

వార్డు నెం.2, బ్లాక్ నెం.4, లలితానగర్ కాలనీ, నాగోల్ గ్రామం, జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధి, ఉప్పల్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లాగాతెలిసినది), తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.97లోగల 200చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.103 (వెస్టర్న్ పార్ట్) మొత్తం భాగం మరియు సరిహద్దులు దిగువ విధంగా కలవు: తూర్పు: ప్లాట్ నెం.103 (ఈస్టర్న్ పార్ట్), పడమర: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.204, ఉత్తరం: 30" వెడల్పు రోడ్డు.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధమైన భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: మల్కాజిగిరి
తేది: 09-10-2023
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ Piramal Capital & Housing Finance
(గతంలో డిహెచ్ఎఫ్ఎల్)
CIN : L65910MH1984PLC032639
రిజిస్టర్డు ఆఫీసు: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, అమిటి బిల్డింగ్, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబయి-400070.

అనుబంధం 4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)

ఏదైతే, క్రింది సంతకందారులు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని దిగువ రుణగ్రహీత(లు)/హామీదారులకు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలకుప్రకటన ఇవ్వడమేమనగాసెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటు క్రింది సంతకందారులు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరుచు కోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానికాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గతంలో డిహెచ్ఎఫ్ఎల్ వారికి దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటాయని తెలపడమైనది.

క్ర. సం	రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1.	APPID & UNI CODE:-01033591 & 11500000985 బ్రాంచ్ పేరు:-సంగారెడ్డి చంద్రయ్య తలారి ఎల్ఐజి-20, ఇ.నెం.7-26, ఏపిహెచ్‌బి కాలనీ, విద్యా నగర్ రోడ్ నెం.7 దగ్గర, పెప్సీ కంపెనీ ఎదురుగా, పోతిరెడ్డిపల్లి గ్రామం & జి పి, ఎదురుగా, సంగారెడ్డి మండలం, మెదక్, తెలంగాణ- 502001 చంద్రయ్య తలారి కౌంటర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, చేవెళ్ల గ్రామం, చేవెళ్ల మండలం, ఆంధ్రా బ్యాంక్ రోడ్, చేవెళ్ల రంగారెడ్డి తెలంగాణ- 501503 చంద్రయ్య తలారి ఎల్ఐజి-20, ఫేజ్-1, ఇ.నెం.7-26, పోతిరెడ్డిపల్లి, పెప్సీ కంపెనీ ఎదురుగా, సంగారెడ్డి మెదక్ తెలంగాణ 502001 వర లక్ష్మి తలారి ఎల్ఐజి-20, ఫేజ్-1, ఇ.నెం.7-26, పోతిరెడ్డిపల్లి, పెప్సీ కంపెనీ ఎదురుగా, సంగారెడ్డి మెదక్ తెలంగాణ 502001	ఎల్ఐజి-20, ఇ.నెం.7-26, ఏపిహెచ్‌బి కాలనీ, విద్యా నగర్ రోడ్ నెం.7 దగ్గర, పెప్సీ కంపెనీ ఎదురుగా, పోతిరెడ్డిపల్లి గ్రామం& జి పి, ఎదురుగా, సంగారెడ్డి మండలం, మెదక్, తెలంగాణ-502001 మరియు సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం.19 ఎల్ఐజి, దక్షిణం: ఇ.నెం.21 ఎల్ఐజి, తూర్పు: రోడ్డు, పడమర: ఇ.నెం.05 ఎల్ఐజి.	30 జనవరి, 2023 రూ.4,24,091/-	11 అక్టోబర్, 2023
2.	UNI CODE:- M0070014 బ్రాంచ్ పేరు:-హైదరాబాద్ కె. సుధాకర్ రెడ్డి (రుణగ్రహీత) నివాస చిరునామా: ఫ్లాట్ నెం.202, శ్రీ లక్ష్మి రెసిడెన్సీ, సుచిత్రా బ్యాక్ సైడ్ యాంటియా, హైదరాబాద్-500055. కె. సుధాకర్ రెడ్డి (రుణగ్రహీత) కార్యాలయ చిరునామా: సుచిత్ర జంక్షన్ షాప్ నెం 403, జయభారతి మీడోస్, కుత్బుల్లాపూర్, సుచిత్ర జంక్షన్, కుత్బుల్లాపూర్ 500055 కె. సుధాకర్ రెడ్డి (రుణగ్రహీత) ఆస్తి చిరునామా: ఫ్లాట్ నెం.719, సర్వే నెం.93, 94, 96, 99, 102, 107& 109, పద్మా నగర్ కాలనీ-2, కుత్బుల్లాపూర్ గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం మరియు మునిసిపాలిటీ, (జిహెచ్ఎంసి), రంగా రెడ్డి జిల్లా-500055 జి.ప్రవల్లిక కేంత (సహ-రుణగ్రహీత) ఫ్లాట్ నెం.202, శ్రీ లక్ష్మి రెసిడెన్సీ, సుచిత్రా బ్యాక్ సైడ్ యాంటియా, హైదరాబాద్-500 055.	పద్మా నగర్ కాలనీ-2, కుత్బుల్లాపూర్ గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం మరియు మునిసి పాలిటీ, (జిహెచ్ఎంసి), రంగా రెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.93, 94, 96, 99, 102, 107& 109 లోని 500.00చ.గల విస్తీర్ణపు ఫ్లాట్‌నెం.719 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.720, దక్షిణం: ఫ్లాట్ నెం.718, తూర్పు: 30' వెడల్పురోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.705.	10 జనవరి, 2023 రూ.54,57,780/-	10 అక్టోబర్, 2023
3.	UNI CODE:- 08500005345 బ్రాంచ్ పేరు:-హైదరాబాద్-కూకట్‌పల్లి మూసా షేక్, ఇ.నెం.6-6-55/5/ఏ, 1' అంతస్తు రాజు కాలనీ, బాలానగర్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500047. మూసా షేక్, ఇ.నెం.10-1-63, ఫ్లాట్ నెం.29, సర్వే నెం.5, జవహర్ నగర్, ఫతే నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500018. మూసా షేక్, ఇ.నెం.10-1-4, ఫతేనగర్, బాలానగర్, రైల్వే గేట్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500018 షబ్నం, ఇ.నెం.6-6-55/5/ఏ, 1' అంతస్తు రాజు కాలనీ, బాలానగర్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500047.	ఇ.నెం.10-1-63, ఫ్లాట్ నెం.29, సర్వే నెం.5, జవహర్ నగర్, ఫతే నగర్ గ్రామం, కూకట్‌పల్లి సర్కిల్, హైదరాబాద్, తెలంగాణ-500018.	29 మే, 2023 రూ.28,55,009/-	11 అక్టోబర్, 2023

ప్రదేశం: పోతిరెడ్డిపల్లి, కుత్బుల్లాపూర్, ఫతేనగర్
తేది: 11-10-2023, 10-10-2023, 11-10-2023
(అధీకృత అధికారి)
పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది

ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ RBL BANK
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 1వ లేన్, షాపూరి, కొల్హాపూర్-416001, మహారాష్ట్ర.
బ్రాంచ్ ఆఫీసు: అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, హన్సలాయ బిల్డింగ్ 15, బరఖాంబ రోడ్, న్యూ ఢిల్లీ-110001

అనుబంధం-4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం (54ఆఫ్ 2002) (చట్టం) మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతూ మెసర్స్ చాముండి కన్‌స్ట్రక్షన్ (భాగస్వామ్య సంస్థ) ("రుణగ్రహీత") శ్రీ ఎం.నాగేశ్వర రావు మరియు శ్రీమతి మంచాల వెంకట రమణ ("హామీదారులు")/తాకట్టుదారు) వారికి 28-02-2022 నాటికి బకాయిఉన్న రూ.5,57,45,356.10 (రూపాయలు ఐదు కోట్ల యాభై ఏడు లక్షల నలభై ఐదు వేల మూడు వందల యాభై ఆరు మరియు పది పైసలు మాత్రమే) దానిపై కాంట్రాక్చువల్ రేటు వద్ద వడ్డీతో, రూ.2,05,79,130 (రూపాయలు రెండు కోట్ల ఐదులక్షల డెబ్బై తొమ్మిదివేల ఒకవంద ముప్పై మాత్రమే) (డిమాండ్ నోటీసులో పేర్కొనట్లుగా మరియు ఔట్‌లైన్ చేసినట్లుగా) మొత్తాల రెండు ప్రస్తుతమున్న బ్యాంకు గ్యారంటీలకు రిటర్న్ చేయాల్సిందిగా కోరుతూ 4 మార్చి, 2022 తేదీన డిమాండ్ నోటీసు పంపడం జరిగింది.

ప్రస్తుతమున్న బ్యాంక్ గ్యారంటీలకు రిటర్న్ మరియు బకాయిఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/ హామీదారు(లు)/తాకట్టుదారు(లు) విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత/ హామీదారు/ తాకట్టుదారులకు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సిఆర్ఎల్.ఎంపి.నెం.1361 ఆఫ్ 2023లో 17వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, హైదరాబాద్‌చే ఆమోదించిన తేది.06.10.2023నాటి ఉత్తర్వును అనుసరించి, నియమించబడిన అడ్వకేట్ కమీషనర్ శ్రీమతి ఎల్.మనిశాహోస్ వారు దిగువ పేర్కొన్న ఆస్తిని భౌతికంగా స్వాధీనంలోకి తీసుకున్నారు మరియు 10 అక్టోబర్, 2023న వాటిని క్రింది సంతకందారునికి ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా అప్పగించారు.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారు సదరు ఆస్తిని 10 అక్టోబర్, 2023న స్వాధీనంలోకి తీసుకున్నారు. గతంలో, దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా దిగువ పేర్కొన్న విధంగా గౌరవ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ పైల్ పై ఎస్ఏ నెం.01 ఆఫ్ 2023లోని ఐఏ నెం.02 ఆఫ్ 2023లో జారీ చేసిన ఆదేశాల సమ్మతి ప్రకారం 4 జనవరి, 2023 తేదీనస్వాధీనం చేసుకున్నారు.

ఇందుమూలంగా రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారులకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు, సదరు ఆస్తి ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుందని తెలియజేయనైనది. మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ వారికి బకాయిఉన్న 31.07.2023 నాటికి రూ.7,73,13,682.26 (రూపాయలు ఏడు కోట్ల డెబ్బైమూడు లక్షల పదమూడు వేల ఆరువందల ఎనభైర ఎండు & ఇరవై ఆరు పైసలు మాత్రమే) కాంట్రాక్చువల్ రేటు (పూర్తి చెల్లింపు మరియు/లేదా రియలైజేషన్ వరకు) తో వడ్డీతోకలిపి మరియు రూ.1,02,89,565/- (రూపాయలు ఒకకోటి రెండు లక్షల ఎనభైతొమ్మిది వేల ఐదువందల అరవైఐదు మాత్రమే)కు మొత్తాల బిజి నెం.బిబిజిబి00911400010గల ఒక ప్రస్తుతమున్న బ్యాంకు గ్యారంటీ కలిపి ఉంటుంది.

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13యొక్క ఉప-సెక్షన్ (8) నియామల క్రింద రుణగ్రహీత/ హామీదారులు/తాకట్టుదారుల శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు.

ఖాతా పేరు రుణగ్రహీత, హామీదారు(లు) మరియు తాకట్టుదారుల మరియు చిరునామా	డిమాండ్ నోటీసు తేది	బకాయి ఉన్న మొత్తం (రూ.ల్లో)	భౌతిక స్వాధీనతా తేది
1) మెసర్స్ చాముండి కన్‌స్ట్రక్షన్ (దీని పార్ట్‌నర్స్ ద్వారా) శ్రీ ఎం.నాగేశ్వర రావు మరియు శ్రీమతి మంచాల వెంకట రమణ (రుణగ్రహీత& హైపొథికేటర్), ఫ్లాట్ నెం.101, శ్రీ సాయి అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.5, స్ట్రీట్ నెం.9, సెహ్రా నగర్, వెస్ట్ మారెడుపల్లి, సికింద్రాబాద్-500026. 10-1-214/ఏ1, ఏ2, సాయి నివాస్, మూడో అంతస్తు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన, వెస్ట్ మారెడుపల్లి, సికింద్రాబాద్-500026. 10-02-28, ఫ్లాట్ నెం.102, ఫ్లాట్ నెం.501& 502, అక్షత్ రెసిడెన్సీ, వెస్ట్ మారెడుపల్లి, సికింద్రాబాద్-500026. 2) శ్రీ ఎం.నాగేశ్వర రావు (మేనేజింగ్ పార్ట్‌నర్& హామీదారులు మరియు తనఖాపెట్టినవారు), 10-02-28, ఫ్లాట్ నెం.102, ఫ్లాట్ నెం.501& 502, అక్షత్ రెసిడెన్సీ, వెస్ట్ మారెడుపల్లి, సికింద్రాబాద్-500026. 3) శ్రీమతి మంచాల వెంకట రమణ (పార్ట్‌నర్, హామీదారులు మరియు తాకట్టుదారు), 10-02-28, ఫ్లాట్ నెం.102, ఫ్లాట్ నెం.501& 502, అక్షత్ రెసిడెన్సీ, వెస్ట్ మారెడుపల్లి, సికింద్రాబాద్-500 026.	04 మార్చి, 2022	31.07.2023 నాటికి రూ.7,73,13,682.26 (రూపాయలు ఏడు కోట్ల డెబ్బైమూడు లక్షల పదమూడు వేల ఆరువందల ఎనభైర ఎండు & ఇరవై ఆరు పైసలు మాత్రమే) రూ.1,02,89,565/- (రూపాయలు ఒకకోటి రెండు లక్షల ఎనభైతొమ్మిది వేల ఐదువందల అరవైఐదు మాత్రమే)కు ఒక ప్రస్తుతమున్న బ్యాంకు గ్యారంటీ మరియు కాంట్రాక్చువల్ రేటు (పూర్తి చెల్లింపు మరియు/లేదా రియలైజేషన్ వరకు) తో వడ్డీతోకలిపి.	10 అక్టోబర్, 2023

రెండు ప్రస్తుతమున్న బ్యాంకు గ్యారంటీలలో ఒకటి (డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా & ఔట్‌లైన్‌చేసినట్లుగా) రూ.1,02,89,565/-కు మొత్తాలకు బిజి నెం.బిబిజిబి00911400006 బెనిఫిషియరిచే ఇన్‌వోక్ చేయబడినది మరియు బాకీపడిన బకాయిలకు చేర్చబడినది. ఒకవేళ రెండవ ప్రస్తుతమున్న బ్యాంక్ గ్యారెంటీ రూ.1,02,89,565/- మొత్తాలకు బిజి నెం.బిబిజిబి00911400040 కూడా బెనిఫిషియరిచే ఇన్‌వోక్ చేయబడితే భవిష్యత్తులో, వాటిని బాకీపడిన బకాయిలకు చేర్చబడును.

స్థిరాస్తి యొక్క వివరాలు:

షేక్‌పేట్ గ్రామం& మండలం, హైదరాబాద్, ఆం.ప్ర ఇప్పుడు జూబ్లీహిల్స్, రోడ్ నెం.36, హైదరాబాద్‌గా తెలిసిన వద్దగల సర్వే నెం.120 (న్యూ) (పాత సర్వే నెం.403/1)లో ఫ్లాట్ నెం.1097పై జిహెచ్ఎంసి ఆవరణ నెం.8-2-293/82/ఏ/1097 కలిగిన కమర్షియల్ కాంప్లెక్స్/ బిల్డింగ్‌లో 1157చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 141.83చ.గ.లు లేదా 118.59చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహాసహా 1200చ.అ.లు (200చ.అ.ల చొప్పున) విస్తీర్ణపు 6 కార్ పార్కింగ్ స్పేస్ మరియు 4870.71చ.అ.ల (ఉమ్మడి ఏరియాతోకలిపి) 4870.71చ.అ.ల నిర్మితమైన ఏరియా కలిగియున్న "పూర్తి నాల్గవ అంతస్తు" కలిగిన ఆస్తి మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, మెట్లు & లిఫ్ట్, పడమర: ఓపెన్ టు స్కై.

తేది:10 అక్టోబర్, 2023
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
(ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్)

'స్మార్ట్' బెట్టింగ్..!





నేడు ఇండో- పాక్ క్రికెట్ మ్యాచ్‌పై రూ.కోట్లలో లావాదేవీలు

- ఐదు రాష్ట్రాల ఎన్నికలపై కూడా...
- స్మార్ట్‌ఫోన్లలోనే గుట్టుగా వ్యవహారం
- మాఫియా మాయలో యువత
- కోడ్‌ల ఆధారంగా నిర్వహణ
- అన్నింటికీ యాప్‌లు...
- ఆన్‌లైన్‌లోనే కార్యకలాపాలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వరల్డ్ కప్ క్రికెట్‌లో అత్యంత కీలకమైన ఇండో పాకిస్తాన్ మ్యాచ్ శనివారం అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌పై రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలు వేదికగా భారీగా బెట్టింగ్‌లు సాగుతున్నాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దానికి సంబంధించిన బెట్టింగ్‌లు కూడా సాగుతున్నాయి. ఆ రాష్ట్రాల వారీగా బెట్టింగ్ యాప్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ ఎన్నికల బెట్టింగ్ యాపుల్లోనూ భారీగా లావాదేవీలు కొనసాగుతున్నాయి. ఇటు క్రికెట్, అటు ఎలక్షన్... బెట్టింగ్ అంతా యాప్‌ల ఆధారంగానే నడుస్తోంది. బాల్ బాల్ బెట్టింగ్ మొదలు మ్యాచ్ ముగింపు వరకు ప్రతి మలుపుపై పందేలు నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. ఏ ఆటగాడు ఎన్ని పరుగులు చేస్తారు? తుది జట్టు ఎలా ఉంటుంది? ఏ బౌలర్ ఎన్ని రన్స్ ఇస్తారు..? ఇలా ప్రతి అంశంపైనా బెట్టింగ్‌ల నిర్వహణకు యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మరోవైపు ఎన్నికల బెట్టింగ్ యాప్‌లలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ఎన్ని సీట్లు వస్తాయి? తదితర అంశాలతో వీటిని రూపొందించారు. ఇదే అదనుగా బెట్టింగ్ మాఫియా పురి విప్పుతోంది. యువత స్మార్ట్‌ఫోన్లకు అతుక్కుపోతోంది. బెట్టింగ్ రాయుళ్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. అయాచిత సొమ్ముకు ఆశపడి పందేలు కాస్తున్నారు. బెట్టింగ్ మాఫియా వలలో సులువుగా చిక్కుకుంటున్నారు.

కోడ్‌లతో లావాదేవీలు

చాలా వరకు పందేలు కోడ్‌లతోనే నిర్వహిస్తున్నారు. గెలిచే జట్టును ఫ్లయింగ్, ఓడిన జట్టును ఈటింగ్, రూ.వెయ్యిని ఫింగర్, రూ.10 వేలను బోన్, రూ.లక్షను లెగ్ అని పిలుస్తారు. ఫోన్ పే, జీ పే ద్వారా నగదు లావాదేవీలు సాగిస్తున్నారు. ఖమ్మంలోని నిజాంపేట ప్రాంత వాసులు, రాజస్థానీ వ్యాపారులు, నగర శివారు ప్రాంతాల్లో అధికంగా క్రికెట్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, సత్తుపల్లి సింగరేణి బెల్ట్‌లో నేటి మ్యాచ్‌పై కోట్లలో పందేల లావాదేవీలు సాగుతున్నట్టు సమాచారం. ఇలా రాష్ట్రవ్యాప్తంగా కోట్లల్లోనే పందేలు నడుస్తున్నాయి. ఆన్‌లైన్‌లోనే బెట్టింగ్ కార్యకలాపాలు అధికంగా సాగుతూ ఉండటంతో పోలీసులు సైతం దీన్ని ఛేదించడం పెద్ద సవాల్‌గా మారింది.

హిడెన్ యాప్‌లే కీలకం

ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లలో క్రికెట్ బెట్టింగ్ యాప్‌లు అనేకం ఉన్నాయి. వీటిలో రూ.10వేల నుంచి బెట్టింగ్ చేసే వెసులుబాటు ఉంది. ఇవి చాలా వరకు హిడెన్ మోడ్‌లోనే ఉంటాయి. పోలీసులు తనిఖీ చేసినా ఈ యాప్‌లు కనిపించవు. ఒకప్పుడు పెద్ద నగరాలకు మాత్రమే బెట్టింగ్ విధానం ఉండేది. ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ల పుణ్యమా అని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బెట్టింగులు అధికంగా సాగుతున్నట్టు సమాచారం. ఆయా పట్టణాల్లోని శివారు ప్రాంతాలు, పందెంరాయుళ్ల కొన్ని లాడ్జీల్లో రూములు, అపార్ట్‌మెంట్‌లలో ఫ్లాట్లు అద్దెకు తీసుకుని యథేచ్ఛగా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలిసింది. హైవేల్లో దాబాల్లో సైతం పందెంరాయుళ్ల మకాం వేస్తున్నట్టు వినిపిస్తోంది. గ్రామాల్లో పొలాలు, చెరువు గట్లు, కొందరు ఇండ్లలోనే కాయ్ రాజా కాయ్ పందేలు నడుస్తున్నాయన్న ప్రచారం నడుస్తోంది.

పొలిటికల్ బెట్టింగ్ యాప్‌లు..

ఎన్నికల నేపథ్యంలో పొలిటికల్ బెట్టింగ్ యాప్‌లు సైతం అందుబాటులోకి వచ్చాయి. అయితే వీటిలో ప్రధానంగా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ఎన్ని సీట్లు సాధిస్తుంది? కాంగ్రెస్‌కు ఎన్ని సీట్లు వస్తాయి? బీఆర్ఎస్ ఎన్ని స్థానాలు దక్కించుకుంటుంది. ప్రధాన పార్టీల బలాబలాల పైన బెట్టింగులు సాగుతున్నాయి. ఇవి కాక ముఖ్యమైన నియోజక వర్గాలు.. వాటిలో అభ్యర్థులు గెలుపొందేవారు.. ఓడేవారు.. మెజారిటీలు.. ఇలా డిఫరెంట్.. డిఫరెంట్ బెట్టింగ్ లోకల్‌గా సాగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం నియోజక వర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరనే అంశం పైనా భారీగా బెట్టింగులు సాగుతుండటం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారు సైతం ఉమ్మడి జిల్లా ఎన్నికలు, తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై బెట్టింగులు కట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిసింది.

బాల్ బాల్‌కూ బెట్టింగ్..

మ్యాచ్ ప్రారంభానికి ముందు టాస్ గెలవడం నుంచి బాల్ బై బాల్, ఓవర్ బై ఓవర్ అంటూ తుది విజేత తెలిసే వరకు వివిధ రకాలుగా బెట్టింగ్‌కు దిగుతున్నారు. దీనికితోడు సెల్‌ఫోన్లలో అందుబాటులోకి వచ్చిన క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా మరికొందరు యథేచ్ఛగా జూదాలకు పాల్పడుతున్నారు. సులువైన సంపాదనే లక్ష్యంగా పందేలకు అలవాటు పడి చేతి చమురు వదిలించుకుంటున్నారు. చివరకు తమ కుటుంబాలను వీధిన పడేయడమే కాకుండా, ప్రాణాలు తీసుకునే దుస్థితికి చేరుకున్న ఉదంతాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నాయి. దీనిపై ఆశించిన రీతిలో పోలీసు నిఘాలు లేకపోవడం గమనార్హం.

2021 తెలుగు వర్సిటీ సాహితీ పురస్కారాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2021 ఏడాదికి సాహితీ పురస్కారాలను ప్రకటించింది. పద్యకవితా ప్రక్రియలో డాక్టర్ మాడుగుల అనిల్‌కుమార్ (శ్రీగిరిజా కళ్యాణం), వచన కవితా ప్రక్రియలో తండా హరీశ్‌గౌడ్ (ఇన్‌బాక్స్), బాలసాహిత్యంలో మాచిరాజు కామేశ్వరరావు(పాపిష్టిడబ్బు), కథానికా ప్రక్రియలో అలాడి శ్రీనివాస్ (ఎడారిపూలు), నవలా ప్రక్రియలో అట్టాడ అప్పలనాయుడు (బహుళ), సాహిత్య విమర్శలో కెపి అశోక్‌కుమార్ (తెలుగు నవల ప్రయోగవైవిధ్యం), నాటకం ఎస్‌డీవీ అజీజ్ (తుర్రెబాజ్‌ఖాన్), అనువాద సాహిత్యంలో స్వర్ణ కిలారి (లిప్తకాలపు స్వప్నం), వచన రచనల విభాగంలో కోడం పవన్‌కుమార్ (కరోనా లాక్‌డౌన్.360), రచయిత్రి ఉత్తమ గ్రంథం విభాగంలో విజయ భండారు (గణిక) గ్రంథాలు సాహితీ పురస్కారానికి ఎంపికయ్యాయని ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తంగెడ కిషన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని వర్సిటీ ప్రాంగణంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో పురస్కారాలను ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. పురస్కారంగా ఒక్కొక్కరికీ రూ.20,116 నగదు అందజేసి సత్కరిస్తామని తెలిపారు. సాధారణ పాఠకుల నుంచి కవులు, రచయితలు, విమర్శకులు, నాటకకర్తల నుంచి సూచనలు స్వీకరించి 2018, 2019, 2020 ఏడాదిలో వెలువడ్డ పుస్తకాలను సేకరించి న్యాయ నిర్ణేతలతో వివిధ దశల్లో పురస్కారాల ఎంపికను నిర్వహించామని వివరించారు.

ఒకచోట తండ్రి ... మరో చోట తల్లి..

- తమ పిల్లలకు విషమిచ్చి చంపి.. వారూ ఆత్మహత్య
- హైదరాబాద్‌లో ఒకే రోజూ రెండు విషాద ఘటనలు







నవతెలంగాణ-కంటోన్మెంట్/జూబ్లీహిల్స్

హైదరాబాద్‌లో ఒకే రోజు రెండు విషాద ఘటనలు చోటుచేసు కున్నాయి. కుటుంబకలహాలతో ఒక చోట ఓ తండ్రి తన ఇద్దరు కూతుళ్లకు నిద్ర మాత్రలు ఇచ్చి చంపి తానూ ఆత్మహత్య చేసుకోగా, మరో ఘటనలో ఓ తల్లి తన ఇద్దరు కొడుకులకు మానసిక ఎదుగులా సరిగా లేదని వారికి విషమిచ్చి చంపి తర్వాత తానూ ఉరేసుకుని చనిపోయింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఓల్డ్ బోయిన్‌పల్లి భవాని నగర్‌లో శ్రీకాంత్ చారి(42) తన భార్య అక్షయ, ఇద్దరు కూతుర్లు స్రవంతి(8) శ్రావ్య(7)తో కలిసి నివసిస్తున్నాడు. అతను వెండి షాపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే కొన్ని రోజుల నుంచి భార్య, భర్తల మధ్య ఆర్థిక విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శ్రీకాంత్ చారి గురువారం రాత్రి సైనైడ్ తీసుకొచ్చి నిద్రలో ఉన్న కూతుర్లు స్రవంతి, శ్రావ్యకు తాగించాడు. పిల్లలు చనిపోవడంతో సైనైడ్‌ను భార్యకు కూడా ఇవ్వబోయాడు. భార్య తప్పించుకుని కిందికి వెళ్లిపోవడంతో శ్రీకాంత్ దాన్ని సేవించి అక్కడికక్కడే చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటన.. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఓ తల్లి తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి చంపి తానూ ఆత్మహత్య చేసుకుంది. బోరబండ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపిన వివరాలు ప్రకారం బోరబండ పీఎస్ పరిధిలోని రాజ్ నగర్ కాలనీలో నివాసముండే జ్యోతి(32) ప్రభుత్వ స్కూల్ టీచర్‌గా బంజారాహిల్స్‌లో పనిచేస్తోంది. ఆమెకు ఐదేండ్ల క్రితం మేనబావ విజయ్ కుమార్‌తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు అర్జున్(4), ఆదిత్య(1). అయితే ఇద్దరు పిల్లల మానసిక ఎదుగుదలా సరిగ్గా లేదు. వివిధ హాస్పిటల్‌ల్లో చికిత్స చేయించినప్పటికీ కూడా ప్రయోజనం కలగలేదు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం జ్యోతి తన ఇద్దరు కుమారులకు పాలలో విషం కలిపి ఇచ్చి, వారు చనిపోయారని భావించి బెడ్‌రూమ్‌లో డోర్ పెట్టుకొని కిటికీకి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త విజయ్ కుమార్, కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి ముగ్గురు కూడా చనిపోయి ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని క్లూస్ టీంతో క్షుణ్ణంగా తనిఖీ చేయించి పాయిజన్ బాటిల్‌ను, విషపు పాలను సీజ్ చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. జ్యోతి తండ్రి వెంకటస్వామి ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మంత్రి వేముల మాతృమూర్తికి కన్నీటి వీడ్కోలు

- పుష్పాంజలి ఘటించిన సీఎం కేసీఆర్, మంత్రులు, పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ అంత్యక్రియలు శుక్రవారం వారి స్వగ్రామం నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక హెలికాప్టర్‌లో వేల్పూర్‌కు వచ్చి మంజులమ్మ భౌతికకాయంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. సీఎంతో పాటు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజ్య సభ సభ్యుడు జోగినపల్లి సంతోష్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జజాల సురేందర్, హన్మంతు షిండే, షకీల్, విద్యాసాగర్ రావు, పలువురు అధికారులు, రాష్ట్ర ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి పలువురు రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మెన్లు, ఎంపీ ధర్మపురి అరవింద్, తదితర ముఖ్య నాయకులు హాజరై నివాళి అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వేల సంఖ్యలో ప్రజలు వేముల కుటుంబం అభిమానులు అంత్యక్రియలకు హాజరయ్యారు. మంజులమ్మకు అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు.

పోటీపరీక్షల వాయిదాకు కేసీఆరే కారణం

- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను నిరుద్యోగులు బొందపెట్టాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో ఎన్నికల కోడ్ ఉంటుందని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలిపారు. పోటీ పరీక్షల వాయిదాకు సీఎం కేసీఆర్ వైఖరే కారణమని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-1 రద్దు, గ్రూప్-2, డీఎస్సీ పరీక్షలు ఇప్పుడు వాయిదా పడ్డాయని గుర్తు చేశారు. తొమ్మిదేండ్లుగా మెగా డీఎస్సీ నిర్వహించాలని కోరినా పట్టించుకోకుండా ఎన్నికల ముందు తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. ఉద్యోగ నియామకాల పట్ల కేసీఆర్ వ్యవహరించిన తీరును ఇప్పటికైనా నిరుద్యోగులు గుర్తించాలని కోరారు. ఎన్నికల కోసం ఏడాది ముందు నుంచి సన్నద్ధమయ్యే సీఎం కోడ్ రాకముందు నియామకాల ప్రక్రియను సక్రమంగా చేపట్టాలన్న శ్రద్ధ లేకపోవడం నిరుద్యోగులంటే ఎంత వివక్ష ఉందో అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి నిరుద్యోగులు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.


గ్రామ బహిష్కరణకు గురైన దళిత కుటుంబ సభ్యులు

దళిత కుటుంబం గ్రామ బహిష్కరణ

- జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు

నవతెలంగాణ -మెట్‌పల్లి

ఓ దళిత కుటుంబాన్ని గ్రామ పెద్దలు గ్రామం నుంచి బహిష్కరించిన ఘటన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం రామారావుపల్లెలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బాధితురాలు బద్ది నర్మద మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ భర్త, కొందరు గ్రామస్తులు తన కుటుంబంపై వ్యక్తిగతంగా, రాజకీయ కక్షతో గ్రామ బహిష్కరణ విధించారని తెలిపింది. గ్రామ పెద్దలైన పులి వెంకటి, ఒళ్లెం గంగారెడ్డి, పుప్పాల ప్రతాప్, ఒళ్లెం మల్లయ్య, ఇంద్రాల రాజనర్సయ్య, అవుదుర్తి చిన్న నర్సయ్య, కొండ శ్రీనివాస్, పొన్నం రాజేందర్ మొదలైన గ్రామపెద్ద మనుషులతో కలిసి కక్ష కట్టి తమ కుటుంబంతో ఎవరైనా మాట్లాడితే రూ.10వేలు జరిమానా విధిస్తామని, కుటుంబానికి ఏవిధమైన సహాయ సహకారాలు అందించకూడదని తీర్మానించారని ఆవేదన వ్యక్తం చేసింది. తనను, తన కుటుంబాన్ని మనోవేదనకు గురిచేస్తున్న సర్పంచ్ భర్త, గ్రామ పెద్దలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధితురాలు తెలిపింది.

'బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో'లో సీఐటీయూ జయకేతనం

బీఎంఎస్‌పై ఘన విజయం

- పరిశ్రమ ఎదుట టపాకాయలు కాలుస్తూ.. స్వీట్లు పంచుతూ కార్మికుల సంబురాలు
- బీఎంఎస్ అబద్ధపు ప్రచారాన్ని కార్మికులు నమ్మలేదు : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ- సదాశివపేట

సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలోని నందికంది గ్రామ శివారులో ఉన్న బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రయివేటు లిమిటెడ్ పరిశ్రమలో శుక్రవారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ జయకేతనం ఎగురవేసింది. బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.మల్లేశంపై సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం ఘన విజయం సాధించారు.

కంపెనీలో 115 ఓట్లు పోలైతే అందులో బీఎంఎస్‌కు 57, సీఐటీయూకు 58 ఓట్లు వచ్చాయి. దాంతో సీఐటీయూ కార్యకర్తలు కంపెనీ ఎదుట టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచుతూ సంబురాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ.. బీఎంఎస్ చేసిన అసత్యపు, అబద్ధపు ప్రచారాన్ని బ్లూ క్రాఫ్ట్ కంపెనీ కార్మికులు నమ్మలేదన్నారు. నీతి నిజాయితీతో కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఐటీయూనే కార్మికులు గెలిపించుకున్నారన్నారు. ఇతర సంఘం వారు కార్మికులను అనేక ప్రలోభాలకు గురిచేసినా.. చుక్క గుర్తుకే ఓటు వేశారని తెలిపారు. ఈ విజయం బ్లూ క్రాఫ్ట్ కంపెనీ కార్మికుల విజయమన్నారు. కంపెనీలో మెరుగైన వేతన ఒప్పందానికి, కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తామని స్పష్టంచేశారు.

కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బీరం మల్లేశం, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మల్లికార్జున్, కార్యదర్శి జి.సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్, నాయకులు నర్సింలు, సంతోష్, మల్లేష్, శ్రీనివాస్, శ్రీధర్, బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్. శ్రీనివాస్, జి.శ్రీనివాస్, వీరేశం, సంజీవరావు, జోసెఫ్, జనార్ధన్, నర్సింలు, సాయిలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో బీఆర్ఎస్ సర్కారు విఫలం

- టీపీసీసీ మీడియా కమిటీ చైర్మెన్ కుసుమ కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మెన్ కుసుమకుమార్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ అధికార ప్రతినిధి డోలీశర్మ, ఏఐసీసీ మీడియా పరిశీలకులు గౌతమ్ సేత్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజలకు హామీలిచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ హామీల అమలులో విఫలమయ్యారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. తెలంగాణలో మహిళలకు రక్షణ లేదన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాల్లో తెలంగాణ నెంబర్ వన్ అన్నారు. మహిళల కోసం వెల్ఫేర్ బోర్డు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కేవలం మాటలు మాత్రమే చెబుతారనీ, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో కూడా అబద్ధాలు చెబుతారని ఆరోపించారు.

పెరికలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

- బీఆర్ఎస్‌కు మల్లిఖార్జునరావు వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పెరిక (పురగిరి క్షత్రియ)కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పెరికల రాజకీయ ఐక్యత కోరింది. ఈమేరకు శుక్రవారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ కార్యాలయ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డికి ఆ సంఘం నేత మల్లికార్జున రావు వినతిపత్రం సమర్పించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు పంపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ఓటమి తథ్యం మేడే రాజీవ్‌సాగర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ఓటమి తథ్యమని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో గెలవడానికి కర్నాటక నుంచి అక్రమ సొమ్ము తరలింపుకు పాల్పడుతున్నదని పేర్కొన్నారు. అవినీతికి, స్కాములకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని విమర్శించారు. బెంగళూరులోని కాంగ్రెస్ నాయకుడి ఇంట్లో పట్టుబడ్డ రూ. 42 కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు.

'యశోద'లో విజయవంతంగా ఊపిరితిత్తుల మార్పిడి

విషం తాగిన వ్యక్తికి దేశంలోనే మొదటి సారి..



నవ తెలంగాణ-బేగంపేట్

దేశ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ వైద్య చరిత్రలోనే సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ వైద్యులు చరిత్ర సృష్టించారు. విషం తాగిన ఓ వ్యక్తికి ఒకేసారి రెండు ఊపిరితిత్తుల మార్పిడి (కంబైన్డ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్) సర్జరీని విజయవంతంగా నిర్వహించి కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. దేశంలో విషం తాగిన వ్యక్తికి విజయవంతంగా సంయుక్త ఊపిరితిత్తుల మార్పిడి చేసిన మెట్టమొదటి కేసు ఇదే. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ డైరెక్టర్, డాక్టర్ పవన్ గోరుకంటి వివరాలను శుక్రవారం వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా, ముర్రాయిగూడెంకు చెందిన 23 ఏండ్ల రోహిత్ వ్యక్తిగత కారణాలతో కలుపు, గడ్డి నియంత్రణకు ఉపయోగించే "పారాక్వాట్" అనే పురుగు మందు తాగాడు. ప్రాణాపాయస్థితిలో ఉన్న అతన్ని సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. విష రసాయనం సేవించడం వల్ల రోహిత్ ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయానికి భారీ నష్టం జరిగింది. పారాక్వాట్ విషకణాలు చురుకుగా ఊపిరితిత్తులను చేరడంతో కోలుకోలేని పల్మనరీ ఫైబ్రోసిస్ ఏర్పడింది. శ్వాసకోశ వైఫల్యం పారాక్వాట్ మత్తు చివరి దశలో మరణానికి దారితీస్తుంది. తీవ్ర ప్రాణాపాయంలో ఉన్న అతనికి "డబుల్ లంగ్ ట్రాన్స్ ప్లాంటేషన్" ద్వారా సరికొత్త జీవితాన్ని యశోద ఆస్పత్రి వైద్యులు అందించారు. ప్రపంచంలోనే అరుదైన ఈ 4వ విజయవంతమైన సర్జరీతో భారత వైద్యరంగం-ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ రంగంలో చరిత్ర సృష్టించిందని, ఇది మన తెలుగు రాష్టాలకు ఎంతో గర్వకారణం అని తెలిపారు.

సికింద్రాబాద్ యశోద హాస్పిటల్, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ వైద్య నిపుణులు డాక్టర్. హరికిషన్ గోనుగుంట్ల మాట్లాడుతూ.. దేశంలో ఇలాంటి సందర్భాల్లో అవయవ మార్పిడికి ముందు శరీరంలో మిగిలి ఉన్న విష అవశేషం మొత్తాన్ని తెలుసుకోవడానికి పరీక్ష లభ్యతలో పరిమితి ఉన్నందున ఈ కేసు అనేక విధాలుగా ప్రత్యేకమైందన్నారు.

తెలంగాణ రాష్ట్ర "జీవన్ దాన్" సంస్థ అవయవ దానం చొరవలో భాగంగా బ్రెయిన్ డెడ్ అయిన రోగి (దాత) నుంచి సేకరించిన ఊపిరితిత్తులను, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ హరి కిషన్ గోనుగుంట్లతో పాటు థొరాసిక్ అండ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్. కె. ఆర్. బాల సుబ్రహ్మణ్యం, డాక్టర్. మంజునాథ్ బాలే, డాక్టర్. చేతన్, డాక్టర్. శ్రీచరణ్, డాక్టర్. విమి వర్గీస్‌తో కూడిన వైద్య బృందం ఆరు గంటల ఆపరేషన్ తరువాత రోహిత్‌కు విజయవంతంగా "లంగ్ ట్రాన్స్ ప్లాంటేషన్" సర్జరీ చేసినట్టు తెలిపారు. శస్త్రచికిత్స పూర్తయ్యే సరికే ఊపిరితిత్తులు పనిచేయటం ప్రారంభించినప్పటికీ మరో 24 గంటల పాటు వెంటిలేటర్ సాయం అందించి, తరువాత కోలుకుంటున్న స్థితిలో రెండు వారాల పాటు ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచి ఆపైన ఆస్పత్రిలోని గదికి మార్చామని చెప్పారు. యశోద హాస్పిటల్స్‌లో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందం 24 గంటల పర్యవేక్షణతో చాలా తక్కువ సమయంలో అద్భుతమైన రికవరీ సాధించి రోహిత్‌ను హాస్పిటల్ నుంచి విజయవంతంగా డిశ్చార్జ్ చేయగలిగామని చెప్పారు.

'గులాబీల జెండలే రామక్క' పాట విడుదల

- మంత్రులు కేటీఆర్, హరీష్ రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చావు నోట్లో తల పెట్టి తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్ చేసిన పోరాటాన్ని, రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఆయన సారథ్యంలో రాష్ట్రంలో గత పదేండ్లలో జరిగిన అభివృద్ధిని పాట రూపంలో కళ్ళకు కట్టినట్టు చూపించే 'గులాబీల జెండలే రామక్క' అనే పాటను మంత్రులు కేటీఆర్, హరీష్ రావు శుక్రవారం ప్రగతి భవన్‌లో విడుదల చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతిబింబించేలా ఈ పాట ఉందని పాట పాడిన నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి నియోజకవర్గం, తాండ్ర గ్రామానికి చెందిన కొమ్ము లక్ష్మమ్మ బొల్లె సుశీల, శాంతమ్మ, కలమ్మ, అనసూయలను వారు అభినందించారు. తమ గానంతో ఆకట్టుకున్న కొమ్ము లక్ష్మమ్మ బృందానికి మంత్రి కేటీఆర్ పోచంపల్లి చీరలను బహూకరించి సత్కరించారు. కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

భారీగా నగదు, బంగారం పట్టివేత



నవతెలంగాణ-విలేకరులు

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు చేస్తున్న తనిఖీల్లో భారీగా నగదు, బంగారం లభ్యమవుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లోని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 9.50 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ చింతల కుంటలో 4 చోట్ల, సాగర్ రింగ్ రోడ్డులో చేపట్టిన వాహనాల తనిఖీల్లో రూ. 28,99,640 నగదును పోలీసులు సీజ్ చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీల్లో ఓ కారులో రూ. 12 లక్షలు విలువ చేసే 20 తులాల బంగారం, 9 వేలు విలువచేసే పన్నెండున్నర తులాల వెండి ఆభరణాలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ వద్ద తనిఖీలు చేస్తుండగా ఓ ద్విచక్రవాహనంలో రూ. 5 లక్షలు, ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి శివారెడ్డిగూడ వద్ద ద్విచక్రవాహనంలో రూ. 3 లక్షలు పట్టుబడ్డాయి. జవహర్ నగర్ కార్పొరేషన్ చెన్నాపురం చౌరస్తా తనిఖీల్లో రూ. 6 లక్షలను పోలీసులు సీజ్ చేశారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా అదే సమయంలో ఆటుగా వెళుతున్న నాగారం ఎక్స్‌రోడ్డు సమీపంలో డి.కొత్తపల్లి ఆవాసం బీమ్లాతండాకు చెందిన ఇద్దరు మహిళల తమ హ్యాండ్ బ్యాగ్‌లను బ్యాగ్‌లను తనిఖీ చేయగా వారి వద్ద నుంచి రూ.9.90లక్షల నగదును సీజ్ చేసి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్దెల ముత్తయ్యకు అప్పగించారు. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో నిర్వహించిన తనిఖీల్లో రూ.కోటిన్నరకుపైగా నగదును పోలీసులు పట్టుకున్నారు. చింతపల్లి మండలంలో వాహనాల తనిఖీల్లో ఎరుకల వెంకటేష్ అనే వ్యక్తి నుంచి రూ.90 వేలు సీజ్ చేశారు.

సంపాదకీయం

పొద్దు తిరుగుడు పూల 'పక్షవాతం'!

జంధ్యాల పాపయ్య శాస్త్రి గారి పుష్పాలు విలపించగా లేంది ఈ పొద్దుతిరుగుడు పూలకు 'పక్షవాతం' రావడంలో పెద్ద వింతేముంది? భజనకున్న అన్ని పరిమితులూ దాటి ముఖ్యమంత్రి కార్మిక పక్షపాతం గురించి పోగేసిన పిడికెడు మంది కార్మికులతో, అదీ గడీలోపల జైకొట్టించడం ఆశ్చర్య కరమైన సంఘటనేమీ కాదు. పైగా ఎన్నికల వేళ తమ నాయకుణ్ణి ఇంద్రుడు, చంద్రుడూ అని స్తోత్రం చేయడం కూడా సహజమే అని సర్దుకుపోవచ్చు. బెల్లం చుట్టూ ఈగలు మూగినట్లు అధికార పార్టీలే ఆలంబనగా అల్లుకు పోయే వలస పక్షులకు అర్థం కావాల్సిన విషయమేమంటే కార్మికులు తేజుగుంటరు... జరపైలం!

> **సమ్మెలో కార్మికులుంటే యజమానులకు అండగా పోలీసులు జోక్యం చేసుకోకుండా చూడటం కార్మిక పక్షపాతం. ప్రతి ఐదేండ్లకొకసారి కనీస వేతనాలు పెరిగేలా చూడటం కార్మిక పక్షపాతం. ఇంకా కనీస వేతనాలు అందని ఎన్నో రంగాల కార్మికులను ఆ పరిధిలోకి తేవడం కార్మిక పక్షపాతం. కార్మికుల జీతాలు పెరిగితే షేర్ మార్కెట్‌లోకి పోరు. ఆయా ప్రాంతాల వ్యాపారాలు పెరుగుతాయి. మొత్తం ఆర్థిక వ్యవస్థకు చక్రాలొస్తాయి. పెట్టుబడిదారుల కడుపులు నింపితే చట్టా వ్యాపారాలు బలపడతాయి. ఈ ఆర్థిక సూత్రాన్ని అర్థం చేసుకోవడం కార్మిక పక్షపాతం.**

2015లోనే జరిగిన మున్సిపల్ కార్మికుల సమ్మెలో జీహెచ్ఎంసీ కార్మికులను సుమారు పదహారు వందల మందిని ముందు కోట గుమ్మానికి వేలాడదీసి, ఆ తర్వాత ముక్కు నేలకు రాయించి, "బాంచను! తప్పయింది దొరా!" అని బాండ్ పేపర్లపై సంతకాలు తీసుకున్న విధానం చూసి ఆనాడు దేశ కార్మిక వర్గమే ఆశ్చర్యపోయింది. వంద రోజుల పైబడి 'ఆశా'లు సమ్మె చేస్తే ప్రభుత్వం అంజాన్ కొట్టింది. ఆ తర్వాత కొందర్ని గడిలోకి పిలిపించుకుని 'ఎర్రజెండాలు పట్టుకుంటే సారు ఏమీ చేయడు! బాంచనని మెకాళ్లపై కూసుంటేనే నాలుగు మెతుకులైనా విదిలిస్తాడని కొందరు రిన్ సబ్బుతో వాళ్ల బుర్రల్ని ఉతికి, ఆరేసి హమ్మయ్య! అనుకున్నరు. ఈ ఏడు సెప్టెంబర్ చివర్లో కొంగు ఎగ్గట్టిన ఆశాలు ఇరవై రోజుల పాటు అదే ఎర్ర జెండాలు చేతబట్టి పోరు సల్పిన ఘటన మన కండ్లెదుటే ఉంది. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా డైరెక్టరేట్ దిగ్బంధనంలో నుండి విముక్తం కావాలంటే ఎర్ర జెండాలతోనే చర్చలు జరపాల్సి రాలేదా? ఇదంతా కార్మిక పక్షపాతమేనేమో!? సర్పంచుల స్థాయి నుండి మంత్రుల స్థాయి దాకా తెగబడి అంగన్ వాడీలను గులాబీ రేకుల మధ్యకు ఆకర్షించే ప్రయత్నం గతం నుండి చూస్తున్నాం. అసలు సారు మీద సమ్మె కడ్తే చర్చలే ఉండవన్నది తెలంగాణలో అమల్లో ఉన్న పరమా చారం. పోరాడి తమ హక్కులే కాదు, యావత్ ఐ.సి.డి.యస్ రక్షణకై పాటుబడటం ఆ సంఘం చేసిన 'తప్పు' గావచ్చు.



ఆ సంఘాన్ని చీల్చి చెండాడడానికి ప్రభుత్వోద్యోగుల నాయకుల్ని వాడుకున్నారు. ప్రభుత్వ అనుకూల టీచర్ల సంఘమొకటి రంగంలోకి దూకింది. మినీ అంగన్‌వాడీలను చీల్చి ఒక 'చెంచా' సంఘం వెలసింది. ఇదంతా కార్మిక పక్షపాతమేనేమో!

'గులాబీ' భ్రమలను చీల్చుకుని అదే ఎర్ర జెండాల నీడలో సుమారు నెల రోజులు పోరాడిన అంగన్‌వాడీలు మూడు రకాలుగా అభినందనీయులు. సమ్మెలో ఉన్న వారితో చర్చలే లేవన్న ప్రభుత్వాన్ని మెడలు వంచి ఒప్పందాని కొచ్చేలా చేయడం ఒక విషయమైతే, ఆ రంగంలో ఐక్య పోరాటానికి తెరలేపడం మరో కీలకాంశం. పట్టుదలగా భ్రమలకు లోను కాకుండా ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదిరించి పోరాడితే ఫలితముంటుందని రుజువు చేయడం మూడవది.

ప్రభుత్వ కార్మిక 'పక్షపాతాని'కి గొప్ప నిదర్శనం కనీస వేతనాల నిర్ణయం. నిన్న గడీలో జైకొట్టిన హోటల్ కార్మికులతో సహా 73 రంగాల్లో కనీస వేతనాలు తెలంగాణ రాక ముందువే ఉన్నాయి. పదిహేను ఏండ్లుగా పెరగలేదు. ఇదే కాలంలో యాజమాన్యాల లాభాలు కోటానుకోట్ల రూపాయలు పెరిగాయి. కనీసం 2021లో విడుదలైన ఐదు జీఓలకు సైతం అతీగతీ లేదు. నోటిఫై చేసిన వాటిని సైతం గెజిట్ కాకుండా యాజమాన్యాలు కోర్టుల్లో మోకాలడ్డాయి. పాపం! కార్మిక పక్షపాతికి పెట్టుబడిదారుల నొప్పే ఆయన నొప్పిగా ఉంది. రెండు సలహా మండళ్లు అయిపోయి మూడవది వెలిసింది. అన్ని కార్మిక సంఘాలూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన వాటిని కూడా మనపక్షపాతికి అమలు చేయడం సాధ్యం కావడం లేదు.

బహుశా మన రాష్ట్రంలో కాల్వల్లోకి ప్రవహిస్తున్నన్ని పాలు మరే రాష్ట్రంలోనూ ప్రవహించి ఉండవు. అనేక రాష్ట్ర సంఘాల్లో సమ్మెలు జరగడం, పాలాభిషేకాలు జరగడం, ఈలోగా పాలపొంగు చల్లారిపోవడం కార్మికుల సమస్య ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా నిలబడి పోవడం రివాజుగా మారింది. అలసిపోయిన కార్మికులు తమ పక్షపాతి కరుణాకటాక్ష వీక్షణాల కోసం కన్నులు కాయలు కాసేలా ఎదురుచూడటం కూడా రివాజుగా మారింది.

తమ హక్కులు సాధించుకునే వారిగా కాకుండా, తామిచ్చే తాయిలాల కోసం ఎగబడే, ఎదురుచూసే వారిగా మార్చాలనుకుంటే అది సాధ్యమయ్యే పని కాదు కార్మిక పక్షపాతి గారూ! 'అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ!' అని పాలకుల చుట్టూ ప్రదక్షిణలు చేసే వారిగా కార్మికులు మిగిలిపోరు!

సమ్మెలో కార్మికులుంటే యజమానులకు అండగా పోలీసులు జోక్యం చేసుకోకుండా చూడటం కార్మిక పక్షపాతం. ప్రతి ఐదేండ్లకొకసారి కనీస వేతనాలు పెరిగేలా చూడటం కార్మిక పక్షపాతం. ఇంకా కనీస వేతనాలు అందని ఎన్నో రంగాల కార్మికులను ఆ పరిధిలోకి తేవడం కార్మిక పక్షపాతం. కార్మికుల జీతాలు పెరిగితే షేర్ మార్కెట్‌లోకి పోరు. ఆయా ప్రాంతాల వ్యాపారాలు పెరుగుతాయి. మొత్తం ఆర్థిక వ్యవస్థకు చక్రాలొస్తాయి. పెట్టుబడిదారుల కడుపులు నింపితే చట్టా వ్యాపారాలు బలపడతాయి. ఈ ఆర్థిక సూత్రాన్ని అర్థం చేసుకోవడం కార్మిక పక్షపాతం.

గోల్వాల్కర్ వారసత్వ చీకటి ఛాయ-నూరేళ్ళ ఆరెస్సెస్

'ఇండియా టుడే' 2023, అక్టోబర్ 4-5 తేదీలలో ముంబైలో ఏర్పాటు చేసిన తన వార్షిక సమ్మేళనంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై "ఆరెస్సెస్ 100 ఇయర్స్ : వై ఎం.ఎస్.గోల్వాల్కర్ ఇన్స్పైర్స్" అనే విషయంపై ఒక ప్రత్యేక చర్చాగోష్టి నిర్వహించింది. దీనిలో పాల్గొన్న సంవాద భాగస్వాములంతా (ప్యానలిస్ట్లు) మిశ్రమ స్రవంతుల నుండి వచ్చారు. దీనిలో రెండు ప్రధానమైన విషయాలు చర్చల్లోకి వచ్చాయి. ఒకటి, జాతి నిర్మాణంపై గోల్వాల్కర్ భావన, మైనార్టీల పట్ల ఆయన వైఖరికి సంబంధించినది, రెండోది భారత రాజ్యాంగాన్ని ఆయన అప్రతిష్టపాలు చేసిన విషయానికి సంబంధించినది. నేడు దేశంలో మైనార్టీల అవస్థల గురించి, ప్రస్తుత బీజేపీ నాయకత్వంలోని పాలక ప్రభుత్వం, భారత రాజ్యాంగాన్ని విమర్శించడం ద్వారా భారత రాజకీయ పరిస్థితులపై గోల్వాల్కర్ రాజకీయాల వాస్తవ ప్రభావం గురించి ఎవరూ ఎక్కువగా ఏమీ మాట్లాడలేదు.



రామ్ పునియానీ

"ఇప్పుడు జర్మన్ జాతిగర్వం నేటి చర్చనీయాంశంగా మారింది. జాతి స్వచ్ఛతను, సంస్కృతిని కొనసాగించడానికి, యూదుల దేశాన్ని ప్రక్షాళన చేయడం ద్వారా జర్మనీ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇక్కడ జాతి గర్వం చాలా ఉన్నత స్థాయిలో వ్యక్తీకరించబడింది. భిన్నమైన అభిప్రాయాలున్న జాతులు, సంస్కృతులు ఏకీకతం కావడం దాదాపుగా ఎంత అసాధ్యమైన విషయమో జర్మనీ చూపించింది. హిందుస్థాన్‌లో ఆ విషయాన్ని తెలుసుకొని, లాభం పొందే మంచి పాఠం" అని గోల్వాల్కర్ "వియ్ ఆర్ అవర్ నేషన్ హుడ్ డిఫైన్డ్" అనే తన రచనలో రాశాడు. దీనికి ప్రతిస్పందనగా, దీనిని ఆయా సందర్భాన్ని బట్టి చూడాల్సి ఉంటుందని, సుఫల సేకరణ (చెర్రీ పికింగ్), ఒక వ్యక్తి లేదా సంస్థ భావజాలాన్ని ప్రతిబింబించదని ఈ చర్చలో హిందూత్వ జాతీయవాదానికి అనుకూలంగా మాట్లాడిన వారు అన్నారు.

> **ఆరెస్సెస్ పూర్వ ప్రచారక్, ప్రస్తుత ప్రధాన మంత్రి స్వయంగా ఆరెస్సెస్ శాఖలలో శిక్షణ ఇచ్చి, కార్యకర్తల్ని అప్రమత్తం చేస్తాడు. "మేమిద్దరం, మాకు (హిందువులు) ఇద్దరు - వారు (ముస్లింలు) ఐదుగురు, వారికి ఇరవై ఐదు మంది", "వారి బట్టలను బట్టి వారిని గుర్తించవచ్చు", "హిందూ శ్మశాన వాటిక, ముస్లిం కబరస్థాన్", "రాణా ప్రతాప్ గోరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడు" లాంటి మాటలు, సమాజంలో విభజన, హింస, ద్వేషానికి దారితీసే సామాజిక ఆలోచనను శాసించే కొన్ని సంకేతాలు.**

దీనిని ఎదుర్కొనడానికి, ఈ చర్చలోని సభ్యుడు 1972లో 'ఇల్లుస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా' సంపాదకుడైన కుశ్వంత్ సింగ్‌కు ఇచ్చిన తన ఇంటర్వ్యూను ఉదహరించాడు. దాని ప్రకారం గోల్వాల్కర్ ఇలా అన్నాడు, "చారిత్రక పరిస్థితుల కారణంగా, ముస్లింలు విశ్వాస పాత్రులను విభజించారు. కానీ, దీనికి హిందూ ముస్లింలు ఇరువురూ బాధ్యత వహించాలి." ఆర్‌ఎస్ఎస్ ప్రస్తుత సర్సంగ్ చాలక్ అయిన మోహన్ భగవత్, 2018లో తన విజ్ఞాన్ భవన్ ప్రసంగాల్లో మరింత సామరస్య పూర్వకంగా మాట్లాడినాడు. అసలు హిందూ, ముస్లింల డీఎన్ఏ కూడా ఒకటేనని అన్నాడు. ఆయన హత్యలకు పాల్పడుతున్న వారిపై కూడా మాట్లాడుతూ, "వారు హిందూత్వంకు వ్యతిరేకంగా ఉన్నారు, ప్రజలపై కొన్ని తప్పుడు హత్య కేసులు కొన్ని సందర్భాల్లో నమోదు అవుతున్నప్పటికీ, కూడా 'భారతదేశంలో ఇస్లాం ప్రమాదంలో ఉంది' అనే భయం చక్రంలో చిక్కుకోవద్దని" అన్నాడు.


1939 నాడు రచించబడిన పుస్తకం నుండి 1972 నాటి ఇంటర్వ్యూ, ఇప్పటి ఆర్‌ఎస్ఎస్ సర్సంగ్ చాలక్ ఉపన్యాసం వరకు భాషలో ఎంతటి మార్పు సంభవించింది. కానీ, గోల్వాల్కర్ కీలకపాత్ర పోషించి, నిర్మించిన విస్తృతమైన ఆర్‌ఎస్ఎస్ అనుబంధ సంస్థల చర్యల ఫలితాల గురించి ఏమిటి? ఆర్‌ఎస్ఎస్ శాఖలలో (స్థానిక ఆరెస్సెస్ శాఖలు), సరస్వతీ విద్యాలయాల్లో (ఆరెస్సెస్ నిర్వహణలోని పాఠశాలలు) ఏమి బోధిస్తారు? అనేక అనుబంధ సంస్థలున్న సంస్థ అదుపులో ఉండే మితవాద ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలు, సోషల్ మీడియా ద్వారా ఏమి ప్రచారం చేస్తున్నాయి? ఇది దాని బోధనలపై ఆధిపత్యం వహించే స్వచ్ఛమైన "ఇతరులను ద్వేషించే" భావజాలం. సంస్థ యొక్క ఉద్దేశ్యం కేవలం మారుతున్న భావాల వ్యక్తీకరణలో లేదు, కానీ దాని ప్రభావం, సామాజిక మౌలిక నిర్మాణం పైన, అవస్థల పాలవుతున్న ముస్లిం మైనారిటీల పైన ఉంటుంది.

ఒక రకంగా చెప్పాలంటే, 1937లో గోల్వాల్కర్ ఏదైతే చెప్పాడో అదే నేడు జరుగుతున్న వాస్తవం. పౌరహక్కుల కోసం అడగకుండా అట్టడుగు వర్గాల ప్రజలుగా మాత్రమే వారు జీవించవచ్చని, ఈ వ్యవస్థలో వారి స్థానం ద్వితీయమైనదేనని ఒక దాని తర్వాత ఒకటిగా జరిగిన సంఘటనలు, మతపరమైన మైనార్టీ ప్రజలకు చెప్పాయి. ఎలాంటి ఫలితాలు సంభవిస్తాయో ఆలోచించకుండా హత్యలకు పాల్పడినప్పుడు, భగవత్, అతని ముఠా సభ్యుల నోర్లు మూతపడ్డాయి. ఆరెస్సెస్ యొక్క అనేక అనుబంధ సంస్థల మధ్య జరిగిన తెలివైన 'పని విభజన', క్షేత్ర స్థాయిలో జరిగే అనేక తప్పిదాల నుండి మాతృ సంస్థను కాపాడుతుంది. ఆరెస్సెస్ పూర్వ ప్రచారక్, ప్రస్తుత ప్రధాన మంత్రి స్వయంగా ఆరెస్సెస్ శాఖలలో శిక్షణ ఇచ్చి, కార్యకర్తల్ని అప్రమత్తం చేస్తాడు. "మేమిద్దరం, మాకు (హిందువులు) ఇద్దరు - వారు (ముస్లింలు) ఐదుగురు, వారికి ఇరవై ఐదు మంది", "వారి బట్టలను బట్టి వారిని గుర్తించవచ్చు", "హిందూ శ్మశాన వాటిక, ముస్లిం కబరస్థాన్", "రాణా ప్రతాప్ గోరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడు" లాంటి మాటలు, సమాజంలో విభజన, హింస, ద్వేషానికి దారితీసే సామాజిక ఆలోచనను శాసించే కొన్ని సంకేతాలు.

బిల్కిస్ బానోపై అత్యాచారానికి పాల్పడి, ఆమె కుటుంబ సభ్యుల్ని హత్య చేసి, హింసకు పాల్పడిన వారిని ముందస్తుగా విడుదల చేసి, వారి ఎంపీ వారిని పూలదండలతో స్వాగతించి ప్రజల ముందు ఉంచిన సందర్భం, ఆరెస్సెస్ ఉన్నత స్థాయి శ్రేణుల నుండి ఆమోదం పొందడం జరిగింది. ఎన్ఆర్సీ, సీఏఏ ద్వారా పెద్దసంఖ్యలో ముస్లింల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడ ముస్లిం వ్యాపారస్తులను బహిష్కరించాలనే పిలుపు సాధారణమైన విషయంగా మారింది. అదే విధంగా తమ కూడూ గూడూ వదిలి వెళ్ళాలని అనేక మంది ముస్లింలను బెదిరిస్తున్నారు. 1939లో ఇంకా గోల్వాల్కర్ దృష్టిలో ఏమి ఉంది?

> **భారత రాజ్యాంగానికి సంబంధించినంత వరకు, గోల్వాల్కర్ ఆరెస్సెస్ అధినేతగా ఉన్న సమయంలో, ఆరెస్సెస్ అనధికార పత్రిక "ఆర్గనైజర్" ఇలా రాసింది : "కానీ మన రాజ్యాంగంలో, ప్రాచీన భారత దేశంలో విశిష్టమైన రాజ్యాంగ అభివృద్ధి గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. మనువు చట్టాలను స్పార్టాకు చెందిన లైకర్గస్ లేదా పర్షియాకు చెందిన సోలోన్ కంటే ముందుగానే రాయడం జరిగింది. నేటికి కూడా మనుస్మృతిలో ప్రవచించబడిన చట్టాలు ప్రపంచంలో ప్రశంసలు పొందుతున్నాయి. కానీ మన రాజ్యాంగ పండితులకు ఇవేవీ ముఖ్యమైనవి కాదు."**

భారత రాజ్యాంగానికి సంబంధించినంత వరకు, గోల్వాల్కర్ ఆరెస్సెస్ అధినేతగా ఉన్న సమయంలో, ఆరెస్సెస్ అనధికార పత్రిక "ఆర్గనైజర్" ఇలా రాసింది : "కానీ మన రాజ్యాంగంలో, ప్రాచీన భారత దేశంలో విశిష్టమైన రాజ్యాంగ అభివృద్ధి గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. మనువు చట్టాలను స్పార్టాకు చెందిన లైకర్గస్ లేదా పర్షియాకు చెందిన సోలోన్



కంటే ముందుగానే రాయడం జరిగింది. నేటికి కూడా మనుస్మృతిలో ప్రవచించబడిన చట్టాలు ప్రపంచంలో ప్రశంసలు పొందుతున్నాయి. కానీ మన రాజ్యాంగ పండితులకు ఇవేవీ ముఖ్యమైనవి కాదు."

ఈ అంశంపై భిన్నమైన అభిప్రాయాలు ఉండవచ్చున్న పరిస్థితుల్లో జాతీయవాదం మద్దతుదారులు దీనిని సమర్థించారు. వాస్తవం. తన విజ్ఞాన భవన్ ఉపన్యాసాలలో మోహన్ భగవత్ భారత రాజ్యాంగంలోని పీఠికను చదివాడని ఎవరైనా గమనించవచ్చు. కానీ, మాటలు, చేతలు రెండు నాల్కల ధోరణి వాడకానికి మధ్య ఒక నిజమైన ద్వైదీభావం (డైకటమీ)తో ప్రజాస్వామిక, లౌకిక, సామ్యవాద స్వభావం గల మన రాజ్యాంగం, స్థిరమైన హిందూ జాతీయవాద సిద్ధాంతకర్తల నుండి తీవ్రమైన దాడికి గురవుతుంది. "రాజ్యాంగానికి కట్టుబడి భారతదేశ చరిత్రను, ప్రాచీన వారసత్వాన్ని, సంస్కృతిని, నాగరికతను విస్మరిస్తూ, దానిని ఒక పౌరదేశం స్థాయికి తగ్గిస్తున్నారు, నేను భారత దేశాన్ని ఒక నాగరికత గల రాజ్యం స్థానంలో ఉంచుతానని" జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ధూళిపూడి శాంతిశ్రీ వాదిస్తుంది.

ఈ రాజ్యాంగం వలసవాదానికి సంకేతమనీ, ఇది క్రైస్తవ ధర్మ మూలాలను కలిగి ఉందని మరొక సిద్ధాంతకర్త జే.సాయి దీపక్ వాదిస్తున్నాడు. ఆయన చెప్పే దాని ప్రకారం, ప్రకృతి, మతం, సంస్కృతి, చరిత్ర, విద్య మరియు భాషా రంగాలలో భారత రాజ్యాంగాన్ని విడగొట్టడానికి మనసు యొక్క నిర్వలసీకరణ (డీకాలనైజేషన్) అవసరం. ముఖ్యంగా, వలసవాద భాషలో చేసే ఆలోచన, వలసవాదం వైపు వెళ్ళే విధంగా మనసుపై ప్రభావం చూపుతుందని ఆయన విశ్వసిస్తాడు.

వీటన్నింటినీ కప్పిపుచ్చుకోవడానికి, ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి ఛీఫ్ బిబేక్ దేబ్రాయ్ ఈ విధంగా అన్నాడు :

'ఈ రాజ్యాంగం వలసవాద వారసత్వానికి చెందినది' ఈ రాజ్యాంగంలోని అనేక నిబంధనలు ముఖ్యంగా సామ్యవాదం (సోషలిజం), లౌకికవాదం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛల విలువల్ని ఆయన ప్రశ్నిస్తాడు. దేబ్రాయ్, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి అభిప్రాయాల్ని ప్రతిబింబించడం లేదని చెప్ప డానికి అనాసక్త ప్రయత్నం జరిగింది. కానీ వాస్తవం ఏమంటే, గోల్వాల్కర్ కోరుకున్నది ఇదే, ఆర్‌ఎస్ఎస్ భావజాలం కూడా ఇదే.

దాని (ఆరెస్సెస్) ప్రధానమైన ఎజెండాలో ఎలాంటి మార్పు లేదు. ప్రతీ ఒక్కరికీ మరింత ఆమోదయోగ్యం చేయడానికే ఈ ప్రయత్నం జరుగుతోంది. సంవాద భాగస్వాములు కొందరు అతనిని పాతతరానికి చెందిన వ్యక్తి అని అనవచ్చు, ఆయన భావాల వ్యక్తీకరణ పాత తరానికి చెందినవి కావచ్చు, కానీ అతని ఎజెండా మాత్రం నేటి సామాజిక సన్నివేశంపై ఆధిపత్యాన్ని చెలాయిస్తుంది.

("ద వైర్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

మద్య నిషేధమే మంచి 'పథకం'!

తెలంగాణలో వెలువడిన ఎన్నికల షెడ్యూల్‌తో రాజకీయ వాతావరణం హీటెక్కింది. ఇక రాజకీయ పార్టీలు ప్రజలకి అరచేతిలో స్వర్గం చూపెట్టబోతున్నాయి. నాయకుల ఎన్నికల వాగ్దానాలకి అడ్డూఅదుపూ, అంతూపొంతూ వుండదు. కనీవినీ ఎరుగని హామీలతో ప్రజల్ని బుట్టలో వేసుకోవడానికి పోటీ పడుతుంటారు. వేల, లక్షల కోట్ల రూపాయల ఖర్చయ్యే వాగ్దానాలు చేస్తారు! నిజంగా ఆ వాగ్దానాలు అమలు చేస్తే వాటికి సొమ్ము ఎక్కడనించి తెస్తారు? వాళ్ళ పెద్దలు సంపాదించిన మూట ఏమైనా తీసుకొచ్చి పంచి పెడతారా? వాళ్ళ ఇళ్ళలో దాచుకున్న డబ్బు ఏమైనా పంచుతారా? లక్షల కోట్ల రూపాయలు, వీళ్ళే దోచిపెట్టిన బడా పెట్టుబడిదారుల సొమ్ము ఏమైనా తెచ్చిస్తారా? విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న మన భారతీయుల అపార సంపద ఏమైనా తెచ్చి పంచగలరా? అదంతా ఏమీకాదు. మన కార్మికుల, కర్షకుల, శ్రామికుల అదనపు విలువనించి కొట్టేసిన సొమ్మూ, ఇంకా విపరీతంగా, వివిధ రూపాల్లో పన్నులు పెంచి ప్రజల్ని బిచ్చగాళ్ళుగా మారుస్తూ, వారిని చావకుండా వాళ్ళ నుంచి కొట్టేసిన సొమ్మునే దానాలు చేస్తున్నాయి ప్రభుత్వాలు. కుడిచేత్తో కాజేసి ఎడం చేత్తో విదిలించడం! పేదల కడుపుకొట్టి కొట్టేసే వాటిలో ప్రధానంగా మద్యం ద్వారా వచ్చే సొమ్మే సింహభాగం.



తెలంగాణ రాష్ట్రంలో 2022 - 23 ఏడాదిలో రూ.35,036 కోట్లు మద్యం ఆదాయం ప్రభుత్వ బొక్కసానికి చేరింది. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే రూ.8410 కోట్లు, హైదరాబాద్ జిల్లాలో రూ. 3739 కోట్లు, నల్గొండ జిల్లాలో 3538 కోట్లు ఇలా ఏ జిల్లాలో కూడా మూడు వేల కోట్లకి తగ్గకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు నెలలో మద్యం దుకాణాల కేటాయింపుకి లాటరీ నిర్వహించింది. లాటరీ టిక్కెట్ ఎంతనుకుంటున్నారు? అక్షరాల రెండు లక్షల రూపాయలు! మొత్తం 2620 దుకాణాలకు 1,39,490 దరఖాస్తులు వచ్చాయి. ఆ షాపుల కేటాయింపునకి నిర్వహించే లాటరీ ద్వారానే రూ.2639 కోట్లు ఆదాయమొచ్చింది. హైదరాబాద్, సరూర్‌నగర్ ప్రాంతంలోని ఒక దుకాణానికి 10,938 దరఖాస్తులు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ఆదుకాణం కేటాయింపునకు అన్ని లాటరీ టిక్కెట్లు అమ్ముడు పోయాయి. ఒక్కమద్యం సీసా కూడా అమ్మకుండానే ఒక్క ఆ దుకాణానికి 218.16 కోట్ల రూపాయల ఆదాయం లభించింది. శంషాబాద్‌లోని మరో దుకాణానికి 10,811 దరఖాస్తులు అమ్ముడయ్యాయి. సగటున ఒక్కో షాపుకి 50 దరఖాస్తులు వచ్చాయి. అంటే సగటున ఒక్కో షాపు మీద, ఒక్కసీసా కూడా అమ్మకుండానే కోటి రూపాయలు గవర్నమెంటుకి చేరాయి. ఇక లైసెన్స్ ఫీజు ఆ ప్రాంత జనాభాని బట్టి రూ.50 లక్షల నుంచి ఒక కోటీ పదిలక్షల వరకూ వుంటుందట! ఎంతెంత సొమ్ము! ఇదంతా ప్రజల రక్తం పిండి లాగడమే కదా! ఏపీకి చెందిన చాలామంది ఎమ్మెల్యేలు తెలంగాణలో షాపులు దక్కించుకోవడానికి పోటీ పడ్డారట! ఒక ఎమ్మెల్యే ఒక్కషాపైనా దక్కకపోతుందా అనే వుద్దేశంతో రూ.3 కోట్లు వెచ్చించి 150 లాటరీ దరఖాస్తులు చేసాడట బినామీల పేరుతో! పాలకులకీ, నేతలకీ ప్రజలు ఎలా పోయినా పర్లేదు. వాళ్ళకి కావాల్సింది డబ్బు మూటలే! ప్రజల్లో మద్యం కలిగిస్తున్న కల్లోలం, కలవరం, అరాచకం, అత్యాచారాలు, హత్యాకాండలకి అంతేలేదు.

మద్యం మత్తులో భార్యని హత్య చేసిన భర్త, మద్యానికి డబ్బు ఇవ్వ లేదని కన్నతల్లిని కడతేర్చిన కొడుకు, మద్యానికి బానిసై కొడుకుని చంపిన తండ్రి! ఎన్నివార్తలు! ఇవిపైకి కనిపించే ఘటనలు. తాగుడువుండే ఇండ్లలో ఎప్పుడూ నరకమే! తగాదాలూ, తన్నులాటలూ, కీచులాటలూ, గొడవలూ, కేకలూ, అరుపులూ, రంకెలూ, రచ్చరచ్చే నిత్యమూ! మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారినపడి ప్రతి రోజూ ఎంతమంది యువకులు మరణిస్తున్నారో! మద్యం కారణంగా కాలేయం, ఉదరం, జీర్ణకోశవ్యవస్థ పాడైపోయి, ప్రతి రోజూ ఎంతమంది యువకులు అకాల మత్యువాత పడుతున్నారో! ఇరవై ఏళ్ళ యువకులు కూడా ఇలాంటి సమస్యలతో ఆస్పత్రులకు వస్తున్నారంటే, యువత పెడమార్గం పడుతున్నదనీ, చిన్న వయసులోనే ప్రమాదకరమైన మద్య వ్యసనాని కిలోనై ఆహూతైపోతున్నారనీ ఓ డాక్టరు నాతో మాట్లాడుతూ ఆందోళన వ్యక్తం చేసాడు. వేలమంది ఉసురుతీసి, వాళ్ళ కాపురాల్ని కూల్చి, ఆబిడ్డల్ని దిక్కులేని దీనుల్ని చేయటమా ప్రభుత్వం చేసే మేలు! మద్యం కారణంగా సమాజం ఎంత నాశనమై పోతోందీ, ఎంత పతనావస్థకి చేరుకుంటోంది!

ప్రజల జీవితాల్ని అల్లకల్లోలం చేసి, అనేక కాపురాల్లోనూ, సంసారాల్లోనూ, జీవితాల్లోనూ నిప్పులు పోసి, చిచ్చు పెట్టి కొట్టేసిన సొమ్మునే సంక్షేమంపేరుతో తిరిగి పంచుతున్నారు. తాగుడు రూపంలో ప్రజల రక్తమాంసాల్ని పీల్చడాన్ని సంక్షేమం అంటారా? ఇదేనా సంక్షేమం? మద్యం కారణంగా జరుగుతున్న దారుణాలూ, కుటుంబాలు చితికిపోవడం మీ కంటికి కనిపించవా? కుటుంబాల్ని సంక్షోభంలోనికి నెట్టేస్తూ సంక్షేమ జపమా? పాలకులు ప్రజల క్షేమాన్నీ, సంక్షేమాన్నీ, ప్రజల సుఖమయ జీవితాల్నీ కోరేవాళ్ళయితే తక్షణం మద్యం నిషేధించాలి. అంతకన్నా మంచి పథకం ప్రజలకు వేరే లేదు. అప్పుడు మాట్లాడాలి. కానీ అది జరుగుతుందా? పాలక వర్గాల స్వభావమే దోపిడీ! కాకుల్ని కొట్టి గద్దలకి వేయడం! రానున్నకాలంలో మద్యం వ్యాపారమూ, వ్యసనాలూ ఇంకా బాగా ఉధృతమవుతాయనడంలో సందేహమేమీ లేదు. ఇందుకు పెరుగుతున్న మద్యం అమ్మకాలే దష్టాంతం. డబ్బు రుచి మరిగిన పాలకులు మద్యం నిషేధించడం అనేది కలలోని మాట! ప్రజల చేతిలోనే మద్య నిషేధం వుంది. ప్రజలు ఉద్యమిస్తేనే మద్యానికి ముగింపు.

- మొలకలపల్లి కోటేశ్వరరావు, 99892 24280

మూలం తెలియకపోతే మందు ఎలా వేస్తారు?

నష్టదాయకంగా పరిణమించిన దేన్నైనా అంతమొందించాలంటే దానిని మూలాల నుండి సమూలంగా తొలగించాలి. కుల, మత లేదా మరో రకపు అస్తిత్వ రహిత సమాజం కావాలంటే అది ఏ మోతాదులో నష్టం చేకూరుస్తుందో తెలియాలి. కుల, మత ప్రాతిపదికన నిర్మితమైన సమాజాలేవీ చరిత్రలో ఎల్లకాలం నిలవలేక పోయాయి. అదే సందర్భంలో కుల, మత అంతరాలతో పరిపాలన సాగిన చోట సమానత్వానికి అవకాశమే లభించలేదు. త్రేతాయుగపు శంభూకుడి నుంచి కలియుగపు రోహిత్ వేముల వరకు మనుషులు మధ్య వివక్షకు కారణమైంది కులమేగా! భారతదేశం అసమానతలకు నెలవు. దానికి ఆనవాళ్లు కులాల సమూహాల్లో స్పష్టంగా కన్పిస్తుంది. కానీ సమాజంలో ఆర్థికంగా ఎదిగిన కొందరు, వెనుకబడిన వారితో సహా, చాలా మందికి ఈ విషయంపై ఇక అభిప్రాయం లేదు. అందుకే జనాభా లెక్కల్లో కులగణనపై ఇంత రాద్ధాంతం జరుగుతోంది. సంకుచిత రాజకీయ ప్రయోజనాలు ఈ అంశంపై పార్టీల ఊగిసలాటకు ప్రాణం పోస్తున్నాయి. నైపుణ్యాన్ని బట్టి కాకుండా మనిషి పుట్టిన కులాన్ని బట్టి వృత్తిని నిర్ణయించి, జీవితాంతం నిర్బంధించే కుల విష కౌగిలిని విడిపించే ప్రయత్నాలేవీ వీరంతా చేయడం లేదు.

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన గణాంకాలను వెలువరించిన వారం రోజులలోపే రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కులగణన చేపట్టనున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో దేశ రాజకీయాలలో ఇది మరింత ప్రాధాన్యతను సంతరించుకోనున్నది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కూడా దీనిపై స్పష్టమైన వైఖరి తీసుకున్నది. కుల గణనను వ్యతిరేకిస్తున్న రాజకీయ సమూహాలకు ఇది ఒక సవాలుగా పరిణమించింది. ఇండియా కూటమిగా ఏర్పడిన ప్రతిపక్ష పార్టీల సమూహం ఇదే అంశాన్ని ప్రధాన ఎజెండాగా చేసుకోవడంతో కేంద్రంలోని అధికార కూటమికి ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. బీహార్ రాష్ట్ర జనాభా లెక్కల గణాంకాలపై విశ్లేషకులు వివిధ నిర్ధారణలు చేస్తుంటే వాటిపై ప్రతిస్పందించేందుకు మితవాదులు తికమకపడుతున్నారు. కులగణనకు వ్యతిరేకం కాదు కానీ దాన్ని రాజకీయం చేయొద్దంటూ ఒక ముక్తాయింపుతో సరిపెట్టాలని చూస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తమకు తామే జనాభా లెక్కలకు పురమాయించుకోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. 2021లో చేపట్టాల్సిన జనాభా లెక్కలను కరోనా మహమ్మారి తగ్గిపోయిన తర్వాత కూడా చేపట్టడానికి కేంద్రం సిద్ధంగా లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు తమకు తాము ఈ చర్యలకు దిగాల్సి వస్తున్నట్లుగా స్పష్టం అవుతుంది. బీహార్ రాష్ట్రం ఈ కార్యక్రమానికి సిద్ధపడినప్పుడు దానిని నిలువరించేందుకు ఏకంగా సుప్రీం కోర్టుకెక్కి కేంద్రం ప్రయత్నించింది. "జనాభా లెక్కల సేకరణ కేంద్రం పరిధిలోనిదే ఐనప్పటికీ, ఒక రాష్ట్ర ప్రభుత్వం తమ రాష్ట్ర ప్రజల వివరాలు సేకరించవద్దని చెప్పే నిర్బంధపు చట్టం లేదని" సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనుకున్నట్లే సదరు వివరాలన్నీ సేకరించిన తరువాత వాటి వివరాల ప్రకటనకు బీహార్ సిద్ధ పడుతున్న వేళ కేంద్రం మరోసారి సుప్రీంకోర్టు తలుపు తట్టి చేసిన ఆపే ప్రయత్నం సఫలం కాలేదు. దీంతో అక్టోబర్ రెండున బీహార్ గణాంకాలు బహిర్గతమయ్యాయి.

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనాభా లెక్కల్లో కులాల వారీగా ప్రచురితమైన వివరాలు దిగ్భ్రాంతి గొల్పకపోయినా, స్వాతంత్ర్యం సాధించిన నాటి నుండి ఇప్పటివరకు జరిగిన ప్రయత్నాలు సామాజిక అసమానతలను ఏమాత్రం తొలగించలేకపోయాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అనే వాస్తవాలు బయటపడ్డాయి. బీహార్ రాష్ట్రం చేపట్టిన ఈ లెక్కలలో కొన్ని ముస్లిం కులాలను అటు ఓసీల్లో ఇటు ఓబీసీల్లో కలపడంతో కొంత వాస్తవికతకు ఇబ్బంది కలిగినా షెడ్యూల్డ్ కులాలు 15శాతం కన్న ఎక్కువేనని, వెనుకబడిన తరగతులు 50శాతం కన్నా ఎక్కువే అన్న వాస్తవ కోణం బయటపడింది. వెనుకబడిన తరగతులు 27శాతం ఉంటే, ఎక్స్‌ట్రీమ్ బ్యాక్వర్డ్ క్లాసెస్ (అత్యంత వెనుకబడిన తరగతే) 36 శాతం ఉన్నట్లు నిర్ధారణ కావడం చేపట్టవలసిన బాధ్యతకు సవాలు విసురుతోంది. ఇలా వివరాలు బయటపడటంతో అన్ని వైపులనుండీ డిమాండ్లు పెరుగుతాయనీ, వాటిని ఎదుర్కొనే క్రమంలో రాజకీయ సమీకరణలు మారుతాయని, మతమనే అస్తిత్వవాదమే ఆయుధంగా వున్న పార్టీకి గుబులు పుట్టుకొస్తుంది.



> **"కులగణన చేపట్టడం అంటే మరిన్ని రిజర్వేషన్లు కల్పించడానికి" అనే భావన, భయం అనేకుల్లో ఏర్పడుతుంది. వాస్తవానికి రిజర్వేషన్ల ద్వారా లభించే ఉద్యోగాల సంఖ్య పూర్తిగా తగ్గి పోతుంది. ఇప్పుడంతా "పేస్ రేట్ సిస్టమ్ అండ్ ఫేవరిటిసం" దీనిని నూతన సమాజమూ అంగీకరిస్తున్నది. అయితే సామాజిక రుగ్మతల కారణంగా నిర్లక్ష్యానికి గురైన కొందరికైనా చేయూతనివ్వకపోతే అది రాక్షస సమాజ మౌతుంది. గణాంకాల ద్వారా అంతరాలను తెలియజేస్తే తిరుగుబాటు వస్తుందన్న భయంతోనే కుల గణనకు అయిష్టంగా ఉన్నారు. అయితే ప్రజాగ్రహానికి గురి కాకూడదని ఈ గణన చేపట్టే అవకాశమూ వుంది. అది కంటి తుడుపు చర్యలా కాకుండా సమగ్రంగా ఉంటేనే నిర్దిష్ట నిర్ధారణలకు అవకాశముంటుంది.**

రాజకీయ సమీకరణల కోసం దేశమంతా కులం ఒక ప్రధాన ఆయుధంగా మారింది. కులం, ప్రాంతీయతత్వం, మితిమీరిన భాషాభిమానం పేరుకుపోయిన చోట మతతత్వ సమీకరణలకు అవకాశాలు పెరగడం లేదు. కులగణనకు పెరుగుతున్న ఆదరణ ద్వారా ఏం సాధించవచ్చునో తెలియటం లేదు కానీ రాజకీయ ఆశవాహులకు ఇదొక ఆయుధంగా పరిణమించనున్నది. కేవలం రాజకీయాల్లో లేదా వాటి ఆధారిత పదవులలో కుల సమీకరణలను బట్టి అధికారాలను ఇచ్చినంత మాత్రాన ఇన్నాళ్ల వివక్షకు గురైన జనానికి ఏమీ ఉపయోగం ఉండదు. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ విద్యకు ఉపాధికి అసంఖ్యాకులను దూరం చేసింది. జనాభాలో ఫలానా కులానికున్న నిష్పత్తిని బట్టి సీట్లను కేటాయించమనే డిమాండ్లు తక్షణమే వస్తాయి. కుల ఆధారిత వివరాలు వెనుకబాటుతనాన్ని పారదోలేందుకు ఉపయోగపడాలి గానీ కేవలం రాజకీయ పదవుల పంపకాలకు కాదు. రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహించడం కూడా ఒక ప్రధాన భాగమే.

సదరు వివరాలను ప్రకటించిన బీహార్ పాలక పార్టీలకు గానీ లేదా ఈ ప్రక్రియను బలపరుస్తున్న ఇతర బూర్జువా పార్టీలకు గానీ కులాల ఆధారంగా పేదరికంలో కూరుకుపోయిన వారికి బయటికి లాగాలన్న దృఢ సంకల్పం ఉందని భావించలేము. ప్రత్యర్థిని ఇరకాటంలో పెట్టడానికైనా ఈ వివరాల సేకరణ ద్వారా తీసుకోవలసిన జాగ్రత్తలు గోచరమౌతాయి. బీహార్ గణాంకాలు వెలువడగానే ఏయే పదవుల్లో ఎవరెవరి శాతం ఎంతుందో కొందరు లెక్కలేసి అక్కసుగా మాట్లాడుతున్నారు. వీరు నిందించాల్సింది లబ్ధి పొందిన సదరు కులాలని కాదు. అటువంటి పరిస్థితికి అవకాశమిచ్చిన అనాది కులవ్యవస్థని, దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేయని ఆధునిక రాజకీయ, పరిపాలనా విభాగాలను.

"కుల రహిత సమాజం కోరుకునే వాళ్ళు కులాల లెక్కలు అడగటం అర్థరహితం" అని వాదించే మితవాదులంతా "కులాల గణాంకాలు వొద్దు కానీ కులాలు మాత్రం ఉండాలి" అని వాదిస్తారు. ఇంకా ఒక అడుగు ముందుకేసి, "కులాలు కలిగిన సమాజం సామాజిక సమస్యలకు సమాధానం ఇవ్వగలదని" వాది స్తారు. అదెలాగంటే.., ఆస్థి పంపకాల్లో, నేరారోపణల్లో, ఇతర తగాదాల్లో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలోని పై వారి మాట కింది వారు జవదాటరాదట! స్త్రీలు కూడా పురుషులకు, నిచ్చెనమెట్ల కులవ్యవస్థలోని పై వారికి బద్దులై వుండాలట! ఇక్కడ న్యాయాన్యాయాలు, విచక్షణలు, నిష్పక్షపాతం వంటివి కాకుండా పుట్టిన కులాన్ని బట్టి అధికారం హక్కవడం అర్థరహితంగా లేదూ! కానీ ఇప్పుడధికారంలో ఉన్న సమూహం ఈ తరహా మనువాద పరిపాలనకు ఇష్టపడుతుంది. అందుకే సమాజంలోని ఈ బలహీనతని ఆసరా చేసుకుని కాలం వెళ్లదీయాలనుకుంటుంది.

"కులగణన చేపట్టడం అంటే మరిన్ని రిజర్వేషన్లు కల్పించడానికి" అనే భావన, భయం అనేకుల్లో ఏర్పడుతుంది. వాస్తవానికి రిజర్వేషన్ల ద్వారా లభించే ఉద్యోగాల సంఖ్య పూర్తిగా తగ్గి పోతుంది. ఇప్పుడంతా "పేస్ రేట్ సిస్టమ్ అండ్ ఫేవరిటిసం" దీనిని నూతన సమాజమూ అంగీకరిస్తున్నది. అయితే సామాజిక రుగ్మతల కారణంగా నిర్లక్ష్యానికి గురైన కొందరికైనా చేయూతనివ్వకపోతే అది రాక్షస సమాజమౌతుంది. గణాంకాల ద్వారా అంతరాలను తెలియజేస్తే తిరుగుబాటు వస్తుందన్న భయంతోనే కులగణనకు అయిష్టంగా ఉన్నారు. అయితే ప్రజాగ్రహానికి గురి కాకూడదని ఈ గణన చేపట్టే అవకాశమూ వుంది. అది కంటి తుడుపు చర్యలా కాకుండా సమగ్రంగా ఉంటేనే నిర్దిష్ట నిర్ధారణలకు అవకాశముంటుంది.



- జి. తిరుపతయ్య, 9951300016

ఇజ్రాయిల్ పై ప్రజాగ్రహం

నెతన్యాహు సర్కార్ విధ్వంసదాడికి వ్యతిరేకంగా నిరసన జ్వాలలు



టెహ్రాన్ : శుక్రవారం ప్రార్థనలకు ముందు పాలస్తీనియన్లకు అనుకూల ర్యాలీలో జెండాను కాల్చిన ఇరానీయన్లు



బాగ్దాద్ : గాజా స్ట్రిప్‌లో పాలస్తీనియన్లకు మద్దతుగా ఇరాకీలు భారీ ర్యాలీ



కరాచీ.. గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు వ్యతిరేకంగా, పాలస్తీనియన్లకు తెహ్రీక్-ఇ-లబ్బైక్ పాకిస్తాన్ మద్దతుదారుల సంఘీభావం

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.


అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ఇజ్రాయిల్ అల్టిమేటంతో భయాందోళన

గాజాను వీడుతున్న లక్షలాదిమంది ప్రజలు

- పెను విపత్తు అంటూ ఐక్యరాజ్య సమితి హెచ్చరిక
- ఖండించిన పాలస్తీనా నేత అబ్బాస్
- పాక్, ఆఫ్ఘన్, ఇరాక్‌ల్లో పాలస్తీనియన్లకు మద్దతుగా ప్రదర్శనలు





గాజా సిటీ : గాజా ప్రాంతంలోని పాలస్తీనా పౌరులందరూ 24గంటల్లోగా సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోవాలంటూ ఇజ్రాయిల్ అల్టిమేటమ్ జారీ చేసిన నేపథ్యంలో ఉత్తర గాజా ప్రాంతాన్ని పలువురు వీడుతున్నారు. ఉత్తర గాజాలో హమాస్ తీవ్రవాదులు సొరంగాల్లో దాక్కున్నారని, వారిని పట్టుకునేందుకే ఈ ఆదేశాలు జారీ చేశామని శుక్రవారం ఇజ్రాయిల్ రక్షణ బలగాలు (ఐడిఎఫ్) తెలిపాయి. దాదాపు సగానికి సగం గాజా ప్రాంతం ఖాళీ అవుతుండడంతో ఐక్యరాజ్య సమితి ఇదొక పెను విపత్తు కాగలదంటూ హెచ్చరించింది. కాగా హమాస్ మాత్రం ఇజ్రాయిల్ హెచ్చరికలను తోసిపుచ్చుతోంది. ఇదంతా పెద్ద కుట్ర అని, ప్రజలు ఇళ్ళలోనే వుండాలని కోరుతోంది. ఖాళీ చేసేందుకు కేవలం 24గంటలే గడువు ఇచ్చినందున మానవతా సంస్థలు పది లక్షల మందికిపైగా ప్రజల కన్నా సాయం చేయలేవని అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ (ఐసిఆర్‌సి) పేర్కొంది. ఇదిలా వుండగా, ఇలా బలవంతపు తరలింపులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్‌కు తెలిపారు. మానవతా విపత్తును తప్పించడానికి వెంటనే మానవతా కారిడార్లు ఏర్పాటు చేయాలని కోరారు.



వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయిల్ కాల్పులు : 9మంది మృతి

యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజాకు సంఘీభావంగా వెస్ట్ బ్యాంక్‌లో ర్యాలీలు జరుపుతుండగా ఇజ్రాయిల్ కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో 9మంది మరణించారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటివరకు 1799మంది పాలస్తీనియన్లు మరణించగా, 6388మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. ఇజ్రాయిల్ వైపు మృతుల సంఖ్య 1300 దాటిందని సైన్యం ప్రకటించింది. 3200మందిక పైగా గాయపడ్డారని తెలిపింది. మరోవైపు గాజాలో వైట్ ఫాస్పరస్ బాంబులను ఉపయోగిస్తున్నామని వచ్చిన ఆరోపణలను ఇజ్రాయిల్ మిలటరీ ఖండించింది.

అవసరమైతే మరింత సాయం చేసేందుకు సంసిద్ధంగా వున్నామంటూ అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ శుక్రవారం తెలిపారు. కాగా పాలస్తీనియన్లకు మద్దతుగా పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి. కరాచి, లాహోర్, పెషావర్, ఇస్లామాబాద్ లతో సహా పలు నగరాలు, పట్టణాల్లో రాజకీయ, మత పరమైన పార్టీలు డజన్ల సంఖ్యలో ప్రదర్శనలు నిర్వహించాయి. బాగ్దాద్‌లో వేలాదిమంది ఇరాకీలు పాలస్తీనియన్లకు మద్దతుగా ప్రదర్శన నిర్వహించారు.

వైట్ పాస్ఫరస్ బాంబులు ప్రయోగిస్తున్న ఇజ్రాయిల్



టెల్ అవీవ్: హమాస్ కార్యకర్తల ఏరివేత లక్ష్యంగా గాజాపై ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు గాజాలోని 3,600 హమాస్ స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయిల్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆరు రోజుల్లో నాలుగు వేల టన్నుల బరువున్న ఆరు వేల బాంబులను గాజాపై జారవిడిచినట్లు తెలిపింది. అయితే ఈ క్రమంలో ఇజ్రాయిల్ వైట్ పాస్ఫరస్ బాంబులు ఉపయోగిస్తోందని న్యూయార్క్‌కు చెందిన హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థ ఆరోపించింది. ఇవి పౌరులపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నెల 10న లెబనాన్‌పై, 11న గాజాపై దాడులకు సంబంధించిన వీడియోలను పరిశీలించామని, వాటిలో వైట్ పాస్ఫరస్ ఆనవాళ్లు ఉన్నాయని హ్యూమన్ రైట్స్ వాచ్ తెలిపింది. గతంలో 2008-09లో గాజాపై ఉపయోగించిన వైట్ పాస్ఫరస్ బాంబులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నామని 2013లో ఇజ్రాయిల్ ప్రకటించింది. తాజాగా మరోసారి ఇజ్రాయిల్ వీటిని గాజాపై ప్రయోగించిందని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.

బంకర్‌లు, భవనాలను నాశనం చేసేందుకు పాస్ఫరస్ బాంబులను ఉపయోగిస్తారు. అయితే, ఇవి మనుషులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని, దీర్ఘ కాలిక రోగాలకు కారణమవుతాయని వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం వీటి వినియోగంపై ఎలాంటి నిషేధం లేకపోవడంతో కొన్ని దేశాలు ప్రత్యర్థులపై దాడులు చేసేందుకు వినియోగిస్తున్నాయి.

ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్

- ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బతుకమ్మ పండుగ శుక్రవారం ప్రారంభమవుతున్న (ఎంగిలిపూల బతుకమ్మ) సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకుంటూ, తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా గౌరవిస్తున్నదని తెలిపారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై, ఉత్సవాల ముగింపు రోజైన సద్దుల బతుకమ్మ దాకా తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలంతా ఆటా, పాటలతో కోలాటం చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ సంబురాలతో, తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక పండుగ శోభ సంతరించుకుంటుందని పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమైన మన ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వ వ్యాప్తంగా చాటుతుందని గుర్తు చేశారు. మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు మహిళా సాధికారతను పెంపొందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచాయని వివరించారు. తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ, మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని ప్రకృతి మాతను సీఎం కేసీఆర్ ప్రార్థించారు.

నకిలీ విత్తనాలపై పీడీ యాక్ట్ కరెక్టే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. రైతాంగ ప్రయోజనాల కోసం అలాంటి వాళ్లను ముందస్తు నిర్బంధంలోకి తీసుకోవడం సమర్థనీయమేనని ఇటీవల తీర్పు చెప్పింది. నాసిరకం, విత్తనాల వల్ల రైతులు నష్టపోతున్నారని గుర్తు చేసింది. అలాంటి వాళ్లపై పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు వీలుగా రాచకొండ పోలీస్ కమిషనర్ జులై15న ఇచ్చిన ఉత్తర్వులను, అందుకనుగుణంగా ప్రభుత్వ జీవో 1048ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టేస్తూ న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ కె.సుజన తీర్పు చెప్పారు. 22 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారంటూ నార్కెట్‌పల్లి పీఎస్‌లో కేసకు నమోదు అయ్యింది. కర్నాటక నుంచి నకిలీ విత్తనాలు తెచ్చి అమ్ముతున్నారని కేసు సారాంశం. దామరచర్లలోని ఒక మిల్లులో అందమైన ప్యాకెట్లు తయారు చేసి అమ్ముతున్నారని పోలీసులు తేల్చారు. ఈ కేసులో నాగపూర్‌కు చెందిన గడ్డం రవీంద్రబాబును పీడీ యాక్ట్ కింద పోలీసులు ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యను ఆయన సోదరుడు గడ్డం తిరుపతిరావు హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్‌పై ధర్మాసనం కీలక తీర్పు చెప్పింది.

వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టండి

శంషాబాద్‌లోని పలు సర్వే నెంబర్లల్లోని 99 ఎకరాలను తాము పైగా భూవారసుల నుంచి కొన్నామంటూ ఇద్దరు వ్యక్తులు బోగస్ కోర్టు తీర్పులు చూపడాన్ని తీవ్రంగా పరిగణించాలని ప్రభుత్వం హైకోర్టును కోరింది. అలాంటి వాళ్లపై క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశాలు ఇవ్వాలని కోరింది. శంషాబాద్‌లోని సర్వే నంబర్ 725/21, 725/23, 725/24లకు సంబంధించి భూమి తమదేనని పేర్కొంటూ హైదరాబాద్ వట్టేపల్లికి చెందిన యహియా ఖురేషి, ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ వేసిన పిటిషన్లపై హెచ్ఎండీఏ అఫిడవిట్ దాఖలు చేసింది. దీనిని చీఫ్ జస్టిస్ బెంచ్ శుక్రవారం విచారణ చేపట్టి నవంబర్ 3కు వాయిదా వేసింది.

ఒక్క రోజులోనే అధికారుల్లో చలనం

- రామంతాపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఒకటి రెండేండ్లు కాదు 18 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్య పరిష్కారించకుండా అధికారులు మీనమేషాలు లెక్కించడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సమస్య పరిష్కార దిశగా అడుగులు పడ్డాయి. ఒక్క రోజులోనే అధికారుల్లో చలనం కనబడింది. హైకోర్టు కొరడా ఝుళిపించడంతో అధికారుల్లో కదలిక వచ్చింది. హైదరాబాద్, రామంతాపూర్ పెద్దచెరువు ఎఫ్‌టీఎల్‌ను కేవలం 24 గంటల వ్యవధిలోనే నిర్ధారిస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. నెలలోగా తుది నోటిఫికేషన్‌ను కూడా వెలువరిస్తామని కూడా హైకోర్టుకు హామీ ఇచ్చారు. ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్ నిమిత్తం 2016లో జీహెచ్ఎంసీ ప్రతిపాదనలు పంపామని, ప్రాథమిక నోటిఫికేషన్ వెలువడలేదని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ ఈనెల 10న జరిగిన హైకోర్టు విచారణకు వ్యక్తిగతంగా హాజరై వివరించారు. నోటిఫికేషన్ వెలువరించకపోతే జీహెచ్ఎంసీ కమిషనర్‌తోపాటు మున్సిపల్ శాఖ కమిషనర్ కూడా విచారణకు హాజరు కావాలని హెచ్చరించింది. తాజాగా జరిగిన విచారణకు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ హాజరై ప్రాథమిక నోటిఫికేషన్ వెలువడిందని చెప్పారు. రామంతాపూర్‌లోని 25 ఎకరాల పెద్దచెరువును డంపింగ్ యార్డుగా మారుస్తున్నారని, దుర్వాసన, నీటి కాలుష్యమయ్యేలా చేస్తున్నారంటూ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎల్. వ్యాస్ 2005లో రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా పరిగణించి విచారణ చేస్తోంది. గురువారం మరోసారి చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాదే. జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్‌తో కూడిన డివిజన్ బెంచ్ మరోసారి విచారణ జరిపింది. హైకోర్టు ఆదేశాల తర్వాత ఎఫ్‌టీఎల్‌ను నిర్ణయిస్తూ ఈనెల 11న మున్సిపల్ శాఖ వెలువరించిన నోటిఫికేషన్‌ను కమిషనర్ స్వయంగా అందజేశారు. చెరువు గట్టుపై మొక్కల పెంపు చర్యలు చేపట్టామని, రెండు నెలల్లోగా పూర్తి చేస్తామన్నారు. ఆక్రమణలను తొలగింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువుకు ఇప్పటికే 400 మీటర్ల ఫెన్సింగ్ వేశామని, మరో 1471 మీటర్ల ఫెన్సింగ్ వేయాలని, ఇందుకు వారంలోగా ప్రతిపాదనలను రెడీ చేస్తామని చెప్పారు.

ఐఏఎస్, ఐపీఎస్‌లకు పోస్టింగులు

(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తున్న జెండగీ హన్మంత్ కొండిబను యాదాద్రి కలెక్టర్‌గా నియమించారు. సీసీఎల్ఏ స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆశిష్ సంగ్వాన్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తున్న సునీల్‌శర్మను ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శిగా, హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాడీక్రాఫ్ట్స్, పరిశ్రమల శాఖల కార్యదర్శిగా పనిచేస్తున్న డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాశ్‌ను ఎక్సైజ్ శాఖ కమిషనర్‌గా నియమించారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న డాక్టర్ క్రిస్టియానా జెడ్ ఛోంగ్తును వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా నియమించారు.

ఐపీఎస్‌లు వీరే...

రెగ్యులర్ రిక్రూటర్స్ (ఆర్ఆర్) నియమితులైన ఐపీఎస్ అధికారుల్ని పలు జిల్లాల ఎస్పీలుగా నియమించారు. రాచకొండ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్)గా పనిచేస్తున్న అంబర్ కిశోర్ ఝాను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమించారు. సైబరాబాద్ డిసీపీ (క్రైం)గా పనిచేస్తున్న కల్మేశ్వర్ షింగినెవ్వార్‌ను నిజామాబాద్ ఎస్పీగా నియమించారు. హైదరాబాద్ సిటీ సౌత్, ఈస్ట్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న చెన్నూరి రూపేష్‌ను సంగారెడ్డి ఎస్పీగా, తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ నాల్గవ బెటాలియన్ కమాండెంట్‌గా పనిచేస్తున్న సీహెచ్ సింధూశర్మను కామారెడ్డి ఎస్పీగా నియమించారు. డీజీపీ కార్యాలయంలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్)లో పనిచేస్తున్న సన్‌ప్రీత్ సింగ్‌ను జగిత్యాల ఎస్పీగా నియమితులయ్యారు. సైబరాబాద్ ట్రాఫిక్-1 విభాగంలో డీసీపీగా పనిచేస్తున్న గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌ను నాగర్‌కర్నూల్ ఎస్పీగా, సైబరాబాద్ కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్స్ డీసీపీగా పనిచేస్తున్న రితిరాజ్‌ను జోగులాంబ గద్వాల ఎస్పీగా నియమించారు. టీఎస్ఆర్టీసీ విజిలెన్స్ విభాగంలో ఎస్పీగా పనిచేస్తున్న డాక్టర్ పాటిల్ సంగ్రామ్ సింగ్ గణపతిరావును మహబూబాబాద్ ఎస్పీగా నియమించారు. సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో అడ్మిన్ విభాగం డీసీపీగా పనిచేస్తున్న యోగేష్ గౌతంను నారాయణపేట్ ఎస్పీగా, హైదరాబాద్ సిటీ సౌత్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న ఖారే కిరన్ ప్రభాకర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్-1 డీసీపీగా పనిచేస్తున్న బీకే రాహుల్ హెగ్డేను సూర్యాపేట ఎస్పీగా నియమించారు.

జగిత్యాల ఎస్పీగా సంప్రీత్ సింగ్ ,నిజామాబాద్ పోలీసు కమిషనర్‌గా కల్మేశ్వర్ , సంగారెడ్డి ఎస్పీగా చెన్నూరి రూపేష్ , కామారెడ్డి ఎస్పీగా సింధూ శర్మ , మహబూబ్‌నగర్ ఎస్పీగా హర్షవర్ధన్ , నాగర్‌కర్నూల్ ఎస్పీగా వైభవ్ రఘునాథ్ , జోగులాంబ గద్వాల్ ఎస్పీగా రితిరాజ్ , మహబూబాబాద్ ఎస్పీగా పాటిల్ పంగ్రామ్‌సింగ్ గణపతిరావ్ , నారాయణపేట్ ఎస్పీగా యోగేష్ గౌతమ్ , భూపాలపల్లి ఎస్పీగా కిరణ్ ప్రభాకర్ , సూర్యాపేట ఎస్పీగా రాహుల్ హెగ్డే

ట్యాంక్‌బండ్‌పై సుద్దాల హన్మంతు విగ్రహం పెట్టాలి

- ఆయన పేరిట జానపద యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి సినీనటుడు ఆర్.నారాయణమూర్తి విజ్ఞప్తి
- ప్రజల్లో ఆలోచనాశక్తి పెంచడంలో కళారూపాలే కీలకం : జస్టిస్ రాధారాణి
- విమలక్కకు సుద్దాల హన్మంతు-జానకమ్మ పురస్కారం అందజేత
- కీర్తి కాదు..ఇది నాకు స్ఫూర్తి : విమలక్క
- అలరించిన చిన్నారుల ఆటపాటలు, కళాప్రదర్శనలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై సుద్దాల హన్మంతు విగ్రహాన్ని పెట్టాలనీ, జానపద కళారూపాలను బతికించేందుకు ఆయన పేరిట యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సినీ నటుడు, దర్శకులు ఆర్.నారాయణమూర్తి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుద్దాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుద్దాల హన్మంతు-జానకమ్మ జాతీయ పురస్కారాన్ని అరుణోదయ కళాకారులు విమలక్కకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజావాగ్గేయకారులు ధిక్కార స్వరాన్ని వినిపిస్తారనీ, నిజాం బెదిరింపులకు భయపడకుండా ప్రాణాలొడ్డి పోరాడిన యోధుడు, విలువలున్న మహోన్నత వ్యక్తి సుద్దాల హన్మంతు అని కొనియాడారు. ప్రజాగాయకుడు గద్దర్‌కు స్ఫూర్తి హన్మంతే అని చెప్పారు. ఆయన గొప్ప డాక్టర్, పోరాట యోధుడు, కళాకారుడు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజలకు ఉద్యమ పాఠాలను నూరిపోసిన మహనీయుడు అని కొనియాడారు. మిత్రులను ఎప్పుడూ మర్చిపోవద్దనీ, బాల్యస్నేహితులను గుర్తించుకుని మరీ సన్మానించడం అశోక్‌తేజ మంచితనమని చెప్పారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ.. ప్రజల ఆలోచనాశక్తి పెంచడంలో, చైతన్యపర్చడంలో కళారూపాల పాత్రల కీలకమని చెప్పారు. పాటల ద్వారా ప్రజల్ని చైతన్యపరిచిన వ్యక్తి హన్మంతు అన్నారు. హన్మంతు రాసిన 'పల్లెటూరి పిల్లగాడ', అశోక్ తేజ రాసిన ఒకటే జననం..ఒకటే మరణం..పాటలు తనలో స్ఫూర్తి నింపాయన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రొఫెసర్ చింతకింది కాశీం మాట్లాడుతూ..అంటరాని వెలివాడల్లో పుట్టిన తాము తెలుగు సాహిత్యంలో ఈ స్థాయికి ఎదగడానికి పాటనే కీలకమని చెప్పారు. పదేండ్ల దాకా బడికిపోని తనకు పాఠశాల బాటపట్టించి విశాల ప్రపంచాన్ని చూపించిన ఘనత సుద్దాల హన్మంతు రాసిన పల్లెటూరి పిల్లగాడ పాటకే దక్కుతుందన్నారు. ప్రజల బాధల్లోకి సూక్ష్మస్థాయి వరకు వెళ్లి పాటలు రాసిన వారే చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు క్యాపిటల్ గ్రంథం అధ్యయనం పెరుగుతున్నదనీ, ఇది మంచి పరిణామం అని అన్నారు. ప్రముఖ రచయిత ఆయినంపూడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. ధిక్కార గళగర్జిని విమలక్క అన్నారు. ప్రజల కోసం పాటలు పాడే కళాకారులను భుజం తట్టి ప్రోత్సహించాలనీ, అది వారిని మరింత చైతన్యం చేస్తుందని చెప్పారు. విమలక్క మాట్లాడుతూ..ఈ అవార్డు తనకు రావడం కీర్తి కాదు స్ఫూర్తి అన్నారు. సుద్దాల హన్మంతు-జానకమ్మ అవార్డు తనకు రావడమంటే ప్రజల పాటకు పట్టం గట్టడమేనన్నారు. సుద్దాల, తన కుటుంబానికున్నది ప్రాంత సంబంధమే కాదు..వర్గ సంబంధమని చెప్పారు. ఆంధ్రమహాసభ పిలుపులో తమ రెండు కుటుంబాలు ప్రజల కోసం పోరాడినవని గుర్తుచేశారు. సిటీ కాలేజీ తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భూపతి వెంకటేశ్వర్లు స్మారకోపన్యాసం చేశారు. సుద్దాల గ్రామస్తుడు జగన్మోహన్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో సుద్దాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దాల అశోక్‌తేజ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాస్తు సలహాదారులు సుద్దాల సుధాకర్‌తేజ, ప్రభాకర్‌తేజ, రచ్చ భారతి, కౌముది పాల్గొన్నారు. అందె భాస్కర్ బృందం ప్రదర్శించిన డప్పు కళావిన్యాసం, స్వప్న నేతృత్వంలో ప్రదర్శించిన శాస్త్రీయ లలిత గీతాలు, ఇండియన్ స్కూల్ అకాడమీ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మన చరిత్ర నాటిక ప్రదర్శన, చిన్నారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి.

ప్రశ్నిస్తే సంకెళ్లా ?

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్త తీస్తా సెత్వలాద్‌ను లక్ష్యంగా చేసుకోవడం, బీబీసీ ఇండియా కార్యాలయాలపై ఆదాయపన్ను అధికారుల దాడులు, ఢిల్లీ అల్లర్ల కేసులో విద్యార్థి కార్యకర్తలపై రాజకీయ దురుద్దేశపూరితమైన అభియోగాలు మోపడం, కాశ్మీరీ జర్నలిస్టులు ఫహద్ షా, సజద్ గుల్, కాశ్మీరీ మానవ హక్కుల కార్యకర్త ఖుర్రం పర్వేజ్‌లను అరెస్టు చేసి నిర్బంధించడం, బీమా కొరెగావ్ కేసులో దళితులు, ఆదివాసీలు, బహుజన కార్యకర్తలపై నిర్బంధాన్ని కొనసాగించడం వంటి చర్యలను ఆ ప్రకటన ప్రముఖంగా ప్రస్తావించింది.

అణచివేత ఉధృతం : "మానవ హక్కులను పరిరక్షించడంలో విఫలమైనందుకు బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించే న్యూస్‌క్లిక్‌పై దాడులు, అరెస్టులు ఈ క్రమంలో స్వతంత్ర జర్నలిస్టులను వేధించేందుకు, వారిని బెదిరించేందుకు అధికారులు చేపట్టిన తాజా ప్రయత్నాలు" అని ఆ ప్రకటన పేర్కొంది. రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్, కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్, ఫ్రంట్‌లైన్ డిఫెండర్స్, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్, ఇంటర్నేషనల్ సర్వీస్ ఫర్ హ్యూమన్ రైట్స్, ఆసియన్ ఫోరమ్ ఫర్ హ్యూమన్ రైట్స్ అండ్ డెవలప్‌మెంట్ (ఫోరమ్-ఆసియా) తదితర సంస్థలు ఈ ప్రకటనను జారీ చేశాయి.

యూఏపీఏ దుర్వినియోగం :"బూటకమైన తీవ్రవాదం, ఇతర క్రిమినల్ అభియోగాలపై వారు జర్నలిస్టులను అరెస్టు చేశారు. ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో విమర్శకులను, స్వతంత్ర వార్తా సంస్థలను లక్ష్యంగా పెట్టుకుం టున్నారు. అలాగే, వారు తీవ్రవాద నిరోధక చట్టాన్ని, జాతీయ భద్రతా చట్టాలను, విదేశీ నిధుల చట్టాలను, ఆదాయపన్ను నిబంధనలను ఉపయోగి ంచి మానవ హక్కుల కార్యకర్తలను, శాంతియుత ఆందోళనకా రులను లక్ష్యంగా చేసుకుని, వేధిస్తున్నారు." అని ఆ ప్రకటన పేర్కొంది. యూఏపీఏను ఉపయోగించడం పెరిగినప్పటికీ, 2016 నుంచి 2019 వరకు ఈ చట్టం కింద నమోదైన కేసుల్లో కేవలం 2.2శాతం కేసుల్లో మాత్రమే నేర నిరూపణ జరిగిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చేసిన విశ్లేషణను కూడా ఆ ప్రకటన ఉదహరించింది. "అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణం గా అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టాన్ని ప్రభుత్వం సవరించాలి. ఆ సవరణ జరిగేంతవరకు, విమర్శకులను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రభుత్వం దీన్ని ఉపయోగించుకోవడం ఆపాలి" అని ఆ గ్రూపులు పేర్కొన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కేంద్రం కాపీ కొడుతోంది

(మొదటిపేజీ తరువాయి)

అందక ఎకరాల కొద్ది పంట ఎండిపోయేదని, ప్రస్తుతం ఎక్కడ గుంట కూడా ఎండటం లేదన్నారు. తెలంగాణలో వేరే పార్టీని గెలిపిస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి కరెంటు ఉండటం లేదని చెప్పారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మెదక్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తాము శశిధర్ రెడ్డి శాసనసభలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఒకసారి మెదక్ పట్టణంలో ప్రధానమంత్రి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా శశిధర్ రెడ్డి తాము ఒక వేదికపై ఉన్నామని మంత్రి గుర్తు చేశారు. వీరి ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతం అవుతుందని, విజయం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

రేవంత్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్ : పరువు నష్టం కేసులో టీపీసీసీ చీఫ్, మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. మైహోం రామేశ్వరరావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో మేజిస్ట్రేట్ కాగ్నిజెన్స్‌లోకి తీసుకోవడాన్ని రేవంత్ సవాల్ చేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ లక్ష్మణ్ విచారణ జరిపారు. కాగ్నిజెన్స్‌లోకి తీసుకోవడానికి కారణాలు చెప్పలేదన్న రేవంత్ లాయర్ వాదనను ఆమోదించారు.

ప్రచారాలకు ఇచ్చిన సమయం ఇదే..

- బీఆర్ఎస్‌కు 277 నిమిషాలు కేటాయింపు
- కాంగ్రెస్ 185, బీజేపీకి 79, టీడీపీ 62, ఎంఐఎంకి 58, బీఎస్పీకి 55 నిమిషాలు సీపీఐ(ఎం)కు 47 నిమిషాలు
- డీడీ, ఆలిండియా రేడియోల్లో సమయం కేటాయించిన ఈసీఐ



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లతో పాటు రాష్ట్రంలోని దాదాపు ఇతర పది పార్టీలకు ప్రసార భారతి ఆధీనంలోని దూరదర్శన్ (డీడీ), ఆలిండియా రేడియోల్లో ప్రచారానికి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) సమయం కేటాయించింది. అలాగే తెలంగాణ తో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలకు ప్రచార సమయాన్ని విడుదల చేసింది. ఈ మేరకు శుక్రవారం ఈసీఐ ప్రకటన రిలీజ్ చేసింది. తెలంగాణలో గుర్తింపు పొందిన నేషనల్, రీజినల్ పార్టీలకు కలిపి బ్రాడ్‌కాస్ట్‌కు 898 నిమిషాలు, టెలికాస్ట్‌కు 898 నిమిషాలను వేరు వేరుగా కేటాయించినట్టు అండర్ సెక్రటరీ రాజేశ్ కుమార్ సింగ్ వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలోని ప్రసార భారతి కేంద్రంలో ఆయా పార్టీలకు కేటాయించిన సమయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. కాగా ప్రస్తుతం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఈసీఐ ఎక్కువ సమయం కేటాయించింది. బీఆర్ఎస్ పార్టీకి 277 నిమిషాలు కేటాయించగా, ఆ సమయాన్ని 5 నిమిషాలకు ఒక స్లాట్ చొప్పున 55 స్లాట్లుగా విభజించింది. కాంగ్రెస్ పార్టీకి 185 నిమిషాలను 5 నిమిషాల చొప్పున 37 స్లాట్లు, బీజేపీకి 79 నిమిషాలను 5 నిమిషాల చొప్పున 15 స్లాట్లుగా డివైడ్ చేసింది. అలాగే టీడీపీకి 62 నిమిషాలను 12 స్లాట్లుగా, ఏఐఎంఐఎం పార్టీకి 58 నిమిషాలను 11 స్లాట్లుగా, బీఎస్పీకి 55 నిమిషాలను 11 స్లాట్లుగా, సీపీఎంకు 47 నిమిషాలను 9 స్లాట్లుగా విభజించింది. కాగా వైఎస్సార్ సీపీ, ఆమ్ ఆద్మీ పార్టీ, ఎన్ పీపీ (నేషనల్ పీపుల్స్ పార్టీ) లకు 45 నిమిషాల చొప్పున 9 స్లాట్లుగా బ్రాడ్ కాస్ట్, టెలికాస్ట్ కు విడివిడిగా సమయం నిర్ణయించింది. అయితే అన్ని పార్టీలు ఈ ప్రచారాన్ని ఎన్నికలకు 48 గంటల్లో (2 రోజుల) ముందు నిలిపివేయాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీకి నోటీసులు

- అభిషేక్ బెయిల్ పిటిషన్ పై
- మూడు వారాల్లో సమాధానం ఇవ్వాలి సుప్రీంకోర్టు ఆదేశం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సన్నిహితుడిగా దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తోన్న అభిషేక్ బోయినపల్లి బెయిల్ పై విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబర్ 20కి వాయిదా వేసింది. అలాగే అభిషేక్ బెయిల్ పిటిషన్ పై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కి నోటీసులు జారీ చేసింది. మద్యం కుంభకోణం వ్యవహారంలో స్పెషల్ కోర్టు బెయిల్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ... అభిషేక్ బోయినపల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. దీనిపై ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం... ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులపై మూడు వారాల్లో ఈడి సమాధానం కోరింది. ఈ సమాధానంపై రిజాయిండర్ దాఖలకు చేసేందుకు అభిషేక్ బోయినపల్లి కి మరో రెండు వారాల సమయం ఇచ్చింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 20 వాయిదా వేసింది.

అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తాం

- కోదండరెడ్డి, నిరంజన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్న అసైన్డ్‌భూములకు హక్కులు కల్పిస్తామని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు జి నిరంజన్ చెప్పారు. ఈ విషయాలను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరుస్తామన్నారు. సమగ్ర భూసర్వే నిర్వహిస్తామని చెప్పారు. కౌలు రైతులను గుర్తిస్తామని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను కాంగ్రెస్ తూ చా తప్పకుండా అమలు చేస్తాం దన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు హామీలిచ్చిన వాటిని విస్మరించాయన్నారు. ఎన్నికల నేపథ్యంలో మ్యానిఫెస్టోలతో మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో రెవిన్యూ వ్యవస్థను ధరణి పేరుతో బీఆర్ఎస్ సర్కారు అస్తవ్యస్తం చేసిం దన్నారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి

- సమాఖ్య చైర్మెన్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని బలహీన వర్గాలకు చెందిన సహకార సంఘాలను ఉన్నతంగా తీర్చిదిద్ది ఆ సంఘాలలో సభ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం హితోధికంగా కృషి చేస్తున్నదని పలువురు సహకార సంఘాల సమాఖ్య చైర్మెన్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్, కల్లు గీత కార్మికుల సమాఖ్య చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్, గొర్లు, మేకల వృత్తిదారుల సహకార సంఘం సమాఖ్య చైర్మెన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఈ మేరకు ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వం బలహీన వర్గాల వృత్తిదారుల సంక్షేమానికి అమలు జరుపుతున్న పథకాలపై చర్చించినట్టు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల, వృత్తిదారుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు జరుపుతున్నదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమానికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు.

అమరా ల్యాబ్ పరిశ్రమలో భారీ పేలుళ్ళు

పలువురికి గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని అమరా ల్యాబ్ పరిశ్రమలో శుక్రవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో భారీ పేలుళ్లు సంభవించాయి. రియాక్టర్లు పేలడంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు జరిగింది. దాంతో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా భయంతో బయటకు పరుగులు తీశారు. పేలుళ్ల దాటికి పలువురు గాయపడగా.. ఆస్పత్రికి తరలించారు. బొల్లారం సీఐ నయీముద్దీన్ ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బొగ్గు దిగుమతుల్లో అదానీ నొక్కుడు

- మార్కెట్ ధర కంటే రెట్టింపు చెల్లింపు
- ఇంధన ధరలకు ఆజ్యం
- కోట్లాది ప్రజలపై విద్యుత్ భారం



న్యూఢిల్లీ : తీవ్ర ఆర్థిక మోసాల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూపు బొగ్గు దిగుమతుల్లోనూ తన మాయాజాలాన్ని ప్రదర్శిస్తుంది. మార్కెట్ కంటే రెట్టింపు ధరలను చెల్లించి దిగుమతి చేసుకుంటున్నట్టు చూపిస్తుందని ఫైనాన్సియల్ టైమ్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. మధ్యవర్తులను ఉపయోగించి అధిక ధరలకు దిగుమతి చేసుకున్న బొగ్గును భారత విద్యుత్ కంపెనీలకు అంటగడుతోంది. దీంతో కరెంట్ ఉత్పత్తి వ్యయం ఎక్కువ కావడంతో ఆ భారం వినియోగదారులపై పడుతోంది.


ప్రధాని మోడీ అండతో అదానీ గ్రూపు దేశ ఆర్థిక వ్యవస్థలో ఆధిపత్యం చెలాయిస్తూ.. మార్కెట్ విలువ కంటే ఎక్కువ ధరలకు బిలియన్ డాలర్ల బొగ్గును దిగుమతి చేసుకున్నట్లు కనిపిస్తోంది. దేశంలోని అతిపెద్ద ప్రయివేటు బొగ్గు దిగుమతిదారు అయిన అదానీ ఇంధన ఖర్చులను పెంచి, కోట్లాది వినియోగదారులు, వ్యాపారాలను విద్యుత్ కోసం అధికంగా చెల్లించేలా చేస్తోంది.

గత రెండేండ్లుగా తైవాన్, దుబాయ్, సింగపూర్‌లలో విదేశీ మధ్యవర్తులను ఉపయోగించి అదానీ కంపెనీలు 5 బిలియన్ల (దాదాపు రూ.40వేల కోట్లు) విలువైన్ బొగ్గును మార్కెట్ ధర కంటే రెట్టింపు ధరలకు దిగుమతి చేసుకున్నట్లు రికార్డులు చూపిస్తున్నాయి. ఈ కంపెనీలలో ఒకటి తైవాన్‌కు చెందిన వ్యాపారవేత్తకు చెందినది ఉంది. అతను ఇటీవల అదానీ కంపెనీలలో తెరచాటు వాటాదారుగా ఉన్నట్లు రిపోర్టులు వచ్చాయి.

2019-2021 మధ్య 32 నెలల పాటు అదానీ కంపెనీ ఇండోనేషియా నుండి భారత్‌కు చేసుకున్న 30 సార్ల బొగ్గు రవాణాను ఫైనాన్సియల్ టైమ్స్ పరిశీలించింది. అన్ని సందర్భాల్లోనూ దిగుమతి రికార్డులలో ధరలు సంబంధిత ఎగుమతి ప్రకటనల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని వెల్లడయ్యింది. ఆర్థిక నేరాలను నియంత్రించే భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ దర్యాప్తు విభాగం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) ఏడేళ్ల క్రితం చేసిన దర్యాప్తులో కృత్రిమంగా ఇంధన ధరల పెంపు బయటపడింది. బొగ్గు విలువను కృత్రిమంగా పెంచి విదేశాలకు డబ్బు తరలించడం, మరోవైపు దేశీయంగా విద్యుత్ కంపెనీలకు అధిక ధరలకు బొగ్గును విక్రయిస్తున్నారని డిఆర్ఐ విచారణలో తేలింది. దీనికి సంబంధించి 2016లో 40 మంది దిగుమతిదారులకు డిఆర్ఐ నోటీసులు జారీ చేసింది. ఇందులో ఐదు అదానీ కంపెనీలు సహా ఆ గ్రూపునకు సరఫరా చేసిన మరో ఐదు సంస్థలు ఉన్నాయి. రికార్డ్‌ల ప్రకారం.. దిగుమతి ధరలు 50 శాతం నుంచి 100 శాతం వరకు ఎక్కువగా ఉన్నాయని డిఆర్ఐ గుర్తించింది. అధిక ధరలకు దిగుమతి చేసుకున్న బొగ్గుతో ఇంధన ధరలు భారీగా పెరిగాయి. విద్యుత్ ఛార్జీలు పెంచి.. ప్రజలపై భారం మోపుతున్నారని 2018 నుంచి గుజరాత్‌లోని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాగా.. బొగ్గు దిగుమతుల్లో తాము ఎలాంటి తప్పు చేయలేదని అదానీ గ్రూపు పేర్కొంది.

గర్భస్రావ చట్టం చాలా ఉదారమైనది

- సీజేఐ చంద్రచూడ్ వ్యాఖ్య



న్యూఢిల్లీ : భారతదేశంలోని గర్భస్రావ చట్టం చాలా ఉదారమైనదని, ఇతర దేశాల కన్నా చాలా ముందున్నదని, మనకు అనుకూలమైన విధానం ఎంపిక చేసుకోవచ్చని, భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. తన 26వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకోవాలని కోరుకుంటున్న ఒక మహిళ పిటిషన్‌ను విచారిస్తూ చంద్రచూడ్ శుక్రవారం పై వ్యాఖ్యలు చేశారు. "మన గర్భస్రావ చట్టం ఇతర దేశాల చట్టాల కంటే చాలా ముందుంది అందులో ఎలాంటి సందేహం లేదు. రో వర్సెస్ వాడె పరిస్థితి మనకు ఇక్కడ లేదు. మన చట్టం చాలా ఉదారమైనది, మనకు అనుకూలమైన విధానాన్ని ఎంపిక చేసుకోవచ్చు." అని చంద్రచూడ్ పేర్కొన్నారు. గర్భస్రావ హక్కును దేశ రాజ్యాంగం పరిరక్షిస్తుందని అమెరికా సుప్రీం కోర్టు 1973లో రో వర్సెస్ వాడె కేసులో పేర్కొంది. గర్భం కొనసాగిస్తే తల్లి ప్రాణానికి ముప్పు వుందని లేదా గర్భస్థ శిశువులో అసాధారణమైన వైద్య సమస్యలు, లోపాలు వున్నాయని డాక్టర్ల బోర్డు అంగీకరించిన పక్షంలో 24వారాలు దాటిన తర్వాత కూడా గర్భస్రావం చేయడానికి మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ నిబంధనలు అనుమతిస్తున్నాయని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటి చేసిన వాదనలను ప్రస్తావిస్తూ చీఫ్ జస్టిస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో మహిళ వివాహిత అని, మూడవసారి ఆమె గర్భం ధరించిందని, ఒకవేళ ఆమె తన గర్భాన్ని కొనసాగించినట్లైతే లోపల వున్న శిశువు కూడా చక్కగానే వుందని డాక్టర్లు చెప్పిన విషయాన్ని భాటి ప్రస్తావించారు. పిటిషనరు తరపు న్యాయవాది మాత్రం తన క్లయింట్ గతేడాది రెండవ కాన్పు తర్వాత అక్టోబరు నుండి ప్రసవానంతర మానసిక సమస్యలతో బాధపడుతోందని, అందుకోసం వాడిన మందులు గర్భాన్ని కొనసాగించేందుకు అనుకూలంగా లేవని పేర్కొంటున్నారు. దాంతో ఆ డాక్టర్ ప్రిస్క్రిప్షన్లను పరిశీలన నిమిత్తం ఎయిమ్స్ మెడికల్ బోర్డుకు నివేదించారు. తల్లి లోపల వున్న బిడ్డ ఇరువురూ ఇబ్బంది పడకుండా వుండేలా ప్రత్యామ్నాయ వైద్య విధానం ఏమైనా వుందేమో పరిశీలించాల్సిందిగా కోర్టు, మెడికల్ బోర్డును కోరింది. దీనిపై విచారణను 16వ తేదీకి వాయిదా వేసింది.

కేసీఆర్ కుమార్తెగా గర్వపడుతున్నాను....

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్వీట్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

" తాను సీఎం కేసీఆర్ కుమార్తెగా గర్వపడుతున్నాననీ, తాము రాజకీయ వాం "సత్వాలను గౌరవిస్తాం"అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. ఒక టీవీ ఛానల్ నిర్వహించిన సమ్మిట్‌లో తాను చేసిన ప్రసంగపు వీడియోను జతచేస్తూ ఈ మేరకు శుక్రవారం ట్వీట్ చేశారు. "బీజేపీతో అంటకాగినప్పుడు పలు పార్టీల్లో వారసత్వ రాజకీయాలు కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. బీజేపీకి లొంగితేనే కుటుంబ పార్టీలు ఆ పార్టీకి ఆమోదయోగ్యమా" ? అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దృష్టి మళ్లింపు రాజకీయాలు చేస్తుండటమే కాకుండా, ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వదని, గత పదేండ్లలో మోడీ ప్రభుత్వం రూ. 100 లక్షల కోట్ల అప్పు తెచ్చిందనీ, ఇచ్చిన హామీలను అమలు చెయ్యకపోవడమే కాకుండా దక్షిణాది రాష్ట్రాలకు ప్రత్యేకంగా ఎటువంటి ప్రాజెక్టులు మంజూరు చేయడం లేదని తమిళనాడులో జరిగిన ఓ సదస్సులో ఆమె విమర్శించారు. బీజేపీ హిందుత్వ రాజకీయాలను సమర్థవంతంగా ఎండగట్టారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యలను సమర్థిస్తూ తమిళ ప్రజలు పెద్ద ఎత్తున ట్వీట్లు చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలను ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ సమర్థించారు. ట్విట్టర్ లో కవిత మాట్లాడిన వీడియోను షేర్ చేసిన ఆయన "కవిత మంచి క్లాస్ తీసుకున్నారు" అంటూ స్పందించారు.

గులాబీల జెండలే రామక్క' పాట విడుదల

- మంత్రులు కేటీఆర్, హరీష్ రావు




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చావు నోట్లో తల పెట్టి తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్ చేసిన పోరాటాన్ని, రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఆయన సారథ్యంలో రాష్ట్రంలో గత పదేండ్లలో జరిగిన అభివృద్ధిని పాట రూపంలో కళ్లకు కట్టినట్టు చూపించే 'గులాబీల జెండలే రామక్క' అనే పాటను మంత్రులు కేటీఆర్, హరీష్ రావు శుక్రవారం ప్రగతి భవన్‌లో విడుదల చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతిబింబించేలా ఈ పాట ఉందని పాట పాడిన నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి నియోజకవర్గం, తాండ్ర గ్రామానికి చెందిన కొమ్ము లక్ష్మమ్మ, బొల్లె సుశీల, శాంతమ్మ, కలమ్మ, అనసూయలను వారు అభినందించారు. తమ గానంతో ఆకట్టుకున్న కొమ్ము లక్ష్మమ్మ బృందానికి మంత్రి కేటీఆర్ పోచంపల్లి చీరలను బహూకరించి సత్కరించారు. కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు రెండు పిటిషన్ల విచారణ వాయిదా

- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్, ఫైబర్ నెట్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్, ఫైబర్ నెట్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ మంగళవారానికి వాయిదా పడింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని చంద్రబాబు నాయుడు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్, ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేది ధర్మాసనం విచారించింది. చంద్రబాబు తరపున న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. తొలిత క్వాష్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు జరిగాయి. ఎఫ్ఐఆర్ రద్దు చేయాలన్న అంశంపై ఎంసీ గుప్తా కేసును ముకుల్ రోహత్గీ ప్రస్తావించారు. "చట్టం అమలులో ఉన్నప్పుడు జరిగిన నేరాలకు పాత చట్టంలోని సెక్షన్స్ వర్తిస్తాయి. చట్టాన్ని రద్దు చేసినా.. వెనక్కి తీసుకున్నప్పటికీ నేరం జరిగినప్పటి చట్టమే వర్తిస్తుంది. కొత్త చట్టం అమలులోకి రాకముందే నేరం జరిగింది కాబట్టి సవరణ చట్టం ఈ కేసుకు వర్తించదు" అని రోహత్గి తెలిపారు. చంద్రబాబు తరపున సిద్ధార్థ లూథ్రా వాదిస్తూ.. "కేసులపై కేసులు పెట్టి మమ్మల్ని సర్కస్ ఆడిస్తున్నారు. స్కిల్ కేసు విచారణకు ఫైబర్‌నెట్ కేసుతో సంబంధం ఉంది. మరో కేసులో చంద్రబాబును 16న ప్రవేశపెట్టేందుకు వారంట్ తీసుకున్నారు. కేసులపై కేసులు పెట్టి మమ్మల్ని సర్కస్ ఆడిస్తున్నారు" అని అన్నారు. ఇక్కడ కూడా 17 ఏను ఛాలెంజ్ చేస్తున్నారా అని లూథ్రాను జస్టిస్ త్రివేది ప్రశ్నించగా. అవును.. 17ఏ ప్రతిచోటా వర్తిస్తుందని లూథ్రా తెలిపారు.

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ తరువాత చేస్తామన్న ధర్మాసనం పేర్కొంది. 17 ఏ పూర్తి స్థాయి రక్షణేమీ కాదని, అది కేవలం చిన్న పాటి రక్షణే అని, కేసుపెట్టే అధికారమే పోలీసులకు లేనప్పుడు కేసు ఎలా ఫైల్ చేస్తారని జస్టిస్ బోస్ ప్రశ్నించారు.

సుదీర్ఘ వాదనలు తరువాత తదుపరి విచారణను వచ్చే మంగళవారం (అక్టోబర్17) మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది.ఆ తరువాత జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేది ధర్మాసనం ముందు ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ, ఫైబర్ నెట్ కేసులో ముగ్గురికి బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇద్దరికి రెగ్యులర్ బెయిల్ వచ్చిందని, మరికొంత మంది ప్రస్తావన లేదని అన్నారు. కొందరికి ముందస్తు బెయిల్, మరి కొంత మందికి రెగ్యులర్ బెయిల్ ఉన్నప్పుడు చంద్రబాబుకు బెయిల్ ఎందుకివ్వరని అన్నారు. ఈ కేసులో సెక్షన్ 17ఏ ప్రస్తావన కూడా ఉన్నందున తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధ బోస్ తెలిపారు.

ఈ నేపథ్యంలో జోక్యం చేసుకున్న సిద్ధార్థ లూథ్రా "మంగళవారానికి విచారణ వాయిదా వేయడం వల్ల ప్రయోజనం లేదు. చంద్రబాబును సోమవారం ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తున్నారు. కోర్టులో హాజరుపరిచాకా ముందస్తు బెయిల్ అన్న పదమే ఉత్పన్నం కాదు" అని అన్నారు. దీనికి స్పందించిన జస్టిస్ బోస్ "మేం ఆర్డర్ పాస్ చేయట్లేదు కానీ, సోమవారం వరకు అరెస్టు చేయొద్దని చెప్పండి" సీఐడీ తరపు న్యాయవాది రోహత్గీకి సూచించారు. 17ఏపై ఇంకా వాదనలు పూర్తి కానందున ఫైబర్ నెట్ కేసులో ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేశారు.

విజయవాడ ఏసీబీ కోర్టులో ఫైబర్ నెట్ కేసును బుధవారానికి వాయిదా వేయాలని, అప్పటి వరకు అరెస్టు చేయొద్దని సమాచారమిస్తామని సీఐడీ తరపు న్యాయవాది రోహత్గీ కోర్టుకు తెలిపారు. అనంతరం కేసు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

రాజమండ్రి జైలులో చంద్రబాబుకు ప్రాణహాని

- టీడీపీ అధ్యక్షుడు కాసాని ఆందోళన



నవతెలంగాణ-హైదరాబాద్

టీడీపీ అధినేత చంద్రబాబుకు రాజమండ్రి జైలులో ప్రాణహాని జరిగే అవకాశం ఉందని టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు రాజమండ్రి జైలులో సరైన వైద్య సదుపాయాలతో పాటు.. కనీస సౌకర్యాలు లేవన్నారు. అక్కడి ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. చంద్రబాబుకు ప్రాణహాని జరిగితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సర్కారు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆయనకు కావాల్సిన వైద్య సదుపాయాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని హితవుపలికారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని పంపాలని విజ్ఞప్తి చేశారు.సౌకర్యాలు కల్పించడంలో జగన్ సర్కారు పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. చంద్రబాబుకు ప్రత్యేక డాక్టర్ల బృందంతో వైద్యచికిత్స అందించాలని కోరారు. చంద్రబాబును ఒక తీవ్రవాది మాదిరిగా పరిగణించడాన్ని ఖండించారు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని గుర్తు చేశారు. ఇది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. ఆయనకి రక్షణగా ఒకే ఒక్క కాని స్టేబుల్ తప్ప ఇతరులేవరూ లేరన్నారు. పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని కోరారు. భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్, అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి. సాయి బాబా, మైనార్టీ సెల్ అధ్యక్షులు హబీబ్ అహ్మద్, రాష్ట్ర కార్య నిర్వహకకార్యదర్శి పెద్దోజు రవీ ంద్రచారి, మహేశ్వరం ఇన్‌ఛార్జి ఎడ్ల మల్లేశ్ పాల్గొన్నారు.

ఆ విద్యార్థులకు అంబేద్కర్ వర్సిటీలో ప్రత్యేక అడ్మిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పాత బ్యాచ్‌ల విద్యార్థులకు ఆ కోర్సు పూర్తి చేసుకోవడానికి ప్రత్యేక అవకాశం (స్పెషల్ రీ-అడ్మిషన్) కల్పిస్తున్నట్టు విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంవత్సరం 1991 నుంచి 2011 డిగ్రీ (బీఏ/బీకాం/బీఎస్సీ) బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు విశ్వవిద్యాలయం ప్రత్యేక అడ్మిషన్ పొందడానికి అవకాశం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. గతంలో విశ్వవిద్యాలయంలోని పలు కోర్సుల్లో చేరి, సకాలంలో కోర్సు పూర్తి చేయలేకపోయిన (ఓల్డ్ బ్యాచ్) విద్యార్థులకు వాటిని పూర్తి చేయడానికి ప్రత్యేక అవకాశం ఇస్తున్నట్టు వివరించారు. ప్రత్యేక అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులందరూ, జూబ్లీ హిల్స్ (హైదరాబాద్)లోని విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్, విద్యార్థి సేవల విభాగాన్ని సంప్రదించాలని కోరారు. ఆ విద్యార్థులకు ఇదే చివరి అవకాశమని స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు విశ్వవిద్యాలయ కాల్ సెంటర్: 18005990101 లేదా హెల్ప్ డెస్క్ : 7382929570 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

చైర్‌పర్సన్ తొలగింపుపై హైకోర్టు స్టే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ రాగేరి హారికను ఆ పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఆర్డర్ జారీ చేసింది. నోటీసు జారీ చేయకుండా ప్రభుత్వం ఏకపక్షంగా తనను పదవి నుంచి తొలగిస్తూ ఈ నెల 8న జీవో 483ను జారీ చేసిందని ఆమె హైకోర్టును ఆశ్రయించారు. జీవోపై స్టే విధిస్తూ హైకోర్టు న్యాయమూర్తి విజయ్‌సేన్‌రెడ్డి ఆదేశాలిచ్చారు. విచారణను రెండు వారాలకు వాయిదా వేశారు.

దత్తత ప్రక్రియలో జాప్యంపై సుప్రీం అసహనం



న్యూఢిల్లీ : దేశంలో చిన్నారులను దత్తత తీసుకునే ప్రక్రియలో తీవ్ర జాప్యం చోటు చేసుకోవడంపై సుప్రీంకోర్టు మరోసారి అసహనం వ్యక్తం చేసింది. దత్తతను మానవతా విషయంగా అభివర్ణించిన న్యాయస్థానం మెరుగైన జీవితం కోసం ఎంతో మంది చిన్నారులు వేచిచూస్తున్నారని పేర్కొంది. దత్తత స్వీకరణ, ప్రక్రియ సరళీకరణపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ విధంగా వ్యాఖ్యానించింది.దేశంలో చిన్నారుల దత్తత ప్రక్రియ నిలిచిపోయిందని ఒక పిటిషన్, ఈ ప్రక్రియను సరళీకరించాలని కోరుతూ మరోక పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. వీటిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. దత్తత ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందంటూ అసహనం వ్యక్తం చేసింది. 'దత్తత ప్రక్రియను సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (సిఎఆర్ఎ) ఎందుకు నిలిపివేస్తున్నారు? ఎందుకు ఆ ప్రక్రియ చేపట్టడం లేదు. మెరుగైన జీవితం కోసం వందలాది మంది చిన్నారులు దత్తత కోసం వేచిచూస్తున్నారు' అని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. గత మూడేళ్లలో దత్తత కోసం వేచి చూస్తున్న పిల్లలు, దత్తత పూర్తైన వారి సంఖ్యను తెలియజేయాలని కేంద్రాన్ని ప్రభుత్వాన్ని ఆదేశించారు.దీనిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ ప్రయత్నించారు. ప్రభుత్వం రూపొందించిన నివేదికను ధర్మాసనం ముందు ఉంచడానికి అనుమతి కోరారు. అయితే దీనిపై ధర్మాసనం మరింత అసహనం వ్యక్తం చేస్తూ సిఎఆర్ఎ దత్తత ప్రక్రియను అనుమతించడం లేదని తమకు తెలిసిందని పేర్కొంది. దత్తత తీసుకునేందుకు ఎంతోమంది సిద్ధంగా ఉన్నారని, వాళ్లలో ఎక్కువ మంది మంచివాళ్లే ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సమస్యపై సిఎఆర్ఎతో చర్చించాలని ప్రభుత్వానికి సూచించింది. తదుపరి విచారణను ఈ న ఎల 30కి వాయిదా వేసింది.

బెంగళూరులో రూ. 42 కోట్లు స్వాధీనం



బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆదాయపన్ను శాఖ అధికారులు శుక్రవారం రూ.42 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒక మాజీ మహిళా కార్పొరేటర్ చెందిన భవనంలోని పరుపు కింద దాచి ఉంచిన ఈ భారీ నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక నగల దుకాణాల యజమానులు, ఇతరుల నుంచి ఈ భారీ మొత్తాన్ని మాజీ కార్పొరేటర్, ఆమె భర్త సేకరించినట్లు సమాచారం. ఈ మొత్తాన్ని రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం పంపిణీ చేసేందుకు సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ సమాచారం అందుకున్న ఐటీ అధికారులు బెంగళూరు నగరంలో దాడులు నిర్వహించారు.

ఆర్టీ నగర్‌లోని ఆత్మానంద కాలనీలోని ఓ ఫ్లాట్‌లో తనిఖీలు చేపట్టి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. పరుపు కింద 23 పెట్టెల్లో దాచిపెట్టిన రూ.500 నోట్ల కట్టలను అధికారులు గుర్తించి పట్టుకున్నారు. ఈ మొత్తం రూ.42 కోట్లుగా లెక్కగట్టారు. అయితే కొంత కాలం నుంచి ఈ ఫ్లాట్ ఖాళీగా ఉందని, ఇక్కడ ఎవరూ నివసించట్లేదని సమాచారం. ఈ మాజీ కార్పొరేటర్ భర్త ఓ కాంట్రాక్టర్ అని తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి ఐటీ అధికారులు పూర్తి విచారణ చేపడుతున్నారు.

మంచిరెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా నాలు గో సారి మంచిరెడ్డి కిషన్ రెడ్డి భారీ మెజార్టీతో గెల వాలని తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ శుక్రవారం సోమశీల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని, భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేసిన గొప్ప నాయకుడు కిషన్ రెడ్డి అని అన్నారు. ప్రజలంతా మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు బొడ్డు శ్రీనివాస్, చెవుల నరేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

రామ్ మోహన్ గౌడ్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-హయత్‌నగర్

బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా..శుక్రవారం ఆయన నివాసంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, రంగారెడ్డి వైస్ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్, హయత్ నగర్ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, చిన్నా నాయక్, కళ్యాణ్, కౌసల్య, ఫహి మా, వెంకటేష్, బుజ్జి, గోపి, అభి, శ్రీకాంత్, లల్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీఆర్ఎస్‌దే విజయం



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం

తెలంగాణలో ఎన్నికలు ఏమైనా విజయం బీఆర్ఎస్ పార్టీదే అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పార్థివాడ నందు శుక్రవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్థివాడ పెద్దలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే బస్తి నందు అమ్మవారి దేవాలయం, యువతకు ఉద్యోగాలు, మహిళల జీవనోపాధి కోసం శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సర్వేలు బీఆర్ఎస్ పార్టీకే అధికారాన్ని చూపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో మూడో సారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని ఆశాభావం వ్యక్తం చేశారు. 9 ఏళ్లలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించిందన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని అన్నారు. తనను మరోసారి ఆశీర్వదించి.. అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, ఖైసర్, మధుగౌడ్, వేములయ్య గౌడ్, గడాల రాజు, నవీద్ బస్తీ వాసులు రాజేష్ కన్నా, గులాబ్ సింగ్, విజయ్ కుమార్, దయనంద్, యాదిలాల్, గణేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, పరిశ్రమలకు నిలయంగా మహేశ్వరం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - మీర్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం విద్య, పరిశ్రమలకు నిలయంగా మారిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, మెట్రో పరుగులు, ఫాక్స్ కాన్ సంస్థ ఏర్పాటు చేశామన్నారు. చందనం చెరువు వద్ద అయ్యప్ప స్వామి సన్నిధానంతో పాటు, సీనియర్ సిటిజన్లకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం, నియోజకవర్గంలో విద్యారంగానికి రూ.280 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటు, ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బడంగ్ పేట్ లో రూ.4 కోట్లతో జిల్లా గ్రంథాలయం, రూ.4 కోట్లతో జిల్లా డైట్ కళాశాల, మన ఊరు - మన బడి' లో భాగంగా రూ.32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, కందుకూరులో బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ లా కళాశాలలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మీర్ పేటలో నూతన జూనియర్ కళాశాల ఏర్పాటు రూ.8 కోట్ల వ్యయంతో పలు విద్యాలయాల్లో అదనపు గదుల నిర్మాణం, రూ.300 కోట్లతో నిర్మించనున్న ముస్లిం మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలకు శంకుస్థాపన, రూ.40 కోట్లతో చెరువులు, సరస్సుల సుందరీకరణ, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కోమటికుంట, పోచమ్మకుంట, ఎక్కమ్మకుంట, కుర్మలగూడ కుంట, బాలాపూర్ చెరువుల అభివృద్ధి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చందన చెరువు, మంత్రాల చెరువు, పెద్ద చెరువుల అభివృద్ధి, జల్ పల్లి మున్సిపాలిటీలో జల్ పల్లి చెరువుకు రూ.9 కోట్లు కేటాయింపు, తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాలకు చెరువుకు రూ.6.5 కోట్లు కేటాయింపు, మహేశ్వరం మండలంలోని కేసీ తండాలో కొత్వాల్ చెరువుకు రూ.1కోటి 22 లక్షలు కేటాయింపు, ఆలయాల అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని పహాడి షరీఫ్ దర్గా అభివృద్ధి కోసం రూ.14 కోట్లతో అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించామన్నారు. నియోజకవర్గంలో 13 బస్తీ దవాఖానలు, 6 అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ల ఏర్పాటు కందుకూరులో రూ.176 కోట్లతో మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేశామన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా 11,168 మందికి రూ. 108 కోట్ల నిధులు, షాదీముబారక్ ద్వారా 5113 మందికి రూ.51 కోట్ల సహాయం, ఆసరా పెన్షన్లు ప్రతి నెల 29,927 మందికి 6.4 కోట్ల రూపాయలు అందిస్తుండగా ఇప్పటివరకు రూ. 576 కోట్లు, 2029 మందికి కేసీఆర్ కిట్లు అందించామని తెలిపారు. రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు రూ.6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ లావణ్య, కార్పొరేటర్లు, మహిళా నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'తెలంగాణ ప్రజల గుండె చప్పుడు బీఆర్ఎస్'



నవతెలంగాణ - చైతన్యపురి/ ఎల్బీనగర్

తెలంగాణ ప్రజల గుండె చప్పుడు బీఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సరూర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మంత్రి హాజరై మాట్లాడారు. మబ్బులు చూసి కుండల నీళ్ల పారబోయకూడదన్నారు. ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్..తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. సీఎం సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తెచ్చి మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి సైనికుల్లాంటి కార్యకర్తల బలం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు..ప్రజలకు-పార్టీకి మధ్య వారధులుగా పని చేయాలన్నారు. ఇంటింటికీ ప్రచారం నిర్వహించి..మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయచితం శ్రీధర్, మాజీ కార్పొరేటర్ అనితా దయాకర్ రెడ్డి, నియోజక వర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోక సాని కొండల్ రెడ్డి, రుషి, మురిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్యతోనే మంచి గుర్తింపు, గౌరవం వస్తుందని రాష్ట్ర విద్యా సాంకేతిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రిలు అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్‌లోని ఎం.వి.ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యంవీయస్సార్ లో 2019-23 బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రొ.ఎస్‌టిఎస్ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంవీయస్సార్ కళాశాలలలో గత నలభై రెండు సంవత్సరాలుగా నాణ్యమైన సాంకేతిక విద్యనందిస్తూ ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేశారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు పోటీ పడి తమ లక్ష్యం చేరుకోవాలని సూచించారు. 1981 సంవత్సరం నుండి ఈ కళాశాల 25వేల మంది ఇంజనీర్లను తయారు చేసిందన్నారు. అనంతరం ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. డి.రవిందర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ. పి లక్ష్మీనారాయణ, ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ , వైస్ ప్రిన్సిపాల్, డా. కె. పి .శ్రీనివాస్ రావు, రిజిస్ట్రార్ ప్రొ.కనకదుర్గ, ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, కళాశాల చైర్మన్ డా.కే.శ్రీనివాస్ రావు, వైస్ చైర్మన్ పి.వి.ఆర్. కష్యప్, కార్యదర్శి కృష్ణ కుమార్, కళాశాల యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో 20 తులాల బంగారం స్వాధీనం



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

పోలీసుల తనిఖీల్లో 20 తులాల బంగారం, 12.5 తులాల వెండి పట్టుబడ్డ ఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ మన్మోహన్ తెలిసిన వివరాల ప్రకారం ఎన్నికల నియమావళిలో భాగంగా పెద్ద అంబర్ పేట ఎక్సిట్ 11, విజయవాడకు వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఏపీ 29 బిఎం 5858 టొయోట కారులో రూ.12లక్షలు విలువ చేసే 20తులాల బంగారం, 9వేలు విలువచేసే 12.5 తులాల వెండి ఆభరణాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో వనస్థలిపురం డీఐ వెంకట్, ఎస్ఐ కర్ణాకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ శాస్త్ర రంగంలో సూరి భగవంతం అద్వితీయ సేవలు స్మరణీయం



నవతెలంగాణ-కల్చరల్

సూరి భగవంతం తెలుగు జాతి కి వన్నె తెచ్చిన మహొన్నత వ్యక్తి అని, దేశ శాస్త్ర రంగం లో ఆయన అందించిన అద్వితీయ సేవలు స్మరణీయం అని పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ కొనియాడారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై డాక్టర్ సూరి భగవంతం ఫౌండేషన్, గాన సభ నిర్వహణ లో ఆయన 114 వ జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా డాక్టర్ లక్ష్మణ్ పాల్గొని న్యూ ఎరా ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రవణ్ కుమార్‌ను,ఇస్రో శాస్త్రవేత్త బత్తులూరి మహేంద్రనాథ్ లకు భగవంతం ప్రతిభాపురస్కారాలు బహూకరించి మాట్లాడారు. భగవంతం డీ.అర్. డీ. ఒ. వ్యవస్థాపనలో కీలక పాత్ర పోషించి దేశ రక్షణ ప్రత్యేకించి హైదరాబాద్ లో రక్షణ వ్యవస్థను పటిష్టం చేశారని వివరించారు.ఓట్లు రాజకీయాలు చేసేవారు భగ వంతం దేశ భవిష్యత్తు కు వేసిన బాటలు గురించి ప్రచారం చేయటం లేదన్నారు. అధ్యక్షత వహించిన సీనియర్ పాత్రికేయుడు జీ. వల్లీశ్వర్ మాట్లాడుతూ నాటి దేశ ప్రధాని ఇందిరగాంధీ కి రక్షణ రంగ సలహాదారుగా సత్య సాయి బాబా కు సన్నిత అనుచరుడు గా శాస్త్ర రంగం లోనూ అధ్యాత్మిక రంగం లోనూ తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. పురస్కార గ్రహీత డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సూరి భగవంతం జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలని కోరారు.గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, ట్రస్ట్ వ్యవస్థాపకుడు సూరి రామ్ స్వాగతం పలికిన సభలో ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ సీ.ఎస్.అర్.ప్రభు,విశ్రాంత సైనికాధికారి జీ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

మార్నింగ్ వాకర్స్‌తో మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

మార్నింగ్ వాక్‌లో భాగంగా జాతీయ గుడ్డు దినోత్సవం సందర్భంగా కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి మహవీర్ హరిన వనస్థలి నేషనల్ పార్క్‌లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో ముచ్చటించారు. ఆహారంలో మంచి నాణ్యమైన ప్రోటీన్‌ను జోడించడానికి ప్రతి రోజూ భోజనంలో గుడ్లను చేర్చడం మంచిదని అన్నారు. దీనివలన రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంతో పాటు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని వివరించారు. ఈ జాతీయ గుడ్డు దినోత్సవాన్ని 'ఎగ్స్ ఫర్ బెటర్ లైఫ్' అనే థీమ్‌తో జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, సెక్రటరీ రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి నర్సిరెడ్డి, డాక్టర్ బాలస్వామి, మాణిక్ రెడ్డి, బొబ్బిలి ప్రకాష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సూర్య చింటు తదితరులు పాల్గొన్నారు.

సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ- సంతోష్‌నగర్

చంపాపేట్ డివిజన్ భారత్ గార్డెన్ వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్, ఎస్ఐ వెంకటప్పలు మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీని సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆదేశం మేరకు ఈ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలిపి, ట్రాఫిక్ ఇబ్బందులు సృష్టిస్తున్నారని చెప్పారు. అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీస్ ఏఎస్ఐలు, సోమ్లా నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత



నవతెలంగాణ -చైతన్యపురి

గోవా నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్న ఘటన సరూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సరూర్ నగర్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం..డి.సి రంగారెడ్డి అయిన డేవిడ్ రవికాంత్ ఆదేశాల మేరకు సరూర్ నగర్ డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ టి.రవీందర్ రావు సూచనల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ బి. హనుమంతరావు నేతృత్వంలో సరూర్నగర్ ఎక్సైస్ స్టేషన్ అధికారులు , సిబ్బంది మల్లాపూర్‌లో గల ఒక ఇంటిపై దాడి చేసి.. గోవాకు సంబంధించిన(131) రాయల్ స్టాగ్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత పట్టుబడ్డ వ్యక్తి దినేష్ గొడిక్యను విచారించగా..తాను రాయల్ స్టాగ్ బాటిల్స్‌ను గోవాలో తక్కువ ధరకు కొని, మల్లాపూర్ ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు చెప్పాడు. స్వాధీనం చేసుకొన్న మొత్తం సొత్తు విలువ రూ.1,20,000 ఉంటుంది అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు ముజహిద్ సుతరి, ఇబ్రహీం పాషా, కె.సామజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలో రూ.28,99,640 నగదు పట్టివేత

నవతెలంగాణ - హయత్ నగర్

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50వేల కంటే అధిక డబ్బులు తీసుకుని ప్రయాణం చేస్తున్న వారు తమ అవసరాలను దృష్టిలో పెట్టుకొని సరైన పత్రాలు ఉంటేనే తీసుకెళ్లాలని లేదంటే ఆ డబ్బును సీజ్ చేస్తామని ఎల్బీనగర్ ఏసీపీ జానకీ రెడ్డి తెలిపారు. శుక్రవారం చింతలకుంటలో నాలుగు చోట్ల, సాగర్



రింగ్ రోడ్డులో ఎల్బీనగర్ పోలీసులు వాహనాల తనిఖీలు చేట్టారు. ఈ తనిఖీలో వనస్థలిపురానికి చెందిన దినేష్ సింగ్ ఠాకూర్, వేదిరే అశోక్, దంతులూరి అరుణ్ రాజు, ఎన్టీఆర్ నగర్ కు చెందిన ముఖేష్ పాండే, విజయవాడకు చెందిన కమోదుల అజయ్ కుమార్ లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.28,99,640నగదు పట్టుకుని సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ అంజి రెడ్డి, క్రైమ్ ఇన్ స్పెక్టర్ వీరస్వామి, ఎస్ఐ శంకర్ ఉన్నారు.

దండెం బాటలోనే తామంటున్న కార్యకర్తలు



- నియోజకవర్గంలో ఒక్కసారిగా మారిన రాజకీయాలు
- ఎమ్మెల్యే అభ్యర్థిగా దండెంను కోరుకుంటున్న కార్యకర్తలు
- జాతీయ కాంగ్రెస్ కిసాన్ అధ్యక్షుడు కోదండరెడ్డి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

దండెం బాటలోనే తామంటూ కార్యకర్తలు అంటున్నారని జాతీయ కాంగ్రెస్ కిసాన్ అధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద అంబర్‌పేట ఓఆర్ఆర్ వద్ద తార కన్వెన్షన్ హల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దండెం రాంరెడ్డిని కోరుకోవడం శుభపరిమాణమని, ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంటుందని చెప్పారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పిలిస్తే పలికే నాయకుడని కొనియాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముమ్మరంగా దండెం రాం రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేపట్టారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను ప్రకటించడంతో ప్రజల్లో ఆనందం రెట్టింపు అయిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధిష్టానం కూడా దండెం రాంరెడ్డికే మొగ్గుచూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం దండెం రాంరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమ, అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తనపై కార్యకర్తలు చూపిస్తున్న అభిమానానికి ఎల్లప్పుడూ వారికి ఋణపడి ఉంటానని అన్నారు. ఎన్నికల ముందు వచ్చే పగటి వేషగాళ్లను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మండల రమేష్ గౌడ్, దండెం నరసింహారెడ్డి, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హతిరాం, అబ్దుల్లాపూర్‌మెట్ మండల సేవాదళ్ చైర్మన్ కందుకూరి మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, విఠల్, సురకంటి రాజశేఖర్ రెడ్డి, గోపాల్, శంకర్, నర్సింగ్, పండుగల రాము, పండుగల సత్యనారాయణ, గాదే శేఖర్, లింగం, శ్యాము, కాంటెకర్ రాహుల్, ఏర్పుల శేఖర్, శ్రీకాంత్, రాంబాబు, మధు, సాయి వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురికి జైలు శిక్ష

నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట ట్రాఫిక్ పీఎస్ పరిధిలో చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 12 మంది వాహనదారులను నాంపల్లి డీడీ కోర్టులో శుక్రవారం హాజరుపరిచినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిలో 10మంది ద్విచక్ర వాహనదారులు, ఇద్దరు ఆటో డ్రైవర్లు ఉన్నారని పేర్కొన్నారు. న్యాయమూర్తి వీరిలో ఆరుగురికి రూ.2100 చొప్పున జరిమానా విధించారు. మరో ఆరుగురికి జైలు శిక్ష జరిమానా విధించారని పోలీసులు తెలిపారు. ఇందులో ఐదుగురు ఇంతకు ముందు శిక్ష అనుభవించి..మళ్లీ తప్పు చేయడంతో ఒక్కొక్కరికీ రూ.3300 జరిమానాతో పాటు 4 రోజులు జైలు శిక్ష విధించారు. మొదటిసారి పట్టుబడిన వ్యక్తికి రూ.2100 జరిమానా, 2 రోజుల జైలుశిక్ష విధించినట్టు పోలుసులు పేర్కొన్నారు.

'ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటరు బాధ్యత'



నవతెలంగాణ - ధూల్ పేట్

భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యం ప్రజల నుంచి దూరమవుతున్నదని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఓటరుపై ఉన్నదని సమాచార మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సోషల్ సైన్సెస్ విభాగం, ప్రకాశం ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'భారత దేశంలో ఎన్నికల సంస్కరణలు - ఓటరు బాధ్యత' అనే అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై భారతదేశంలో తెలంగాణతో సహా ఐదు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులందరూ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పాలిటిక్స్ ఒక పెట్టుబడిగా, ఈవెంట్ మేనేజ్మెంట్ గా మారి సామాన్య మానవుడికి రాజకీయాలను దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఐటీ రంగనిపుణులు ఉదయ్ శంకర్ ఎలక్షన్ సంస్కరణలపై, ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తున్న ఐటీ అప్లికేషన్స్ సి-విజిల్ యాప్ ఆన్లైన్ ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రకాశం ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు ఎన్నికలపై ధన ప్రభావం, ఎన్నికల కమిటీ పనితీరు తదితర విషయాలపై మాట్లాడారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు డా.ఏలూరు యాదయ్య సదస్సుకు అధ్యక్షత వహించారు. రచన కాలేజీ ఆఫ్ జర్నలిజం ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర రావు తమ ప్రసంగంలో ప్రస్తుత ఎన్నికలు-మీడియా పాత్రను వివరించారు. డాక్టర్.శంకర్ కుమార్, డాక్టర్.కృష్ణవేణి కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం ప్రజాస్వామ్యం-ఎన్నికలపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రకాశం ఇన్స్టిట్యూట్ డెవలప్ మెంట్ స్టడీస్ ట్రెజరర్ రాజశేఖర్, శ్రీకాంత్ బహుమతులు అందజేశారు. ఈ సదస్సులో డాక్టర్.నీరజ, డాక్టర్ కె.భాస్కర్, డాక్టర్ ఎల్.తిరుపతి, లతా రాణి, డాక్టర్ ఆనంద్, డాక్టర్ నాగరాజ్, డాక్టర్ కీర్తి చంద్ర, డాక్టర్ సుదక్షణ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ దయానంద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | అక్టోబర్ 14. 2023 | www.navatelangana.com

కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో బండారి లక్ష్మారెడ్డి భేటీ



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్‌తో శుక్రవారం భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రచారం చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలను తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

చర్లపల్లి జైలు పరిసరాల్లో నర్సరీ ఏర్పాటు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి జైలు పరిసర ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని హైదరాబాద్ రేంజ్ డీఐజీ డి. శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ నర్సరీలో వివిధ రకాలైన 20వేల మొక్కలు పెంచుతున్నారు. కార్యక్రమంలలో చర్లపల్లి జైలు పర్యవేక్షణాధికారి సంతోష్ కుమార్ రాయి, ఖైదీల వ్యవసాయ క్షేత్రం పర్యవేక్షణాధికారి కళాసాగర్, ఉప పర్యవేక్షణాధికారి శశికాంత్ ,జైలర్స్ గొట్టే రామకృష్ణ, పరుశరాం, సత్తయ్య, డిప్యూటీ జైలర్ సురేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడిస్తాం



- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర

నవతెలంగాణ-కాప్రా

యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామని, బీఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర ఉద్ఘాటించారు. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఈసీఐఎల్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, ధర్మేంద్రలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ పేపర్ లీకేజీ, లిక్కర్ మాఫియాకు నిలయంగా మారిందన్నారు. మహిళలకు రక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని మత్తుకు, కమీషన్లకు కేంద్రంగా బీఆర్ఎస్‌ను గద్దెదించడానికి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువతను చైతన్యం చేస్తామన్నారు. విద్యార్థుల బోధన ఫీజు రూ.6,753 కోట్లు ఉపకార వేతన బకాయిలను విడుదల చేయకుండా ఆలస్యం చేస్తుందన్నారు. నిరుద్యోగభృతి రూ.3,116 ఇవ్వకుండా యువతను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోటీ పరీక్షల ఉతీర్ణత సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలను ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కులు పౌరులకు పూర్తి స్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మాటల గారడీ పట్ల తెలంగాణ యువత జాగ్రత్తతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ గిరిబాబు, శివ, మురళీ, జోగితా, స్వప్న, భార్గవ్, కీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్ మహిళా నాయకులు శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ బలోపేతానికి మహిళా నాయకత్వం కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమమే ధ్యేయంగా కల్యాణలక్ష్మి, షాదీముబాక్, కేసీఆర్‌కిట్, న్యూట్రిషన్‌కిట్, గృహలక్ష్మీ, డబుల్ బెడ్ రూమ్, బతుకమ్మ చీరల పంపిణీ తదితర పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. మహిళలు బాగుంటే కుటుంబాలు బాగుంటాయన్నారు. మహిళలందరూ తనను ఆశీర్వాదించాలని కోరారు. పార్టీ బలోపేతానికి కష్టపడే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడం కేసీఆర్‌కే సాధ్యమన్నారు. కార్యక్రమానికి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి ఆధ్వర్యంలో డివిజన్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం



- మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్
- ఆరు గ్యారంటీల అమలుతో అన్ని వర్గాలకు న్యాయం
- బోడుప్పల్ మూడో రోజు సాగిన గడప గడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-బోడుప్పల్

అన్ని వర్గాలకు సమాన న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ కో ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుతో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహరెడ్డి అధ్యక్షతన నగర పరిధిలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్‌లోని వివిధ డివిజన్లలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకే నాడు కాంగ్రెస్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. త్యాగాలతో ఏర్పాటైన తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేలా ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బీబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, కార్పొరేటర్ అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వంగుప్తా, సీనియర్ నాయకులు బొమ్మకు రమేష్, హైదరాబాద్ జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వరలక్ష్మి, దేవరకొండ వీరాచారి, శ్రీనివాస్‌రెడ్డి, ఫకీర్, హరినాథ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, శాసనసభ మండలి సభ్యులు సిరికొండ మధుసూదన చారి జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు అన్నోజు కృష్ణాచారి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలవాతో సన్మానించారు. అనంతరం కృష్ణాచారి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణను సాధించడంలో మధుసూదనాచారి పాత్ర ఎనలేనిదని తెలిపారు. రాష్ట్రం ఏర్పాటు నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఉంటూ రాష్ట్ర పునఃనిర్మాణంలో భాగస్వామ్యం అయ్యాడని పేర్కొన్నారు. కులవృత్తులను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా ఆదుకోవడంలో కీలకపాత్ర పోషించాడని అన్నారు. విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయింపులో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముమ్మాడి యాదగిరి చారి,ఉమ్మడోజు యాదగిరి చారి,అన్నోజు మధన చారి తదితరులు పాల్గొన్నారు.

చెత్త నిర్వహణపై అవగాహన

- చిత్తడి నేలలను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద
- సుచిత్రా అకాడమీ విద్యార్థుల పనితీరుపై ప్రశంసలు
- పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ రాజు, ప్రిన్సిపాల్ దీపాకపూర్ ఆధ్వర్యంలో కార్యక్రమం



నవతెలంగాస-సిటీబ్యూరో

చెరువు పునరుద్ధరణ, చెత్త నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కుత్బుల్లాపూర్‌లోని సుచిత్రా అకాడమీ సేవా అనే పేరుతో కార్యక్రమానికి నడుం బిగించింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద హాజరై చెరువు పునరుద్ధరణ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సుచిత్రా అకాడమీ యాజమాన్యాన్ని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంతో విద్యార్థులు చెత్తను ఎలా పారవే యాలి అనే అంశం గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. వ్యర్థాలను చెరువులో పడేసేవారిపై తగిన చర్యలు తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించారు. దీని కోసం విద్యార్థులు ఒక వీధి నాటకాన్ని ప్రదర్శించారు. సుచిత్ర అకాడమీ పాఠశాల వెన్నెల గడ్డ చెరువును దత్తత తీసుకుని దానికి పూర్వవైభవం తీసుకురావడానికి ఎంతగానో కృషిచేస్తుంది. దీనిలో భాగంగా చెరువు పై భాగాన్ని కప్పి ఉంచే నీటిపూల కలుపును శుభ్రపరిచేందుకు, చెరువు పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించడానికి, చెరువును సంరక్షించడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేపట్టారు. ఈ ప్రక్రియలో చెరువు సుందరీకరణ కోసం కొత్తగా నిర్మించిన చిత్తడి నేలలను ఎమ్మెల్యే వివేకానంద, పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ ప్రవీణ్ రాజు చేతుల మీదిగా ప్రారంభించారు. నీటిలో తేలియాడే చిత్తడి నేలలను వినూత్నంగా ప్రవేశపెట్టడం ఈ రోజు ముఖ్యాంశం. చిత్తడి నేలలను చెరువులలో విడిచిపెట్టడం వలన అవి నీటిని వడగట్టి శుద్ధి చేస్తాయి.

హానికరమైన పదార్థాలను తొలగించడం ద్వారా చెరువులలో మొత్తం నీటి నాణ్యతను మెరుగు పరుస్తాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి, మానవులు, వన్యప్రాణుల కోసం స్వచ్ఛమైన నీటిని అందించడానికి ఈ చిత్తడి నేలలు చాలా అవసరం. విద్యార్థుల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం చెరువును అందంగా తీర్చిదిద్దడమే కాకుండా భవిష్యత్ పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలకు అందరిలో ఎంతో స్ఫూర్తిని నింపింది. పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ ప్రవీణ్ రాజు, ప్రిన్సిపాల్ దీపాకపూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి మద్దతు లభించింది.

అభివృద్ధిపై ప్రశ్నిస్తే అనుచిత వాఖ్యలా?

- బీఆర్ఎస్ నేతలవి అహంకారపు మాటలు
- దమ్ముంటే మా ప్రచారాన్ని అడ్డుకోండి
- బీఆర్ఎస్ పార్టీ నేతలపై కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫైర్



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ శాసన సభ్యుడిగా, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా చామకూర మల్లారెడ్డి చేసిన అభివృద్ధిని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నేతలు అనుచిత వాఖ్యలు అంటూ మాట్లాడడం హస్యాస్పదంగా ఉందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నేతలతో కలిసి మాట్లాడుతూ.. బోడుప్పల్ మేడ్చల్ అభివృద్ధిని పట్టించుకోలేదని దీనిపై తమ పార్టీ నేత ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పకుండా అనుచిత వాఖ్యలంటూ దాటవేసే ధోరణిలో మాట్లాడడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు పులకండ్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. మేం తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారానికి రాలేరంటూ వాఖ్యలు చేసిన నేతలు దమ్ముంటే తమ పార్టీ ప్రచారాన్ని అడ్డుకోవాలని, అప్పుడు చూపిస్తాం మా బలం ఏంటో అని అన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసర్ల బీరప్ప మాట్లాడుతూ మేడ్చల్‌లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విశ్వం, కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్,బొమ్మకు కళ్యాణ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు తోటకూర అశోక్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్,కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు 450 మంది హాజరు 270 మంది ఎంపిక



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్‌లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు మంచి స్పందన వచ్చింది. ఈ మేళాలో 14 ఎంఎన్సీ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూ చేశారు. 450 మంది అభ్యర్థులు హాజరు కాగా 270 మందిని ఎంపిక చేసినట్లు కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్‌గౌడ్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా వారికి వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్ సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఏవో అబ్బాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుంది : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించి కేసీఆర్ మరోసారి సీఎం అవుతారని మంత్రి మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం సీఎంఆర్ కన్వెన్షన్‌లో మండల అధ్యక్షుడు సుదర్శన్ అధ్యక్షతన మూడు చింతలపల్లి, శామీర్‌పేట మండలాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ... ఈ నెల 18న మేడ్చల్ జరిగే కేసీఆర్ బహిరంగ సభను ప్రజలు విజయవంతం చేయాలని సూచించారు. అంతకుముందు అలియాబాద్, కొల్తూరు గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్‌రెడ్డి, జెడ్పీటీసీ అనిత, ఎంపీపీలు హారిక, వైస్ ఎంపీపీ సుజాత, మూడుచింతలపల్లి మండలాధ్యక్షుడు మల్లేష్, ప్రధానకార్యదర్శి అనిల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి



ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి అవుతుందని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలందరికీ అనేక సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు. నియోజకవర్గంలోని చాలా భూములను రెగ్యులరైజ్ చేయించామన్నారు. వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయించానన్నారు. ఉప్పల్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరవేసి మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉద్యమకారులు, రాష్ట్ర నాయకులు, అనుబంధ సంఘాల కమిటీలు, మైనార్టీ నాయకులు, విద్యార్థి యువజన, కార్మిక విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగులకు డబుల్ ఇండ్లు ఇవ్వాలి

- టీఆర్వీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్
- 65 మంది దరఖాస్తు



నవతెలంగాణ- జవహర్‌నగర్

ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్లల్లో వికలాంగులకు 5శాతం కేటాయించాలని టీఆర్వీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో వికలాంగులకు డబుల్ ఇండ్లు ఇవ్వాలని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డిపై మాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. వికలాంగులకు ఇండ్లు అందజేసి మమ్మల్ని ఆదుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. డబుల్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న 65మంది వికలాంగుల పరిస్థితులను అధికారులు చూశారని తెలిపారు. కిరాయి ఇండ్లలో నివసిస్తున్నామని, అద్దెలు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు భిక్షపతిగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతి శ్రీధర్, వంగ శ్రీనివాస్‌రెడ్డి, రాము, ధన్‌రాజ్, రమేష్, సాయి, శ్రీను, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో రూ.6 లక్షలు సీజ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసులు జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని చెన్నాపురం చౌరస్తాలో శుక్రవారం తనిఖీలు చేశారు. ఆధారాలు లేకుండా చెన్నాపురం ప్రధాన రహదారిపై కారులో డబ్బులు తరలిస్తుండగా రూ.6 లక్షలు సీజ్ చేసినట్లు సీఐ సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సీతారాం మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు ఎన్నికల నిబంధలు పాటించాలని సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.

ఖర్గేను కలిసిన వరకాంతం కళహర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఢిల్లీలోని ఆయన నివాసంలో వరకాంతం కళహర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టిబిడి) తెలంగాణ నుంచి శబరిమలై దేవస్థానం బోర్డ్ సలహాదారుగా వరకాంతం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వరకాంతం కళహర్ రెడ్డి మాట్లాడు తూ ఖర్గేను కలవడం సంతోషంగా ఉంది అని తెలిపారు.

కలెక్టరేట్‌లో ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్

-మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్



నవతెలంగాస-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కలెక్టరేట్‌లో 24 గంటలు పని చేసే విధంగా ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఏమైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ రూపొందిం చిన సువిధ యాప్‌ను కూడా వాడుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బు తరలింపులు, ఇతర ప్రలోభాలకు గురి చేసినట్లు ఎవరైనా గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలి, అందుకు సంబంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

బోడుప్పల్ చెరువులోకి రసాయన జలాలు.. చేపలు మృతి

ఆందోళనలో మత్స్యకారులు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాచెరువులోకి నాచారం, మల్లాపురం పారిశ్రామిక వాడల నుంచి రసాయనిక జలాలు చేరడంతో లక్షలాది రూపాయల విలువైన చేపలు మృత్యు వాతకు గురైయ్యాయి. పరిశ్రమల యాజమాన్యాల నిర్లక్ష్యంతో తమ జీవనోపాధికి విఘాతం కల్గిందని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనిక జలాలు చేరకుండా చర్యలు తీసుకోవాలని నియంత్రణ మండలి అధికారులకు వినతి పత్రాలను అందజే సినా ఫలితం లేకపోయిందన్నారు. పరిశ్రమల యాజమాన్యాల నుంచి లంచాలకు అలవాటు పడ్డ అధికారులు పరిశ్రమ యజమానులపై చర్యలు తీసుకోవడం నిర్లక్ష్యం చేస్తున్నారని మండ్డిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు రాచెరువులోకి రసాయనిక జలాలు చేరకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

మత్స్యకారులను ఆదుకునేలా చర్యలు- బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి

చేపలు మృత్యవాతకు పడిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్ వెంకటేశ్ యాదవ్‌లు చెరువు వద్దకు చేరుకుని మత్స్యకారులకు జరిగిన నష్టంపై ఆరా తీశారు. ఈఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించేలా కృషి చేస్తామన్నారు. సంఘటనపై మంద సంజీవ రెడ్డి ఫోన్ ద్వారా కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు వివరించి రాచెరువును పరిశీలించాలని సూచించారు. మంత్రి మల్లారెడ్డి, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తీసుకొ మత్స్యకారులకు సహాయం అందేవిధంగా కృషి చేస్తామన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నిర్వాకం వల్లనే మత్స్యకారులకు నష్టం వాటిల్లిందని కార్పొరేటర్ వెంకటేశ్ యాదవ్ ఆరోపించారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా గౌతమ్ పోట్రు

- స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారిణి

నవతెలంగాణ-సిటీబ్యూరో



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా గౌతమ్ పోట్రు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం గౌతమ్ జిల్లా కలెక్టరేట్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. గౌతమ్ పోట్రు సెర్ప్ సీఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎన్నికల అధికారిగా విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా స్థాయి అధికారులు పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.

నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కె .పి.వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిసి తమ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యే గారికి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

బస్తీ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజా పార్టీ అధికారంలోకి రావాలి..



- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాన-సిటిబ్యూరో

ప్రజా పార్టీ అధికారంలోకి వస్తనే హైదరాబాద్‌లో ఉన్న బస్తీల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మియాపూర్ లక్ష్మీనగర్ కాలనీలో సికింద్రాబాద్ ప్రజా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మిద్దె భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఎన్నికలు వచ్చినప్పుడే పేద ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. 70 ఏళ్ల నుంచి పేద ప్రజలకు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మూడు పార్టీలు డబ్బు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. పేదలకు మేలు చేయాలనే గుణం ఈ మూడు పార్టీలకూ లేదన్నారు. ప్రజా పార్టీ అధికారంలోకి వస్తనే పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును డబ్బుకు అమ్ముకోకుండా సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంజి యాదవ్, నాయకులు ఎన్.సుజాత, లక్ష్మి నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు దుసకంటి కళ్యాణ్ జన్మదినం సందర్భంగా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళ్ రావుని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డాక్టర్ సెల్ చైర్మెన్ డాక్టర్. విశ్వాతేజ రావు, డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

గర్భిణుల సమగ్ర సంక్షేమం కోసమే 'మిసెస్ మామ్'

- 2023లో ఏడో సీజన్‌లోకి ప్రవేశించిన కార్యక్రమం
- భార్యా భర్తలకు పూర్తి ఉచితంగా ప్రవేశం
- కిమ్స్ కడల్స్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఆధ్వర్యంలో అపురూపమైన కార్యక్రమం



నవతెలంగాన-సిటిబ్యూరో

గర్భిణులు ఏం తినాలో, ఎలా ఉండాలో, ఏం చేయాలో అన్న విషయం సరిగ్గా తెలుసుకుంటే సాధారణ ప్రసవం జరగడంతో పాటు, తల్లీబిడ్డలిద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె.శిల్పిరెడ్డి తెలిపారు. ఇలాంటి విషయాలను భార్యా భర్తలిద్దరికీ చెప్పేందుకే తాము ఆరేళ్లుగా విజయవంతంగా మిసెస్ మామ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని... ఈసారి అది ఏడో సీజన్‌లోకి ప్రవేశించిందని ఆమె చెప్పారు. 9503606049 నంబరుకు ఫోన్ చేయడం, లేదా మిసెస్ మామ్, డాక్టర్ కె.శిల్పి వెబ్ సైట్ల ద్వారా ఈ అపురూపమైన కార్యక్రమానికి పూర్తి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆమె వివరించారు. గడిచిన ఆరు సీజన్లను కేవలం హైదరాబాద్ నగరంలోనే నిర్వహించగా, ఈసారి వస్తున్న ఆదరణ దృష్ట్యా దీన్ని మరో మూడు నగరాలకు విస్తరించారు. ఈసారి బెంగళూరు, చెన్నై, విశాఖపట్నం నగరాల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కిమ్స్ కడల్స్ ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె. శిల్పిరెడ్డి... కార్డ్ లైఫ్ సైన్సెస్, డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఫౌండేషన్‌లతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కాబోయే తల్లులకు ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కోవడం, తద్వారా మాతృత్వాన్ని ఆస్వాదించడం ఎలాగో తెలుసుకునే అవకాశాన్ని ఈ విభిన్నమైన ఈవెంట్ కల్పిస్తుంది. ఈ నెల 15న బెంగళూరులో, 29న చెన్నైలో, నవంబర్ 5న విశాఖపట్నంలో, నవంబర్ 19, 24, 25 తేదీల్లో హైదరాబాద్‌లో ఆడిషన్లు జరుగుతాయి. గ్రాండ్ ఫినాలె కార్యక్రమం నవంబర్ 26వ తేదీన గచ్చిబౌలి శాంతిసరోవర్‌లో నిర్వహిస్తారు. పిల్లల్ని కనాలనుకునే జంటలు.. వాళ్ల గర్భం ఏ దశలో ఉన్నా, ముందు ఏమీ తెలియకపోయినా మిసెస్ మామ్ 2023లో పాల్గొనాలని డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఆహ్వానిస్తున్నారు. ఆమె చెప్పిన ఇతర వివరాలు ఇలా ఉన్నాయి... ఈ కార్యక్రమంలో పాల్గొంటే అవసరమైన విషయాలు తెలియడంతో పాటు అపారమైన ఆత్మవిశ్వాసం కలుగుతుంది. తమ విషయంలో, పుట్టబోయే పిల్లల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకోవచ్చు. తద్వారా ఆరోగ్యకరమైన గర్భం, తల్లిదండ్రులుగా మారడం సులభం కావడం వంటివి సాధ్యమవుతాయి. భౌతిక, మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక ఆరోగ్యం గర్భిణులు, వారి కుటుంబసభ్యులకు చాలా అవసరం. గత ఆరేళ్లుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల వల్ల గతంలో వీటిలో పాల్గొన్నవారిలో 85 శాతం మందికి సాధారణ ప్రసవాలు జరిగాయి.

ఊబకాయం, పీసీఓడీలతో సమస్యలు

మన దేశంలోని మెట్రో నగరాల్లో చాలామంది మహిళలు మధుమేహం, ఊబకాయం, పీసీఓడీ లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. సరైన ఆహారం తీసుకోకపోవడంతో పాటు ఎక్కువసేపు కూర్చుని ఉండిపోవడం, ఎలాంటి వ్యాయామాలు లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. వీరిలో అత్యధికులకు సంతానరాహిత్యం, ఒకవేళ ఐవీఎఫ్ లాంటి మార్గాల ద్వారా గర్భం దాల్చినా హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉండటం కనిపిస్తున్నాయి. జంట నగరాల్లోని మొత్తం గర్భిణుల్లో దాదాపు సగం మందికి పైగా ఈ సమస్యలు ఉండటం ఆందోళనకరం. వీటివల్లే సిజేరియన్లు కూడా ఎక్కువవుతున్నాయి. పుట్టే పిల్లలకూ ఊబకాయం, చిన్నతనం నుంచే మధుమేహం లాంటి సమస్యలు వస్తున్నాయి. వీటన్నింటికీ పరిష్కార మార్గాలు చూపించేందుకే మిసెస్ మామ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

భర్తలకూ నేర్పిస్తాం

నగరాల్లో చాలా మందివి చిన్న కుటుంబాలు కావడంతో.. భార్య గర్భం దాల్చినపుడు ఏం చేయాలో, ఏం చేయకూడదో భర్తకు తెలియక ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ఈ కార్యక్రమంలో భార్యాభర్తలిద్దరూ పాల్గొనాలి. భర్త తన గర్భిణి భార్యను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో చెబుతాం. ఆమెకు ఎలాంటి ఆహారం ఇవ్వాలో నేర్పుతాం. పిల్లలు పుట్టాక ఏం తినాలో చెబుతాం. పిల్లలను ఎలా పెంచాలి, తండ్రి ఏం చేయగలడు, ప్రసవం తర్వాత భార్యను ఎలా చూసుకోవాలో నేర్పిస్తాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు తమ చుట్టుపక్కల వారికి కూడా దీనివల్ల కలిగే ప్రయోజనాలేంటో చెప్పడం ద్వారా అందరూ చైతన్యవంతులవుతారు. ప్రస్తుతం తెలంగాణలో 85-95శాతం ప్రసవాలు సిజేరియన్లు అవుతుండటంతో ప్రభుత్వం అప్రమత్తమై, సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తోంది. కొన్ని చిన్నచిన్న జీవనశైలి మార్పులు, ఆహారంలో మార్పుల లాంటివాటితో పాటు మానసికంగా, ఆధ్యాత్మికంగా కూడా బాగుంటేనే సాధారణ ప్రసవం జరిగి, తల్లీబిడ్డల ఆరోగ్యం బాగుంటుంది. ఇవన్నీ ఈ కార్యక్రమంలో భాగంగా ఉంటాయి.

బెంగళూరు కార్యక్రమం ఇలా..

ముఖ్య అతిథి : డాక్టర్ సుధామూర్తి (విద్యావేత్త, రచయిత్రి, దాత, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్)

గౌరవ అతిథులు : సంజనా గల్రానీ (బాలీవుడ్ నటి, మామ్ ఇన్‌ఫ్లుయెన్సర్), మానసి ఉప్పల (ఫ్యాషనిస్టు, హౌస్ ఆఫ్ మానసి, దేశీ కాలరర్ వ్యవస్థాపకురాలు)

చెన్నై కార్యక్రమం ఇలా..

ముఖ్య అతిథి : నళినీ రాణి (భారతీయ నటి)

గౌరవ అతిథులు: జయంతి నటరాజన్ (ప్రముఖ న్యాయవాది, రాజకీయవేత్త), శ్రేయా రావు (మిస్ ఇండియా 2018 రన్నరప్, మామ్ ఇన్‌ఫ్లుయెన్సర్), తమరై సెల్వి సారథి (సినీనటి), శ్రీకళా భరత్ (శాస్త్రీయ నృత్యకళాకారిణి, కొరియోగ్రాఫర్), డాక్టర్ ఉమా రామ్ (ఆబ్స్టెట్రీషియన్, గైనకాలజిస్టు, సీతాపతి క్లినిక్ డైరెక్టర్)

విశాఖపట్నం కార్యక్రమం ఇలా..

ముఖ్య అతిథి : విడదల రజిని (ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబసంక్షేమ, వైద్యవిద్యా శాఖ మంత్రి)

ఈ కార్యక్రమం స్పాన్సరర్లు :

కిమ్స్ కడల్స్, డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఫౌండేషన్, కార్డ్ లైఫ్, కిమ్స్ డెంటల్, నుస్కా, దేశీకాలర్, మినిమీ, ఓమ్నిక్యూటిక్స్, జేఆర్ డిజిటల్స్, లిలాక్ ఇన్‌సైట్స్, మినిటో, హైబిజ్, బ్రహ్మకుమారీస్, ఫీవర్ ఎఫ్ఎం, మీ అండ్ రా, ఒయాసిస్ ఫెర్టిలిటీ.

స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

5th స్పెషల్ ఎం.ఎం కోర్టు మల్కాజిగిరి శుక్రవారం నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై చేసిన స్పెషల్ డ్రైవ్, డ్రంకన్ డ్రైవ్‌లలో ఇచ్చిన తీర్పుల వివరాలు మల్కాజిగిరి ట్రాఫిక్ సీఐ శివ శంకర్ తెలిపారు.

నెంబర్ ప్లేట్స్ సరిగా లేనటువంటి ఐదుగురు వ్యక్తులలో

ఒకరికి 3,000 జరిమానాతో పాటు ఏడు రోజుల జైలు శిక్ష. ఒకరికి 3000 రూపాయల జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్ష. ఒకరికి 2,000 జరిమానాతో పాటు ఒక రోజు జైలు శిక్షలి విధించడం జరిగింది.

అలాగే మద్యం సేవించి వాహనం నడిపిన 22 మంది డ్రైవర్లలో

14గురికి రూ. 2000 చొప్పున జరిమానా. 7గురికి రూ. 2500 చొప్పున జరిమానా. ఒకరికి 3,500 జరిమానాలి వేధించడం జరిగింది. జరిమానా విధించిన మొత్తము విలువ 49,000.

ఈ మొత్తం కేసులలో పట్టుబడిన వాహనాలలో ద్విచక్ర వాహనాలు 23

నాలుగు చక్రాల వాహనాలు 2 ఉన్నాయి. ప్రతి మనిషికి పేరు ఎంత ముఖ్యమో అలాగే వాహనానికి నెంబర్ ప్లేట్ కూడా అంతే ముఖ్యం. పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అలాగే రాచకొండ ట్రాఫిక్ జోన్ -1డీసీపీ అభిషేక్ మహంతి ఐపీఎస్ మార్గ నిర్దేశంలో, అడిషనల్ డీసీపీ రవి కుమార్ , మల్కాజిగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో ప్రతిదినము నెంబర్ ప్లేట్ లేని, అక్రమ నెంబర్ ప్లేట్ కలిగిన, నెంబర్లు చేరిపివేసిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్ నియమాలను పాటించని వాహనాలపై చలనా విధించి, మొత్తం పాత చలాన్లను కలిపి కట్టించడమే కాక డ్రైవర్లను కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా, నియమాలకు విరుద్ధంగా ఉన్న, నంబర్లు చేరిపిన, దాచిన ఫాన్సీ నంబర్ ప్లేట్ కలిగిన వాహనాలు కనిపిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాన్ని నడిపినట్లు అయితే మీకే కాక రోడ్డు పై వెళ్లే వారికి అందరికీ సురక్షితంగా ఉంటుంది, మీరు ఎవరికి భయపడాల్సిన పనిలేదు, నీపైన ఎలాంటి చలానలు కూడా విధించడం జరగదు అని తెలిపారు.

జాతీయస్థాయి పోటీలలో నేతాజీ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జాతీయ స్థాయి రెండో స్కేటింగ్ ఈ నెల అక్టోబర్ 6, 7, 8వ తేదీన గుజరాత్‌లోని బరోడాలో గుజరాత్ పబ్లిక్ స్కూల్‌లో రోలర్ స్కి స్నో బ్లడ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పోటీలలో 12 రాష్ట్రలు పాల్గొన్నాయి. తెలంగాణ నుండి అండర్ 14 విభాగంలో 800మీ, 1.5 టీమ్ స్ప్రింట్ విభాగంలో మేడ్చల్ జిల్లా రూలర్ స్కిస్కటింగ్ క్రీడాకారుడు నేతాజీ హై స్కూల్ స్టూడెంట్ మాస్టర్ విజయ్ కుమార్ రెండు బంగారు పతకాలు సాధించాడు. 200మీ విభాగంలో బ్రాస్ మెడల్ సాధించి అందరి అభినందనలు పొందాడు. విజయ్‌ను నేతాజీ స్కూల్ యాజమాన్యం శుక్రవారం అభినందించారు. అంతే కాకుండా స్కేటింగ్ కోచ్ కోచ్ అయినా శ్రీ రవలికని కూడా స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్. మహేష్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ నందిని అభినందించారు.

బతుకమ్మ వేడుకలకు కార్పొరేటర్ స్థల పరిశీలన



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి బతుకమ్మ వేడుకల ప్రాంగణన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని మతాలవారు పండుగలను సంతోషంగా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేయూతనిస్తుందని తెలిపారు. నేడు జరగబోయే బతుకమ్మ వేడుకల్లో డివిజన్‌లోని ఆడపడుచులు, బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్ల స్థానిక మహిళలు వేలాది సంఖ్యలో పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్టు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రంలో జీహెచ్ఎంసీ సిబ్బంది నాగేశ్వర్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి, కందుల రమేష్, ప్రేమ్ కుమార్, మురళీధర్ ముదిరాజ్, నాగరాజ్ గౌడ్, మహమ్మద్ సోఫి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీల్లో దూకుడు పెంచారు. శుక్రవారం జగద్గిరిగుట్ట పోలీస్ పరిధిలో ఎల్లమ్మబండ సెక్టార్ తులసివనం వద్ద సీఐ క్రాంతి కుమార్ ఎస్సై శ్రీకాంత్ నేతృత్వంలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఎటువంటి ఆధార పత్రాలు చూపకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం



- ముక్తకంఠంతో నినదించిన మహిళా సోదరిమణులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాళ్లతో, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ నివాసంలో, జరిగిన ఆత్మీయ సమావేశంలో, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. నా పై నమ్మకం ఉంచి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మళ్ళీ నన్ను ప్రకటించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని, ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు తన తరుపున అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో, రెట్టింపు ఉత్సహంతో, పనిచేసి ముచ్చటగా మూడో సారి భారీ మెజారిటీతో గెలిచి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామి గా నిలబెట్టడానికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. తన వెన్నంటి నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, వార్డ్ మెంబర్లకు,ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు శేరిలింగంపల్లి నియోజకవర్గంను కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో, రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, అందరి ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిచి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని మరింతగా అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. రోడ్డు, ఫ్లై ఓవర్లు అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మండంగా నియోజకవర్గం అభివృద్ధి చేశామని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకురాలు, అభిమానులు, బీఆర్ఎస్‌పార్టీ శ్రేయభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.

నందికంటిని వీడి... కాంగ్రెస్‌లో చేరిన సంతోష్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఇటీవల నందికంటి శ్రీధర్‌తో బీఆర్ఎస్‌లో చేరిన వినాయక నగర్ డివిజన్‌కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంతోష్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి తిరిగి తన సొంత గూటికి చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో ఆయన తిరిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్‌లో ప్రాధాన్యత లేదని, మల్కాజిగిరి లో కాంగ్రెస్‌కు బలమైన అభ్యర్థిగా మైనంపల్లి నిలబడటంతో తాను బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సంతోష్ ముదిరాజ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, మీనా కుమారి, పిట్ల శ్రీనివాస్, నాగరాజ్, శంకర్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకనంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధిలోని రోడా మేస్త్రి నగర్ (ఎ) ఈద్గాహ్ హాజీ డెవలప్‌మెంట్ కమిటీ ,జమ మస్జిద్ హాజీ అలీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కాలనీ వాసులు రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ కాలనీల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూచ, తమ కాలనీ వాసులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీ తో (హ్యాట్రిక్) గెలిపించుకుంటామని తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల పక్షపాతి అని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని మైనార్టీల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మీ అభిమానానికి కృతజ్ఞుణ్ణి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మహమ్మద్ మఖ్సూద్ అలీ, సయ్యద్ రషీద్, ఉపాధ్యక్షులు ఎండి. యూనుస్ ఖాన్, మీర్జా అలీ బేగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యూనుస్ పాషా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలను తప్పని సరిగా పాటించాలని

- మేడ్చల్ డీసీపీ ఆనంద్ కిశోర్

నవతెలంగాణ- నేరేడ్‌మెట్



ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పని సరిగా పాటించాలని మేడ్చల్ డీసీపీ ఆనంద్ కిశోర్ అన్నారు. శనివారం ఆయన తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పని సరిగా పాటించాలని, లేని చో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా నిఘా పెట్టా లని ఆయన కింది స్థాయి అధికారులకు సూచించారు. అన్ని వాహనాలు తనిఖీ ముమ్మరం చేయాలని చెప్పారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంశ యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట బందో బస్తును ఏర్పాటు చేసి, 24 గంటల గట్టి నిఘా ఉంచాలన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మహిళలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఏకలవ్య నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ మహిళలు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలన అంత అవినీతి మయం అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శీను, నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, మాధవి సత్యవేణి, ఉమా రాణి, సంధ్య తదితరులు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పెయిడ్ న్యూస్‌ను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలి

జిల్లా ఉపఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వార్తాపత్రికలు, కేబుల్ ఛానెల్‌లో వచ్చే పెయిడ్ న్యూస్‌ను జాగ్రత్తగా ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఈ సెంటర్‌లో పని చేసేవారు వార్తలు జాగ్రత్తగా పరిశీలించి అవి పెయిడ్ న్యూస్ అని తెలిసిన వెంటనే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమాచారం కోసం ఏర్పాటు చేసిన 1950 కాల్ సెంటర్‌ను సందర్శించి ఏమైనా సమాచారం అడిగితే వెంటనే జవాబు చెప్పే విధంగా ఉండాలని వారికి సూచించారు.

ఎంఎల్‌ఆర్‌ఐటీలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాన-సిటిబ్యూరో

దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ మర్రి అనుశ్రేయా రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగ నిర్వ హించారు. విద్యార్థులు, మహిళా ఉపాధ్యా యులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

అందరికీ పథకాలు అమలు చేసిన నేత సీఎం కేసీఆర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బీసీలలో అత్యంత వెనుకబడిన వర్గాలను (ఎంబీసీలను) గుర్తించి ప్రత్యేకంగా చేయూతను అందించడం సీఎం కేసీఆర్‌లోని మానవీయ ధృక్పదానికి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మెన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ఇటీవల నూతనంగా ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మెన్ నందికంటి శ్రీధర్‌ను ఎన్నికున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నందికంటి శ్రీధర్ ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంబీసీ, డీఎన్‌టీ సంఘాల ప్రతినిధులు సభను సంయుక్తంగా నిర్వహించడం అభినం దనీయం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ బీసీ, ఎంబీసీలుగా గుర్తించి చేయూత నివ్వడం దార్శనిక సీఎం కేసీఆర్ దృష్టికి నిలువుటద్దమని, రాష్ట్ర చరిత్రలోనే ఒక మేధర కులానికి చెందిన నందికంటి శ్రీధర్‌ను ఎన్నికోవటం ఆర్థిక సహకార కార్పొరేషన్ ఛైర్మెన్‌గా నియమించడం రాష్ట్ర ప్రభుత్వ ఉదారత లక్షణాన్ని కనబరుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా కమిషన్ సభ్యులు సి.హెచ్.ఉపేంద్ర, శుభప్రద్ పటేల్ నూలి, కె.కిశోర్ గౌడ్, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి సభాధ్యక్షులుగా మేధర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి కృష్ణ వ్యవహరించి కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ అధ్యక్షుడు బెక్కం వెంకట్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగ్యం సూర్యారావు, వీరభద్రీయ సంఘం నాయకుడు వీరా స్వామి, సంచార కులాల సంఘం జాతీయ అధ్యక్షుడు. నరహరి, మేధర సంఘం రాష్ట్ర నాయకులు ప్యారసాని బాలరాజ్, వెంకట రాములు, ఆర్యకటిక సంఘం నాయకుడు నేతీకార్ ప్రేమ్ లాల్, వివిధ బీసీ, ఎం.బి.సి. ప్రజా, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఈ అభినందన సభలో పాల్గొని ప్రసంగించారు, నందికంటి శ్రీధర్ ను అభినందించారు.

లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలి







● మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం బోర్డు సభ్యులతో కలిసి లాస్యనందిత మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను వెస్ట్ మారేడ్ పల్లిలోని నివా సంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దివంగత నేత సాయన్న ఎంతో కృషి చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విశేష సేవలు అందించారని అన్నారు. లాస్య నందిత గెలుపు కోసం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలని, ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్ రూమ్ ఏర్పాటు, పాదయాత్రలు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధించి కార్యాచరణను రూపొందించాలని మంత్రి వారిని ఆదేశించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథం, సీనియర్ నాయకులు ఆకుల హరికృష్ణ, టీఎస్ శ్రీనివాస్, సంతోష్ యాదవ్, పార్టీ నాయకురాలు నివేదిత తదితరులు పాల్గొన్నారు.

● వ్యాపారులను ఇబ్బందులు పెట్టొద్దు

ఎన్నికల నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయడంలో తప్పులేదు... కానీ నిబంధనల పేరు చెప్పి వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. నగరానికి చెందిన స్వర్ణ కారులే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి ఇక్కడకు వచ్చి స్థిరపడి వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారి పట్ల నిబంధనల పేరుతో అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వ్యాపారులు ఎంతో ఆందోళన, ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయకుండా వ్యవహరించాలని మంత్రి శ్రీనివాస్ యాదవ్ కోరారు.

● వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-బేగంపేట/జూబ్లీహిల్స్

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మూడోసారి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికా రంలోకి రావడం ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో అమీర్ పేట డివిజన్ సుప్రభాత్ నగర్‌కు చెందిన రాజేష్, హరీష్‌ల నాయకత్వంలో పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందని,ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన అనేకమంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్డుతో సంపూర్ణ ఆరోగ్యం : డాక్టర్ కరణం బాలస్వామి



నవతెలంగాణ-బంజారాహిల్స్

రైతులు ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ నెలలోని రెండవ శుక్రవారం ప్రపంచ గుడ్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని, భారతదేశంలో కూడా ఇదే ఆనవాయితీ కొనసాగిస్తూ ఈ సంవత్సరం ఆరోగ్యాభివృద్ధికి గుడ్డు అనే నినాదాన్ని తీసుకొని ప్రచారం సాగిస్తున్నరని డాక్టర్ కరణం బాల స్వామి అన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెక్ సీఈఓ డాక్టర్ ఏజిల్ కుమార్, నెక్ జోనల్ సంఘం అధ్యక్షులు జక్క సంజీవ రెడ్డి,తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు కే.మోహన్‌రెడ్డి,పౌల్ట్రీ ఇండియా నూతన అధ్యక్షులు ఉదయ్ సింగ్ లతో కలిసి నవంబర్ 21 నుంచి 23 వరకు జరిగే అంతర్జాతీయ కోళ్ల ప్రదర్శన విజయవంతం చేయాలని బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సమన్వయ సంఘం,తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్,పౌల్ట్రీ ఇండియా,జాతీయ గుడ్ల కోడి మాంసం ప్రచార సంఘం, భారతీయ కోళ్ల పెంపక సంఘం ప్రతినిధులు కోడి గుడ్ల ప్రాధాన్యాన్ని ప్రజలలో ప్రచారం చేయవలసిన అవసరం ఉందన్నారు.ఆధునిక జీవన శైలి నుండి సంక్రమిస్తున్న వ్యాధుల పరిష్కారానికి గుడ్డు అనే అంశంపై మాట్లాడుతూ ఊబకాయం, మధుమేహం , గుండె జబ్బులు, క్యాన్సర్, వ్యాధులు పిండి పదార్థాల ఆహారం ద్వారానే వ్యాప్తి చెందుతునందున వాటిని నివారించేందుకు గుడ్లు తీసుకోవాలని సూచనలు చేశారు. జాతీయ గుడ్ల సమన్వయ సంగం కేంద్ర సభ్యులు డి సుధాకర్ నెక్ స్థాపనలో పద్మ శ్రీడాక్టర్ బివిరావు, కృషిని ప్రశంసిస్తూ వ్యవసాయ ధరల ప్రకటనలో ప్రపంచంలో ఎక్కడ లేని హక్కులు కోళ్ల రైతులు సాధించుకొగలిగారు అని గత 42 రెండు ఏళ్లుగా సాగిస్తున్న నెక్ ఉద్యమం గురించి వివరించారు. డిఎస్ సుబ్రమణ్యం ఉపాధ్యక్షులు పౌల్ట్రీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్త టీకాల విషయంలో సోయా దిగుమతి ధరల నియంత్రణకు అందిస్తున్న సహకారాన్ని , కోళ్ల సమస్యల సాధనలో పౌల్ట్రీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కృషిని వివరించారు. వేంకటేశ్వర హర్చరీస్ జనరల్ మేనేజర్ కేజి ఆనంద్ మాట్లాడుతూ రానున్న కాలంలో పౌల్ట్రీ రంగం ఎదుర్కొనునున్న సమస్యలు ఎగుమతులు సాధించేందుకు రైతులను సమాయత్తం కావాల్సిన అవశ్యకతను గురించి ప్రసంగించారు.

టెక్నాలజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-ఓయూ

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ కాలేజి ఆవరణలో శుక్రవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు ప్రిన్సిపాల్ ప్రొ.చింత సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయలకు మారుపేరు బతుకమ్మ సంబరాలు అన్నారు. ఓయూలో తమ విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటుగా సాంస్కృతిక సంప్రదాయలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. అధ్యా పకులు విద్యార్థినిలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టెక్నాలజీ అధ్యాపకులు బసవరావు, రమేష్,హాయవదన, శ్రీను నాయక్,రాజాం, కవిత పాల్గొన్నారు.

హమాలీ బస్తీలో 25న బొడ్రాయి ప్రతిష్టాపన



నవతెలంగాణ-బేగంపేట్

సనత్ నగర్ నియోజకవర్గం బన్సిలాల్ పేట్ డివిజన పద్మారావు నగర్‌లోని హమాలీబస్తీలో బస్తీవాసుల కోరిక మేరకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన బొడ్రాయి శంకుస్థాపన పనులను ప్రారంభించనున్నారని బస్తీవాసుల తెలిపారు. ఎన్నో ఏండ్ల కల సహకారం కాబోతున్నదని, పురోహితుల సూచన మేరకు బస్తీలో బొడ్రాయిని నిలపాలని తెలపడంతో బస్తీ వాసులు స్థానిక నాయకత్వంలో మంత్రి తలసాని దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు శుక్రవారం పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున బస్తీ వాసులు వారి అభిప్రాయాలను నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా, వేద పండితులు సూచన మేరకు ఈనెల 25 న ఉదయం భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం(రాజు) మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేష్, అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, ముక్కా శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, అంగ ముత్తు శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, ఎన్. మల్లేష్, వినోద్, సురేష్, శివ కుమార్,స్థానిక మహిళ నాయకురాలు దుర్గా, కౌసల్యసుభాష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్-20 నియమాన్ని పాటించాల్సిందే



● త్రిపుర ప్రభుత్వ చీఫ్ బీట్ కళ్యాణి రాయ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రతి 20 నిమిషములకు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును కనీసం 20 సెకండ్ల పాటూ చూడడం తప్పనిసరిగా పాటించాలని వైద్య నిపుణులు త్రిపుర ప్రభుత్వ చీఫ్ బీట్ కళ్యాణి రాయ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రపంచ కంటి చూపు దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో 12వ అక్టోబర్ వరల్డ్ ఐ సైట్ (ప్రపంచ కంటి చూపు) డేలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హాజరైన బీట్ కళ్యాణి రాయ్ మాట్లాడుతూ కంటి చూపు విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాల్సిన సూచించారు.మంచి జీవన పద్ధతులను పాటిస్తూ మధుమేహం లాంటి వ్యాధుల భారిన పడకుండా పడినా వైద్యుల సలహా పాటిస్తూ కంటి చూపును కాపాడుకోవాలన్నారు. కంప్యూటర్ల ముందు ఎక్కువ కాలం గడిపే వారు తగిన రీతిన జాగ్రత్తలు తీసుకోకపోతే కంటి చూపుకు ప్రమాదం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అనంతరం వేదుల సత్యన్నారాయణ, వైస్ ఛైర్మెన్, విరించి గ్రూపు వారు మాట్లాడుతూ విరించి ఆస్పత్రిలో ఉన్న కంటి వైద్య కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, కంటి చూపు వ్యక్తి మనుగడకు ఎంతో ఆవశ్యకమని అలాంటి కంటిలో ఎలాంటి సమస్య తలెత్తినా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. చివరగా ఆస్పత్రికి చెందిన కంటి వైద్యులు డా.అసద్ సబేరీ,డా.నాజియా కౌసర్, డా.అనామికాజోషిలు కార్యక్రమానికి హాజరైన వారి సందేహాలను నివృత్తి చేశారు. అవసరమైన వారికి కంటి చూపు కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. త్రిబుల్-20 నియమాన్ని తప్పని సరిగా పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమాలలో విరించి హాస్పిటల్‌కు చెందిన కంటి వైద్యులు డా.అసద్ సబేరీ, డా.నాజియాకౌసర్, డా.అనామికా జోషి పలువురు రోగులు, కుటుంబ సభ్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఓయూ లా కళాశాలలో ట్రెడిషనల్ డే



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం కళశాల ఆవరణలో ట్రెడిషనల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో వచ్చి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, విద్యార్థులు కార్యక్రమంలో భాగంగా ఉల్లాసంగా ఉత్సహం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ.రాధిక యాదవ్, డీన్‌అండ్‌హెడ్ ప్రొ.విజయ లక్ష్మి, అధ్యాపకులు ప్రొ.అపర్ణ, ప్రొ.వెంకటేశ్వర్లు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవమే కాదు ఉద్యమ పోరాట రూపం

- ప్రజా గాయని విమలక్క



నవతెలంగాణ-ఓయూ

బహుజన బతుకమ్మ నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా జరిగే బహుజన బతుకమ్మ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాగాయని అరుణోదయ అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క మాట్లా డుతూ సామ్రాజ్యవాదపు విషపు కౌగిలిలో చిక్కి ధ్వంసమవుతున్న ప్రజా సంస్కృతిని నిలబెట్టడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా రోజు రోజుకు పెరుగుతున్న ఆకలి, అసమానత, పేదరికం, నిర్బంధం, అఘాయిత్యాలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా బహుజన బతుకమ్మ ఊరూరున ప్రజలకు చైతన్య దీపికనందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళలు పూలతో పేర్చిన బతుకమ్మలను కాలేజీ ముందు ఆవరణలో పెట్టి బతుకమ్మ సంబరాలు ఆడారు. మరి కొంతమంది మహిళా కళాకారులు డప్పులతో తమ కళా ప్రదర్శన నిర్వహించారు. ప్రజలను ఆట మాటలతో చైతన్యపరుస్తూ ఆసాంతం కార్యక్రమం ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, అధ్యాపకులు, ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు అనేకమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అమరుడు గద్దరన్న కుమార్తె వెన్నెల, యూనివర్సిటీ ఆచార్యులు హెడ్ ప్రొఫెసర్ కాసిం, ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, డాక్టర్ సుబ్బా రంజిత్ డాక్టర్ నలిగంటి శరత్,సనుగుల. రంజిత్ విద్యార్థులు పాల్గొన్నారు.

అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా ఓరుగంటి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశ వ్యాప్తంగా యాదవుల, ఓబీసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న అఖిల భారతీయ యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఓరుగంటి వెంకటేశ్వర్లు నియామకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహాసభ జాతీయ అధ్యక్షుడు మహేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మహాసభ కార్యవర్గ నిర్మాణం చేసుకున్నట్లు. కేంద్రం తక్షణమే జనగణన, కులగణన చేపట్టాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. జనభా ధమాషా ప్రకారం ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమేరకు యాదవుల అభివృద్ధికి కృషిచేసిన రాజకీయ అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని స్వయంగా సీఎం కేసీఆర్ ఏ తమ సంఖ్య బలాన్ని ప్రకటించిన విషయాన్ని మరిచిపోవద్దని గుర్తు చేస్తూ వివిధ పార్టీలు తమను ఓటు బ్యాంకుగానే వినియోగించుకోవాలనుకుంటే తగిన మూల్యం చెల్లించుకునే కాలం ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. వెంకటేశ్వర్లుతో పాటు జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శిగా కరాటే కళ్యాణికి, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జిగా మేడిపల్లి రఘునాథ్ యాదవుకు, న్యాయ సలహాదారులుగా నాగుల శ్రీనివాస్ యాదవ్‌కు నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నా రాంచంద్ర యాదవ్, వెంగల్‌రావు యాదవ్, నరేందర్ యాదవ్, కుమార్‌చౌదరియాదవ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, యాదవ మహాసభ నాయకులు పాల్గొన్నారు.

బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో నగదు పట్టివేత



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 11గంటలకు కల్యాణ్‌నగర్ జంక్షన్ లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోరబండలో నివాసం ఉండి ముస్తఫా అలీఖాన్ తన హెూండా యాక్టివా బైక్ డిక్కీలో ఐదు లక్షల రూపాయలను తీసుకొని వెళుతుండగా, నగదుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు చూపించినందుకు ఎన్నికల నియమావళి అనుగుణంగా సీజ్ చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.ఈ వెహికల్ చెకింగ్‌లో బోరబండ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, డిఎస్ఐ నారాయణ, ఏఎస్ఐ వసంత కుమార్, క్రైమ్ కానిస్టేబుళ్ల రవి, రాహుల్, లింగమూర్తి, పెట్రోలింగ్ సిబ్బందిలు పాల్గొన్నారని సిఐ కామల్ల రవికుమార్ తెలియజేశారు.

ఓయూలో మధుసూదనాచారి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి శాసనసభపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను శుక్రవారంఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఓయూ నిరుపేద విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడారు. కేసీఆర్‌కి అత్యంత సన్నిహితుడిగా పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతగా ఉన్న మధుసూదనచారి మరిన్ని ఉన్నత పదవులు పొందాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మధుసూదనాచారికి రమేష్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు వీరమల్ల రామ్ నరసింహ గౌడ్ విశ్వబ్రాహ్మణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఉదారపు నరసింహ చారి టిఆర్ఎస్వి నాయకులు జంగయ్య శ్రీను విజయ్ ప్రవీణ్ శ్రీకాంత్ నాగేందర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కె.ఉపేందర్‌రెడ్డి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో సద్దుల బతుకమ్మ వేడుకలను స్థానిక మహిళలు శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.హెూప్ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కే.ఉపేందర్‌రెడ్డి స్థానిక మహిళలతో కలిసి ఈ వేడుకలో పాల్గొ న్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ ఉపేందర్‌రెడ్డిని ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని మహిళలకు అండగా ఉంటానని, ప్రతి డివిజన్‌లోని టీహెూప్ కుటుంబ సభ్యులు అనేకమంది ఉన్నారని, వారందరూ నా వెంట ఉన్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరికి టికెట్ వచ్చిన టీ హెూప్ కుటుంబ సభ్యులందరూ నా వెంట ఉండి , నాతోపాటు పాదయాత్రలో పాల్గొనాలని, ఈసారి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలుపునకు సహకరించాలన్నారు. ఈ వేడుకల్లో మహిళలు భారీగా పాల్గొని ఉల్లాసంగా బతుకమ్మ పాటలు పాడారు.

ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-బేగంపేట్

శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని మహంకాళి ఈవో మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం మహంకాళి దేవాల యంలో విలేకరుల సమా వేశంలో ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. రోజు వివిధ రూపా ల్లో అమ్మ వారిని అలంకరిస్తామని అలాగే భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరు అవు తారని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు చదవకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండల్ సభ్యులు పాల్గొన్నారు.

భోజనం చేయకపోయినా బిల్ ఎలా ఇస్తారని పీహెచ్‌డీ మహిళల నిరసన

నిబంధనల ప్రకారమే విద్యార్థులు నడుచుకోవాలి : డైరెక్టర్ డా.కల్యాణలక్ష్మీ



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్డీ విద్యార్థినిలు (గర్ల్స్), శుక్రవారం సాయంత్రం ఓయూలో తమ వసతి గృహం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ తాము మెస్‌లో తినక పోయిన కొందరికి మెస్ బిల్స్ రావడం సరికాదన్నారు. పీహెచ్డీ విద్యార్థులకు టెక్నాలజీ విద్యా ర్థులతో కలిపి మెస్ కాకుండా పీహెచ్డీ వారికి ప్రత్యేకంగా మెస్ ఏర్పాటు చేయాలని, ల్యాబ్స్ వెళ్లి ఒకొక్క సారి తా ము ఆలస్యంగామెస్ రావడంతో ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నామని అందుకు ప్రత్యామ్నాయంగా రూమ్స్‌కు ముందే మెస్ ఏర్పాటుకు వేసులుబాటు కల్పించాలని కోరారు. అధికారులు రావాలని తమ సమస్యలు పరిష్కరి ంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం లేడీస్ హాస్టల్ డైరెక్టర్ డా.కల్యాణ లక్ష్మి వివరణ కోరగా నిబంధనల ప్రకారమే విద్యార్థులు నడుచుకోవాలని, దసరా పండుగ అనంతరం వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | అక్టోబర్ 14,2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలవాలని పూజలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన సీనియర్ నేత చెన్నారెడ్డి శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఏడుకొండల వెంకన్న స్వామి దర్శించుకున్న ఆయన మల్కాజిగిరి, మెదక్‌లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి పేరిట అభిషేకం చేయించినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు గతంలో కన్నా అత్యధిక మెజార్టీతో గెలవాలని స్వామి వారిని కోరుకున్నట్లు ఆయన చెప్పారు.

వృద్ధుడు అదృశ్యం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంటపర్తి రమేష్ కుటుంబంతో కలిసి జగద్గిరిగుట్ట పరిధిలోని దీనబంధు కాలనీలో నివాసముంటూ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈయన తండ్రి పెంటపర్తి నారాయణ గత వారం రోజుల క్రితం ఆదిలాబాద్ జిల్లా, సిర్పూర్ కాగజ్ నగర్ నుండి కుమారుడు రమేష్ వద్దకు వచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వాకబు చేసిన ఫలితం లేదు. దాంతో కొడుకు రమేష్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారంపై పార్టీల వైఖరి ప్రకటించాలి

- **ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్**



నవతెలంగాణ-ముషీరాబాద్

కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఆయా రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో వారి వైఖరి ప్రకటించాలని ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్, (ఐఎఫ్‌టీయూ) అధ్యక్షులు ఎస్.ఎల్.పద్మ, ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్ లోని మార్క్స్ భవన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల హడావిడి, కోలాహలం ప్రారంభమైందని, నవంబర్ 30న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు పాత వాగ్దానాలు వదిలేసి కొత్త వాగ్దానాలు, హామీలతో ముందుకెళుతున్నారన్నారు. కేజీబీవీ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఏ వైఖరిని, పరిష్కారాన్ని చూపిస్తారో స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో కేజీబీవీలు 495 ఉన్నాయని, అందులో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు (యుఆర్ఎస్) 31, మోడల్ స్కూల్స్ గర్ల్స్ హాస్టల్స్ 168 ఉన్నాయని గుర్తు చేశారు. కేజీబీవీలు, యూఆర్ఎస్ 2006లో ప్రారంభమైతే, మోడల్ స్కూల్ హాస్టల్స్ 2016లో ప్రారంభమయ్యాయని, వీటిలో పని చేసే సిబ్బంది 9 నుంచి 13 మంది, గర్ల్స్ హాస్టల్లో ఆరుగురు మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. పలు విభాగాల్లో పని చేసే కాంటాక్ట్ ఉద్యోగులకు చెల్లించే వేతనాలు కేవలం రూ.9,750 నుంచి రూ.14,400, రూ.7,800 ఉన్నాయని, వేతనాలను ఏ ప్రాతిపదికపై నిర్ణయించారో అధికార పక్షంలో ఉన్నవాళ్ల చెప్పాలని వారు ప్రశ్నించారు. వీటిపై ప్రతిపక్ష పార్టీల వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కీములో నడుస్తున్న వాటి పేరుతో ఈ సంస్థల్లో పని చేస్తున్న సిబ్బంది అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేజీబీవీ, యుఆర్ఎస్ లో పని చేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్ కు మినిమం టైం స్కేల్ వేతనాన్ని ఇవ్వాలని, పి.ఆర్.సి., అమలుతో నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఎక్కువ శాతాన్ని పెంచాలని కోరారు. సుమారు 8,000 మంది పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి బాలికల విద్యకు, అనాథ బాలలకు, ఆంగ్ల మాధ్యమంలో చదివే బాలికలకు తోడ్పడాలని, వీటిల్లో పని చేస్తున్న సిబ్బందికి మెడికల్ సౌకర్యాన్ని కల్పించాలని, ఈ విద్యా సంస్థల్లో పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలను ప్రతి నెలా మొదటి వారంలో చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గర్ల్స్ హాస్టల్ అటాచ్ట్ మోడల్ స్కూల్స్ లో పని చేస్తున్న వారిని పేరోల్స్ చేర్చాలని, కేజీబీవీ, యుఆర్ఎస్, గర్ల్స్ హాస్టల్ అటాచ్డ్ మోడల్ స్కూల్ సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇందులో పని చేస్తున్న సిబ్బంది సర్వీసు కాలానికి ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజీని ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావేరి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మనస్తాపం చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్, ప్రాంతంలో నకిరేకంటి చంద్రశేఖర్ గౌడ్, (31)రేణుక దంపతులు (ఇద్దరు పిల్లలు) కుమారుడు కుమార్తెతో కలిసి నివాసముంటున్నారు. చంద్రశేఖర్ ప్రయివేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇలా ఉండగా గత కొద్ది రోజులుగా చంద్రశేఖర్ తాగుడుకు బానిస అయ్యాడు. ఈ నేపథ్యంలో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు చోటుచేసుకుండడంతో భార్య రేణుక సూర్యపేటలోని తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళమని చెప్పాడు. దసరా సెలవులు కావడంతో వెళ్ళింది. మనస్థాపం చెందిన చంద్రశేఖర్ గురువారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరు లేని చూసి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఉదయం 8 గంటల సమయంలో రేణుక సోదరుడు సమీపంలోనే ఉండే కళ్యాణ్‌ను ఇంటికి వెళ్లి చూసి రమ్మనగా తలుపులు పెట్టి ఎంతకు తీయకపోవడంతో అనుమానం వచ్చి చూసేసరికి ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించాడు. దీంతో సోదరి రేణుకకు ఫోన్ ద్వారా తెలిపారు . తిరుగు ప్రయాణంగా భార్య రేణుక ఇంటికి చేరుకుని విలపించింది. జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తన భర్త ఎటువంటి అనుమానాలు లేవని పోలీసులకు వివరించింది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.



హైదరాబాద్ కు చెందిన విద్యార్థులు సుమారు 20-25 శాతం క్రిమ్సన్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సులతో విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విదేశీ విద్య అందించడానికి తోడ్పాటు అందిస్తుందని కింసన్ ఎడ్యుకేషన్ కంట్రీ హెడ్ కునాల్మేహ అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన హైదరాబాదులోని ప్రాముఖ్యత పొందిన ఇంటర్నేషనల్ పాఠశాలల్లో తమ అవగాహన సదస్సు శిబిరాలు కొనసాగుతున్నాయని వాటితో ఒప్పందం ఏర్పరచుకొని విదేశీ విద్య అందించడానికి తోడ్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఈ సంస్థ ప్రతినిధి పాల్ స్టాక్ పాల్గొని దక్షిణ భారతదేశంలో అత్యంత అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం లోని శ్రీనిధి చిరాక్ డిఆర్ఎస్ ఆదా ఖాన్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లతో భాగస్వామ్యం చేసుకొని మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ల అందించి ప్రపంచ దేశాల్లో పేరుపొందిన హార్వార్డ్ యూనివర్సిటీ తో పాటు స్టాన్ఫోర్డ్ ఎమ్ఐటి కలెక్ట్ డ్యూక్ చికాగో జాన్స్ హాప్ కింగ్స్ నార్త్ వెస్ట్ నాన్ ఐ వి లీగల్ తో సహా, జపాన్ దేశాలతోపాటు వివిధ దేశాల్లో మెరుగైన విద్యార్థి అందించడానికి క్రిమ్సన్ కృషి చేస్తుందని ప్రకటించారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆహారం, వ్యాయామంతో జాగ్రత్తగా ఉండడం వల్ల గుండె జబ్బులు తగ్గించవచ్చు

డాక్టర్ హర్ష వర్ధన్ కార్డియాలజిస్ట్
నవతెలంగాన-సిటీబ్యూరో

మీ గుండె శరీరంలోని ఇతర భాగాలకు సరిగ్గా రక్తాన్ని సరఫరా చేయడంలో విఫలమైతే, ఆ పరిస్థితిని హార్ట్ ఫెయిల్యూర్ అంటారు. ఈ సందర్భంలో, గుండె పంపింగ్ వేగం తగ్గడం ప్రారంభమవుతుంది. అదనంగా, ఒక వ్యక్తి కండరాలు చాలా దృఢంగా మారినప్పుడు, రక్త ప్రవాహం తగ్గినప్పుడు, గుండె వైఫల్యం కూడా సంభవించవచ్చు. దేశంలో, ప్రపంచంలో గుండె వైఫల్యానికి సంబంధించిన అనేక కేసులు ఉన్నాయి., వీటిలో కొన్నిసార్లు ఒక వ్యక్తి దాని తీవ్రత కారణంగా మరణిస్తాడు. గుండె వైఫల్యం ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాల రేటును కలిగి ఉంది. ఈ విషయమై కార్డియాలజిస్ట్ డాక్టర్ హర్షవర్ధన్ ఈవీ మాట్లాడుతూ..' ప్రపంచంలో ఎప్పటి నుంచో హార్ట్ ఫెయిల్యూర్ కేసులు వస్తూనే ఉన్నాయి. ఇది తీవ్రమైన సమస్య, దాని నియంత్రణ, నిర్వహణ కోసం జీవనశైలిలో మార్పులపై దృష్టి పెట్టడం ముఖ్యం, అందుకే దీనికి ప్రాముఖ్యత ఇవ్వండి. మీరు ప్రస్తుతం అనుసరిస్తున్న రొటీన్‌లో ఆరోగ్యకరమైన శరీరాన్ని నిర్మించడానికి మార్పులను చేర్చండి, ఇందులో ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, మందుల కలయిక ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. డాక్టర్ ప్రకారం, తక్కువ సోడియం ఆహారం తీసుకోండి. మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్లు, తృణధాన్యాలు చేర్చండి. దీనితో పాటు మంచి కొలెస్ట్రాల్ కోసం గింజలు, గింజలు మరియు చేపలు మొదలైనవి తినండి. మీ హృదయాన్ని బలంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రతిరోజూ వ్యాయామం చేయండి. మీ వైద్యుడు మీకు ఏదైనా నిర్దిష్ట వ్యాయామం గురించి నిర్దేశించినట్లయితే, అతని సలహా ప్రకారం దానిని మీ దినచర్యలో చేర్చుకోండి. ధూమపానం చాలా ప్రమాదకరం, కాబట్టి దాని వినియోగాన్ని మానేయండి, కనీసం ఆల్కహాల్ ను కూడా తీసుకోండి. డాక్టర్ సూచించిన మందులను సమయానికి తీసుకోండి, ఇది మీ గుండెను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, మీ జీవితంలో యోగా, నడక, సంగీతం మొదలైనవాటిని చేర్చడం ద్వారా రోజువారీ ఒత్తిడిని వదిలించుకోండి' అని తెలిపారు.

దత్తాత్రేయ కుటుంబానికి అండగా ఉంటాం



నవతెలంగాణ-అంబర్ పేట

సీనియర్ జర్నలిస్టు దత్తాత్రేయ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బిల్డర్ ప్రవీణ్ అన్నారు. ఇటీవల గుండె పోటుతో మృతిచెందిన జర్నలిస్టు దత్తాత్రేయ చిన్న కుమార్తె హరిణి రష్యాలో మెడిసిన్ విద్యాభ్యాసం పూర్తి చేయడానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలోని టీడీపీ కార్యాలయంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ దత్తాత్రేయతో తనకు మంచి పరిచయం ఉందన్నారు. నిరంతరం వార్తల సేకరణలో ఆయన ముందుంటూ క్రమశిక్షణతో పనిచేసేవారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ కుమార్తెను ఆశీర్వదిస్తూ కష్టపడి చదివి ఉత్తమ వైద్యురాలుగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందాలని పేర్కొన్నారు.

అవసరాలను తీర్చే ఇంటీరియల్ డిజైనింగ్ దే భవిష్యత్తు దీనిపై దృష్టి సారిస్తే విజయాలు సాధిస్తారని ప్రముఖ డిజైనర్ షబ్నమ్ గుప్తా అన్నారు. ఫిలింనగర్ లో ఏర్పాటు చేసిన కోషా ఇంటీరియర్స్ ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను ఆమె సందర్శించి మాట్లాడారు. తన పీకాక్ లైఫ్ బ్రాండ్ నగరానికి పరిచయం చేస్తుండటం సంతోషంగా ఉందని అలాగే తన ఇంట్లో వేసిన కలర్స్ నచ్చక సొంతంగా రంగులు వేయలనే ఆలోచనే తను ప్రస్తుతం బాలీవుడ్ స్టార్స్ ఇర్ఫాన్ ఖాన్, కంగనా రనౌత్, పరిణితి చోప్రాల నివాసాలకు డిజైన్ చేసే దాకా సాగిన తన 30 సంవత్సరాల జీవిత ప్రయాణాన్ని, ఆమె నెమరువేసుకున్నారు. శతాబ్దాల నాటి ఇంటీరియర్ వస్తువులకు ఆధునిక సొబగులు అద్దుతూ కోషాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలోని ఉత్పత్తుల విశేషాలను సంస్థ సీఈఓ అజితా యోగేష్ వివరించారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

కాలనీవాసులతో మాజీ ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులతో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమావేశమయ్యారు. శ్రీనివాస్ నగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి పథకాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, 9 ఏండ్లుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద అభివృద్ధికి అడ్డంగా మారి, కుత్బుల్లాపూర్‌ని కబ్జాల పూర్‌గా మార్చాడని ఎద్దేవా చేశారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూంలు ఇవ్వకుండా బీఏఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, తన అనుచరులకు ఇండ్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు అలివేలు, విజయలక్ష్మి, సురేందర్, రవీందర్, శేఖర్, లక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా అంబర్ పేటకు ఏమి చేశారో అడగండి


- **ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**



నవతెలంగాణ-అంబర్ పేట

నాలుగేండ్లుగా కేంద్ర మంత్రిగా ఉండి అంబర్ పేట ప్రజలను ఏనాడూ పట్టించుకోని కిషన్ రెడి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ మళ్లీ వస్తాడని, నవ్వులు చూసి మోసపోవద్దని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రజలను కోరారు. సంస్కారంగా నమస్కారం చేస్తూ నవ్వులు చిందిస్తు బస్తీల్లో తిరగడానికి వస్తాడని, నియోజకవర్గం ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. బాగ్ అంబర్ పేట డివిజన్ బతుకమ్మకుంటకు చెందిన 300 మంది మహిళలు శుక్రవారం తేజావత్ తేజవత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. ఒక్క అంబర్ పేట నియోజకవర్గంలోనే 20వేల మందికి ఆసరా పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఐదువేల మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేయడం జరిగిందని చెప్పారు. తన చేతుల మీదుగా రూ.1250కోట్ల విలువ చేసే మూడు వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు అందజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎంతో మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ను అందజేశామని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఎంతో ధైర్యంతో ఈ పథకాలను అందజేస్తున్నారన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అంబర్ పేట నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, కాలనీలో మంచినీరు, డ్రయినేజీ, రోడ్లను వేయడమైందని వెల్లడించారు. పార్కులను అందంగా తీర్చిదిద్దామని చెప్పారు. కార్యకర్తలను ఆదుకోని కిషన్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం నుంచి ఆయనకు 40వేల మెజార్టీ వచ్చిందని, ఇక్కడి ప్రజలు ఆయనకు మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే కేంద్రమంత్రి పదవి పొందిన తర్వాత అంబర్ పేట ప్రజలను, వారికి పని చేసిన వాళ్ల పార్టీ కార్యకర్తలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. కార్యకర్తలను కాపోడుకోలేని వ్యక్తి కిషన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అతని కోసం ఎంత పని చేసినా ఏమీ లాభం లేదని గ్రహించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు సీఎం-కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధితో పాటు అంబర్ పేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లో చేరుతున్నారని చెప్పారు. బాగ్ అంబర్ పేట డివిజన్ నుంచి ఎక్కువ సంఖ్యలో బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లంబాడీల నృత్యం, చిన్నారుల నాట్యం ఎంతగానో అలరించింది. అలాగే ఏబీవీపీ నుంచి శివరామకృష్ణ, లంబాడి తండా నుంచి రఘు, సక్కు, వినోద్‌ల ఆధ్వర్యంలో వంద మంది కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు పి.గెల్వయ్య, వి.రవీందర్రావు, జె. బాలరాజు, శ్రీహరి, శేఖర్, కె.శ్రీనివాస్, కనివేట నర్సింగ్ రావు, ధర్మరాజు, కోట్ల సంతోష్, భారతీరెడ్డి, పద్మజ, శారద, స్వర్ణలత, కావేరి, యూసుపొద్దీన్, మల్లారెడ్డి, బాలకృష్ణగౌడ్, ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా ను గురించి గొప్పగా ఆమె సేవా తత్పరత గురించి కొని యాడుతాం కానీ తెలుగు జాతి లో అరుదైన మాణిక్యం డొక్కా సీతమ్మ త్యాగ నిరతి గురించి మాత్రం ఏ కొద్ది మందికో మాత్రం తెలియటం బాధా కరమని పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అవేదన వ్యక్తం చేశారు.శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో శతాబ్ది పూర్వ మహనీయులు కార్యక్రమంలో భాగంగా డొక్కా సీతమ్మ సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీనివాస్ గుప్త పాల్గొని మాట్లాడుతూ అనాథల పాలిట అన్నపూర్ణ గా డొక్కా సీతమ్మ గోదావరి జిల్లాలలో ప్రతి నిత్యం వేలాది మందికి ఆహారం అందిస్తూ వారిని ఆకలి బాధను తీర్చే వారని గుర్తు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ శంకరనారాయణ మాట్లాడుతూ అన్నార్తుల కోసం తన సంపద నంతా ధారపోసిన పుణ్యాత్మురాలు సీతమ్మ జీవితం నేటి తరాలకు తెలియక పోవటం బాధాకరమని అన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై వై.ఎస్.అర్.మూర్తి, శ్రీమణి పాల్గొన్నారు నవతెలంగాణ-కల్చరల్



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT : L.B.NAGAR
O.S.No 718 of 2023

Between:-
Sri Srinivasulu Venkata Rangacharyulu alias SV Rangacharyulu and others .....Plaintiffs
And
The tahsildar, uppal revenue mandal ....Defendants

Please take notice that the plaintiffs have filed the above suit to declare them as legal heirs ad succesors of deceased late S.V.S Bharatha Lakshmi and as the owners and possessors of the Flat No.301 on 3rd floor known as 'VISHNUS OM SHANTHI' having plint area of 1078 sft (including common areas and car parking) together with undivided share of land admeasuring 35 sq.yards or equivalent to 29.26 sq.mts constructed on Plot No.41 part and 42 in syno.229 situated at ward no.1, block no.5,maruthi nagar of kothapet village, uppal revenue mandal, GHMC, R.R, District now comes under medchal malkajgiri district, T.S. The case is posted on **1/12/2023**. Therefore if anyone has any objection for the above claim he/they may appear either in person or through his/their counsel on that day at 10:30 AM before the Hon'ble court, failing which the matter will be heard to procced further.

M.RAVI KIRAN REDDY
L.JAIPAL REDDY
Advocates
Ph: 9700588111, 9440260885

IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.No. 03 OF 2021
IN
O.S.No. 133 of 2015

Between:
Gorige Narsimha .....*Petitioner/Plaintiff*
AND
Kasuba Seetha Rama Rao (Since Died) his LRS and others .....**Respondents/Defendants**

To
12. Kasuba Sunil, S/o. Late Seetha Rama Rao, Age 38 years,
13. Kasuba Anirtej, S/o. Late Seetha Rama Rao, Age: 32 years,
14. Kasuba Nirmala Devi, W/o. Late Seetha Rama Rao, Age 72 years,R12 to 14 are R/o. H.No.8-854/5, Nagole, Ranga Reddy District.

NOTICE

That the above I.A is filed by the petitioner/plaintiff against the respondents/ defendants for Specific Performance of Contract for Registration of Sale Deed in respect of the Suit Schedule Property situated at Pochampally Village and Mandal, Yadadri-Bhongir District and also for cancelation of Registered Documents No.2909/2015, dated 06-01-2015, 2911/2015, dated 06-01-2014, 2910/2015, dated 06-01-2014 of SRO Bhongir, The Doc No.12760/2015, dated 29-06-2015 and 13528/2015, dated 10-07-2015 of SRO Yadagirigutta and also for perpetual injunction OR IN ALTERNATIVELY For Specific Performance of Contract for Registration of Sale Deed in respect of 1/3 share in the Suit Schedule Property and also for declaration of title in respect 2/3rd share in the suit schedule property and for perpetual injunction. The above said I.A is coming for your appearance and the matter is posted on 20-11-2023. If you fail to appear on 20-11-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, thematter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

S.SREEKANTH
G.GARI KRISHNA GOUD
ADVOCATES: GHONGIR
Cell: 9391099207
8499947666

IN THE COURT OF THE HON'BLE JUNIR CIVIL JUDGE AT : HAYATHNAGAR
O.S.No. 791 OF 2023

BETWEEN:
Katabattini Pushpalatha and others .. Plaintiffs
AND
1. All concened
2. The Mandal Tahasildhar officer Hayathnagar Having office at Hayathnagar village & Mandal. R.R Dist .Telangana. .. DefendantS

Sirs,

Whereas the above named Plaintiffs have filed the above suit seeking the declaration as legal heirs of Late KATABATTINI VENKATESHAM. Therefore, all concerned are hereby requested to appear before the Hon'ble court at 10.30 A.M. on 07-11-2023 either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise the matter will be heard and decided exparte in your absence.

SCHEDULE 'A' PROPERTY

All that part and parcel of th evacant land bearing plot no.80. admeasuring an area of 222 sq yds.equilant to 185.61 sq.meters. in the premises bearing Sy.No. 129,244 TO 249 in ward no 04, block no 08.veerabadranagar,situated at bagh hayathnagar,revenue village,under L.B nagar municipality,hayath nagar revenue mandal,Ranga reddy District, Registration sub district,Hyderabad east,and bounded on;
NORTH : Plot No;77
SOUTH : 25' Wide Road
EAST : Plot No ; 79
WEST : Plot No ;81

(Bumanandham Ganji)
ADVOCATE,
Hayathnagar, Hyd. Ph: 9392552949,

IN THE COURT OF THE HON'BLE PRL. JR. CIVIL JUDGE R.R.District COURT At : NTR NAGAR
E.PNo., 281 of 2022
in
ABR/CFINo.525 of 2018

M/s.Margadarsi Chit Fund P Limited .....DHR/Pllaintiff
AND
Mr.A.Hanumanthu & Others .....JDR/Defendants

To
Mrs.P.Nagamani, W/o.P.Prasad Rao, R/o.H.No.8-132, Shiva Narayanapuram Colony. Opp:Ragavendra Kirana General Store, Badangpet, R.R.District ..JDR.No.4

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs.1,35,655/-. Auction is going to be held on 20-10-2023 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE OF PROPERTY TO JDR No.04 Mrs.P.NAGAMANI REGISTERED VIDE DOC.No.5794/2001, Dt:07.08.2001

All that H.No.8-132 being constructed on Plot No.12, admeasuring 130.27 Sq.Yads equivalent to 108.92 sq. Mtrs., in Survey No.41, situated at Shiva Narayanapuram Colony. Badangpet Village, Saroornagar Revenue Mandal., R.R.district. Under Badangpet Grampanchayat, under registration sub District, Champapet, and bounded as follows:
North : Plot No.13
South : Existing Layout
East : 20' Wide Road
West : Open Land

The terms and conditions of the sale may be ascertained from the Bailiffof the said Court.

(BY ORDER OF THE COURT)
T.KAMALAKAR,
ADVOCATE,

IN THE COURT OF XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD
O.S. NO. 4852 of 2023

Between:
Sri P. Muralidhar ....PLAINTIFF
A ND
The Tahsildar, Saidabad and another ....DEFENDANTS

To,
All concerned

TAKE notice that Sri. Pabbisetti Muralidhar has filed the above suit seeking to declare him as the legal heir of Smt. Pabbisetti Lalith and Sri Pabbisetty Narahari.
NOW the above case stands posted to 30.10.2023 for objections, if any. AS such if any person has got any objection in respect of the above matter, is required to be present before the Hon'ble Court on 30.10.2023 at 10.30 A.M. Otherwise the matter will be proceeded further..

(BY ORDER OF THE COURT)
M. KESHAVA RAO,
ADVOCATE
H. NO. 1-5-817/3, ROAD NO.3B, New Maruthi nagar, Kothapet, Hyderabad-500 060
Mobile : 9246536476

IN THE COURT F THE HONOURABLE VI JUNIOR CIVIL JUDGE, AT CITY CIVIL COURT, HYDERABAD
OS NO. 4135 OF 2023

Between:-
Mrs. CELUR SAMPOORNA and 2 others .....Plaintiffs 1 to 3
And
THE Dy. COMMR, GHMC, YOUSUFGUDA CIRCLE And ALL CONCERNED ...DEFENDANTS

To
ALL CONCERNED

TO WHOMSO EVER IT MAY CONCERNED

(1). Mrs. CELUR SAMPOORNA, W/o. late Celur Satyanarayana, (2). Mr. BALA MURALI KRISHNA CELUR, S/o. late Celur Satyanarayana, and (3). Dr. KOTHA SREE LALITA, D/o. late Celur Satyanarayana as Legal Heirs and surviving Successors of late Mr. CELUR SATYANARAYANA instituted the above Suit to declare Mrs. CELUR SAMPOORNA as absolute Owner and Possessor of her Husband's below-mentioned SUIT SCHEDULE FLAT by succession as successor of her deceased husband late CELUR SATYANARAYANA. **SUIT SCHEDULE FLAT PROPERTY All** that part and parcel of the Flat No.2 on the 1' Floor bearing GHMC No.8-3-222/8/30/ F-2 (E-8) adm. 1032 Sq. ft with 1/5th undivided share of the Land adm. 57.8 Sq. yds out of 289 Sq. yds and 1/5th undivided share of 20 Sq. ft out of 100 sq. ft situated at Madhura Nagar, Hyderabad, Hyderabad, TS - 500 038 Yousuf guda (V), GHMC, Yousufguda Circle-19, Hyderabad bounded by and between:-North: open to Sky and House on Plot No.31; West: Flat No.1; South: open to sky and Road; East: open to sky and Road. If anybody has any objection, hereby summoned to appear in the Court of the Honorable VI Junior Civil Judge, City Civil Court, at Hyderabad in person or by a Pleader duly instructed on the 30th day of October 2023 at 10-30 0' clock in the forenoon to answer the claim through a Written Statement of your defense with all Documents in your possession upon which you base your defense. Take Notice that in default of your appearance and to file your Written Statement on 30th October 2023, this Suit will be heard and determined in your absence.

By Order of this Court
P V RAJENDRA PRA AD,
Advocate
Off & Res: 1-5-187, New Maruthinagar Kothapet, Hyd, TS- 500 060
Mobile No: 9246541740

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S.No. 3229 OF 2023

Between:
Hallela Hymavathi & Others ..... Plaintiffs
And
The Tahsildar & Another ....Defendants

To,
ALL CONCERNED

Please take notice that the above named Plaintiffs filed the above plaint against the Defendants stating that the Plaintiffs are the only legal heirs of Late Nanamadri Krishnarjuna Rao and they are praying the Hon'ble court to declare them as Legal Heirs and pass decree in their favour. If anybody are having any objection or claims to declare the Plaintiffs as legal heirs, they shall appear before the **HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD** on 31-10-2023 at 10.30 AM along with relevant documents, Otherwise the above matter will be decided according to law. Hence this notice.

//By Order of the Hon'ble Court//
Sd/-
SNEHA LASKARWAL,
Advocate
O/o. 5-2-253/1, Hyderbasthi, Ranigunj, Secunderabad -500003
Cell No. 7093807719

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, AT:: MALKAJGIRI
O.S. No. 199 OF 2023

Between:-
Smt. Madiraju @ Mallela Vaidehi and another .....Plaintiffs
AND
1. Sri. K. Kranthi Kumar
2. All Concerned ....Defendants

NOTICE
TO WHOMSOEVER IT MAY CONCERN

Take notice that the Plaintiffs filed the above suit for Declaration of legal heirs before the Hon'ble Principal District and Sessions Judge, Malkajgiri vide O.S. No. 199/2023 declaring that theyare the surviving legal heirs of their father and mother i.e., Late. Sri. Mallela Venkateshwar Rao and Late. Smt. Mallela Vijaya Kumari in respect of the Item Nos. 1 and 2 of the schedule properties. Hence, who ever have any objections over this suit are requested to appear in person or throughAdvocate on **13.11.2023** at 10.30 A.M. before the above said Hon'ble Court, failing which the matter will be decided exparte accordingly.

SCHEDULE OF PROPERIES

ITEM No. 1:
All that piece and parcel of Plot No. 19 Part, admeasuring 300 Sq. Yards equivalent to 250.83Sq. Meters out of total land admeasuring 500 Sq. Yards in Survey No. 44, situated at Maruthi Nagar, Kothapet Village, Uppal Revenue Mandal, Medchal – Malkajgiri District (the then Ranga Reddy District)
and bounded by:
North : Plot No. 24
South : Part of Plot No. 19 and 30' wide road
East : Plot No. 20
West : Plot No. 18 (H. No. 1-5-69/A)

ITEM No. 2:
All that piece and parcel of Plot No. 19 Part, admeasuring 200 Sq. Yards equivalent to167.2Sq. Meters out of total land admeasuring 500 Sq. Yards in Survey No. 44, situated at Maruthi Nagar, Kothapet Village, Uppal Revenue Mandal, Medchal – Malkajgiri District (the then Ranga Reddy District)
and bounded by:
North : Plot No. 19 Part
South : 30' wide road
East : Plot No. 19 Part
West : Plot No. 18 (H. No. 1-5-69/A)

(BY ORDER OF THE COURT)
A. SANJAY
ADVOCATE
H. No. 2-4-215, Road No. 9A, Snehapuri Colony, Nagole, Hyderabad - 500 102,
Cell: 99660 88568

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్



నవతెలంగాణ - ముషీరాబాద్

చిక్కడపల్లిలో ఫుట్ పాత్‌లపై అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్, అడ్మిన్ ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం చిక్కడపల్లిలోని ఫుట్ పాత్ లపై అక్రమంగా మద్యం (బెల్ట్ షాపు) విక్రయిస్తున్న శ్రీనివాస్, భాస్కర్ అనే వ్యక్తులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి డౌన్ టౌన్ విస్కీ 180 ఎంఎల్ 13 బాటిళ్లు, ఆఫీసర్ ఛాయిస్ విస్కీ 90 ఎం.ఎల్ 60 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుం టామని ఇన్‌స్పెక్టర్, అడ్మిన్ ఎస్సై హెచ్చరించారు.

తనిఖీలో రూ. 9లక్షల 50 వేల నగదు సీజ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేయగా ఎటువంటి సంబంధిత పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ. తొమ్మిది లక్షల 50 వేల నగదు ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిక్కడపల్లి ఏసిపి యాదగిరి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎదురుగా తనిఖీ నిర్వహి స్తుండగా షేక్ అన్సార్ అలీ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై టీఎస్ 09 ఈకే 7340 వాహనం లో ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 9 లక్షల 50 వేల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని తెలిపారు. సరైన పత్రాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదును తరలించరాదని తెలిపారు.

ఒకే గొడుగు కింద సేవలు

- అభ్యర్థుల కోసం సులభమైన పద్ధతిలో అనుమతులు
- సువిధ యాప్‌తో మరింత సులువు
- ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 3 నుంచి ప్రారంభం కానుంది. అయితే నామినేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన, రిజిస్ట్రేషన్ చేసుకున్న పార్టీల నుంచి అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల కోసం సులభమైన పద్ధతిలో అనుమతులను జారీ చేసేందుకు సువిధ యాప్ తీసుకొస్తున్నారు. దీని ద్వారా సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు పొందవచ్చు. సువిధ ఆన్‌లైన్ ద్వారా గాని భౌతికంగా గాని అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీటింగ్, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎలక్షన్ ఆఫీస్, లౌడ్ స్పీకర్, హెలికాప్టర్, హెలిప్యాడ్ అనుమతి కోసం సులభతరంగా ఒకే చోట అనుమతులు కల్పించేందుకు ఎన్నికల కమిషన్ వెసులుబాటు కల్పించింది. ఇంతకు ముందు ఒక్కొక అనుమతికి ఒక్కొక కార్యాలయానికి వెళ్లి అనుమతులు పొందే వారు. తద్వారా ప్రచార సమయంలో ప్రచారానికి వెళ్లకుండా అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే చోట పోటీచేసే అభ్యర్థి స్వయంగా సువిధ యాప్ ద్వారా అన్ని రకాల అనుమతులు పొందే వెసులుబాటు కల్పించింది. అంతే కాకుండా నామినేషన్ ను సుదూరంగా కాకుండా నామినేషన్లను వేసే ప్రదేశంలో ఆర్.ఓ కార్యాలయం వద్దనే అనుమతి తీసుకోవచ్చు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అనుమతుల కోసం సువిధ కౌంటర్‌ను ప్రారంభించారు. ఈవీడియం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని 24 గంటలపాటు పని చేసే విధంగా షిఫ్ట్ సిస్టమ్‌లో సిబ్బందిని, అధికారులను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా నామినేషన్లు షరూ చేసిన సందర్భంగా ఆర్.ఓ కార్యాలయం వద్ద నియోజకవర్గం నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ఏ.ఎస్.పి స్థాయి అధికారిని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నియమించనున్నారు. వీరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అనుమతులు పారదర్శకంగా జారీ చేయనున్నారు.

బ్యాటరీ బొమ్మలతో పిల్లలకు విలువైన పాఠాలు

- ఎవెరెడీ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనిర్బన్ బెనర్జీ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బ్యాటరీతో నడిచే బొమ్మలతో నాన్‌స్టాప్‌గా ఆడుకోవటం ద్వారా పిల్లలు ముఖ్యమైన విలువలు, పాఠాలను ఎలా నేర్చుకుంటారో తెలియజేసే టీవీసీ ప్రచారాన్ని తమ సంస్థ విడుదల చేసిందని ఎవెరెడీ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనిర్బన్ బెనర్జీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాటరీతో నడిచే బొమ్మలతో నాన్‌స్టాప్ ప్లే చేయడానికి శక్తినిచ్చే అల్టిమా శ్రేణి 400 శాతం ఎక్కువ శక్తిని ప్రదర్శిస్తుందన్నారు. బ్యాటరీతో పని చేసే బొమ్మలు, స్మార్ట్ రిమోట్‌లు, వైర్‌లెస్ మౌస్, బీపీ మెషీన్‌లు వంటి పరికరాలకు మరింత శక్తివంతంగా మెరుగుపర్చబడిన అల్టిమా బ్యాటరీలు, 400 నుంచి 800 శాతం ఎక్కువ కాలం పని చేసే పనితీరుతో వస్తున్నాయన్నారు. ఈ బ్యాటరీలు ప్రత్యేకమైన టర్బోలాక్ టెక్నాలజీతో అమర్చబడి ఉంటాయన్నారు.'ఖేలేంగే తో సిఖేంగే' అనేది కొత్త మార్గంలో బొమ్మలతో ఆడుకోవడంలో సహాయపడే ఒక సాధికార వేదిక పిల్లలు తమ బొమ్మలతో ఆడే ఆటలు వారికి చాలా నేర్పుతాయని, ఎవెరెడీ దేశంలోనే నెంబర్ వన్ బ్యాటరీ అని దాని కొత్త దీర్ఘకాలం ఉండే అల్టిమా బ్యాటరీలతో ఈ సాధికారత ప్లాట్‌ఫారమ్‌ను సొంతం చేసుకునేలా నిర్మించాలనుకుంటోం దన్నారు. అల్టిమా ఆల్కలీన్ బ్యాటరీ శ్రేణి ధర: రూ.22తో 10 బ్యాటరీల ప్యాక్, అల్టిమా ప్రో రూ.45తో 6 బ్యాటరీల ప్యాక్ తో వస్తాయని ఆయన తెలిపారు.

కాలడేరా పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి

- ప్రయివేటుకు ధీటుగా పభుత్వ బడిని మార్చారు
- మందడి వెంకట్ రెడ్డి వీడ్కోలు సభలో డిప్యూటీ ఈవోలు నెహ్రు బాబు, రాధాకృష్ణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలడేరా అభివృద్ధి కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి ఎంతో కృషి చేశారని చార్మినార్ డిప్యూటీ ఈవో నెహ్రూ బాబు అన్నారు. శుక్రవారం కాలడేరా పాఠశాలలో బదిలీపై వెళ్లిన మందడి వెంకట్ రెడ్డి వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సైదాబాద్ మండల డిప్యూటీ ఈవో రాధాకృష్ణ, స్థానిక డిప్యూటీ ఈవో నెహ్రూ బాబు, పీఆర్టీయూ జిల్లా సెక్రటరీ తిరుపతి రెడ్డి, స్థానిక ప్రధానోపాధ్యాయులు ఆంజనేయశ్వర్, సాంబశివ, ఉపాధ్యాయులు హాజరై ఆయనకు పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నెహ్రు బాబు మాట్లాడుతూ మందడి వెంకట్ రెడ్డి పిల్లలకు ప్రార్థన సమయంలో యోగా, ఎక్ససైజులు చేయించే వారని, దాతల సహాయంతో అల్పాహారం, బెంచీలు, టిఫిన్ ప్లేట్స్ సేకరించి పాఠశాలలో పిల్లల సంఖ్య పెరగడానికి దోహదపడ్డారని ఆయన కొనియాడారు. సైదాబాద్ డిప్యూటీ ఈవో రాధాకృష్ణ మాట్లాడుతూ కాలడేరా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడిగా అప్పుడు.. ఇప్పుడు పాఠశాలలో చాలా మార్పులు వచ్చాయని, మంచుకొండ వారి సహాయంతో పాఠశాలకు ప్రొజెక్టులు, కంప్యూటర్లు, గ్రంథాలయ పుస్తకాలు, తాగునీరు సౌకర్యం, ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక గదిని మందడి వెంకట్ రెడ్డి ఏర్పాటు చేయించారని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా పాఠశాలను రంగులతో, బొమ్మలతో తీర్చిదిద్ది ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయడంలో ప్రత్యేక కృషి ఉందని తెలిపారు. టీఆర్టీయూ టీఎస్ జిల్లా సెక్రటరీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ 2015లో ఉన్న కాలడేరా.. ప్రస్తుతమున్న కాలడేరాకు చాలా తేడా ఉందని, నాడు-నేడులో భాగంగా పాఠశాల రూపురేఖలు మారిపోయాయని వివరించారు. గతేడాది పాఠశాల తరపున ఇద్దరు ఉపాధ్యాయులు, ఐదుగురు విద్యార్థులు ఢిల్లీకి వెళ్లి సాంస్కృతిక కార్యక్రమాల పోటీలో పాల్గొని విజయం సాధించడం సంతోషకర మన్నారు. మందడి వెంకట్ రెడ్డి కాలడేరా పాఠశాలకు చేసిన కృషి ఎప్పటికీ మరువలేమని, గుర్తించదగిన విషయమని ఆయన అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధిని తాను ఒక్కడినే కాకుండా దాతలు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆయమ్మ , తల్లిదండ్రులు, పిల్లలు, సహాయంతో చేయగలిగానని, వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశం సందర్భంగా కాలడేర పాఠశాలకు బదిలీపై వచ్చిన ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఆంజనేయశ్వర్‌ని ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి, అమ్మాజీ, జయలక్ష్మి, సుజాత నిర్మల, హృదయమేరి, రేష్మ, ఎస్ఎంసి చైర్మెన్ స్వప్న, ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భావం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఐక్యంగా పోటీ చేసేందుకు పది రాజకీయ పార్టీలు కలిసి తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భావం జరిగిందని, ఈ ఎన్నికల్లో సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ, ఆధార్ పార్టీ, ఇతర పార్టీలతో కలిపి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాసన సభ స్థానాలకు పోటీ చేస్తున్నామని సమైక్యాంధ్ర పార్టీ జాతీయ అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ ఫ్రంట్ ఎన్నికల గుర్తు 'రోటి మేకర్' అని త్వరలో పోటీ చేసే 50 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు.



ఘనంగా కృష్ణ బ్యూటీ సెంటర్ పదో వార్షికోత్సవం

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కృష్ణ బ్యూటీ సెంటర్ పదో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో మనీష్ సోలంకి , సుధ జైన్ ,వంశీ కష్ణ మిస్ ఆసియా, లక్ష్మి, సంధ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెయిర్ పిన్ నుంచి లేజర్ తెరిపి వరకు కావలసిన అన్ని రకాల బ్యూటీ ప్రొడక్ట్ పది సంవత్సరాలుగా ఆంధ్ర ,తెలంగాణ ప్రాంతాల్లో గల అనేక బ్యూటీ అకాడమీలకు హెూల్‌సేల్ ధరలకు అందిస్తూ ఉన్న ఏకైక సెంటర్ కష్ణ బ్యూటీ.. డ్యూటీ అకాడమీ లకు ఈ సందర్భంగా సర్టిఫికెట్స్ మేమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ కుమార్ రాజ్ ప్రోహిత్, లలిత పెద్ద ఎత్తున సిబ్బంది పాల్గొన్నారు

కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి టికెట్లను వడ్డెర్లకు కేటాయించాలి

- గుంజ శ్రీనివాస్, జరపటి జైపాల్ కు టికెట్లు కేటాయించాలి
- అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ విజ్ఞప్తి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గుర్తించి అధిక వడ్డెరుల జనాభా ఉన్న కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజక వర్గాల టికెట్లను గుంజ శ్రీనివాస్, జరపటి జైపాల్‌కు కేటాయించాలని అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేముల వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో వడ్డెరుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల జనాభా కలిగి ఉన్న వడ్డెరులు స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్న రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు చట్ట సభలలో ప్రాతినిధ్యం లేదని, దశాబ్దాల నుంచి వడ్డెరులు కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్నారని, వడ్డెర్లకు రెండు స్థానాలు కేటాయించాలని, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి గుంజ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నేతగా ఐ.ఎన్.టి.యు.సి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, బాలానగర్ పారిశ్రామిక పరిశ్రమల్లో కార్మిక నాయకుడిగా ఉంటూ అనేక కార్మిక సమస్యలు పరిష్కరించారని, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలకు గుంజ శ్రీనివాస్ సుపరిచితుడని, పేదల అభివద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆధిపత్య శక్తిగా 40 వేల మంది వడ్డెర ఓటర్లు ఉన్నారని, వీరితో పాటు వేలాది మం ది కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు గుంజ శ్రీనివాస్ వైపే ఉన్నారని, ఆయనకే టికెట్ ఇవ్వాలని కోరారు. సీనియర్ కాంగ్రెస్ నేతగా, ఓబీసీ ఉద్యమ నేతగా, పేదల అభ్యున్నతి కషి చేసిన జరపటి జైపాల్ శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి కాంగ్రెస్ అధిష్టానానికి దరఖాస్తు పెట్టుకున్నాడని, నిత్యం ప్రజల్లో ఉంటూ అనేక ప్రజా సమస్యలు పరిష్కరించారని, 35 వేల వడ్డెర జనాభా ఉన్న శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజ కవర్గం కాంగ్రెస్ టికెట్‌ను ఆయనకు కేటాయించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కోరారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న వడ్డెర సామాజిక వర్గం అంతా కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వడ్డెర్ల పూర్తి మద్దతు ఉంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకో వడానికి కృషి చేస్తామని తెలిపారు.

బీజేపీని ఓడించడమే లక్ష్యం

- మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే మాలమహానాడు లక్ష్యమని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ ఆస్తులను మొత్తం బీజేపీ అమ్మేస్తోందని, అలాగే ఆదీవాసీ గిరిజన, దళిత, బలహీన వర్గాల మహిళలపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని కావున బీజేపీని ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. రైతు సమస్యలపై ధర్నా చేసిన రైతులను ట్రాక్టర్స్, కార్లతో తొక్కి చంపిన హంతకుల పార్టీని ఖచ్చితంగా ఓడిస్తామన్నారు. అలాగే తెలంగాణలో భారత రాజ్యాంగం నమ్మనని బహిర్గతంగా మాట్లాడిన ఎమ్మెల్యే రాజాసింగ్, గూడు అరవింద్ లకు పోటీ చేసే నైతిక అర్హత లేదన్నారు. భారత న్యాయస్థానం, జాతీయ ఎస్సీ కమిషన్, భారత ఉన్నత ఎస్సీ పార్లమెంట్ ఎపెక్స్ కమిటీలు తిరస్కరించిన ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో తిరిగి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడటం రాజ్యాంగాన్ని అవమాన పరచడమే అన్నారు. కనుక ఆయన ఎక్కడ పోటి చేస్తే ఆ నియోజక వర్గంలో మాలలు ఆయన వ్యతిరేకంగా పనిచేసి ఓడిస్తామని హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆస్తులకు మందకష్ణ మాదిగ బినామీగా ఉన్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిల్లం మహేందర్, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సంకి ప్రసాద్, మద్దెల జానకరామ్, ఎం.యాదగిరి పాల్గొన్నారు.



అచ్చంపేట్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి దుర్గేష్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తమ పూర్వీకులతో పాటు తమ తాత, తండ్రి మూడు తరాల నుంచి తమ జీవితాలను కాంగ్రెస్ పార్టీకి అంకితం చేశామని, తన కుటుంబానికి న్యాయం చేసేలా తనకు అచ్చంపేట్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి దుర్గేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో రెబల్ గా బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దుర్గేష్ మాట్లాడుతూ రెండు దఫాలుగా అసెంబ్లీ టికెట్ పొంది ఓడిపోయిన చిక్కుడు వంశీకష్ణకు మళ్ళీ టికెట్ కేటాయిస్తే ఖచ్చితంగా పార్టీ ఓటమి పాలవుతుందన్నారు. తరతరాలుగా పార్టీకి సేవ చేసిన తాము కార్యకర్తలుగానే మిగిలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కాంగ్రెస్ పార్టీ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు.తాను గెలిచిన తరువాత ప్రభుత్వ నిధులే కాకుండా తన స్వంతంగా ప్రతీ మండలానికి రూ.2 కోట్లు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాచికేత్ శాస్త్రి, టి.చంద్రశేఖర్, ఎర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మశ్రీ పోలూరి హనుమజ్జానకీరామ శర్మ పురస్కార ప్రదానం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

పూర్వ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు తమ గురువు, నెల్లూరు వెంకటగిరి రాజా కళాశాల ప్రాచ్య విభాగ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలూరి హనుమజ్జానకీ రామ శర్మ పేరుతో తెలంగాణ సారస్వత పరిషత్తులో నెలకొల్పిన ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని శుక్రవారం పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో జరిగిన సభలో ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ గుంజి వెంకటరత్నం కు ప్రదానం చేశారు. పరిషత్తు ఉపాధ్యక్షులు డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి అధ్యక్షత వహించారు. రూ. 25 వేల నగదు, జ్ఞాపిక, శాలువాతో వెంకటరత్నాన్ని సత్కరించారు. వెంకయ్య నాయుడు ఈ సందర్భంగా పంపిన సందేశంలో భారతీయ సంస్కృతి తల్లిదండ్రుల తర్వాతి స్థానాన్ని భగవంతుని కంటే ముందు గురువుకు ఇచ్చి గౌరవించిందని అలాంటి గురువులను స్మరించుకోవడం, గౌరవించుకోవడం ప్రతీ ఒక్కరి విధి అని అన్నారు. తమ గురువు స్మత్యర్థం ఏటా సారస్వత పరిషత్తు ఒక సాహితీవేత్తను గౌరవించడం తమ గురువుకు నిజమైన నివాళి అని అన్నారు. విజ్ఞాన సర్వస్వాల రంగంలో విశిష్ట సేవలు అందించడంతో పాటు హంస వింశతి పై విశేష పరిశోధన చేసిన గుంజి వెంకటరత్నంకు తమ గురువు పేర పురస్కారం అందించడం సంతోషదాయకమని వెంకయ్య నాయుడు తమ సందేశంలో పేర్కొన్నారు.

పోలూరి కుసుమహర ప్రసాదరావు రచించిన పోలూరి హనుమజ్జానకీ రామ శర్మ జీవితము, సాహిత్య పరిచయం అనే గ్రంథాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. డాక్టర్ రేవూరి అనంత పద్మనాభరావు ఆధ్వర్యంలోని అనంత లక్ష్మీకాంత సాహితీ పీఠం ఈ గ్రంథాన్ని ప్రచురించింది. డాక్టర్ సుజాతారెడ్డి అధ్యక్షో పన్యాసం చేస్తూ సాహితీమూర్తుల కషి భావితరాలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ పోలూరి హనుమజ్జానకీ రామ శర్మ వ్యక్తిగా, సాహితీ మూర్తిగా సార్థకమైన జీవనం గడిపారని తెలిపారు. డాక్టర్ రేవూరి అనంత పద్మనాభరావు, డాక్టర్ గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు, అతిథులుగా పాల్గొన్నారు. గుంజి వెంకటరత్నం తెలుగులో విజ్ఞాన సర్వస్వాలపై ప్రత్యేక ప్రసంగం చేశారు.

పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలి

- అసోసియేషన్ ఫర్ ఏపీ పెన్షనర్స్ సెటిల్ అట్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి టీఎంబీ బుచ్చిరాజు



నవతెలంగాణ - ముషీరాబాద్

హైదరాబాద్‌లో స్థిరపడిన పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ ఫర్ ఏపీ పెన్షనర్స్ సెటిల్ అట్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి టీఎంబీ బుచ్చిరాజు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థిరపడిన పెన్సిల్ దారులు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ప్రధాన కార్యదర్శి బుచ్చి రాజు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ లో ప్రతినెలా ఒకటో తేదీన మంజూరు కావాల్సిన పెన్షన్ 10 తేదీ ముగిసినా ఇంకా రాకపోవడంతో పెన్షన్ దారులు వద్ధాప్యంలో వైద్య ఖర్చులు ఇతర అవసరాల కోసం ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్లను చెల్లించాలని ఆయన కోరారు.ఇంకా డి.ఆర్ కూడా కొంతమందికి ఇవ్వలేదని సిఎఫ్ఎంఎస్ కు విజ్ఞప్తి చేయగా తగ్గించిన అడిషనల్ క్వాంటం మాత్రమే కలిపారని డీఆర్ కల్పలేదని ఆయన తెలిపారు.2018 నుండి బకాయిలో ఉన్న డీఆర్ బకాయిలు వెంటనే చెల్లించాలని, జీవో 67 ప్రకారం డీఆర్ మొదటి వాయిదాలు ఇంకా చెల్లించలేదని చెప్పారు. పెన్షన్ విషయంలో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ డిప్యూటీ కలెక్టర్ అనురాధ విన్నవించారు. ప్రధానంగా ప్రతినెలా ఒకటో తేదీ వరకు పెన్షన్‌ను చెల్లించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



రామాయణ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

దేవీశరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతియేటా మాదిరిగానే ఈ యేడు కూడా రామాయణ 51వ మేళాను నిర్వహిస్తున్నట్టు మేళా చైర్మన్ గొవింద్ రాఠి, ఎకానమిక్ కమిటి కార్యదర్శి జి. వి. రంగారెడ్డిలు తెలిపారు. శుక్రవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అక్టోబర్ 15వ తేదీన ప్రారంభమై మేళా అక్టోబర్ 24వ తేదీన ముగుస్తుందన్నారు. ఉత్సవాలను రాజస్థాన్ ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అక్టోబర్ 15వ తేదిన ప్రారంభిస్తామన్నారు, తొలి రోజు కవిసమ్మేళనంతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 18వ తేదీ నుంచి 22వ తేది వరకు ఎకానమిక్ కమిటీ ఆధ్వర్యంలో దాండియా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 24వ తేదిన జమ్మిపూజ, సాంస్కృతికకార్యక్రమాలు, శ్రీరామచంద్రమూర్తి రాజ్యాభిషేకం, అనంతరం రావణ దహనం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రామాయణమేళా అధ్యక్షులు కమల్ నారాయణ అగర్వాల్, ఎకానమిక్ కమిటి అధ్యక్షులు డాక్టర్ గంగాధర్రావు, ఎగ్జిబిషన్ సోసైటీ కార్యద బి. హన్మంతారావు, ఉపాధ్యక్షులు సత్యదేవ్, కన్వీనర్లు వినయకుమార్, మనోజ్ జైస్వాల్, సుమిత్రి, డాక్టర్ వంశీతిలక్, అదిత్యమార్గం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

- భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కషి చేయా లని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ గడపగడపకు వెళ్లాలని సూచించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ వథకాలకు ఆకర్షితులై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ, గతంలో దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ వారి తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే మాయ మాటలు చెప్పి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఆ పార్టీల నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పినా, ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఓటర్లు నమ్మే స్థితిలో లేరన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, దళితబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి ప్రజలకు మేలు చేస్తున్నందుకే తాము బీఆర్ ఎస్‌కు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.నాగేంద్ర, కె.శ్రవణ్, నవీన్ పటేల్, భాస్కరరావు, చల్లా చంద్రశేఖర్, శ్యాముల్, సీతారామయ్య, రాములు పాల్గొన్నారు.

15 నుంచి దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు

నవతెలంగాణ-ముషీరాబాద్



లోయర్ ట్యాంక్ బండ్ పై ఉన్న కనకాల కట్ట మైసమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మెన్ గౌతమ్ రాజ్ తెలిపారు. 15వ తేదీ నుంచి ప్రారంభమవనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని వారు కట్ట మైసమ్మ ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకాల కట్ట మైసమ్మ అతి పురాతన ప్రాచీన దేవాలయం అన్నారు. ఈ దేవాలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని అన్నారు. వందలాది వేలాది మంది భక్తులు కనకాల కట్ట మైసమ్మ ను దర్శించుకుంటారని తొమ్మిది రోజుల పాటు జరిగే మహెూత్సవాలలో అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనం ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే లక్ష్యం

- నవ చైతన్య జూనియర్ కళాశాలల డైరెక్టర్ వి.వి.హనుమంతరావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ప్రతీ విద్యార్థిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే తమ కళాశాల లక్ష్యమని నవ చైతన్య జూనియర్ కళాశాలల డైరెక్టర్స్ వి.వి.హనుమంతరావు, వి.కష్ణ అన్నారు. శుక్రవారం నారాయణగూడ కళాశాల బ్రాంచీలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి అభినం దించారు. అనంతరం కళాశాల డైరెక్టర్‌లు మాట్లాడుతూ విద్యార్థులు దృఢ సంకల్పాన్ని కలిగి ఉండి క్రమశిక్షణతో లక్ష్యం ఏర్పరుచుకుని, లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. సమాజంలో అధ్యాపకులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలని కోరారు.అధ్యాపకులు బోధన నైపుణ్యం సూక్ష్మ పరిశోధన నిపుణులుగా ఉన్నప్పుడే విద్యార్థులకు సరైన పద్ధతిలో బోధించగలరని సూచించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల్లో నైతిక విలువలు కరువయ్యాయని, నైతిక విలువలు, విషయ పరిజ్ఞాన విధ్వంసుడిగా అధ్యాపకులు ఎదగాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, అధ్యాపకులు, సిబ్బంది నాగార్జున, శంకర్, చారి, ఝాన్సీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

క్రమం తప్పితే..?



మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు మహిళలు, యువతుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. జంక్ ఫుడ్, వ్యాయామం లేకపోవడం, పని ఒత్తిడి, నిద్ర లేకపోవడం, మానసిక సమస్యల కారణంగా మహిళల్లో రుతు చక్రం క్రమం తప్పుతుంది. ఫలితంగా హార్మోన్ల అసమతుల్యత, అధిక బరువు, తక్కువ బరువు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్య ఇతర శారీరక, మానసిక సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయి. బరువు పెరగడం, ముఖంపై అవాంఛిత రోమాలు, మూడ్ స్వింగ్స్, కడుపు ఉబ్బరం వంటి అనారోగ్యాలు రావచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, ఆరోగ్యకరమైన బరువు, పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం... వంటి అలవాట్ల ద్వారా పీరియడ్స్ రెగ్యులర్‌గా వస్తాయి. వీటితో పాటు కొన్ని ఆహార పదార్థాలు రుతుక్రమ సమతుల్యతను ప్రేరేపిస్తాయి. అవేంటంటే..



విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు : విటమిన్-సి అధికంగా ఉండే ఆహార పదార్థాలు రుతుక్రమం క్రమం తప్పకుండా కాపాడతాయి. బొప్పాయిలో ఉండే కెరోటిన్‌కు ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను ప్రేరేపించగల సామర్థ్యం ఉంటుంది. ఇది పీరియడ్స్ ముందే వచ్చేలా చేయగలదు. సి విటమిన్ అధికంగా ఉండే మరో పండు పైనాపిల్. దీనికి కడుపులో మంటను నిరోధించగలిగే శక్తి ఉంటుంది. తద్వారా ఇది పీరియడ్స్ రెగ్యులర్‌గా వచ్చేలా చేయగలదు. నారింజ, నిమ్మ, కివీ, మామిడి పండ్ల నుంచి కూడా విటమిన్ సి అధికంగా అందుతుంది. సీజన్‌ని బట్టి ఇలాంటి పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్య దరిచేరదు.



అల్లం : రుతుక్రమం అదుపు తప్పకుండా కాపాడే దివ్య ఔషధం అల్లం. మీ ఆహారంలో అల్లంను క్రమం తప్పకుండా తీసుకుంటే ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్య ఎదురవదు. ఇప్పటికే సమస్య ఎదుర్కొంటున్న మహిళలు ఒక చెంచా తేనె, తురిమిన అల్లం మిశ్రమాన్ని రోజూ తీసుకోవాలి. దీనితో కొద్ది రోజుల్లోనే మంచి ఫలితం కనిపిస్తుంది. అల్లంను నేరుగా తీసుకోవడానికి ఇష్టపడనివారు వంటల్లో దాన్ని వాడుకోవచ్చు.



బెల్లం : బెల్లంలో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉంటాయి. బెల్లంలో అల్లం, నువ్వులు, పసుపు వంటివి కలిపి ఒక మిశ్రమంలా తయారు చేసుకోవాలి. దీన్ని వేడి నీటిలో కలిపి టీ లాగా తాగొచ్చు. దీన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల రుతుక్రమానికి సంబంధించిన అన్ని రకాల అనారోగ్యాలు నయమవుతాయి. పీరియడ్స్ ముందే వచ్చేలా చేయగలిగే శక్తి ఈ పదార్థాలకు ఉంది.



బీట్‌రూట్ : బీట్‌రూట్‌లో ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్ వంటి సూక్ష్మ పోషకాలు ఉంటాయి. శరీరం నీటిని సంగ్రహించే శక్తిని బీట్రూట్ మెరుగుపరుస్తుంది. ఇవన్నీ పీరియడ్స్ క్రమం తప్పకుండా కాపాడతాయి. ఆ సమయంలో వచ్చే కడుపు నొప్పి, కడుపు ఉబ్బరం వంటి అసౌకర్యాలను బీట్రూట్ తగ్గించగలదు. ఇతర దుంపలతో పోలిస్తే ఇది మెరుగైన పోషక వనరు. అందుకే బీట్‌రూట్‌ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. పచ్చి దుంపలను తినడానికి ఇష్టపడనివారు రసం తీసి తాగవచ్చు.



పసుపు : గర్భాశయం లోపలి భాగం, కటి ప్రాంతంలో రక్త ప్రసరణను పసుపు ఉత్తేజపరుస్తుంది. పసుపులో ఉండే యాంటిస్పాస్మోడిక్ గుణాలు శరీరంపై అత్యుత్తమ ప్రభావం చూపుతాయి. ఇది గర్భాశయాన్ని విస్తరిస్తూ, పీరియడ్స్ రెగ్యులర్‌గా వచ్చేలా ప్రేరేపిస్తుంది. రుతుక్రమానికి సంబంధించిన అవకతవకలను నిరోధించడానికి పసుపు పాలను క్రమం తప్పకుండా తీసుకోవాలి.

ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్యతో బాధపడేవారు ఈ సూపర్‌ఫుడ్‌లను తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. కానీ సమస్య అధికంగా ఉన్నవారు గైనకాలజిస్ట్ సలహా తీసుకోవడం ఉత్తమం.

కుటుంబ వ్యవస్థకు మూలాధారం వివాహం. అందుకే పెండ్లంటే నూరేళ్ళ పంట అన్నారు. అయితే ఈ మధ్య కాలంలో అర్థం చేసుకునేతత్వం తగ్గిపోతున్నది. దాంతో విడాకులు పెరిగిపోతున్నాయి. తన భర్తను బాగుచేసుకోవాలనే ఉద్దేశంతో ఓ భార్య చేసిన ప్రయత్నం విఫలమయింది. చివరకు ఆ సమస్య విడాకుల వరకు వెళ్ళింది. అలాంటి కథనమే ఈ వారం ఐద్వా అదాలత్...

తప్పు ఎవరు చేసినా తప్పే



ఐద్వా అదాలత్ సెల్ : 9490098024

మీనకు 40 ఏండ్లు ఉంటాయి. ముగ్గురు పిల్లలు. భర్త రవి, ప్రభుత్వ ఉద్యోగి. కాకపోతే అతను నెలలో వారం రోజులు బయట వేరే, వేరే గ్రామాల్లో ఉండవల్సి వచ్చేది. అప్పుడప్పుడు తాగేవాడు. తను ఇంట్లో లేనప్పుడు భార్య ఇంకొకరితో సంబంధం పెట్టుకుందని అతని అనుమానం. దాంతో ఆమెను ఎప్పుడూ ఏదో ఒక విధంగా బాధ పెట్టేవాడు. ఆమె అతని మాటలతో, ప్రవర్తనతో బాగా విసుగు చెందింది. నిజంగా తాను వేరే వ్యక్తితో సంబంధం పెట్టుకుంటే అప్పుడు రవికి తెలుసొస్తుందనుకుంది. ఎలాగైనా రవికి గుణపాఠం నేర్పించాలనుకుంది.

రవి స్నేహితుడు శేఖర్ ఆమెకు బాగా పరిచయం. దాంతో రవి ముందు అతనితో చాలా చనువుగా మాట్లాడేది. అది చూసిన రవి భరించలేక పోయాడు. భార్యను విపరీతంగా కొట్టడం మొదలు పెట్టాడు. 'నాకూ శేఖర్‌కి ఎలాంటి సంబంధం లేదు. నువ్వు నన్ను, పిల్లలను పట్టించుకోకుండా నెలలో పది రోజులు బయట తిరుగుతున్నావు. అవసరం లేక పోయినా వేరే ఊరికి వెళతావు. అక్కడ వేరే వాళ్ళతో సంబంధం పెట్టుకున్నావు. నాతో కనీసం ఒక్క మాట కూడా సరిగా మాట్లాడవు. కనీసం పిల్లల్ని కూడా ప్రేమతో దగ్గరకు తీసుకోవు. వేరే వాళ్ళతో మాత్రం గంటలు గంటలు ఫోన్లో మాట్లాడతావు. పైగా నన్ను అనుమానిస్తూ పదే పదే మాటలతో హింసిస్తున్నావు. అందుకే నీకు నా పరిస్థితి అర్థం కావాలని శేఖర్‌తో చనువుగా ఉంటున్నట్లు నటించాను' అని భర్తకు అర్థమయ్యేలా చెప్పే ప్రయత్నం చేసింది.

కానీ రవి మాత్రం ఆమె మాటలు నమ్మలేదు. మరోవైపు శేఖర్ నిజంగానే మీనపై ప్రేమ పెంచుకున్నాడు. అతను మీనతో మాట్లాడకుండా ఉండలేకపోతున్నాడు. ఇప్పుడు ఆమెకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తెలిసిన వారు చెబితే ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చింది. 'ఇప్పుడు నా జీవితం ఏంటో తెలియడం లేదు. నా ముగ్గురు పిల్లల భవిష్యత్ తలచుకుంటే భయంగా ఉంది. మీరే నాకు సలహా ఇవ్వాలి' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.

మేము రవికి ఫోన్ చేసి పిలిపించాము. అతనితో మాట్లాడితే 'నేను ఆమెతో ఉండలేను. నన్ను మోసం చేసి వేరే వ్యక్తితో సంబంధం పెట్టుకుంది. అలాంటి ఆమెతో నేను ఎలా ఉండాలి' అన్నాడు. 'ఆమె నిజంగా అతనితో సంబంధం పెట్టుకోలేదని చెబుతుంది కదా! నువ్వు ఆఫీస్ పనిపై వెళుతున్నాని చెప్పి అక్కడ వేరే మహిళలతో సంబంధం పెట్టుకున్నావు. ఆ బాధ ఎలా ఉంటుందో నీకు తెలియాలనే మీన అలా చేసింది. నీ భార్య మాటలు ఎందుకు నమ్మవు?' అంటే, 'అవును నాకు వేరే ఆవిడతో సంబంధం ఉంది. ఆమెకు పిల్లలు లేరు. నాతో పాటుగా నేను ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తుంది. నా ఉద్యోగ రీత్యా నేను వేరే ఊరికి వెళ్ళినా నాతో పాటు వస్తుంది. నాకు కావల్సిన అవసరాలన్నీ తీరుస్తుంది. కానీ మీనకు, పిల్లలకు నేను ఎలాంటి లోటూ చేయలేదు. వాళ్ళకు కావల్సిన వన్నీ ఏర్పాటు చేస్తూనే ఉన్నాను. ఆమె నన్ను మోసం చేసింది. మీనా తనది నటన అంటుంది కానీ శేఖర్ మాత్రం ప్రేమ అంటున్నాడు. నేనంటే మగాడిని ఎంత మందితోనైనా సంబంధం పెట్టుకోవచ్చు. ఒక ఆడదై ఆమె ఎలా వేరే మగవాళ్ళతో సంబంధాలు పెట్టుకుంటుంది. అందుకే ఆమె నాకు వద్దు. ఆమెకు నేను విడాకులు ఇస్తాను. తర్వాత ఆమెకు నచ్చినట్లు ఉండమనండి' అన్నాడు.

'మగాడివైనంత మాత్రానా ఎంతమందితోనైనా సంబంధాలు పెట్టుకుంటాననంటే ఎవరూ చూస్తూ ఊరుకోరు. నీకు ప్రభుత్వ ఉద్యోగం ఉంది. నీ భార్య నీపై కేసు పెడితే ఉద్యోగం ఊడిపోతుంది. అనవసరంగా లేని పోని సమస్యలు తెచ్చుకోవద్దు' అని చెప్పాం. మేము ఎంత చెప్పినా అతను మీనతో కలిసి ఉండేందుకు ఒప్పుకోలేదు. కావాలంటే నష్టపరిహారం ఇస్తానన్నాడు.


శేఖర్‌ని పిలిపించి మాట్లాడితే 'అవును మేడం మీన అంటే నాకు చాలా ఇష్టం. నేను ఆమెను ప్రేమిస్తున్నాను. కానీ ఆమె మాత్రం నన్ను ప్రేమించడం లేదు. కేవలం రవికి తన బాధ తెలియజేయడం కోసమే తను అలా నాతో నటించింది. ముందు నేను కూడా అలాగే ఆలోచించాను. కానీ తర్వాత నాకు తెలియకుండానే ఆమెను ప్రేమించడం మొదలుపెట్టాను. ఇందులో మీన తప్పు ఏమీ లేదు. రవి, మీన ఇద్దరూ కలిసి ఉంటే సంతోషించే వారిలో నేను మొదటి వాడిని. కానీ రవికి మీనతో ఉండడం ఇష్టం లేకపోతే మాత్రం నేను ఆమెను పెండ్లి చేసుకుంటాను' అన్నాడు.

'నా పిల్లల పరిస్థితి ఏమిటి? రవికి ఏదో గుణపాఠం నేర్పించాలని అనుకొని నేను చేసిన పనికి నా జీవితం ఇంత ఘోరంగా మారింది. ఇప్పుడు అటు వెళ్ళలేను, ఇటు రాలేను. రవి నాకు విడాకులు ఇస్తే నా పరిస్థితి ఏంటి' అంటూ బోరున ఏడ్చింది. దానికి రవి 'నా పిల్లలను నేను చూసుకుంటాను' అన్నాడు. 'మరి నేను ఎవరిని చూసుకుని బతకాలి, భర్త, పిల్లలు లేకుంటే నా పరిస్థితి ఏంటి' అంటూ బాధపడింది.

'నీ భర్తపై కోపంతో అతనికి బుద్ధి చెప్పాలని లేని పోని సమస్యలు తెచ్చుకు న్నావు. భర్తకు గుణపాఠం నేర్పాలంటే మరో దారి చూడాలి కాని, వేరే అతనితో సంబంధం ఉన్నట్టు నటించడం సరైనది కాదు. అసలే నీపై అతనికి అనుమానం. నిన్ను ఎలా వదిలించుకోవాలా అని చూస్తున్నాడు. అలాంటి అతనికి ఇప్పుడు నువ్వే అవకాశం ఇచ్చినట్టు అయ్యింది. నీ మాటలు అతను అస్సలు నమ్మడం లేదు. నీతో కలిసి ఉండలేనని కచ్చితంగా చెబుతున్నాడు. ఎంత చెప్పినా అర్థం చేసుకోవడం లేదు. అలాంటి వ్యక్తితో నువ్వు ఉన్నా ఇబ్బందులు పడాల్సిందే. పిల్లల బాధ్యత అతనే చూసుకుంటా నంటున్నాడు. అతనికి ప్రభుత్వ ఉద్యోగం కాబట్టి పిల్లల భవిష్యత్ కూడా బాగుంటుంది. నీకు నష్టపరిహారం వచ్చేలా చూద్దాం. ఎలాగో శేఖర్ నిన్ను పెండ్లి చేసుకుంటాననంటున్నాడు. మరి ఆలోచించి నిర్ణయం తీసుకో. నీకూ నచ్చితే పెండ్లి చేసుకో. లేదంటే విడిగా ఉండు' అని చెప్పాము.

దానికి మీన 'నాకు కొంచెం టైం కావాలి మేడం, ఆలోచించుకొని చెబుతాను' అంది. కొన్ని రోజుల తర్వాత ఆమె వచ్చి శేఖర్‌ని పెండ్లి చేసుకోనని చెప్పింది. రవి మాత్రం మరో మహిళను పెండ్లి చేసుకున్నాడు. మీన మాత్రం ఉద్యోగం చేసుకుంటూ ఒంటరిగా ఉండాలని నిర్ణయించుకుంది. అప్పుడప్పుడు వెళ్ళి పిల్లల్ని చూసుకుంటుంది.

- వై. వరలక్ష్మి, 9948794051



నీ భర్తపై కోపంతో అతనికి బుద్ధి చెప్పాలని లేని పోని సమస్యలు తెచ్చుకున్నావు. భర్తకు గుణపాఠం నేర్పాలంటే మరో దారి చూడాలి కాని, వేరే అతనితో సంబంధం ఉన్నట్టు నటించడం సరైనది కాదు. అసలే నీపై అతనికి అనుమానం. నిన్ను ఎలా వదిలించు కోవాలా అని చూస్తున్నాడు. అలాంటి అతనికి ఇప్పుడు నువ్వే అవకాశం ఇచ్చినట్టు అయ్యింది. నీ మాటలు అతను అస్సలు నమ్మడం లేదు. నీతో కలిసి ఉండలేనని కచ్చితంగా చెబుతున్నాడు. ఎంత చెప్పినా అర్థం చేసుకోవడం లేదు. అలాంటి వ్యక్తితో నువ్వు ఉన్నా ఇబ్బందులు పడాల్సిందే. పిల్లల బాధ్యత అతనే చూసుకుంటానంటున్నాడు.

క్షేత్రస్థాయి పనిని ఆపండి

(మొదటిపేజి తరువాయి)

లిఖితపూర్వక ఆదేశాలు అందిన తర్వాతే క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి క్షేత్రస్థాయి పనులన్నీ ఆపాలంటూ ఆదేశాలు జారీ చేస్తామని కొందరు అధికారుల నుంచి సమాచారం అందింది. దాదాపు 30 నుంచి 40 శాతం సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేస్తున్నట్టు సమాచారం. అయితే, కాగ్ కార్యాలయానికి జారీ అయిన ఈ మౌఖిక ఆదేశాలు మాత్రం ఏదైనా దర్యాప్తును, న్యాయ చర్యను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాగ్ గిరిష్ చంద్ర ముర్ము మాత్రం ఏ నివేదిక పైనా సంతకం చేయలేదన్నారు. కాగ్ సంతకాలు లేకుండా పార్లమెంటులో నివేదికలు ప్రవేశపెట్టే అవకాశం ఉండదు. ముర్మును 2020 లో కాగ్‌గా నియమించారు. ఆమర 1985-బ్యాచ్ గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారి. ఈయన ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇద్దరి విశ్వసనీయ సహాయకుడని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాగ్‌గా నియామకానికి ముందు ఆర్టికల్ 370 రద్దు తర్వాత యూటీగా మారిన జమ్మూ కాశ్మీర్ మొదటి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్నారు.

కాగ్ అనేది దేశ అగ్రశ్రేణి ఆర్థిక వాచ్డాగ్. ఇది కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితులను ఆడిట్ చేసే అధికారాన్ని కలిగి ఉంటుంది. అయితే, కాగ్‌లో గతంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు నిపుణులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగబద్దథ సంస్థలను మోడీ సర్కారు నీరు గారుస్తున్నదన్నారు. గతంలో ఆయుష్మాన్ భారత్ నివేదిక ఆడిట్ ప్రారంభించిన అధికారి బదిలీ విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందనీ, అయితే ఈ విషయాలు బయటకు రాకుండా ఉండేందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నదని అన్నారు.

సంఘర్షణను ఎదుర్కొంటున్నాం...

(మొదటిపేజీ తరువాయి)

జరిగినా అది మానవాళికి, మానవత్వానికి విరుద్ధమైనదేనని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇక్కడ యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో జీ 20 పార్లమెంటరీ స్పీకర్స్ 9వ సదస్సును మోడీ ప్రారంభించారు. జీ-20 దేశాల పార్లమెంటు స్పీకర్లు ఇందులో పాల్గొన్నారు. 'మీరందరూ ఇక్కడికి రావడం శుభపరిణాం. ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూడాలి' అని మోడీ సూచించారు. ఇది శాంతి కాలం. అందరం కలిసి కదలాలన్నారు. భారత పార్లమెంటుపై ఉగ్రదాడిని ప్రధాని మోడీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉగ్రవాదం ప్రపంచానికి సవాల్.. ఇది ప్రపంచంలో ఏ మూలైనా జరగొచ్చు. ఉగ్రవాదం నిర్వచనం విషయంలో ఏకాభిప్రాయం లేకపోవడం బాధాకం మని ప్రధాని అభిప్రాయపడ్డారు. భారత్‌లో ఉగ్రవాదులు వేలాదిమందిని చంపారని గుర్తుచేశారు. ఉగ్రవాదం ఎక్కడ జరిగినా, ఏ కారణం చేతనైనా, ఏ రూపంలో వచ్చినా అది మానవత్వానికి విరుద్ధమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ రోజు కూడా ఐక్యరాజ్యసమితిలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపై అంతర్జాతీయ సమావేశం ఏకాభిప్రాయం కోసం వేచి ఉందని చెప్పారు.

ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజాధనం

న్యూఢిల్లీ : గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నది. పీఎం, సీఎంలు పాల్గొన్న ప్రభుత్వ కార్యక్రమాల్ని విజయవంతం చేసుకోవడానికి రవాణా బస్సులను పెద్ద ఎత్తున వినియోగించింది. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో ప్రధాని మోడీ లేదా గుజరాత్ ముఖ్యమంత్రి హాజరైన కార్యక్రమాలకు ప్రజలను తీసుకెళ్లడానికి రాష్ట్ర సర్కారు ప్రజా రవాణా బస్సుల కోసం రూ .22 కోట్ల కంటే ఎక్కువ బకాయి పడి ఉన్నది. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల కోసం ఉద్దేశించిన బస్సులను వినియోగించటంపై సామాజిక కార్యకర్తలు, విపక్ష ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే జిగ్నేష్ మెవాని లేవనెత్తిన ప్రశ్నకు ప్రతిస్పందనగా ఈ సమాచారం వెల్లడైంది.

మోడీ లేదా గుజరాత్ ముఖ్యమంత్రి హాజరైన ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలను తీసుకురావడానికి 2020-21లో 122 బస్సులు మాత్రమే ఉపయోగించారు. ఇది 2022-23లో 31,211 కు చేరుకోవటం గమనార్హం. 2020-21లో కోవిడ్ -19 లాక్‌డౌన్లు, సమావేశాలపై పరిమితుల కారణంగా తక్కువ సంఘటనలు జరిగాయి. విజయ్ రూపానీ, భుపెంద్ర పటేల్ ఆ మూడేండ్ల కాలంలో గుజరాత్‌కు ముఖ్యమంత్రులుగా ఉన్నారు. గుజరాత్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (జీఎస్‌ఆర్‌టీసీ) గత మూడేండ్లలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కార్యక్రమాలకు మొత్తం 34,868 బస్సులు కేటాయించారని వెల్లడించింది.

2020-21 మధ్య బస్సులకు ప్రభుత్వం రూ .14.27 లక్షలు, 2021-22 రూ .8.21 కోట్లు చెల్లించింది. కానీ రూ .74.43 లక్షలు చెల్లించలేదు. 2022-23లో బస్సులను ఉపయోగించినందుకు ప్రభుత్వం రూ .86 కోట్లు చెల్లించింది. అయితే రూ .11.41 కోట్లు ఇప్పటికీ చెల్లించలేదు. దీంతో మొత్తంగా, పెండింగ్‌లో ఉన్న బకాయిలు రూ .22.16 కోట్లకు చేరుకున్నది.మరో గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కాంతి ఖరాడి మరొక ప్రశ్నను లేవనెత్తారు. పీఎం, సీఎం పాల్గొన్న సమావేశాలే కాకుండా.. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలను రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు తీసుకెళ్లడానికి మూడేండ్లలో ఎన్ని బస్సులు అద్దెకు తీసుకున్నారని ప్రశ్నను లేవనెత్తగా.. ప్రభుత్వం సమాధానాన్ని వెల్లడించింది.

2020-21లో ప్రభుత్వ కార్యక్రమాలకు 21,964 రాష్ట్ర రవాణా బస్సులు, 2021-22లో 6,898, 2022-23లో 38,868 బస్సులను నియమించిందని తేలింది. ఆ మూడేండ్ల కాలంలో నియమించిన బస్సుల కోసం గుజరాత్ ప్రభుత్వం జీఎస్‌ఆర్‌టీసీకి రూ .112 కోట్లు చెల్లించింది. రూ .41.01 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

దీనిపై ఖరాడి మాట్లాడుతూ.. ప్రభుత్వం "అద్దె చెల్లించకుండా రాజకీయ కార్యక్రమాలపై ప్రజల డబ్బును వృథా చేసింది. ఇది ప్రజలను మోసగించటమే" అని అన్నారు. "రాష్ట్ర రవాణా బస్సులు గ్రామీణ ప్రజలను రవాణా చేయడానికి ఉద్దేశించినవి. ప్రభుత్వ కార్యక్రమాల కోసం జనాన్ని సేకరించకూడదు. ప్రభుత్వం బస్సులను పెద్ద ఎత్తున నియమించినప్పుడు గ్రామీణ రవాణా దెబ్బతింటుంది" అని ఆయన అన్నారు.

డీఎస్సీ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

సెప్టెంబర్ ఎనిమిదో తేదీన విడుదల చేసిన విషయం తెలిసిందే. గతనెల 20 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. వచ్చేనెల 20,21 తేదీల్లో స్కూల్ అసిస్టెంట్ అన్ని సబ్జెక్టులకు, అదేనెల 22న స్కూల్ అసిస్టెంట్ అన్ని లాంగ్వేజ్ సబ్జెక్టులకు, 23న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) అభ్యర్థులకు, 24న లాంగ్వేజ్ పండితులకు, 25 నుంచి 30 వరకు ఆరు రోజులపాటు సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) అభ్యర్థులకు రాతపరీక్షలను నిర్వహించాలని విద్యాశాఖ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఎన్నికల పోలింగ్ వచ్చేనెల 30న ఉండడంతో డీఎస్సీ రాతపరీక్షలు అనివార్యంగా వాయిదా పడ్డాయి. ఎన్నికల నేపథ్యంలో వచ్చేనెల రెండు, మూడు తేదీల్లో జరగాల్సిన గ్రూప్-2 రాతపరీక్షలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వాయిదా వేసిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి ఆరు, ఏడు తేదీల్లో తిరిగి నిర్వహిస్తామని ప్రకటించింది.

డీఎస్సీ వాయిదాతో విద్యార్థిని ఆత్మహత్య


(మొదటిపేజీ తరువాయి)

తపనతో ఆమె చురుగ్గా శిక్షణ తీసుకుంటున్నదని తోటి విద్యార్థులు చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు కూడా రెండుసార్లు రద్దు అయ్యి, వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో ఇప్పట్లో డీఎస్సీ సాధించే అవకాశం లేకపోవడం, తీసుకున్న శిక్షణ వృథా అవుతుందనే ఆందోళనతో ప్రవల్లిక తీవ్ర ఒత్తిడికి లోనై హాస్టల్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసింది. ఈ విషయం తెలిసిన వెంటనే యూత్ కాంగ్రెస్ నేత అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువకులు సంఘటనా స్థలానికి తరలివచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు ప్రవల్లిక మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించేందుకు ప్రయత్నించగా, అడ్డుకున్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందంటూ తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యారు. పోలీసులు వారిని శాంతింపచేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అర్ధరాత్రి వరకు ప్రవల్లిక మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది.

కోలుకోని ఎగుమతులు

- సెప్టెంబర్‌లో 2.6 శాతం తగ్గుదల
- ఎనిమిదో మాసంలోనూ పతనం

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన ఎగుమతులూ వరుసగా పతనం అవుతున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో భారత సరుకులకు డిమాండ్ పడిపోవడం, పోటీపడలేక వరుసగా ఎనిమిదో మాసంలోనూ క్షీణించాయి. మరోవైపు ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా ఉండటంతో భారత వాణిజ్య లోటు పెరిగింది.



ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో భారత ఎగుమతులు 2.6 శాతం కోల్పోయి 34.47 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని శుక్రవారం వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు వెల్లడించింది. గతేడాది ఇదే మాసంలో 35.39 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. గడిచిన నెలలో దిగుమతులు 15 శాతం తగ్గి 53.84 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో దేశ వాణిజ్య లోటు 19.37 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ కాలంలో భారత సరుకుల ఎగుమతులు 8.77 శాతం క్షీణించి 211.4 బిలియన్లకు తగ్గగా.. అదే సమయంలో దిగుమతులు 12.23 శాతం తగ్గి 326.98 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. గడిచిన నెలలో రత్నాలు, ఆభరణాలు, రసాయనాలు, ఇంజనీరింగ్ గూడ్స్, రెడీమేడ్ గార్మెంట్స్ ఉత్పత్తులకు డిమాండ్ సన్నగిల్లింది. ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీ పడలేకపోవడం, గ్లోబల్ డిమాండ్‌లోనూ స్తబ్దత నేపథ్యంలో భారత ఎగుమతులు తగ్గిపోతున్నాయని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు.

రేపు కాంగ్రెస్ తొలి జాబితా...!

(మొదటిపేజీ తరువాయి)

ఒకరు లేదా ఇద్దరు పోటీ పడుతోన్న స్థానాలు, ఎలాంటి వివాదాలు లేని దాదాపు 40 నుంచి 60 స్థానాలపై మొదటి రెండు సమావేశాల్లో కమిటీకి స్పష్టత వచ్చింది. మూడో సమావేశంలో వివాదాలు, ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు పోటీలో ఉన్న నియోజక వర్గాలపై కమిటీ ఫోకస్ పెట్టింది. అయితే ఈ చర్చలో కమిటీలో ఉన్న రాష్ట్ర నేతలు తాము సూచించిన వారికే సీటు ఇవ్వాలన్న అభిప్రాయాలను వెల్లడించడంతో ఈ భేటి అసంతృప్తిగా ముగిసింది. ఇలాంటి దాదాపు 6 నుంచి 8 స్థానాల్లో అభ్యర్థుల ఎంపికను కమిటీ చైర్మెన్ ప్యానల్ కమిటీకి (సోనియా, రాహుల్) సిఫారసు చేసినట్టు తెలిసింది.

అభ్యర్థుల ఎంపికపై సీఈసీ భేటి

తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై శుక్రవారం తొలిసారి కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ (సీఈసీ) భేటి అయింది. దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటిలో తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్ అభ్యర్థుల ఎంపికపై సీఈసీ చర్చించింది. అక్బర్ రోడ్‌లోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జరిగిన ఈ భేటిలో అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్, రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, టీపీసీసీ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మధు యాష్కీ, సీఈసీలోని ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. మురళీధరన్ ఆధ్వర్యంలోని స్క్రీనింగ్ కమిటీ ఇచ్చిన అభ్యర్థుల జాబితాపై ఈ భేటిలో సుదీర్ఘంగా చర్చించారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్, సామాజిక వర్గాల విజ్ఞప్తులు, ఓయూ విద్యార్థుల డిమాండ్ల నేపథ్యంలో... పలు అసెంబ్లీ నియోజక వర్గాల్లో అభ్యర్థుల ఎంపిక, స్థానిక అంశాలపై మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆరా తీసినట్టు తెలిసింది. అయితే విడుదలకు సిద్ధంగా ఉన్న దాదాపు 70 స్థానాలతో కూడిన ఫస్ట్ లిస్ట్‌లో అలాంటి వివాదస్పద సీట్లు లేవని, గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న స్థానాలే ఉన్నాయని రాష్ట్ర నేతలు వివరించినట్టు విశ్వసనీయ సమాచారం.

70 సీట్లతో లిస్ట్ రెడీగా ఉంది: మురళీధరన్

70 అసెంబ్లీ సీట్లలో అభ్యర్థులను ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్ పేర్కొన్నారు. గెలుపు, ఓటములు, పార్టీ విధేయత ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్టు ప్రకటించారు. కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, వారికి కేటాయించే సీట్లపై స్పష్టత రాగానే ఒకేసారి జాబితా ప్రకటిస్తామని చెప్పారు. సీఈసీ భేటి తర్వాత మురళీధరన్ మీడియాతో మాట్లాడారు. శుక్రవారం జరిగిన సీఈసీ భేటిలో భేటిలో కేవలం 70 స్థానాలపై చర్చ జరిగిందన్నారు. మరోసారి సీఈసీ భేటి కానుందని చెప్పారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారమే అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. మైనార్టీ, మహిళలు, బీసీలు, ఇతర సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించబోతున్నట్లు చెప్పారు. అయితే ఎవరి రాజీనామాలపై స్పందించాల్సిన అవసరం లేదని పొన్నాల రాజీనామాను ఉద్దేశించి విమర్శలు చేశారు. రాజీనామాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, పార్టీలో చాలా మంది వచ్చి చేరుతున్నారని బదులిచ్చారు.

వివాదస్పద సీట్లపై నిర్ణయం అధిష్టానిదే

స్క్రీనింగ్ కమిటీలో స్పష్టత రాని వివాదస్పద సీట్లపై నిర్ణయం పార్టీ అధిష్టానిదే అని కమిటీ సభ్యులు, ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ భేటి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దాదాపు 119 స్థానాల్లో అభ్యర్థుల పై చర్చ జరిగిందన్నారు. అన్ని సీట్లపై కసరత్తు పూర్తి అయిందన్నారు. స్పష్టత రాని కొన్ని స్థానాలను ప్యానెల్ కి పంపించినట్లు చెప్పారు. వీటిపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు నిర్ణయం తీసుకుంటారన్నారు. సీఈసీ ఆమోదం తర్వాత జాబితా ఏ క్షణాన్నైనా విడుదలయ్య అవకాశం ఉందని వెల్లడించారు.

కాంగ్రెస్‌కు పొన్నాల రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

అవమానం జరిగిందని, అందుకే రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ మంత్రివర్గంలో పొన్నాల మంత్రిగా పనిచేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. జనగామ టికెట్ విషయంలో అసంతృప్తితోనే ఆయన రాజీనామా చేసినట్టు తెలిసింది. పొన్నాల బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. 'నాది 45 ఏండ్ల రాజకీయ జీవితం. పేద కుటుంబం నుంచి ఈ స్థాయికి వచ్చా. 45 ఏండ్ల తర్వాత తీసుకున్న ఈ నిర్ణయం బాధాకరంగా ఉంది. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అందరికీ తెలిసిన విషయమే. నా విషయంలోనే ఇలా ఎందుకు జరిగిందో అర్థం కావట్లేదు' అని పొన్నాల అన్నారు.

జనగామ టికెట్

జనగామ టికెటు ఆశిస్తున్న పొన్నాల లక్ష్మయ్యకు ఈసారి టికెట్ దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. ఆ స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డికి అధిష్టానం ఖరారు చేస్తున్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్నది. పొన్నాల లక్ష్మయ్య ఇప్పటికే రెండుసార్లు అక్కడి నుంచి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఆయన జనగామ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని పార్టీ దృష్టికి వచ్చినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సోషల్ మీడియాలో తప్ప ఆయన ప్రజా సమస్యలపై పనిచేయలేదనే విమర్శలున్నాయి. స్థానికంగా ఓటు కూడా నమోదు చేయించుకోలేదని స్థానిక నేతలు చెబుతున్నారు. వెరసీ ఆయనకు ఈసారి టికెటు ఇచ్చే పరిస్థితులు లేవంటూ పార్టీ నుంచి సంకేతాలు అందినట్టు తెలిసింది. ఈ కారణంగానే ఆయన రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

పొన్నాల కాడిపడేశారు: బీసీ నేతల ఆగ్రహం

కాంగ్రెస్‌లో బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలంటూ ఉద్యమం మొదలు పెట్టిన పొన్నాల... ఇప్పుడు ఉన్నట్టుండి పార్టీ వీడటం సరైందికాదంటూ ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తును పణంగా పెట్టి ఆయన వెంట పోతే తమను నడిబజారులో వదిలేశారంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీలో ఉండి బీసీలకు సీట్లు సాధించకుండా తన ఒక్కడి సీటు కోసం బీఆర్‌ఎస్‌లోకి పోతున్నారంటూ ఎదురుదాడి చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత కావడంతో పార్టీ అధిష్టానంతో సత్సంబంధాలు ఉండటంతో ఆయన వెంట నడుస్తామని చెప్పినప్పటికీ తమను సంప్రదించకుండానే రాత్రి రాత్రికి నిర్ణయం తీసుకుని పార్టీ మారడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలకు పొన్నాల దూరంగా ఉంటూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే సమయంలో పొన్నాల తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. పొన్నాలతో పాటే ఆయన అనుచరులు కూడా కాంగ్రెస్ పార్టీని వీడే అవకాశాలు ఉన్నాయి. తన క్యాడర్‌తో చర్చించాకే పొన్నాల ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

న్యూజిలాండ్ హ్యాట్రిక్



చెన్నై : 2023 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ హ్యాట్రిక్ విజయం సాధించింది. ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, బంగ్లాదేశ్‌లపై విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. చెపాక్‌లో బంగ్లాదేశ్‌పై కివీస్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. 246 పరుగుల ఛేదనలో కేన్ విలియమ్సన్ (78, 107 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్), డార్లీ మిచెల్ (89 నాటౌట్, 67 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) సహా డెవాన్ కాన్వే (45, 59 బంతుల్లో 3 ఫోర్లు) రాణించారు. 42.5 ఓవర్లలోనే న్యూజిలాండ్ లాంఛనం ముగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 245 పరుగులు చేసింది. ముష్ఫికర్ రహీమ్ (66) అర్థ సెంచరీతో రాణించగా.. లాకీ ఫెర్గుసన్ (3/49), మాట్ హెన్రీ (2/58), ట్రెంట్ బౌల్ట్ (2/45) వికెట్ల వేటలో మెరిశారు.

ఎనిమిది ఎవరిదో?



దాయాదులు ఎప్పుడు ఢీకొట్టినా.. ప్రపంచ క్రికెట్‌కు అది పండుగే. పొరుగు దేశాల పోరు ప్రపంచకప్‌లో అయితే.. ఇక మజా వేరు. అహ్మదాబాద్‌లోని మొతెరా మైదానం ఇప్పుడు ఆ మెగా మ్యాచ్‌కు ముస్తాబైంది. 1,32,000 మంది అభిమానుల నడుమ తొలిసారి ఓ క్రికెట్ మ్యాచ్ జరుగబోతుంది.

భారత్, పాకిస్థాన్ ఐసీసీ ప్రపంచకప్‌లో 'ఎనిమిదో' సవాల్‌కు సిద్ధమయ్యాయి. ప్రపంచకప్‌లో 1992 నుంచి పాకిస్థాన్‌పై వరుసగా ఏడు విజయాలు సాధించిన భారత్.. అహ్మదాబాద్‌లో అష్టపదిపై కన్నేసింది. ఓవరాల్‌గా వన్డే ఫార్మాట్‌లో భారత్‌పై 73-56 గెలుపోటముల రికార్డు కలిగిన పాకిస్థాన్ ప్రపంచకప్‌లో చెత్త రికార్డుకు ముగింపు పలకాలని ఆశిస్తుంది. ప్రపంచకప్‌లో భారత్ జైత్రయాత్రకు తెరదించాలని బాబర్‌సేన తపిస్తోంది.

అహ్మదాబాద్‌కు క్రికెట్ జ్వరం పట్టుకుంది. భారత్, పాకిస్థాన్ ప్రపంచకప్ పోరుతో గుజరాత్‌కు ఓ రోజు ముందే నవరాత్రి ఉత్సవాలు షురూ అయ్యాయి!. సినీ, క్రీడా, రాజకీయ, వ్యాపార ప్రముఖులు దాయాదుల ధనాధన్ చూసేందుకు మొతెరాకు క్యూ కట్టగా.. భారత్, పాకిస్థాన్ వరల్డ్‌కప్ పోరు నేడే.

- అజేయ రికార్డుపై భారత్ గురి
- రికార్డు బ్రేక్ చేయాలని పాక్ తపన
- భారత్, పాకిస్థాన్ ప్రపంచకప్ పోరు నేడు

మ॥ 2 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



నవతెలంగాణ-అహ్మదాబాద్

క్రికెట్ ప్రపంచం, సరిహద్దుకు ఇరువైపుల అభిమానులు, ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు వచ్చేసింది. అహ్మదాబాద్ మొతెరా స్టేడియం వేదికగా దాయాదులు భారత్, పాకిస్థాన్ ప్రపంచకప్ పోరుకు సిద్ధమయ్యాయి. 2023 ఐసీసీ ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్‌లు తొలి రెండు మ్యాచుల్లో సాధికారిక విజయాలు సాధించి.. ముచ్చటగా మూడో విజయంపై కన్నేసి అహ్మదాబాద్‌లో అడుగుపెట్టాయి. ప్రపంచకప్‌కు ఊపు తీసుకొచ్చే మహా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా తిలకేంచేందుకు క్రికెట్ లోకం ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.. భారత్, పాకిస్థాన్ ధనాధన్ దంచుడుకు రంగం సిద్ధం.

చరిత్ర మనవైపు

ఐసీసీ ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ తొలిసారి 1992లో తలపడ్డాయి. అప్పట్నుంచి పొరుగు దేశాలు ఏడు సార్లు పోటీపడగా.. ఏడింటా టీమ్ ఇండియాదే విజయం. దీంతో నేడు అహ్మదాబాద్‌లో మరో విజయంతో 'నం. 8'ను కైవసం చేసుకోవాలని రోహిత్‌సేన భావిస్తోంది. ఆసియా కప్, ఆసీస్‌తో సిరీస్‌లో తిరుగులేని ప్రదర్శనతో ప్రపంచకప్ వేటకు సిద్ధమైన భారత్.. నేడు పాక్‌పై గెలిచి హ్యాట్రిక్ సాధించాలని చూస్తుంది. యువ ఓపెనర్ గిల్ డెంగీ నుంచి కోలుకుని ప్రాక్టీస్ సెషన్‌కు రావటం ఆతిథ్య జట్టుకు గొప్ప ఊరట. గిల్ అందుబాటులో లేకపోయినా.. ఆసియా కప్‌లో పాక్‌పై చెలరేగిన ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా రానున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలకు పాక్‌పై తిరుగులేని రికార్డుంది. నేడు మెగా మ్యాచ్‌లో ఈ ఇద్దరూ అంచనాలు అందుకుంటే టీమ్ ఇండియాకు తిరుగుండదు. శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యలు కీలకం కానున్నారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా సొంత మైదానంలో తొలిసారి ప్రపంచకప్ మ్యాచ్ ఆడనున్నాడు. మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి తోడుగా బుమ్రా నేడు బూమ్‌బూమ్ చేసేందుకు ఎదురుచూస్తున్నాడు. రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్‌లు ఎర్రమట్టి పిచ్‌పై మాయ చేసేందుకు రెడీగా ఉన్నారు.

రికార్డు బ్రేక్ చేయాలని..

ఓవరాల్‌గా వన్డేల్లో భారత్‌పై పాక్‌కు స్పష్టమైన పైచేయి ఉంది. కానీ ఐసీసీ ప్రపంచకప్‌లో మాత్రం ఆ జట్టు ఇప్పటివరకు భారత్‌పై ఒక్క మ్యాచ్ కూడా నెగ్గలేదు. పాకిస్థాన్‌కు మానసికంగా అతిపెద్ద బలహీనత ఇదే. ఇక మరో కోణంలో పాక్‌కు అతిపెద్ద అనుకూలత సైతం ఇదే!. ఏడు ఓటములు చవిచూసిన పాకిస్థాన్.. ఎనిమిదో మ్యాచ్‌లోనైనా స్వేచ్ఛగా ఆడితే విజయం సొంతం చేసుకోవచ్చనే వ్యూహం డ్రెస్సింగ్‌రూమ్‌లో కనిపిస్తుంది. భారత్ చేతిలో ఓడటం పాక్‌కు కొత్త కాదు.. కానీ పాక్ చేతిలో ఓటమి భారత్‌కు రుచి చూపించాలనే తపన బాబర్ సేనలో ప్రస్ఫుటంగా ఉంది. కెప్టెన్ బాబర్ ఆజామ్ మినహా జట్టులో అందరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. అబ్దుల్లా షఫీక్, మహ్మద్ రిజ్వాన్, సయీద్ షకీల్‌లు సెంచరీలు సాధించారు. ఇఫ్తికార్ అహ్మద్, షాదాబ్, నవాజ్‌లు జోరుమీదున్నారు. ఇక్కడి పిచ్‌లపై షహీన్‌కు పట్టు చిక్కటం లేదు. అయినా రవూఫ్, హసన్ అలీతో కలిసి అఫ్రిది భారత బ్యాటర్లకు సవాల్ విసరగలడు.

పిచ్, వాతావరణం

బాహుబలి స్టేడియంలో భారత్, పాక్ మ్యాచ్‌కు ఎర్ర మట్టితో చేసిన పిచ్‌ను సిద్ధం చేశారు. సహజంగా ఎర్రమట్టి పిచ్‌పై పేసర్లకు పెద్దగా అనుకూలత ఉండదు. ఇక తొలుత బ్యాటింగ్ చేసేందుకు సైతం ఈ పిచ్‌లు గొప్పగా సహకరిస్తాయి. టాస్ నెగ్గిన జట్టు మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకోనుంది. వరల్డ్‌కప్ ఆరంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు ఇక్కడ పరుగుల మోత మోగించారు. రెండో ఇన్నింగ్స్ సమయంలో మంచు ప్రభావం ఉండనుంది, అయినప్పటికీ దాయాదుల ఢీ ఒత్తిడిలో ఛేదనకు ఇరు జట్లు అంత సుముఖంగా ఉండబోవు. పరుగుల పిచ్‌పై అభిమానులకు వంద శాతం వినోదం ఖాయమే!.


తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్/మహ్మద్ షమి, జశ్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్.

పాకిస్థాన్ : అబ్దుల్లా షఫీక్, ఇమామ్‌ఉల్ హక్, బాబర్ ఆజామ్ (కెప్టెన్), మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), సయీద్ షకీల్, ఇఫ్తికార్ అహ్మద్, షాదాబ్ ఖాన్, మహ్మద్ నవాజ్, షహీన్ అఫ్రిది, హసన్ అలీ, హరీశ్ రవూఫ్.

ఎక్స్ ఫ్యాక్టర్

భారత కెప్టెన్ రోహిత్ శర్మకు పాకిస్థాన్‌పై బ్యాటింగ్ సగటు 50 కలిగి ఉన్నాడు. 2019 ప్రపంచకప్‌లో పాక్‌పై రోహిత్ 140 పరుగుల శతక ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. పాకిస్థాన్ బౌలర్లపై కొత్త బంతితోనే ఎదురుదాడి చేయగల సత్తా రోహిత్ సొంతం. అదే జరిగితే.. మ్యాచ్ ఆతిథ్య జట్టు సొంతమైనట్టే. టాప్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ ప్రదర్శన టీమ్ ఇండియాకు ఎక్స్ ఫ్యాక్టర్ కాగలదు.



హసన్ అలీకి భారత్‌పై మంచి రికార్డు లేదు. సగటు 51.6, ఎకానమీ 7కు చేరువగా ఉంది. కానీ మెగా మ్యాచుల్లో మెరిసే లక్షణం హసన్ అలీ సొంతం. 2017 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్‌పై 3/19 ప్రదర్శనతో అలీ మెరిశాడు. ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తాజా ప్రపంచకప్‌లో పాక్ తరఫున మెరుగ్గా రాణిస్తున్న పేసర్ హసన్ అలీ. అంచనాలకు భిన్నమైన ప్రదర్శన చేయగల హసన్ అలీ.. బంతితో విజృంభిస్తే పాకిస్థాన్ అవకాశాలు అమాంతం రెట్టింపు కాగలవు!.

'ప్రపంచకప్ చరిత్రతో నాకు సంబంధం లేదు. గతంలో ఏం జరిగిందో ఇప్పుడు అనవసరం. నా ఫోకస్ ఈ మ్యాచ్‌లో ఏం చేయాలనే ప్రణాళికపైనే ఉంది. పాక్‌పై భారత్‌కు 7-0 రికార్డు ఉంది. కానీ రికార్డులు ఎప్పుడూ బద్దలు కొట్టేందుకే ఉంటాయి'

- బాబర్ ఆజమ్, పాక్ కెప్టెన్



ఒలింపిక్స్‌లో క్రికెట్

2028 ఒలింపిక్స్ జాబితాలో చోటు

ఐఓసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం

నవతెలంగాణ-ముంబయి : క్రికెట్ ప్రియుల సుదీర్ఘ నిరీక్షణ ఫలించింది. విశ్వ క్రీడ వేదికపై ఇక క్రికెట్ సైతం భాగం కానుంది. ఈ మేరకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్‌లో సమావేశమైన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ.. ఈ మేరకు ఒలింపిక్స్ క్రీడల జాబితాలో క్రికెట్‌ను చేర్చేందుకు ఆమోదం తెలిపింది. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో 'క్రికెట్' క్రీడాంశం భాగంగా ఉండనుంది. ఐఓసీ నిబంధనల ప్రకారం ఒలింపిక్స్ ఆతిథ్య నగరం పలు క్రీడాంశాలను జాబితాలో చేర్చేందుకు హక్కు కలిగి ఉంటుంది. లాస్ఏంజిల్స్ ఒలింపిక్స్ నిర్వాహకులు క్రికెట్‌ను సైతం చేర్చాలని తీర్మానించారు. 2028 నిర్వాహణ కమిటీ సిఫారసులను అనుసరించి క్రికెట్ సహా ఫ్లాగ్ ఫుట్‌బాల్, స్క్వాష్, లాక్రోసె, బేస్‌బాల్-సాఫ్ట్‌బాల్‌ను క్రీడల జాబితాలో చేర్చేందుకు పచ్చజెండా ఊపారు. ఆదివారం సమావేశం కానున్న అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సెషన్.. ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయానికి ఆమోదం తెలపటం లాంఛనమే. దీంతో 1900 ఒలింపిక్స్ తర్వాత తొలిసారి విశ్వ క్రీడల్లో క్రికెట్‌ను చూడబోతున్నాం. ఇక అమెరికాలో బాగా పాపులర్ గేమ్ అయిన బేస్‌బాల్-సాఫ్ట్‌బాల్‌ను సైతం 2028లో చూడనున్నాం. బేస్‌బాల్‌ను మెన్స్, సాఫ్ట్‌బాల్‌ను ఉమెన్స్ ఆడగా.. రెండు ఒకే తరహా క్రీడాంశాలు. స్క్వాష్‌ను సైతం లాస్ఏంజిల్స్‌లో చేర్చటం భారత క్రీడాకారులకు మేలు చేసేదే. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) అధ్యక్షుడు థామస్ బాచ్ శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఐఓసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయాలను వెల్లడించారు.

హెచ్‌సీఏ అధ్యక్ష రేసులో జగన్



నవతెలంగాణ-హైదరాబాద్ : జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం (హెచ్ఏఐ) ప్రధాన కార్యదర్శి అర్శినపల్లి జగన్‌మోహన్ రావు అక్టోబర్ 20న జరుగనున్న హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా అనతికాలంలోనే హ్యాండ్‌బాల్‌కు ఆదరణ తీసుకొచ్చిన జగన్.. ఇప్పుడే అదే నినాదంతో హెచ్‌సీఏ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్‌కు పూర్వ వైభవం తీసుకురావటంతో పాటు అవినీతి రహిత పాలన అందించటమే లక్ష్యంగా వివాదరహితులతో 'యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సీఏ' ప్యానల్ ఏర్పాటు చేశారు. ఈ ప్యానల్ తరఫున జగన్‌మోహన్ రావు అధ్యక్ష పదవికి పోటీపడుతున్నారు. ఉపాధ్యక్షుడిగా పి. శ్రీధర్, కార్యదర్శిగా ఆర్. హరినారాయణ రావు, సంయుక్త కార్యదర్శిగా మాజీ క్రికెటర్ నోయెల్ డెవిడ్, కోశాధికారిగా సి.జె శ్రీనివాస్, కౌన్సిలర్‌గా అన్సార్ అహ్మద్ ఖాన్‌లు పోటీ చేయనున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ స్టేడియంలోని ఎన్నికల అధికారి వి.ఎస్ సంపత్ కార్యాలయంలో జగన్‌మోహన్ రావు, ఆయన ప్యానల్ సభ్యులు నామినేషన్లు సమర్పించారు.

నవచిత్రం

కుట్రలు, కుతంత్రాల వ్యూహం



దాసరి కిరణ్ కుమార్, రామ్‌గోపాల్ వర్మ


ఎన్నో రాజకీయ కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని ప్రజా ఆశీర్వాదంతో ముఖ్యమంత్రిగా ఎదిగిన వైఎస్ జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రతిబింబిస్తూ 'వ్యూహం' సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. రామదూత క్రియేషన్స్ బ్యానర్ పై దాసరి కిరణ్ కుమార్ దీన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో వైఎస్ జగన్ పాత్రలో అజ్మల్ నటిస్తుండగా, వైఎస్ భారతి పాత్రలో మానస కనిపించనున్నారు. నవంబర్ 10న ఈ సినిమాని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ట్రైలర్ లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, 'పదేళ్ల క్రితం సీఎం వైఎస్ఆర్ చనిపోయినప్పుడు జరిగిన సంఘటనలు నాకు ఈ సినిమా చేసేందుకు స్ఫూర్తినిచ్చాయి. ఈ కథలో వైఎస్ మృతి నుంచి నేటి వరకు జరిగిన ముఖ్య సంఘటనలు ఉంటాయి. అయితే ఇవి ప్రజలందరికీ తెలిసిన విషయాలు కావు. ఇన్‌సైడ్ జరిగిన విషయాలన్నింటినీ ప్రేక్షకులకు నచ్చేలా ఒక సినిమాటిక్ ఫార్మేట్‌లో రూపొందించాను' అని తెలిపారు. 'ఇది జగన్ బయోపిక్ కాదు' అని నిర్మాత దాసరి కిరణ్ కుమార్ చెప్పారు.

తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు



ప్రజ్జన్

ఓటీటీలో ఇటీవల విడుదలైన 'కాలా బార్బేరియన్ చాప్టర్ 1' హిందీ చిత్రం మంచి ఆదరణ దక్కించుకుంటోంది. ఓటీటీల్లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమాలో కరీంనగర్ కుర్రాడు ప్రజ్జన్ విలన్‌గా నటించటం ఓ విశేషమైతే, సైకో పాత్రలో ప్రజ్జన్ అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించడం మరో విశేషం. తన పాత్రకు వస్తున్న గుర్తింపు గురించి ప్రజ్జన్ మాట్లాడుతూ, 'ఇందులో చయనిక చౌదరితో కలిసి నేను నటించిన సన్నివేశాలకు చక్కటి ప్రశంసలు వచ్చాయి. పూణే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన పలువురు దర్శకులు ఫోన్ చేసి సైకోగా చాలా బాగా నటించావని ప్రశంసించారు. ఈ సినిమా చూసిన వెంటనే ఓ ప్రముఖ హీరో నటిస్తున్న తెలుగు సినిమాలో దర్శకుడు శ్రీని అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉంది' అని అన్నారు.



గోపీచంద్, వేణు దోనేపూడి

మిలాన్‌లో షూటింగ్ పూర్తి

గోపీచంద్ హీరోగా, శ్రీనువైట్ల కొత్త దర్శకత్వంలో చిత్రాలయం స్టూడియోస్ ప్రొడక్షన్ నెం. 1గా హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో లావిష్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి మిలాన్ షూటింగ్ షెడ్యూల్ పూర్తయింది. ఇటలీ, మిలాన్‌లోని కొన్ని అద్భుతమైన లోకేషన్స్‌లో హీరో గోపీచంద్‌తో పాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. కొరియోగ్రఫర్ శేఖర్ మాస్టర్ నేతృత్వంలో ఓ సాంగ్‌ని గ్రాండ్‌గా ఈ షెడ్యూల్ పూర్తి చేశారు. సినిమాలో చాలా భాగం విదేశాల్లోని కొన్ని అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరించనున్నారు. గోపీచంద్‌ను ఇంతకు ముందు చేయని పూర్తి భిన్నమైన పాత్రలో దర్శకుడు శ్రీనువైట్ల ప్రజెంట్ చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈ చిత్రాన్ని అత్యుత్తమ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

మెప్పించే మాస్ ఎంటర్‌టైనర్



కంచర్ల ఉపేంద్ర

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్.ఎస్. ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న చిత్రం 'ఉపేంద్ర గాడి అడ్డా'. ఈ సినిమా టైటిల్ సాంగ్ చిత్రీకరణ రామోజీ ఫిలిం సిటీలో జరుగుతోంది. 'పోకిరీ జులాయిలు..' అంటూ సాగే ఈ పాటను హీరో ఉపేంద్ర, వంద మంది జూనియర్ ఆర్టిస్టులు, ఇరవై మంది డ్యాన్సర్ల పై భారీగా చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, 'హీరో కావాలన్న మా అబ్బాయి ఉపేంద్ర ఆసక్తిని గమనించి తనతో ఒకేసారి ఐదు సినిమాలు తీస్తున్నాను. ఒక్క పాట మినహా ఈ సినిమా పూర్తయ్యింది. ఈ నెల 29న మా అబ్బాయి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను బహుమతిగా ఇస్తాను' అని అన్నారు. 'ఉపేంద్ర ఓ కొత్త హీరోలా కాకుండా చక్కటి నటనను కనబరుస్తున్నారు. నిర్మాత ఇచ్చిన స్వేచ్ఛతో నెల రోజుల్లోనే షూటింగ్ పూర్తి చేశాం. చక్కటి కమర్షియల్ అంశాలతో ఉన్న మాస్ సినిమా ఇది. ఇప్పుడున్న ట్రెండ్‌కు తగ్గట్టు యూత్ ఫుల్ మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా' అని దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. చెప్పారు. హీరో కంచర్ల ఉపేంద్ర మాట్లాడుతూ, 'యూత్‌ను ఆకట్టుకునే మంచి పాయింట్‌తో దర్శకుడు ఈ సినిమాను ఎంతో బాగా మలుస్తున్నారు' అని తెలిపారు.



శ్రీలీల

నటిగా.. నిరూపించుకునే సినిమా

బాలకృష్ణ హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం 'భగవంత్ కేసరి'. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, శ్రీలీల కీలక పాత్ర పోషించారు. దసరా కానుకగా ఈనెల 19న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో శ్రీలీల మీడియాతో ముచ్చటించారు.

- ఈ కథ నాకు చాలా బాగా నచ్చింది. గ్లామర్ రోల్స్ చేయడానికి చాలా సినిమాలు ఉంటాయి. ఒక ఎమోషనల్ డ్రైవ్, నటనకు ఆస్కారం ఉండే సినిమా ఇది.
- శ్రీలీల అనగానే ప్రేక్షకుల మనసులో డ్యాన్స్ అనే ముద్ర పడిపోయింది. ఇది చాలా పాజిటివ్ అయినప్పటికీ ఒక నటిగా నన్ను నేను నిరూపించుకోవాలని ఉంటుంది. అందుకే ఈ సినిమా మొత్తాన్ని ఒక సవాల్‌గా తీసుకున్నాను. ఒక ఆర్టిస్ట్‌గా నన్ను నేను పరీక్షించుకునే సమయం, సందర్భం ఈ సినిమాతో రావడం హ్యాపీగా ఉంది.
- 'ఆడ పిల్ల లేడీ పిల్లలా కాదు పులి పిల్లలా ఉండాలనే..' ఓ డైలాగ్ ఇందులో ఉంది. ఇది హీరో తపన. ఈ తపనని ప్రేక్షకులు సరిగ్గా అర్థం చేసుకోవాలంటే నేను సరిగ్గా చేయాలి. ఆ తపనతోనే ఈ సినిమా చేశాను. ఇందులో ఫాదర్, డాటర్ ఎమోషన్ చాలా బ్యూటీఫుల్‌గా ఉంటుంది.
- బాలయ్యను కలవకముందు ఒక భయం ఉంది. అయితే ఆయన్ని కలిసిన మరుక్షణమే ఆ భయం పోయింది. అనిల్ రావిపూడి సినిమాల్లోని హీరోయిన్స్‌కి ఒక ప్రత్యేకమైన స్టైల్ ఉంటుంది. ఇందులో నేను చేసిన విజ్జి పాత్ర కూడా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. కాజల్ బ్యూటీ విత్ బ్రెయిన్. చాలా త్వరగా డజను సినిమాలకు చేరువ కావడాన్ని బాధ్యతగా ఫీల్ అవుతున్నాను.

డిసెంబర్ 2న గోవాలో సంతోషం ఫిలిం అవార్డుల వేడుక

సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డుల ఈవెంట్ డేట్‌ని కథానాయిక శ్రీలీల శుక్రవారం అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఒక వీడియోలో ఆమె మాట్లాడుతూ, 'ఈ అవార్డుల ఈవెంట్ డిసెంబర్ 2న గోవాలోని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరగనుంది. ఈ వేడుకకు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బాలీవుడ్‌కు చెందిన అతిరథ మహారథులు హాజరు కానున్నారు' అని అన్నారు.

పవర్‌ఫుల్ టైటిల్

గ్రీన్ టీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై రాకింగ్ రాకేశ్‌ని హీరోగా పరిచయం చేస్తూ, 'గరుడవేగ' అంజి దర్శకత్వం వహిస్తున్న చిత్రానికి 'కెసిఆర్' (కేశవ్ చంద్ర రమావత్) అనే పవర్ ఫుల్ టైటిల్ లాక్ చేశారు.



మంత్రి మల్లారెడ్డి, రాకింగ్ రాకేశ్

మంత్రి మల్లారెడ్డి చేతులు మీదగా మల్లారెడ్డి యూనివర్సిటీలో 50 అడుగుల కటౌట్‌తో 50,000 మంది స్టూడెంట్స్ సమక్షంలో టైటిల్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. తెలంగాణ బంజారా (తాండ) నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనన్య హీరోయిన్‌గా నటిస్తోంది.

నాలో మార్పు తీసుకొచ్చిన పాత్ర



రేణు దేశాయ్

రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ కాంబినేషన్‌లో రూపొందిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్స్.

ఈనెల 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న సందర్భంగా ఈ చిత్రంలో హేమలతా లవణం వంటి కీలక పాత్ర పోషించిన నటి రేణు దేశాయ్ మీడియాతో మాట్లాడుతూ, 'హేమలతా లవణంది లార్జర్ దేన్ లైఫ్ పర్సనాలిటీ. ఆ రోజుల్లోనే చంబల్, బుందేల్ ఖండ్ వెళ్ళి అక్కడ డెకాయిట్‌లని కలిసి అనేక రీఫార్మ్స్ చేశారు. అలాగే జోగిని వ్యవస్థపై, అంటరానితనం పై పోరాటం చేశారు. హేమలత లవణం ఈ సినిమా ద్వారా యంగర్ జనరేషన్ ఆడియన్స్‌లో స్ఫూర్తిని నింపుతారు. ఇలాంటి గొప్ప పాత్ర చేయడం నా పూర్వజన్మ సుకృతం. ఈ సినిమాతో దర్శకుడు వంశీ నేషనల్ లెవల్‌కి వెళ్తారు. అభిషేక్ నిర్మాణంలో పని చేయడం, రవితేజతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గౌరవంగా భావిస్తున్నాను. అన్నిటికంటే హేమలత లవణం పాత్ర పోషించడం నా అదృష్టంగా ఫీల్ అవుతున్నాను. ఈ పాత్ర నాకు చాలా తృప్తిని ఇచ్చింది. అలాగే నాలో చాలా మార్పు తెచ్చింది. అకీరాలో ఒక నటుడికి కావాల్సిన అన్ని క్వాలిటీలు ఉన్నాయి. నేను ఒక నటిని. వాళ్ళ నాన్న పవన్‌కళ్యాణ్, పెదనాన్న యాక్టర్స్. తను తెరపై ఎలా కనిపిస్తాడో చూడాలని తల్లిగా నాకూ ఆశగా ఉంది' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

రొమ్ము క్యాన్సర్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి :డాక్టర్ జయలత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రొమ్ము క్యాన్సర్ రాకుండా మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని లుంబినీ పార్కు నుంచి రవీంద్రభారతి వరకు బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్ వాక్ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జయలత మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్ తో దాదాపు ఏడు లక్షల మంది చనిపోతున్నారని తెలిపారు. ఐదేండ్లలో ఎనిమిది మిలియన్ల మందిలో ఈ క్యాన్సర్ ఉన్నట్టు గుర్తించారని తెలిపారు. రాకుండా నివారించుకోవడంతో పాటు వ్యాధి లక్షణాలను ప్రారంభంలోనే గుర్తిస్తే నయం చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ సెక్రెటరీ డాక్టర్ టి.కె.శ్రీదేవి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలచ్చి, జైళ్ల డిప్యూటీ సూపరింటెండెంట్ బంగారు అమరావతి, నిలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి, గైనకాలజిస్ట్ డాక్టర్ జయంతి, ఎంఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ నిర్మల తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు. డాక్టర్లు, వైద్య విద్యార్థులు, నర్సులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి


(ఫైల్)

నవతెలంగాణ-పెద్దవూర

ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు వేస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో ట్రాన్స్‌ఫార్మర్ మీదనే అక్కడికక్కడే రైతు మృతి చెందాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పోతునూరు గ్రామంలో శుక్రవారం జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతునూర్ గ్రామానికి చెందిన పెండ్యాల నర్సింహారావు(67) తన వ్యవసాయ భూమిలో బోర్ మోటార్‌కు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కరెంట్ రావడం లేదని ట్రాన్స్‌ఫార్మర్‌ను బందు చేసి వైర్లు జాయింట్ చేయడానికి పైకి ఎక్కి రిపేర్ చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చేతులు, కాళ్లకు, ఛాతిపై తీవ్ర కాలిన గాయలై అక్కడికక్కడే మరణించాడు. మృతుని భార్య పెండ్యాల సుమతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతునికి కుమారుడు ఉన్నాడు.

కిర్గిజిస్తాన్‌లో పర్యటిస్తున్న పుతిన్



బిషక్ : కిర్గిజిస్తాన్‌తో సైనిక సంబంధాలు బలోపేతం చేసుకోవాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఆయన కిర్గిజిస్తాన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్‌తో ఆయన చర్చలు జరిపారు. జపరోవ్ పంపిన ఆహ్వానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సోవియట్ అనంతర స్వతంత్ర కామన్వెల్త్ దేశాల సదస్సులో పాల్గొనేందుకు ఆయన కిర్గిజ్ రాజధాని బిషక్ చేరుకున్నారు. రష్యా, కిర్గిజిస్తాన్‌ల మధ్య సైనిక, సైనిక-సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేసుకోవాల్సి వుందని, విస్తరించుకోవాల్సి వుందని అన్నారు. రష్యా నేతృత్వంలోని పూర్వపు సోవియట్ రాష్ట్రాల కూటమి అయిన కలెక్టివ్ సెక్యూరిటీ ట్రియటీ ఆర్గనైజేషన్‌లో కిర్గిజిస్తాన్ భాగస్వామిగా వుంది. ఉక్రెయినియన్ చిన్నారులను బలవంతంగా తరలించినందుకుగాను అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) పుతిన్‌ను అరెస్టు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. మార్చిలో పుతిన్ అరెస్టు వారంటు జారీ తర్వాత ఆయన తొలి విదేశీ పర్యటన ఇదే.

చంద్రబాబు 5 కిలోల బరువు తగ్గారు

- ఏదైనా జరిగితే సిఎం, ప్రభుత్వానిదే బాధ్యత
- టిడిపి నేతలు

అమరావతి : తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు డీహైడ్రేషన్, చర్మ సంబంధిత సమస్యల వల్ల జైల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనివల్ల సుమారు ఐదు కిలోల బరువు తగ్గారని టిడిపి ముఖ్యనేతలు అన్నారు. ఆయన ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, నేతలు కళా వెంకట్రావు, నక్కా ఆనంద్‌బాబు, దేవినేని, బోండా ఉమామహేశ్వరరావులు, వర్ల రామయ్య, పంచుమర్తి అనురాధ, బుద్ధా వెంకన్న శుక్రవారం సమావేశమయ్యారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వం వాస్తవాలు తొక్కిపెడుతోందని ఆరోపించారు. ఒకేసారి ఐదు కిలోల బరువు తగ్గడం ప్రమాదకరమని అన్నారు. చంద్రబాబును పరిశీలించిన ప్రభుత్వ వైద్యులు వాస్తవాలు చెప్పకుండా ప్రభుత్వం వారి గొంతు నొక్కేసిందని చెప్పారు. వచ్చిన సమస్యకు, వైద్యులు రాసిచ్చిన మందులకు సంబంధం లేదన్నారు. స్టెరాయిడ్స్ అధికంగా ఉన్న మందులను ఆయనకు రాసిచ్చారని పేర్కొన్నారు. ఉత్తమమైన వైద్య సేవలు అందించేలా చూడాలని న్యాయస్థానాన్ని కోరారు. తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యుల పర్యవేక్షణలో ఉండే ఏర్పాట్లు చేసి ఎయిమ్స్‌లో గానీ, ప్రైవేటు ఆస్పత్రిలో గానీ నాణ్యమైన వైద్య సేవలు అందే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రే బాధ్యత వహించాలని హెచ్చరించారు. చంద్రబాబు ఆరోగ్యం గురించి మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని జైళ్లశాఖ డిజితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, రాజమండ్రి జైల్ సూపరింటెండెంటుకు అచ్చెన్నాయుడు లేఖ రాశారు.

చంద్రబాబు ప్రాణాలకు ముప్పు : లోకేష్, బాలకృష్ణ

చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పొలిట్‌బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి వేర్వేరు ప్రకటనల్లో ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజుల్లో ఐదు కేజీల బరువు తగ్గడం ఆందోళన కలిగిస్తోందన్నారు. చంద్రబాబుకు స్టెరాయిడ్స్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. చంద్రబాబు ఆరోగ్యం పట్ల తమకు ఆందోళనగా ఉందని నారా బ్రాహ్మణి మరో ప్రకటనలో పేర్కొన్నారు.

చంద్రబాబు భద్రత, ఆరోగ్య పరిస్థితిపై గవర్నరుకు లేఖ

చంద్రబాబుకు భద్రత, ఆరోగ్యం విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్‌కు వైసిపి ఎంపి రఘురామ కృష్ణరాజు లేఖ రాశారు. ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీసేందుకు హానికర స్టెరాయిడ్లు ఇస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యం అందించేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు మూడు పూటలా ఆహారం

ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం రాగిజావ

- దసరా తర్వాత అన్ని సర్కారు బడుల్లోనూ అమలు
- పాఠశాల విద్యాశాఖ నిర్ణయం
- 27,147 స్కూళ్లలో 23 లక్షల మందికి ప్రయోజనం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మూడుపూటలా పౌష్టికాహారం అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తున్నది. అందులో భాగంగానే ఈనెల ఆరున ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. విద్యార్థులకు ఒక్కో రోజు ఒక్కో వంటకాన్ని అందించనుంది. అందులో భాగంగా పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందేలా వారంలో ఆరు రోజులకు ప్రత్యేక మెనూను రూపొందించింది. ఇక ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్నది. ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి కొత్త మెనూను అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని సర్కారు బడుల్లోని విద్యార్థులకు వారంలో ఒక రోజు వెజ్‌బిర్యానీని అందిస్తున్నది. ఇంకోవైపు విద్యార్థులకు వారంలో మూడు రోజులపాటు ఉదయమే రాగిజావ అందించింది. మరోవైపు వారంలో మూడు రోజులు గుడ్లు ఇస్తున్నది. అయితే ఈనెల ఆరున ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించడం తెలిసిందే. దీంతో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం రాగిజావను అందించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. దసరా తర్వాత రాష్ట్రంలోని అన్ని సర్కారు బడుల్లోనూ ఈ విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. ఇప్పటికే ఆర్జేడీలు, డీఈవోలు, ఎంఈవోలకు సమాచారం. వెళ్లింది. ముఖ్యమంత్రి అల్పాహార పథకం అమలవుతున్న 119 నియోజకవర్గాల్లోని గెజిటెడ్ హెచ్‌ఎంలతో విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన సమావేశాన్ని నిర్వహించారు. ఆ పథకం అమలవుతున్న తీరుతెన్నులు, వస్తున్న ఇబ్బందులు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఉదయం అల్పాహారం, తర్వాత రాగిజావ అందించడం వల్ల పాఠశాలల్లో తరగతుల బోధనకు ఇబ్బందులు వస్తున్నాయని హెచ్‌ఎంలు వివరించారు.

ఇంకోవైపు విద్యార్థులు ఎక్కువ సమయం అల్పాహారం, రాగిజావ కోసం కేటాయించాల్సి వస్తున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఉదయం అల్పాహారం, తర్వాత మధ్యాహ్న భోజనం, సాయంత్రం రాగిజావను అందించాలని నిర్ణయించారు. దానివల్ల విద్యార్థులకు బోధించేందుకు ఉపాధ్యాయులకు ఇబ్బందులు తొలగిపోతాయని భావిస్తున్నారు.

హాజరు పెరుగుదల డ్రాపౌట్లు తగ్గుదల

ముఖ్యమంత్రి అల్పాహార పథకం అమలు తీరును పర్యవేక్షించే బాధ్యతను పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లకు, గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా అదనపు కలెక్టర్లకు ప్రభుత్వం అప్పగించింది. విద్యాశాఖ, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ పథకాన్ని అమలుచేస్తాయి. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తారు.

దీని ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు డ్రాపౌట్లను తగ్గించడం, హాజరు శాతం పెరగడానికి దోహదపడుతుంది. ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా 27,147 పాఠశాలల్లోని దాదాపు 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.672 కోట్లు ఖర్చు చేస్తున్నది. మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యంతో కూడిన భోజనం, వారానికి మూడు గుడ్లను అందిస్తున్నది. సన్న బియ్యం కోసం రూ.187 కోట్లు, గుడ్ల కోసం రూ.120 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తున్నది. ఐరన్, సూక్ష్మ పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రూ.32 కోట్లతో రాగి జావను ఇస్తున్నది.

మిజోరంలో కౌంటింగ్ తేదీ మార్చండి

అన్ని పార్టీల డిమాండ్ .

ఇంఫాల్. క్రిస్టియన్ కమ్యూనిటీ ప్రాబల్యం ఉన్న మిజోరాంలో ఓట్ల లెక్కింపు తేదీని మార్చాలన్న డిమాండ్ మొదలైంది. బీజేపీ, కాంగ్రెస్, అధికార ఎంఎన్‌ఎఫ్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలు ఈ డిమాండ్‌కు అంగీకరించాయి. డిసెంబర్ 3న అంటే ఆదివారం ఓట్ల లెక్కింపు ఉంటుందని పార్టీలు చెబుతున్నాయి. ఆదివారం క్రైస్తవులకు పవిత్రమైన రోజు కాబట్టి కౌంటింగ్ తేదీని మార్చాలని కోరుతున్నాయి..

ఈ డిమాండ్‌పై అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి లేఖ కూడా రాశాయి. మిజో ప్రజలు ఆదివారాల్లో ప్రార్థనల్లో పూర్తిగా అంకితమవుతారని లేఖలో పేర్కొన్నారు.

ఈ లేఖలో అన్ని రాజకీయ పార్టీలు, ఎన్జీవోల అధ్యక్షుల సంతకాలు కూడా ఉన్నాయి. మిజోరంలో ఆదివారం ఎలాంటి అధికారిక కార్యక్రమం నిర్వహించడం లేదని కూడా లేఖలో ప్రస్తావించారు.

లేఖ పంపిన పార్టీల్లో అధికార ఎంఎస్‌ఎఫ్, బీజేపీ, కాంగ్రెస్, జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్, పీపుల్స్ కాన్ఫరెన్స్ ఉన్నాయి.

ఈమేరకు ఎన్నికల సంఘానికి లేఖ పంపారు. రాష్ట్రంలోని ప్రముఖ చర్చిల సమూహం మిజోరాం కొహ్రాన్ హ్రౌటుట్ కమిటీ (ఎంకేహెచ్‌సీ) కూడా కౌంటింగ్ తేదీని మార్చాలని కోరుతూ ఎన్నికల కమిషన్‌కు లేఖ పంపింది.


మిజోరంలో ఒకే దశలో పోలింగ్

వాస్తవానికి 40 మంది సభ్యులున్న మిజోరాం అసెంబ్లీకి నవంబర్ 7న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. ఐదు రాష్ట్రాల ఓట్ల లెక్కింపును డిసెంబర్ 3న ఖరారు చేశారు. ఆదివారం క్రైస్తవులకు పవిత్రమైన రోజు అని, ఆ రోజు అన్ని పట్టణాలు, గ్రామాల్లో మతపరమైన కార్యక్రమాలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు రాసిన లేఖలో ఎంకేహెచ్‌సీ పేర్కొంది. రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీని ఎన్నికల సంఘం మార్చిన విషయం విదితమే. ఇపుడు మిజోరంలో కౌంటింగ్ తేదీని ఈసీ మార్చటానికి అనుమతిస్తుందా..!లేదా..! చూద్దాం.

కర్నాటకలో దొరికిన డబ్బు తెలంగాణ ఎన్నికల కోసమే

- హమాస్ ముష్కరుల దాడి క్రూరం : పి.మురళీధర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కర్నాటకలో దొరికిన డబ్బు తెలంగాణ ఎన్నికల కోసం తరలిస్తున్నదేనని బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి పి.మురళీధర్‌రావు ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య వివాదం నేపథ్యంలో హమాస్ ముష్కరులు చేస్తున్న దాడి క్రూరమైనదన్నారు. మతం ఆధారంగా హింసను ప్రేరేపించిన దుర్ఘటనపై ప్రపంచంలోని మానవాళి దిగ్భ్రాంతి చెందిందన్నారు. టెర్రరిస్టుల దాడిని ప్రధాని మోడీ తీవ్రంగా ఖండించి దేశ వైఖరిని స్పష్టం చేశారని చెప్పారు. ప్రపంచశాంతికి భంగం కలిగించేలా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయిల్‌కు భారత్ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓటుబ్యాంకు రాజకీయాలే ముఖ్యమన్నారు. ఉగ్రవాదులతో చేతులు కలిపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కర్నాటక రిజర్వాయర్ నుంచి డబ్బుల మూటలను తెలంగాణలో పంటకు ఖర్చుపెడుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని ఆరోపించారు. 360 డిగ్రీస్‌లో ఎన్నికల ప్రచారాన్ని కలుషితం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. మనీ బేస్డ్ పాలిటిక్స్‌కు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పూనుకున్నాయన్నారు. బీఆర్‌ఎస్ వాగ్దానాలు-వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో సమగ్రమైన చార్జ్ షీట్‌ను తీసుకొస్తామని చెప్పారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు 40 చోట్ల అభ్యర్థులే లేరు

- పొన్నాల బీఆర్‌ఎస్‌లోకి వస్తానంటే ఆయన ఇంటికెళ్తా
- బీజేపీకి డిపాజిట్లే రావు : మీడియా ఇష్టాగోష్టిలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్‌పార్టీకి 40 చోట్ల అభ్యర్థులే లేరనీ, ఇక 70 స్థానాలు ఎలా గెలుస్తారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కే తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి అక్రమంగా డబ్బు సంచులు తెచ్చి, ఇక్కడ గెలవాలని కాంగ్రెస్ తాపత్రయపడుతున్నదని విమర్శించారు. శుక్రవారంనాడాయన పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.కాంగ్రెస్ టికెట్లు అమ్ముకుంటుందని ఆరోపించారు. కూకట్‌పల్లి సీటు కోసం రూ. 15 కోట్లు అడిగారని ఓ కాంగ్రెస్ నేత చెప్పారని అన్నారు. కర్నాటక నుంచి ఇప్పటికే కొడంగల్‌కు రూ.8 కోట్లు చేరినట్టు తమకు సమాచారం ఉందన్నారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు వంద నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారనీ, తాను గ్రేటర్ హైదరాబాద్‌ మున్సిపల్ కార్పొరేషన్ పరిధితో పాటు సిరిసిల్ల, కామారెడ్డిలో ప్రచారం చేస్తానన్నారు. ఎన్నికల నిర్వహణలో ఈసీ స్వతంత్రంగానే పని చేస్తుందని భావిస్తున్నామనీ, అధికారుల బదిలీలు సాధారణమేనని చెప్పారు. ఈసారి హుజురాబాద్‌లో కూడా తామే గెలుస్తామన్నారు. ఈటల రాజేందర్ 50 చోట్ల నుంచీ, వైఎస్‌ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల 119 సీట్లలో పోటీ చేసినా ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బీఆర్‌ఎస్‌లో చేరుతానంటే తక్షణం ఆయన ఇంటికి వెళ్లి ఆహ్వానిస్తానని తెలిపారు. రాహుల్ గాంధీ రీడరే తప్ప లీడర్ కాదన్నారు. త్వరలో చాలా మంది ప్రముఖులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతారనీ, కాంగ్రెస్‌లో అభ్యర్థుల ప్రకటన తర్వాత గాంధీ భవన్‌లోనే తన్నుకుంటారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌లో సీఎం పదవికి ఇద్దరి మధ్య అంగీకారం కుదిరినట్టు సమాచారం ఉందన్నారు.

బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయమనీ, అమిత్ షా అబద్ధాలకు హద్దే లేదని విమర్శించారు. బీజేపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందనీ, ఆపార్టీతో స్నేహం ఉంటే ప్రధాని మోడీని ఎందుకు తిడతామని అన్నారు. తాము ప్రతీకార రాజకీయాలు చేయడం లేదన్నారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అక్రమాలపై ఐటీ, ఈడీ సోదాలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై లోకేష్ చేసిన ట్వీట్ బాధ కలిగించిందని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ నిరాహారదీక్ష, ఆస్పత్రిలో ఉన్నప్పుడు తాము కూడా ఇదే తరహా ఆందోళన చెందామని అన్నారు. రెండు పార్టీల మధ్య వివాదాన్ని తెలంగాణలోకి లాగొద్దనే...ఇక్కడ టీడీపీకి అనుకూలంగా ఆందోళనలు చేయొద్దన్నామని చెప్పారు. తమపార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో ముందున్నారని తెలిపారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందనీ, కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి హ్యాట్రిక్ సీఎం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అధికార పార్టీకి అనుకూలంగా సిద్దిపేట జిల్లా పోలీసులు

- ఎన్నికల కమిషన్‌కు ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సిద్దిపేట జిల్లా పోలీసులు అధికార పార్టీకి పూర్తిగా అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నేత, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను అధికార పార్టీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ నేతలపై అక్రమ కేసులు పెట్టించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ నేతల ద్వారా తమపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను అక్రమంగా పెట్టిస్తున్నారని విమర్శించారు. హరీశ్‌రావు ఓఎస్‌డీ ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడుతున్నారన్నారు. ఆయన ప్రభుత్వ వాహనంలో వచ్చి డబ్బులు పంచుతున్నారని ఆరోపించారు. సిద్దిపేట కలెక్టరేట్‌లో కల్యాణ లక్ష్మి చెక్‌లు పంచుతూ డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఇదే విషయంపై సిద్దిపేట సీపీ శ్వేత, ఏసీపీతో పాటు నలుగు అధికారులపై ఫిర్యాదు చేశామని తెలిపారు.

వసుంధర రాజేకు షాక్..?

రాజస్థాన్ టిక్కెట్ల పంపిణీలో మొండిచేయి

జైపూర్ : ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిన.. కొద్ది గంటలకే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు 41 మంది అభ్యర్థులతో బీజేపీ మొదటి జాబితాను విడుదల చేసింది.అయితే మాజీ సీఎం వసుంధరా రాజేను పక్కన బెట్టడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ముఖ్యమంత్రి పదవి కోసం ఏ నాయకుడి ముఖాన్ని ప్రదర్శించకుండా రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని నడ్డా-షా సమావేశంలో ప్రకటించినపుడే వసుంధరా సీటుపైనే అనుమానాలు తలెత్తాయి.

వసుంధరా మద్దతు దారులకు నిరాశే..

ఈ జాబితాలో ప్రకటించిన 41 మంది అభ్యర్థుల్లో 31 మంది కొత్త ముఖాలు. మహారాణి దియా కుమారి, రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ పేర్లతో సహా ఏడుగురు ఎంపీలకు కూడా పార్టీ టిక్కెట్లు ఇచ్చింది. అదే సమయంలో టికెట్ ఆశించిన మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే మద్దతుదారులు చాలా మంది నిరాశకు గురయ్యారు.



బీజేపీ తొలిజాబితాలో టికెట్లు కోల్పోయిన నేతల్లో.. రెండుసార్లు మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే మద్దతుదారుల సంఖ్య ఎక్కువగానే ఉన్నట్టు సమాచారం. దీనిపై రాజస్థాన్ రాజకీయాల్లో కలకలం రేగింది. టికెట్ రద్దుపై ఆగ్రహంతో అరడజను మందికి పైగా నాయకులు లేదా వారి మద్దతుదారులు బహిరంగ నిరసనకు దిగారు. జైపూర్‌లోని జోత్వారా స్థానం నుంచి రాజ్‌పాల్ సింగ్ షెకావత్ టికెట్‌ను బీజేపీ రద్దు చేసి కేంద్ర మాజీ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్‌కు టికెట్ ఇచ్చింది. రాథోడ్‌కు టికెట్ ఇవ్వడాన్ని జోత్వారా బీజేపీ కార్యకర్తలు వ్యతిరేకించారు.

సంచోర్ స్థానం నుంచి ఎంపీ దేవ్‌జీ పటేల్‌కు బీజేపీ టికెట్ ఇచ్చింది. సంచోర్‌లో కూడా దేవ్‌జీని వ్యతిరేకిస్తున్నారు. నివేదికల ప్రకారం, దేవ్‌జీ పటేల్ కాన్వాయ్‌లో ఉన్న వాహనాలపై రాళ్లు రువ్వడం , ధ్వంసం చేసిన సంఘటన కూడా జరిగింది. ఈ ఘటన వెనుక తన ప్రత్యర్థుల కుట్ర ఉంటుందన్న భయాన్ని దేవ్‌జీ వ్యక్తం చేశారు.

భరత్‌పూర్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అనితా సింగ్‌కు, మాజీ ఉపరాష్ట్రపతి భైరవ్ సింగ్ షెకావత్ బంధువు విద్యాధర్ నగర్ ఎమ్మెల్యే నర్పత్ సింగ్ రాజ్‌వీకి కూడా బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. నార్పట్ స్థానం నుంచి మహారాణి దియా కుమారిని బీజేపీ అభ్యర్థిగా చేసింది. ఇద్దరు నాయకులు అనితా సింగ్ , నర్పత్ వసుంధరకు దగ్గరగా ఉన్నారు. నర్పత్ అసంతృప్తి వార్త రాగానే, బీజేపీ రాజస్థాన్ ఇన్‌చార్జి అరుణ్ సింగ్ వారిని కలవడానికి వచ్చారు. దియా కుమారి నర్పత్‌ను ఆశీర్వదించమని విజ్ఞప్తి చేసింది. భైరవ్ సింగ్ నాకు కూడా తండ్రి లాంటిదని చెప్పింది.

టిక్కెట్ల ప్రకటన తర్వాత టికెట్ రాని అనితా సింగ్, రాజ్‌పాల్ సింగ్ షెకావత్‌లు కూడా మాజీ సీఎం వసుంధరను కలిశారు. వసుంధరతో పలువురు నేతలు కూడా భేటీ అయినట్టు చర్చ జరుగుతోంది. నేను వసుంధరకు మద్దతుగా ఉన్నందున పార్టీ నాకు టిక్కెట్ ఇవ్వకపోవటంతో బీజేపీ నాయకత్వంపై అనిత ఆగ్రహంతో రగిలిపోతున్నారు. వసుంధర మద్దతుదారుల టిక్కెట్లు రద్దు చేసి, దియా కుమారి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. దీంతో రాజస్థాన్‌లో టిక్కెట్ల పంపిణీ వసుంధర రాజేకి నిజంగా ఎదురుదెబ్బ కాదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవికి ఎవరికీ మొహం పెట్టుకోకుండా పోటీ చేస్తామని బీజేపీ ఇప్పటికే ప్రకటించినందున ఈ ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. రాజస్థాన్ ఎన్నికల్లో కమలమే మా నాయకుడని స్వయంగా ప్రధాని మోడీ వేదికపై నుంచి ప్రకటించారు. 1998 తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర నాయకత్వానికి ముఖం లేకుండా బీజేపీ ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే తొలిసారి కావటం గమనార్హం.

వసుంధరకు ఉన్న ఒత్తిడి రాజకీయాల దృష్ట్యా, ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఆమె వైపు చూడాలని పార్టీ నాయకత్వం నిర్ణయించినట్టు కూడా చర్చ జరిగింది. పార్టీ పోస్టర్లలో వసుంధర చిత్రం కనిపించకుండా పోవడంతో పాటు ప్రత్యర్థి సతీష్ పునియాను రాష్ట్ర అధ్యక్షుడిగా చేయడంతో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. ఎన్నికల సంవత్సరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చి వసుంధర కూడా పోస్టర్లపై తిరిగారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా కార్యక్రమాల్లో వసుంధర వేదికపై కనిపించటం మొదలుపెట్టారు. అయితే పార్టీ ఆమె ముఖాన్ని ఎన్నికల్లో ముందుకు తేకుండా తప్పించుకుంది. నాయకత్వం గురించి చర్చ ప్రారంభమైనప్పుడు, వసుంధర కూడా పరివర్తన్ యాత్రలకు దూరంగా ఉంది. జైపూర్ చేరుకున్న బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా.. వసుంధరతో వేర్వేరుగా సమావేశమయ్యారు.

అయితే ఇప్పుడు బీజేపీ తొలిజాబితాలోనే పలువురు మద్దతుదారుల టిక్కెట్లు కోతపడడంతో వసుంధర ఆగ్రహంతో ఉన్నట్టు చెబుతున్నారు. అయితే వసుంధర ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పలేదు, అసహనం వ్యక్తం చేయలేదు. బీజేపీ తొలి జాబితా వెలువడిన తర్వాత ఈ జాబితాలో చోటు దక్కని నేతలను వసుంధర రాజే సముదాయించే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో రాజస్థాన్‌లో రాజకీయాలు వేడెక్కాయి.